Vol. VII
No. 5.

17th August, 1971.
( Tuesday )
26 th Sravan, 1893 S. E.

THE

# ANDHRA PRADESH

# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | | Pages |
|---|---|---|
| Oral Answers to Questions | ... | 591 |
| Short - Notice Questions and Answers | ... | 623 |
| Written Answers to Questions | ... | 629 |
| Statement | | |
| re : Supply of Coarse rice at one rupee a kilo | ... | 632 |
| Point of Information | | |
| re : Unauthorized occupation of temple land in Yellareddiguda (Hyderabad) | ... | 638 |
| Announcements re : | | |
| 1. Election of a Member to the Regional P & T Advisory Committee. | ... | 643 |
| 2. Election of Members to the Board of Industries. | ... | 643 |
| Presentation of Petitions | | |
| re : Certain grievances of work - charged establishments in the R & B and Hyderabad Water Works Departments. | ... | 644 |
| Calling Attention to Matters of urgent public importance | | |
| re : 1. Need for additional allotment of funds for execution of Nagarjunasagar Project; | ... | 644 |
| 2. Refusal of Electricity Board to give connections to Wells beyond two poles. | ... | 647 |
| Paper laid on the table | | |
| re : Rules made under the A. P. Panchayat Samithis and Zilla Parishads Act, 1959. | ... | 650 |

(Con. next page)

Government Motion :

re : Extension of time for presentation of the report of the Secret Committee on the Indian Stamps (Andhra Pradesh Amendment) Bill, 1971 ... 651

Annual Financial Statement (Budget) for 1971-72 ... 652

Voting of Demands for Grants : Demand No. XVII-Education (Discussion contd.)

---

PRINTED BY THE DIRECTOR OF PRINTING
GOVERNMENT OF ANDHRA PRADESH, HYDERABAD
AT M/S. THE NELLORE PRINTERS ASSOCIATION, NELLORE.

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.
## OFFICIAL REPORT

---

Twenty Fourth day of the Sixth Session of the
Andhra Pradesh Legislative Assembly.

---

## THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

Tuesday, the 17th August, 1971.

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair.)

## ORAL ANSWERS TO QUESTIONS.

### VESTING MORE POWERS WITH ZILLA PARISHADS

441-

* 390Q. — Sarvasri Danekula Narasimham (Udayagiri) and A. Madhava Rao (Nellore) :- Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

(a) whether Government have decided to vest more powers with the Z.lla Parishads : and

(b) if so, what are the powers decided to be delegated ?

The Minister for Panchayat Raj (Sri T. Ramaswamy) :

(a) No. Sir. The Government have taken no such decision.

(b) Does not arise.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :- పంచాయతి సమితులు, జిల్లా పరిషత్తుల యింటిగ్రేషను తరువాత సమితి ప్రెసిడెంటుల అధికారం పెంచే ఆలోచన ఉందా ?

శ్రీ టి. రామస్వామి :- అది ఉంది. డెసిషను తీసుకున్న తరువాత మనవి చేస్తాను.

శ్రీ డి. నరసింహాం :- ప్రస్తుతంఉన్న అధికారాలు సరిపోవడం లేదని జిల్లా పరిషత్తు అధ్యక్షులు వి జ్ఞప్తులు చేశారా ?

శ్రీ టి. రామస్వామి :- అటువంటివి ఏమీరాలేదు.

శ్రీ ఎ. మాధవరావు :- పంజాబులో జిల్లాపరిషత్తులను అబాలిష్ చేశారు, గ్రామాలలో గలాటాలు జరుగుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాపరిషత్తులను అబాలిష్ చేయడానికి నిర్ణయిస్తారా ? అవి ఏ విధముగా పనిచేస్తున్నవో ఎవాల్యుయేషన్ చేశారా ?

శ్రీ టి. రామస్వామి :- అటువంటి అభిప్రాయం ప్రభుత్వానికి లేదు.

శ్రీ ఎ. మాధవరావు :- ఎవాల్యుయేషను చేశారా ?

శ్రీ టి. రామస్వామి :- మేము చేయలేదు.

మిస్టర్ స్పీకర్ :- మీరుకూడా చేయదలచుకుంటే మంచిది.

శ్రీ టి. రామస్వామి :- మేము చేయదలచుకోలేదు.

శ్రీ ఆర్. మహానంద (దర్శి) :- చేసే ఆలోచన లేదన్నారు. ఇండిపెండెన్సు డే సెలబ్రేషన్సులో కలెక్టరు, జిల్లాపరిషత్తు చైర్మను విధిగా మాట్లాడాలని ఉందికదా గ్రేడు పెంచారా ? నాన్ అఫీషియల్స్‌కు ఎక్కువ అధికారాలుండాలని జిల్లాపరిషత్తు చైర్మన్ మీటింగుపెట్టి విజ్ఞప్తిని ప్రభుత్వానికి పంపించారు. దానిని పరిశీలన చేస్తారా ?

శ్రీ టి. రామస్వామి :- ఇదివరకు కూడా జిల్లాపరిషత్తు చైర్మన్ మాట్లాడినారు. నేను చైర్మన్‌గా ఉండినప్పుడు నేనుకూడా మాట్లాడినట్లు జ్ఞాపకం.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :- జిల్లాపరిషత్తులను అబాలిష్‌చేసే ఉద్దేశ్యముతో కాకుండా వాటి కార్యక్రమాలను అభివృద్ధిచేసే ఉద్దేశ్యముతో యిదివరకు జరిగినటువంటి మంచి చెడ్డలను రివ్యూ చేయడానికి ఎవాల్యుయేషను చేయడానికి అవసరం అయితే అధికారాలు పెంచడానికి ఎవాల్యుయేషను కమిటీలేదా ఎంక్వయిరీ కమిటీని ఏర్పాటు చేస్తారా ?

శ్రీ టి. రామస్వామి :- అధ్యక్షా, తమరు తెలుసును. జిల్లా డెవలప్మెంటు బోర్డు పవర్సుకూడా జిల్లాపరిషత్తు ఫస్టు కమిటీకి యివ్వడం జరిగింది. చూస్తున్నాం. ఎంక్వయిరీ కమిటీ గురించి ప్రస్తుతం ఏమీ ఆలోచన లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :- జిల్లాపరిషత్తులు ఉంచుతాం అన్నారు. డెవలప్మెంటు బోర్డు జిల్లాపరిషత్తులో కలిపాం అన్నారు. కలెక్టర్లకు అధికారాలు ఉన్నాయి. కమిటీలేకుండా పోయింది. అందువల్ల గుజరాతు, మహారాష్ట్ర మాదిరిగా జిల్లాపరిషత్తుకు కలెక్టరును ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగాచేసి కంప్లీటుగా జిల్లాపరిషత్తులకు అధికారాలు యిస్తారా ?

శ్రీ టి. రామస్వామి :- ఇప్పుడు అటువంటి ఆలోచనలేదు. ఒకసారి ఆలోచించినాం. డెఫరు చేయడం అయినది.

PAY OF GANG COOLIES WORKING IN PANCHAYAT SAMITHIS

442-

*1818 Q.-Sri R Mahananda :- Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

(a) what is the pay of the gang coolies appointed in Panchayat Samithis ; and

(b) whether there there are instructions recently from the Government to pay the monthly emoluments basing on the turnover of their work ?

Sri T. Ramaswamy :- (a) As per the existing orders the remuneration of Mazdoors appointed in Panchayat Samithis is as follows :-

| | All inclusive Minimum wages | | | |
|---|---|---|---|---|
| | Zone. I (Construction & maintenance of Roads) | | Zone. II (Buildings operations) | |
| | Per day | Per month | Per day | Per month |
| | Rs. Np. | Rs. Np. | Rs. Np. | Rs. Np. |
| Man Mazdoor | 1–75 | 45–50 | 1–50 | 39–00 |
| Woman Mazdoor. | 1–50 | 39–00 | 1–25 | 32–50 |

(b) No, Sir.

శ్రీ ఆర్. మహానంద :- పంచాయత్స్‌లో పనిచేసేటటువంటి గ్యాంగు కూలీల సర్వీసు కండీషన్సు చాలా అయోమయంగా ఉన్నాయి. సమితి ప్రెసిడెంటుకి యిష్టం లేకపోతే యింటికి పంపించడం జరుగుతున్నది. అలాకాకుండా వారి సర్వీసు రెగ్యులరైజు అయి భద్రత ఉండాలి. పి. డబ్ల్యూ. డీ రోడ్స్ బిల్డింగ్స్‌లో ఒకపద్ధతి ప్రకారం నెలసరి జీతం యివ్వడం జరుగుతున్నది. డి. ఎ. అప్లయి చేస్తున్నారు. అదేవిధముగా గ్యాంగు కూలీలకు కూడా ఏర్పాటు చేస్తారా ?

శ్రీ టి. రామస్వామి :- అధ్యక్షా, బై ది వెరీ నేచర్ పర్మనెన్సీకి అవకాశం లేదు. డబ్బుఉంటే ఉంటుంది, లేకుంటే ఉండదు. కొంచెం ఆలోచేస్తున్నాం. అయి నప్పటికీ పి. డబ్ల్యూ. డీ వారు ఏదో ఆలోచిస్తున్నారు. అదికూడా అడాప్ట్ చేస్తాం అనుకుంటున్నాం.

శ్రీ వి. సి. కేశవరావు (సంతనూతలపాడు) :- గాంగ్ కూలిలకు పర్మనన్సీ ఉందా ? ఉద్యోగం యిచ్చేసినతరువాత తీసుకోవాలనే నియమం ఉందా ?

శ్రీ టి. రామస్వామి :- లేదు. పర్మనన్సీలేదు. ఉన్నవారిని ఉంచుతున్నారు. రోజూ తీసివేయడంలేదు. బై దెయిర్ వెరీ నేచర్ పర్మనెన్సీలేదు.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్టణం) :- 1,75 రేటు ఎప్పుడు నిర్ణయించారు. ఏ సూత్రాలమీద నిర్ణయించారు ? ధరలనుబట్టి నిర్ణయించారా ? కూలిపనికి 1.75 ఉండడం ఎప్పుడూ మంచిదని నిర్ణయించారా ?

శ్రీ టి. రామస్వామి :- అవి యిధిపరకు నిర్ణయించబడినది.

శ్రీ పి. సన్యాసిరావు :- 1.75 కూలి ఏరకంగా సరిపోతుంది ?

శ్రీ టి. రామస్వామి :- చాలకపోతే రారు.

శ్రీ టి. సి. రాజన్, పలమనేర్ :- అధ్యక్షా, పి. డబుల్యూ. డీ రోడ్సు మెయింటెయిన్ చేయడం గ్యాంగు కూలీలకు సులభం. పంచాయతి రోడ్సు తక్కువ స్థాయిలో ఉంటాయి కనుక మెయింటెయిన్ చేయడం చాలాకష్టం. దినసరి ఎక్కువపని చేయవలసి ఉంటుంది. ఇప్పుడు వారికి యిస్తున్నది చాలా తక్కువగాఉంది. ఉద్యోగమునకు స్థిరత్వం లేదు. అందుచేత కూలి పెంచడానికి ఉద్యోగానికి స్థిరత్వం కల్పించడానికి ఆలోచిస్తారా?

శ్రీ టి. రామస్వామి :- అధ్యక్షా, వీరి డెయిలీవేజ్ ఎక్కువ చేద్దామనికూడా ఆలోచనలో ఉంది. చీఫ్ యింజనీర్‌తో కరస్పాండెన్సులో ఉన్నది.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి (ఖమ్మం) :- గ్యాంగ్ కూలీలను నోటీసు లేకుండా చాలమందిని తీసివేస్తున్నారు. డబ్బుఉంటె ఉంచుతాం లేకపోతే లేదు అనడం వల్ల వారికి భద్రత లేకుండా పోతున్నది. కనుక వారికి పర్మనెన్సీ కోసం గవర్నమెంటు యోచిస్తున్నదా ?

శ్రీ టి. రామస్వామి :- అదే యిప్పుడు మనవిచేశాను. పి. డబుల్యూ. డీ వారు ఆలోచిస్తున్నారు. ఆలోచించిన తరువాత మేముకూడా ఎలా అడాప్టు చేయాలనేది ఆలోచిస్తాం.

శ్రీ కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు) :- అధ్యక్షా, పంచాయతీ సమితులలో ముఠా కూలీలు వున్నారంటున్నారు. మా జిల్లాలోని సమితులలో ఎక్కడాకూడ ముఠా కూలీలు లేరు. అట్లా లేకపోతే అప్పాయింటు చేయడానికి డైరెక్షను యిస్తారా ?

శ్రీ టి, రామస్వామి :- ఎంతమంది వున్నారో నాకుతెలియదు. ఉన్నవారికి ఈ కూలి అని మనవిచేశాను.

శ్రీ కె. బుచ్చిరాయుడు :- మా జిల్లాలోని సమితులలో లేరు.

శ్రీ టి. రామస్వామి :- లేకపోవచ్చును. వున్నారని మనవిచేయడములేదు. వున్నవారికి యిచ్చే కూలి విషయము మనవిచేశాను.

శ్రీ యమ్. వీరరాఘవరావు (ప్రత్తిపాడు) :- పంచాయతీ సమితులలో ముఠా కూలీలు లేరు. కాని వారికి రోజుకూలి రు. 1.75 పైసలు నిర్ణయించినట్లు చెప్పారు కదా. ఆక్టు ప్రకారము సమితులలో అప్పాయింటు చేయకుండా కూలి రు. 1.75 పైసలు ఎట్లా నిర్ణయించారు ? బియ్యము కుంచము రు. 5 25 పైసలు వుంది. ఎక్కడైనా వారు చెప్పినట్లు అప్పాయింటు చేసివున్నా పెరుగుతున్న ధరవరల దృష్ట్యా ఆ రు. 4.75 పైసలు ఎట్లా సరిపోతుందనుకుంటున్నారు ?

శ్రీ టి. రామస్వామి :- దీనిని నిర్ణయించారు. రు. 3/- ల కంటె ఎక్కువ చేయాలనే ఆలోచన వున్నది. చీఫ్ ఇంజనీరుతో కరస్పాండ్ చేస్తున్నాము.

శ్రీ సి. జంగారెడ్డి (పర్కాల) :- వ్యవసాయ కూలీకి రు. 3/-లు యిస్తూ వుంటే రు. 1.75 పైసలు ఎట్లా సరిపోతుంది ? పనినిబట్టి అయినా కనీస వేతనము నిర్ణయిస్తారా ?

మిస్టర్ స్పీకర్ :- వారుచేసే పనికూడ అంతమాత్రమేఅని వారు అంటున్నారు.

UNEMPLOYED VILLAGE LEVEL WORKERS IN VISAKHAPATNAM DISTRICT

443-

* 161 Q-Sri Ch. Mallikarjuna (Yellavaram) :- Will the hon· Minister for Panchayat Raj be pleased to state :

(a) whether it is a fact that there are eighty-six (86) trained village level workers, without employment, in Visakhapatnam district;

(b) the number of such unemployed trained V. L. Ws. in the whole State ; and

(c) the reasons why employment has not been provided to them till now ; and what are the steps taken to provide them alternative employment in case there are no posts of V.L.Ws. vacant ?

Sri T. Ramaswamy :- (a) There are only 25 trained Village Level Workers in Visakhapatnam district who have not yet been provided with employmen' .

(b) 127, Sir.

(c) For want of vacancies they could not be provided employment. Instructions have already been issued to the Zilla Parishads that the unemployed trained Village Level Workers should be absorbed as Lower Division Clerks or in any other suitable posts in the offices under the control of Zilla Parishads until they are appointed as Village Level · orkers. The Zilla Parishads have also been directed not to recruit candidates to the posts of Village Level Workers, Lower Division Clerks and other equivalent posts until further orders.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :. అధ్యక్షా, వీరు దిక్కులేనివారుగా కన్పిస్తున్నారు. ఒకసారి తీసుకొంటారని, ఒకసారి కాదని అంటారు. వీరిని అబ్జార్బ్‌చేసే పద్ధతి వుందా లేదా ? ఏ సర్వీసులోకి రాకుండాపోయే స్థితి వచ్చినది. వీరిని ఏమిచేస్తారో చెబుతారా ?

శ్రీ టి. రామస్వామి :- ఇదివరకు వీరందరికీ ఉద్యోగాలు యిచ్చేటపుడు ఇంటెన్సివ్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంటు స్కీము, మోడిఫైడ్ సేకీజ స్కీము వుండేవి. ఎక్కువమందిని అప్పాయింటు చేయడము జరిగింది. వాటిని అబాలిష్ చేసిన తరువాత వీరందరు ఎక్సెస్ అయినారు. వి. యల్. డబ్ల్యుస్ పోస్ట్స్ ఖాళీలు లేకపోతే వాటికి ఈక్వల్ పోస్ట్సులో చేయాలని చెప్పాము.

శ్రీ ఆర్. మహానంద :- పి. యస్. డబ్ల్యు ట్రెయినింగ్ పొంది అనుభవ మును సంపాదించినవారు వీరు. ఖాళీలు వచ్చినపుడు గుమాస్తాలుగా వేసుకోవాలని సలహా యివ్వాలని అన్నారు. అట్లాకూడ జరగడములేదు. Even though there are instructions from the Government the Zilla Parishads are not at all considering these cases. వచ్చిన వేకన్సీలలో విధిగా వీరిని తీసుకోవాలనే ఉత్తర్వులు యిస్తారా ? You are creating some other posts. ఫామిలీ ప్లానింగ్ ప్రాపగాండా కోసము పంచాయతి సమితులలో కొన్ని పోస్ట్సు క్రియేట్ చేస్తున్నారు. వీరికి ప్రాముఖ్యత యిచ్చి ఆబ్జార్బ్ చేసుకొనడానికి ఉత్తర్వులిస్తారా ?

శ్రీ టి. రామస్వామి :- నంబర్ ఆఫ్ అబ్జార్బ్‌డ్ చూస్తే వారు చెప్పినది కరెక్టుకాదని తెలుస్తుంది.

Number absorbed in Visakhapatnam District :

| | | |
|---|---|---|
| Number absorbed as V.L.Ws. | ... | 10 |
| Number absorbed as Clerks & Others. | ... | 64 |
| Number of unemployed. | ... ... | 25 |
| Total. | ... ... | 99 |

Sri Kona Prabhakara Rao :- How much was spent on each V. L. W. for training by the Government ?

Sri Thota Ramaswamy :- I have not got the figures.

Sri Kona Prabhakara Rao :- Rs. 2000 per head was paid by the Government. Will the Minister deny it ?

Sri Thota Ramaswamy :- May be. I do not know.
వారికి మాత్రము రు. 65/-లు స్టైయిపెండ్ యిస్తాము.

శ్రీ కె. బుచ్చిరాయిడు :- వీరు పి, యల్. డబ్ల్యుస్ పోస్టులలోనే రిటైరు అవు తారా ? లేక వీరికి ప్రొమోషను యిచ్చే అవకాశము ఏమయినా వున్నదా ?

శ్రీ టి. రామస్వామి :- అది దీనిలో ఉద్భవించదు. వారికికూడ ఎగ్జిక్యూటివ్ అఫీసర్సుగా ప్రొమోషను యివ్వడానికి నిర్ణయము తీసుకొన్నాము. యస్. ఇ. ఓ లుగా ప్రొమోషను యివ్వడము జరిగింది.

### Allegations against B. D. O Bangarupalem Panchaaet Samithi, Chittoor District

444-

* 347 Q.-Sri R. Satyanarayana Raju (Put by Sri Vavilala Gopalakrishnayya) :- Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

(a) whether it is a fact that allegations have been made against the present B D.O. of Bangarupalem Panchayat Samithi, Chittoor District, when he was the B. D. O. of Kamalapuram, Cuddapah district and Thottambedu in Kalahasthi taluk, Chittoor district, which are now pending trial in T.D.P.; and

(b) whether any allegations have been made that he has given D.K.T. pattas to his relatives for the lands belonging to Harijans in Penubaka village, Sri Kalahasthi taluk; and

(c) if so, the action taken thereon?

Sri T. Ramaswamy :-

(a) There are certain allegations against the Block Development Officer when he was at Kamalapuram Panchayat Samithi in Cuddapha district and they are under enquiry by the Collector, Cuddapah and not pending trial in the Tribunal for Disciplinary Proceedings. There are no allegations against him as Block Development Officer, Thottambedu.

(b) & (c) The Block Development Officers are not competent to issue D.K.T. pattas. The Sub-Collector, Chandragiri has reported that Sri G. Narayanappa, Block Development Officer, Bangarupalem was not assigned any land in Sanigla-mitta, hamlet of Penubaka village of Srikalahasti taluk. The Thasildar, Srikalahasti reported that four persons were assigned dry lands in Penubaka village near Akkurthi village and that the assignees are non-residents of the village and that the preferential claim of the Harijans of the village was ignored at the time of assignment.

It has also been reported that the harijans have alleged that Sri G. Narayanappa, Block Development Officer tried to reclaim the above lands. The Sub-Collector is enquiring into the case of illegal assignments and his further report is awaited.

శ్రీ అర్. మహానంద :- ఆ నేరాలు ఏమిటి? ఎప్పుడు కనుగొన్నారు? విచారణ ఎప్పటికి పైనలైజు అవుతుంది?

శ్రీ టి. రామస్వామి :- ఆ నేరాలు 12 వున్నవి. కలెక్టరు, కడపను ఎంక్వయిరీ ఆఫీసరుగా వేశాము. రిపోర్టు పంపించారు. ముందు వారికి అవకాశము యివ్వలేదు. కాబట్టి వారికి అవకాశము యిచ్చి పైనల్‌గా డేట్ ఫిక్సుచేసి రిపోర్టును పంపించాలని చెప్పాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- కంప్లెయింట్సు ఎప్పుడు వచ్చినవి? విచారణ ఎన్నిరోజులనుంచి చేయబడుతోంది? ఇంకా ఎన్నిరోజులు పడుతుంది?

శ్రీ టి. రామస్వామి :- కంప్లెయింటు 1968లో వచ్చినది. కలెక్టరు, కడపను ఎంక్వయిరీ ఆఫీసరుగావేసి పంపించాము. వారు ఒకరిపోర్టు 1971 లోనే పంపారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- 1968లో కంప్లెయింటు యిస్తే దానిపైన రిపోర్టు 1971లో వచ్చినది. అదికూడ ఇన్‌కంప్లీట్. యాక్షను తీసుకొంటున్నామని మంత్రిగారు చెబుతున్నారు.

Sri Thota Ramaswamy :- Sir, the Collector has reported that he was evading. ఈ రిపోర్టును పంపించి ప్రొవిజనల్ పనిష్‌మెంటును సజెస్టు చేశారు రిమూవల్ ఫ్రమ్ సర్వీస్ అని. వారికి అవకాశము యివ్వలేదు కాబట్టి వారికి అవకాశము యివ్వాలని వారు అడిగారు. అవకాశము యివ్వకపోతే సీరియస్ అని అవకాశము యిచ్చి ఫైనల్‌గా రిపోర్టును పంపించాలని చెప్పాము. Removal from service was suggested by him.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- వారిని షీల్డ్ చేస్తున్నట్లు వుంది.

Mr. Speaker :- Is he in service?

Sri Thota Ramaswamy :- Yes, Sir. I deny it, Sir. There is no question of shielding.

Mr. Speaker :- If he is in service, the interests will be there.

శ్రీ బి. రత్నసభాపతి :- అధ్యక్షా, మంత్రిగారు యిచ్చిన సమాధానము కోహెరెంట్‌గాలేదు. ఎట్లా జంప్ అవుతూ సమాధానము యిస్తున్నారో అర్థము కావడము లేదు. 68లో ఆయనమీద ఎలిగేషన్సు చేశారు. దానిమీద కలెక్టరు రిపోర్టు అడిగతే వారు 71 వరకు టైము తీసుకొన్నారు. అప్పుడు రిపోర్టు యిచ్చారు. ఛార్జెస్ ఫ్రేమ్‌చేసిన తరువాత వారిని ఎందుకు రిమూవ్ చేయకూడదన్నప్పుడు ఎక్స్‌ప్లనేషను ప్రశ్నవస్తుంది. కాని ఎట్ ది స్టేజ్ ఆఫ్ ఎంక్వయిరీ ఛాన్స్ యిచ్చి ఎక్స్‌ప్లనేషను తీసుకొనవలసిన అవసరము ఎందుకు వస్తుంది? వావిలాల గోపాలకృష్ణయ్యగారన్నట్లు దీనిని ఎవేడ్ చేయ చేయడానికి ఛాన్స్‌యిచ్చారు. ప్రొటెక్షను యివ్వడానికి అని వారి సమాధానమువల్ల తేలుతున్నది. ఆ ఛార్జెస్ ఏమిటి? ఏ విధంగా ఎంక్వయిరీచేసి ఆ ఆఫీసరును పనిష్‌మెంటు యివ్వడానికి చర్య తీసుకొంటున్నారు అవన్నీ చెప్పాలి. సమాధానము కొంచరగా చెప్పక నిదానముగా చెప్పాలని కోరుచున్నాను.

శ్రీ టి. రామస్వామి :- ఖచ్చితముగా చెబుతున్నాను. ఇందులో షైల్డ్ చేసేది ఏమీలేదు. There are 12 charges If you want I will read. The most important is....

Sri B. Ratnasabhapthi:- There is no question of anybody wanting. He must tell us.

Sri T. Ramaswamy :- (1) That the Block Development Officer has affected the transfers of elementary school teachers in that circular already mentioned and the instructions of the Government regarding the tenure of the teachers in the place of their working and also contrary to personal instructions issued by the Collector at the meeting of the District Co-ordinate Committee Meeting held on 14-9-1965. (2) That he failed to carry out the orders of the District

Collector issued in Rc. No. 2014-D-67 dated 20-4-1967 to cancel the orders in respect of items 1,2 and 3 mentioned in charge I.

Charge No. 3. That he again issued orders in his R.C.No. 575/b/67 dated 18-8-1967 and 21-8-1967 transferring 21 teachers in violation of the orders of the Government and the Proceedings of the Coordination Committee meeting held on 14-9-1966.

Mr Speaker :- What are the important charges?

Sri T. Ramaswamy :- The important charge is this one, Sir. Charge No. 12. That he violated rule 95 of the Civil Services Rule of 1964 by canvassing for one of the candidates during the General Elections in 1967 in Kamalapuram constituency. This is the serious charge and all others are lapses.

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట) :- కలెక్టరుగారి రిపోర్టు చదవమనండి.

Mr. Speaker :- The whole thing need not be read out. But, he has read out the recommendation of the Collector.

Sri T. Ramaswamy :- I have said what the Collector has recommended. There is nothing like shielding or anything like that, Sir. We asked the Collector to enquire into this charge. It was at the instance of the Government, that the Collector has enquired. ఆ ఖరి చార్జి మేము పంపించాము.

Sri B. Ratnasabhapathi :- And the Collector has recommended for his removal, Sir.

Mr. Speaker :- The only thing is the person against whom the charges were framed.........

Sri B. Ratnasabhapathi :- That comes later, Sir. Not now. Not at this stage. Why is it the Government deems fit to give an occasion for the guilty man to explain.

శ్రీ టి. రామస్వామి :- నాకు అవకాశం ఇవ్వవలసింది అని అతను అడిగాడు. ఫైనల్‌గా ఒకసారి అవకాశం యిచ్చి త్వరగా పంపించవలసిందని కలెక్టరుకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అయన ఏ క్యాండిడేట్ తరఫున ప్రచారం చేశాడు ? ఆయన గెలిచాడా ? ఏ గ్రూపుకు చెందినవాడు ?

శ్రీ టి. రామస్వామి :- ఇన్ఫర్మేషన్ లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ఎలిగేషన్‌లో ఏ క్యాండిడేట్ తరఫున పనిచేశాడని వుంది ?

Mr. Speaker :- What is the finding of the Collector regarding that charge?

Sri. T. Ramaswamy :- That he canvassed. That is proved.

Mr. Speaker :- The finding is that it has been proved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- పంచాయతీ ఎన్నికలకా, ఎసంబ్లి ఎన్నికలకా ?

శ్రీ టి. రామస్వామి - మీకు చేసినా, నాకుచేసినా తప్పే.

శ్రీ బి. రత్నసభాపతి :- కలెక్టరు రిపోర్టులో ఏ క్యాండిడేట్‌కు ఏ మంత్రి తరఫున, ఏ మంత్రి ఇన్‌స్ట్రక్షన్స్‌తో కాన్‌వాస్ చేశారో వుంది. ఆ విషయం పిటిషన్‌లో లేదా ?

శ్రీ టి. రామస్వామి :- లేదు. ఐ గాట్ ది కలెక్టర్స్ రిపోర్టు. అందులో ఏ కాండిడేట్‌కో లేదు.

Mr Speaker :- Please read the finding of the Collector regarding that particular charge.

Sri T. Ramaswamy :- Charge No. 12. That he violated Rule 95 of the Civil Services Rule. of 1964 by canvassing for one of the candidates during the General Elections in 1967 in Kamalapuram constituency. In his explanation the Block Development Officer has stated that he did not canvass for any candidate at the elections. The B D.O. has finally represented that from the way the belated charges are being multiplied in number stage after stage one cannot resist submitting that there is malicious background to implicate him by some means or other far from truth. He has stated that he will prove his innonence at the regular enquiry. This additional charge was framed against the B.D.O. as per the instructions issued by the Government in their Memo no. 382 dt. 5-6-1968 and on the basis of enquiry made at Kamalapuram. The explanation of the B.D O. is not satisfactory. By the very nature of the allegations, the witnesses can not be examined. The charge is therefore, held proved.

శ్రీ బి. రత్నసభాపతి :- జనరల్ ఎన్నికలలో వీరు అక్కడ ఖాజీబోర్డు జోనల్ ఆఫీసరుగా వుంటే బి. డి. వో. కమలాపురం వేశారు with the specific purpose of campaigning for one candidata. అక్కడ ఇప్పటి ఎమ్. ఎల్. గా వున్న పుల్లారెడ్డిగారు ఇండిపెండెంట్‌గా కన్‌టెస్టు చేశారు. నేను వారిపై ఏమీ ఎలిగేషన్స్ చేయడంలేదు. యాక్ ఎగెనెస్ట్ కాంగ్రెస్ క్యాండిడేట్ ఆప్ సంజీవయ్య పుల్లారెడ్డిగారి - తిమ్మారెడ్డిగారి తరఫున ఈయనకాన్‌వాస్ చేయడానికి పంపించబడ్డారు. ఎన్నికల్లో చాలా గలభా జరిగింది. స్పెసిఫిక్ పిటిషన్ ఇవ్వడం, దానిమీద ఎంక్వయిరి జరిగింది. కలెక్టరు గారు జనరల్‌గా, వేగ్‌గా విచారణచేసి అది రాకుండా దాచిపెడితే ఎట్లా ? ఇది స్పెసిఫిక్‌గా కమలాపురంలో జనరల్ ఎన్నికలలో జరిగింది.

Mr. Speaker :- Mr. Ratnasabhapathi, have you got any facts within your knowledge? Kindly bring them to the notice of the Minister.

Sri B. Ratnasabhapathi :- Facts are there in his file, Sir. All these things are within the file.

Sri T. Ramaswamy :- I have read the whole report, Sir.

శ్రీ బి. రత్నసభాపతి :- నేనిప్పుడు చెప్పినవన్నీ ఆ ఫయిల్‌లో వున్నాయి.

Let the petition be read down; the petition, which was the basis for enquiry is there with him. Let him read out.

Mr. Speaker :- Now, the petition was again sent to the Collectoe to enquire and report. He enquired into the matter. Naturally hr must have enquired all these 12 allegations and he held that this charge is proved

Sri T. Ramaswamy :- I have read the whole report, Sir.
నేను ఒక్క సెన్‌టెన్స్‌కూడా దాచలేదు.

శ్రీ బి. రత్నసభాపతి :- మీదగ్గరవున్న పిటిషన్‌లో వుంది. అదికూడా చదవండి.

Mr. Speaker :- Please see that the matter is expedited and see that the report of the Collector is received and the matter is disposed of within as short a time as possible.

శ్రీ బి. రత్నసభాపతి :- ఎక్స్‌ప్లనేషన్‌కు వారికి చాన్స్ ఇస్తున్నారు. మళ్ళీ వచ్చే జనరల్ ఎలక్షన్స్‌లో మళ్ళీ క్యాన్‌వాస్ చేయకుండా ఈలోగానే ఏమైనా చేస్తారా ?

శ్రీ టి. రామస్వామి :- యాజ్ ఎర్లీ యాజ్ పాసిబుల్ చేస్తాను. We will send a reminder also.

శ్రీ బి, రత్నసభాపతి :- డిసెంబరులోగా చేస్తారా ?

శ్రీ టి. రామాస్వామి :- ఇంకా ఎర్లిగానే చేస్తాను.

Sri B. Ratnasabhapathi :- Thank you, Sir.

INTRODUCTION OF "OPEN-BOOK EXAMINATION SYSTEM"

445-

* 1415 Q.-Sri Poola Subbaiah (Yerragondapalem) :- Will the hon. Minister for Education be pleased to state :

whether the Government of Andhra Pradesh have decided to introduce "Open-book Examination system" in our State :

The Minister for Education (Sri P. V. Narasimha Rao) :-

(a) No, Sir.

శ్రీ ఎ. మాధవరావు - ఓపెన్‌బుక్ ఎగ్జామినేషన్ సిస్టమ్‌ను సివిల్ ప్రొసీజర్ వాటిలోకూడా ఎలౌచేస్తున్నారు. ఇక్కడ ఎలౌచేయడంలో వచ్చేనష్టం ఏమిటి ?

శ్రీ పి. వి. నరసింహారావు :- ప్రశ్న ఏమిటంటే "Whether the Govern-

ment of Andhra Pradesh have decided to introduce "Open-book Examination system" అంటే నో అన్నాను. ఇంతవరకు నిర్ణయం చేయలేదు.

శ్రీ ఎ. మాధవరావు :- నిర్ణయంచేస్తే ఇబ్బంది వస్తుందా ?

శ్రీ పి. వి. నరసింహారావు :- దానిగురించి పరిశీలించవలసి వుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ఇచ్చిన నోటులో ఆ భాగంకూడా వుంది. ఎంతవరకు కన్సిడరేషన్‌లో వున్నదో చెబుతారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :- కన్సల్టేషన్‌లో, కన్సిడరేషన్‌లో వుంది. ఇంకా నిర్ణయం కాలేదు.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :- ఓపెన్‌బుక్ ఎగ్జామినేషన్ అంటే ఏమిటో వివరిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :- పరీక్షకు కూర్చొనేవారు తమ ఇష్టమైన పుస్తకాలు తీసుకోవచ్చు. పుస్తకాలు తీసుకున్నా జవాబులు దానినుండి బయటపడవు. రెండు గంటలలో పుస్తకాలుచూసి ఆ ప్రశ్నలన్నిటికి సమాధానాలు వ్రాయడం కష్టం. ఆప్రశ్నలు కూడా అలాగే ఫారమ్ చేయబడతాయి. కావలసింది మెమరి మాత్రమే టెస్టుచేయడం కాకుండా పుస్తకాలలో ఎక్కడవున్నదీ తెలిసివుండాలి. దానిని పరీక్ష చేయాలని ఉద్దేశం.

శ్రీ కె. మునుస్వామి (సత్యవేడు) :- 7, 10 తరగతుల పరీక్షల్లో ప్రవేశపెట్టే ఆలోచన వున్నదా ?

శ్రీ పి. వి. నరసింహారావు :- లేదండీ. అది ఇంకా పరిశీలించవలసివుంది. పెద్దలను కన్సల్ట్ చేయవలసివుంది.

## MISAPPROPRIATION OF EDUCATION GRANTS BY THE CHIRALA MUNICIPALITY

446-

* 1603 (1674-O.) Q.-Sri Pragada Kotaiah (Chirala) :- Will the hon. Minister for Education be pleased to state :

(a) whether it is a fact, that the Local Fund Auditor at Chirala in his education report of the Chirala Municipality has reported, that more than Rs. 30,000 were drawn and misused by the Municipal authorities by manipulating the strength of the teachers in the Municipal Elementary Schools ;

(b) if so, the action taken thereon ?

Sri P. V. Narasimha Rao :-

(a) No, Sir.

(b) Does not arise.

దీనిలో ఇబ్బంది వుంది. కోటయ్యగారు ఏ సంవత్సరానికి సంబంధించి అడిగారో తెలియడంలేదు కనుక సూటిగా సమాధానం చెప్పడం ఇబ్బంది అవుతుంది. మేము 69-70 అని ప్రెజ్యూమ్‌చేసి సమాధానం చెప్పాము.

### DEFECTS POINTED OUT IN AUDIT (EDUCATION) REPORT OF CHIRALA MUNICIPALITY

447-

* 1231 (2050) Q.-Sri Pragada Kotaiah :- Will the hon. Minister for Education be pleased to state :

(a) whether the Assistant examiner or Local Fund Accounts, Guntur has received the Audit (Education) report for the year 1967-70 of the Chirala Municipality ; and

(b) if so, the defects pointed out in the report and the action taken to rectify them ?

Sri P. V. Narasimha Rao :-

(a) The audit report on the Elementary Education Fund Account for the year 1969-70 relating to Chirala Municipality Council was issued by the Assistant Examiner of Local Fund Accounts Guntur to the Secretary of the Municipality for rectifying the defects pointed therein.

(b) A copy of the Audit Report on the Elementary Education Fund Account for 1969-70 of the Municipal Council Chirala is placed on the Table of the House. The replies received from the Municipal Commissioner Chirala are being examined.

## PAPERS PLACED ON THE TABLE OF THE HOUSE

AUDIT REPORT ROC. No. 5812-B1/70, Dated : 31-10-1970

Audit report on the Elementary Education Fund Accounts of Chirala Municipality Council, Ongole District for the year 1969-70.

Name of the Auditor : Sri J. Venkateswarlu, B.Com, District Inspector of L.F. Accounts, Ongole,

Time taken for audit : From 12-8-1970 to 24-10-1970 and 28-10-1970.

The office of the Municipal Chairman was held by Sri Vadde Nageswara Rao, during the year under report.

The office of the Secretary was held by Sri W. P. Deshpande, B A., from 1-4-1969 to 10-11-1969 and Sri M. V. Subba Rao, B.E.,

Municipal Engineer was in charge of the Secretary from 11-11-1969 to 31-3-1970.

The receipts and payments during the year are shown in the abstract of annual account appended together with the opening and closing balances.

The opening alance in the cash book is in agreement with the closing balance of the previous year. A single cash book was maintained for both General and Elementary Education funds during the year. The Closing balance agrees with the consolidated closing balance of the various funds as per the abstract attached to the Account subject to a difference of Rs. 20.39 and agrees with the balance in the Treasury and Bank pass Books after allowing for outstanding cheques and unremitted revenue on hand at the close of the year subject to a difference of 0.50 paise in the treasury Pass Book.

3. Sanctioned Budget Not Produced.

The Elementary Education fund budget duly got sanctioned by Government was not produced for audit. The same would need to be obtained and produced.

4. (a) Pending objections of over two years :-

Vide para 4 (a) of A/R for 1968-69 issued with Roc. 5752/B1, 70 date 27-10-1970.

(b) Pending objections of previous year,

The audit report for 1968-69 was issued on 27-10-1970 with Roc. No 5752-B1/70.

5. Maintenance of special municipal Elementary Schools-Expenditure incurred in excess of grant drawn needs reimbursement /

A sum of Rs, 20,000/- was adjusted to the funds of Chirala Municipal Council during the year 1969-70 towards advance teaching grant for the maintenance of special Elementary Schools as detailed below. An expendituare of Rs, 1,04,985-80 was incurred during the year on the maintenance of specipal elementary Schools; The expenditure incurred from Municipal funds in excess of advance grant adjusted viz., Rs. 14,935-80 would need to be got rembursed.

| | | | |
|---|---|---|---|
| 1. | Proceedings Rc. 185/A9/69, | dated 3-6-69 I Q. | Rs, 18,300-00 |
| 2 | -do- | II Q. | Rs. 18,300-00 |
| 3. | -do- | 1-11-69 III Q. | Rs. 8,000-00 |
| 4. | -do- | 13-1-70 IV Q. | Rs. 45,400-00 |
| | | Total : | Rs. 90,000-00 |

6. Universal Free and Compulsory Primary Education - - continuance of teachers during the year 1969-70 sanction and resolution of the Council not pointed out grant not adjusted;- A sum of Rs. 6,272-35 was spent towards the salaries of the teachers employed under the Scheme Universal free and compulsory education. No amount was adjusted to the funds of the Municipal Council towards grant during the year. The sanction of the competet authority for the continuance of the posts of teachers under the said scheme along with the resolution of the Council for the continuance were not made available for audit. They would need to be produced and action taken to address the District Educational Officer for the adjustment of grant.

7. Opening of a new Urdu Elementry School Recognition wanting ;- In pursuance of Resolution No. 75 dated 29-6-1968 of Municipal Council a single teatcher Urdu Elementary School was opened on 11-7-1968 at Perala Near Mosque transferring one Superfluous post in Urdu Elementary School at Veeraraghavapet Chirla. One Smt. C.Kharinnisa who was working as Assistant in Veerarghavapet was kept incharge of new school. The recognition of the school applied for was not received. Pending receipt of ordes of recognition, the pay and allowances of the teacher are inadmissible in audit.

8. Result of Audit :- The General result of audit my be considered fairly satis factory.

9. Receipts And Charges :- The gross receipts and charges for the year were Rs. 1,22,117-47 and Rs. 1,98,821-93 respectively.

10. Objections Pending :- 48 items of objections invilving a sum of Rs. 3416-28 as detailed below were pending settlement at the close of audit.

| YEAR | NO | AMOUNT |
|---|---|---|
| 1961-62 | 4 | 30-00 |
| 1962-63 | 8 | 593-72 |
| 1963-64 | 2 | 978-19 |
| 1964-65 | 6 | 1,242-49 |
| 1965-66 | 5 | 353-40 |
| 1966-67 | 3 | 150-00 |
| 1967-68 | 13 | 68-56 |
| 1968-69 | 3 | — |
| 1969-70 | 4 | — |
| | Total : | 3,416-28 |

శ్రీ ప్రగడ కోటయ్య :- రిపోర్టులో లోకల్ ఆడిటర్ ఇచ్చిన అబ్జెక్షన్స్ అన్నీ తీసివేసి మళ్ళీ రీరైట్ చేశారు. అది రుజువుకావడం కష్టం. లోతుగా వెడితేగాని తెలియదు. ఇక్కడ స్పష్టంగా వుంది. "The sanction of the competent authority for the continuance of the posts of teachers under the said scheme along with the Resolutions of the Council are not made available for the audit." నేనుచెప్పిన డిఫెక్ట్ వున్నదా లేదా ? అనేది ఆ ఒక్క సెంటెన్స్‌బట్టి అర్థంచేసుకోవచ్చు.

శ్రీ పి. వి. నరసింహారావు :- మీరు తెలిసి అడిగారు, నేను వున్న ఇన్ఫర్మేషన్ చెబుతున్నాను. ఆడిట్ రిపోర్టు వచ్చింది. దానిపై నీ సంజాయిషి ఏమిటి అని అడగటం జరిగింది. ఆయన ఇచ్చిన రిపోర్ట్సు ఇక్కడ ఎగ్జామిన్ అవుతున్నాయని మనవి చేస్తున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య :- డి. ఇ. వో. వెడితే పుస్తకాలు ఇవ్వటానికి నిరాకరించిన తరువాత what is it that they have done. As a matter of fact, what are the powers of the DEO ? Whether the insp[illegible]on has been made or not?

Sri P. V. Narasimha Rao :- How to proceed with the inspection of the records ? If the replies of the Secretar[illegible] [illegible]amind, then, we will take action. This question should have gone to the Municipal Administration Department. It has come to me. I donot know how it has come to me. So far as I know, we will take action only after examining the replies of the Secretary and action will be taken in the Municieal Department, I presume.

Sri Pragada Kotaiah :- I have already referred to the Mnnicipal Administration Department and they have referred it to Education. I have written to the Municipal Administration Department and they asked me to address the Education Department. Subsequently I have written to the Education Department.

శ్రీ పి. వి. నరసింహారావు :- మా ఫంక్స్ అక్కడ ఏమైనా మిస్‌యుటిలైజ్ అయ్యాయా అని చూసి మేము రిపోర్టు చేస్తాము. Action will be taken by the Municlpal Administration Department.

Mr. Speaker :- The Examiner of Local Funds had examind and audited the Municipal Council and then he has pointed out certain defects. Now he has given them certain time for rectification of those defects. Now, after the receipt of the remarks of the Secretary, finally they will take action. That is the procedure.

శ్రీ ప్రగడ కోటయ్య :- ఎలిమెంటరీ. హైస్కూల్స్‌లో ఒక స్టాఫింగ్ పాట్రన్ గవర్నమెంటువారు ఏర్పాటుచేశారు.

మిస్టర్ స్పీకర్ :- ఎకౌంటెంట్స్‌వారు ఆడిట్ చేశారు. చేసిన తరువాత కొన్ని డిఫెక్ట్స్ పాయింట్ అవుట్ చేశారు. వాటిని రెక్టిఫై చేయాలన్నారు. క్లైమ్ ఇచ్చినట్లుగా వుంది. మిగిలిన విషయాలు they will consider after the receipt of the remarks from the Secretary.

శ్రీ జి. లచ్చన్న :- ఎల్. ఎఫ్. డిపార్టుమెంటువారు ఆడిట్ చేశారని మంత్రి గారు చెప్పారు. డి. ఇ. వో. అడిగితే ఏ రికార్డ్సును రెఫ్యూజ్ చేశారు ? ఆ రికార్డ్స్ అసలు ఎల్. ఎఫ్. వారి ఆడిట్‌కు వెళ్ళాయా లేదా ?

శ్రీ పి. వి. నరసింహారావు :- డి. ఇ. వో. రిపోర్టులో లేదు.

శ్రీ జి. లచ్చన్న :- ఇక్కడ చదివారు.

Sri P. V. Narasimha Rao :- I will try to find out whether it is true.

శ్రీ పి. వి. నరసింహారావు :- డి. ఇ. వో. రిపోర్టులో నాకు పుస్తకాలను ఇవ్వలేదు అని లేదు. కోటయ్యగారు చెబితే ఐయామ్ టేకింగ్ దట్ ఇన్ఫర్మేషన్.

శ్రీ జి. లచ్చన్న :- కొన్ని పుస్తకాలు మాకు ఎవైలబుల్‌గా లేవు అని ఆడిటర్‌గారు ఆడిట్ రిపోర్టులో చెప్పిన తరువాత దానిపై ఫర్దర్ యాక్షన్ తీసుకున్నారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :- ఇదినిజమా, ఎందుకు ఇవ్వలేదు అని అడగడం జరిగింది. వారి రిపోర్టు ఎగ్జామిన్ చేస్తున్నారు.

శ్రీ జి. లచ్చన్న :- ఎవరి రిపోర్టు ?

శ్రీ పి. వి. నరసింహారావు :- సెక్రటరి మునిసిపల్ కౌన్సిల్. వారినేకదా అడగవలసింది. వారేకదా పుస్తకాలు ఇవ్వలేదని ఆడిటర్ చెప్పింది ? వారుఇచ్చిన సంజాయిషిని పరిశీలన చేస్తున్నారు. కోటయ్యగారు డి. ఇ. వో. గారికి కూడా పుస్తకాలు ఇవ్వలేదని చెబుతున్నారు. ఐ విల్ చెక్ దట్ ఇన్ఫర్మేషన్. I will ask the D. E. O. whether it is correct that he has refused to accept the books.

BIFURCATION OF SECONDARY EDUCATION FROM JUNIOR COLLEGES

448-

*1080 Q - Sarvasri P. Venkatesam (Dharmavaram) and G. Sivaiah (Puttur) ;- Will the hon. Minister for Education be pleased to state ;

whether there is a proposal to bifurcate secondary education, from Junior Colleges and if so, what are the steps being taken for the additional accommodation like, more class rooms, laboratory halls, etc.?

Sri P. V. Narasimha Rao ;- There is no such proposal at present.

శ్రీ కె. మునుస్వామి:- జూనియర్ కాలేజీలలో ఎటాచ్ అయిన హైస్కూల్స్‌లో వాటిని విడదీస్తామని జూనియర్ కాలేజెస్ ఎస్టాబ్లిష్ చేసినప్పుడే చెప్పారు.

శ్రీ పి. వి. నరసింహారావు :- చెప్పలేదు. 7, 6, 5 క్లాసులు ఎక్కడైనా వాటితో ఎటాచ్ అయివుంటే వాటినితీసి అప్పర్ ప్రైమరిలో కల్పుతామని అన్నాము. The pattern of junior College is classes 8th, 9th and 10th and two classes of Intermediate.

శ్రీ కె. మునుస్వామి :- టీచర్స్ కనెక్టెడ్ విత్ సెకండరీ స్కూల్స్ ఏ మేనేజిమెంటు క్రింద వున్నారు ?

శ్రీ పి. వి. నరసింహారావు :- గవర్నమెంటు క్రింద వున్నారు.

Sri G Sivaiah :- Both the Secondary Education and Junior Colleges have been clubbed together. జూనియర్ లెక్చరర్స్‌ను అసిస్టెంట్ లెక్చరర్స్ క్రింద వేస్తున్నారు. Are they teaching High Schools also?

Sri P. V. Narasimha Rao;- Their assistance is being taken in strengthening the teaching at high schools level also. But they are not regularly teaching high school classes.

Sri K. Muniswamy ;- Why not bifurcate the High Schools?

Sri P. V. Narasimha Rao;- The pattern which we have decided two years ago is that there can be no college for two classes. There will be 5 classes and the Kothari Commission also has said that in some colleges, teaching experience and expertise available should be made available to High School Sections also so that they may be strengthened. Therefore, it is not possible to have as many Junior Colleges as there are High Schools. Within the cluster of High Schools a Junior College will come.

శ్రీ టి. సి. రాజన్ :- కడప, చిత్తూరు జిల్లాలలో సెకండరి గ్రేడుమాత్రం ఇంకా జిల్లాపరిషత్తుల క్రింద పెట్టుకున్నారు. గవర్నమెంటుకు ఇంకా హ్యాండోవర్ చేయలేదు. టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్ విషయంలోకాని, ఆ ఖాళీలను ఫిలప్ చేయడం లోకాని తగాదాలు వస్తున్నాయి. వారికి సంబంధించి ఇతమిత్థమైన పాలసి ఏదైనా ఏర్పాటు చేస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :- పాలసి ఏమిలేదండి. ఇన్‌స్ట్రక్షన్స్ విపులంగా ఇవ్వడం జరిగింది. ఇంతవరకు హ్యాండోవర్ చేయకపోతే హ్యాండోవర్ చేస్తేట్లు చూస్తాము. చాలాచోట్ల హ్యాండోవర్ అయినట్లే నా ఇన్ఫర్మేషన్.

శ్రీ డి. వెంకయ్య (మధిర) :- 6, 7 తరగతులను అప్పర్ ప్రైమరి స్కూల్స్‌లో కలపాలని ఆదేశించారు. లోకల్‌గా హైస్కూల్స్ వున్నాయి. వాటికి ఎటాచ్‌చేస్తే బాగుంటుందేమో ప్రభుత్వం పునరాలోచిస్తుందా ?

శ్రీ పి. వి. నరసింహారావు :- ఎక్కడ దేనికి ఎట్టాచ్ చేయాలనేది స్థానికంగా వున్న పరిస్థితులపై ఆధారపడి వుంటుంది. స్థానికంగా అప్పర్ ప్రైమరి స్కూల్ లేక పోవచ్చు. హైస్కూలు మాత్రమే వుండవచ్చు. అటువంటి పరిస్థితుల్లో ఏ సంస్థకు అయినా ఎట్టాచ్ చేయడం జరుగుతుంది కాని కాలేజీల్లో మాత్రం వుంచవద్దు అని చెప్పాడు.

శ్రీ కె. బుచ్చిరాయుడు :- వెస్ట్‌గోదావరి జిల్లాలో జ్యూనియర్ కాలేజీలు, సెకండరి స్కూల్స్ సెపరేట్‌గా వర్క్ చేసిన మాట వాస్తవమేనా ?

శ్రీ పి. వి. నరసింహారావు :- కొంతకాలం వరకు నడచినమాట వాస్తవమే. 69లో ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చిన తరువాతకూడా ఎవరి సామ్రాజ్యంవారు వదలటానికి సిద్ధపడ లేదు. తరువాత గట్టిగాచెప్పి ఈ సామ్రాజ్యాలు ఏకంచేయడం జరిగింది.

శ్రీ కె. బుచ్చిరాయుడు :- ఈ సంవత్సరం ?

శ్రీ పి. వి. నరసింహారావు :- ఇప్పటికికూడా ఎక్కడైనా వున్నవేమోకాని మా భోగట్టా ప్రకారం అదంతా కంప్లీట్ అయినదనుకుంటున్నాము. ఎక్కడైనా అలా కాలేదని మీరుచెబితే వెంటనే యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- హైస్కూల్స్, జ్యూనియర్ కాలేజెస్ కంబైన్డుగా నడుపుతున్నామన్నారు. స్టాఫ్ పాటర్న్‌లో అక్కడ ఎమ్. ఎస్. సి, ఎమ్. ఎ. వారు వుంటారు. ఇక్కడ బి. ఎ., బి. యస్. సి. వారు చాలు. వారువచ్చి ఈక్లాసెస్‌కు చెబుతున్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు :- ఏ స్థాయికి ఏ క్వాలిఫికేషన్స్‌వారు కావాలో వారేవున్నారు. కాని కాలేజీల్లో చాలా ఎక్కువ క్వాలిఫికేషన్స్‌వున్న టీచర్స్ వున్నచోట హైస్కూల్స్‌లో ప్రాక్టికల్స్ గైడెన్స్‌లో లాభం కలుగుతుందని అలా జరుగుతున్నది.

శ్రీ జి. లచ్చన్న :- సెకండరి ఎడ్యుకేషన్, జ్యూనియర్ కాలేజ్ ఎడ్యుకేషన్ సెపరేట్ చేయడానికి వీలులేదని చెప్పారు. దానిననుసరించి సెకండరి ఎడ్యుకేషన్ స్టాండర్డ్ బలపర్చడంకోసం ప్రతి హైస్కూలులో జ్యూనియర్ కాలేజ్ డెవలప్‌చేసే విధానం అనుసరిస్తారా ?

శ్రీ జి. లచ్చన్న :- హైస్కూల్సు కొన్నిచోట్ల ఉండాలన్నప్పుడు హైస్కూలులో ఎడ్యుకేషను స్టాండర్డుపేరు, జూనియరు కాలేజి ఎడ్యుకేషను స్టాండర్డు వేరుగా ఉంటే విద్యార్థుల విద్యావిధానం దెబ్బతింటుందికదా.

శ్రీ పి. వి. నరసింహారావు :- ఇప్పుడు జూనియరు కాలేజి ఉందనుకోండి. దానికి 5, 6, 10 మయిళ్ళలో 7గాని 10గాని హైస్కూల్సు ఉన్నాయనుకోండి. వాటి పయిన యీ జూనియరు కాలేజి లీడరు షిప్పు వహిస్తుందని అర్థము. ఇంతకి యీ జూనియరు కాలేజీలలో ఉన్న విధానం స్టెబిలైజ్ అయినతరువాత చూడాలి.

శ్రీ బి, పాపిరెడ్డి (అల్లూరు) :- జిల్లాపరిషత్తు హైస్కూల్సుగా పెట్టిన తరువాత బిల్డింగుల విషయంలో ఇబ్బందిగా ఉన్నది. ఆ విషయాలు సరిచేస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :- ఏమీ ఇబ్బందిలేదు. బిల్డింగులన్నీ గవర్నమెంటుకే వస్తాయి,

శ్రీ సి. హెచ్. నాగయ్య :- జూనియరు కాలేజెస్ లో డిమాన్‌స్ట్రేటరు పోస్టులను అసిస్టెంటు లెక్చరర్సుగా చేయాలని పాలసి ఉంది అంటున్నారు. దానివలన ప్రభుత్వానికి ఏమయినా డబ్బుమిగులుతుందా ?

శ్రీ పి. వి. నరసింహారావు:- వేరేప్రశ్న వేయండి. నాకు ఆ విషయం తెలియదు.

శ్రీ యం. బి. పరాంకుశం :- మంత్రిగారికి సమాచారం పూర్తిగా తెలిసినట్లుగాలేదు. శ్రీకాకుళంలోవున్న జూనియరు కాలేజి ప్రభుత్వ స్వాధీనంలో లేదనేది వాస్తవమా ? జిల్లాపరిషత్తు చయిర్మను హైస్కూలులోవున్న బి. ఇడి టీచరులను ట్రాన్సుఫరు చేస్తున్నారు,

శ్రీ పి. వి. నరసింహారావు :- నాకుతెలియదు. కనుక్కుంటాను.

శ్రీ యం. బి. పరాంకుశం :- తెలియకపోతే ఇప్పుడు చెబుతున్నాను. దయచేసి దర్యాప్తు చేయండి.

శ్రీ పి. వి. నరసింహారావు :- అలాగే.

### AFFILIATION OF JUNIOR COLLEGES TO THE UNIVERSITIES

449—

*1170 Q.— Dr. T. V S, Chalapathi Rao (Vijayawada East) :- Will the hon. Minister for Education be pleased to state :

(a) whether it is not a fact that the teachers of the Junior Colleges represented to the Government that they must be affiliated to the respective three Universities in the State ; and

(b) if so, what is the action taken by the Government on such representation ?

Sri P. V. Narasimha Rao :-

(a) The Hon'ble member is presumably referring to the affiliation of the Junior Colleges to the University. No such representation has been received.

(b) Does not arise.

### DAMAGE OF GROUNDNUT CROP IN RAYALASEEMA

450—

*1325 Q.— Sri K. Eswara Reddy ;- Will the hon. Minister for Agriculture be pleased to state.

(a) whether the Government are aware of the fact that groundnut crop in Rayalaseema is completely damaged due to Leaf Webber Pest, Hairy Caterpillar and Dung-beetle which eats away the roots etc ;and

(b) whether the Government will extend the Pest Act to this area also and take necessary preventive measures for its eradication by bearing 3/4ths of the cost of the pesticides leaving the remaining 1/4th to be borne by the ryots ?

The Minister for Agriculture (Sri Kakani Venkataratnam):-

(a) During 1970-71 in Rayalaseema area the pests Red Hairy Caterpillar and Leaf Webber appeared in endemic form, and necessary assistance was given to the ryots to take up Plant Protection Measures.

(b) Government invoked Pest Act during 1970-71 in Kurnool and Anantapur District for the control of leaf webber and 75% subsidy was sanctioned, and under various schemes subsidy was given to the ryots.

ప్రశ్న 450- శ్రీ కాకాని వెంకటరత్నం:- ఎ. 1970-71లో రాయలసీమలో ఎర్రనీరు గొంగళిపురుగు తెగులు, ఆకుపచ్చ పురుగు తెగులు ఉన్నాయి. తగిన సహాయం అందించ బడినది.

బి. ఆకుపచ్చ పురుగు తెగులు నిరోధించడానికి 1970-71లో ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. 75 శాతం సబ్‌సిడికూడ ఇవ్వబడినది.

శ్రీ కె. ఈశ్వరరెడ్డి (ప్రత్తికొండ) :- అందరు రయితులకు ఆసహాయం అందలేదు. మీరుచేసిన సహాయం అందరకు అందితే అందరూ మందులు చల్లుకొనడానికి వీలయేది. కొంతమందికి సహాయం అందుటవలన కొంతమంది మందులు చల్లుకొని కొందరు చల్లలేదు. అందుచేత ఆ వ్యాధి పూర్తిగా పోలేదు, కాబట్టి పెస్ట్‌ఆక్టును అమలు చేస్తారా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :- అందరకు సహాయం అందించారు. కర్నూలు జిల్లాలో నాలుగు లక్షలు శాంక్షను చేశారు. ఇంతలో పెద్దవర్షము పడినందువలన ఆ తెగులు పోయింది.

## CHILLING UNITS

451—

*2071 Q,— Sri S. Vemayya (Sarvepalli) :- Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) number of Chilling Units in the State now ;

(b) whether there are proposals with the Government now to start a Chilling Unit in each district ; and

(c) if not, the reasons therefor ?

Sri Kakani Venkataratnam :-

(a) Nine Sir.

(b) It is proposed to open Chilling Centre or Cooling Centre in each district depending on the Milk potential and the demand for milk from consumers.

(c) Does not arise.

ప్రశ్న 451- శ్రీ కాకాని వెంకటరత్నం:- ఎ. ప్రస్తుతం రాష్ట్రంలో 9 ఉన్నవి. 1971-72 ఆఖరుకు ప్రతి జిల్లాలో కూలింగు సెంటరుగాని చిల్లింగు సెంటరుగాని తయిరీలుగా పెట్టడానికి ఏర్పాటుచేయబడినది. సి. ఉత్పన్నం కాదు.

శ్రీ కె. మునుస్వామి :- పోయినసారి ప్రతి జిల్లాలో ఏర్పాటుచేస్తాము అని హామీ ఇచ్చారు. రాయలసీమలోను సర్కార్సులోనూ స్పెషల్ ఎటెన్షన్ పేచేసి ఏర్పాటు చేయిస్తారా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :- అవసరం అయినచోట పాలు సప్లయి వాగాడున్న చోట్ల ఏర్పాటు చేశారు. అన్ని జిల్లాలలోనూ ఏర్పాటుచేశారు. అన్ని జిల్లాలలోను ఏర్పాటుచేశారు. ఇంకా కొద్దిగా పోప్పే మిగిలితే చేస్తారు.

శ్రీ వై. వెంకట్రావు (వేమూరు) :- అన్ని జిల్లాలలోను చిల్లింగు సెంటర్సు ఏర్పాటు చేస్తామన్నారు. కాని మా తాలూకా గోవాడలో రోజుకు 2000 లీటర్సు పాలు సప్లయి చేస్తారు. అక్కడ ఎందుకు ఏర్పాటు చేయలేదు ?

శ్రీ కాకాని వెంకటరత్నం :- అక్కడ ఏర్పాటు చేయడానికి వీలుకాదు. కనీసం ఒక సెంటరుకు ఒక సెంటరుకు 30 మైళ్ళు ఉంటేగాని ఏర్పాటుచేయడం కుదరదు. గోవాడ దగ్గర అంగలకుదురులో ఒక సెంటరు ఉంది. కాబట్టి మరొకటి గోవాడలో ఏర్పాటుచేయడం కుదరదు. ఒక్కొక్క సెంటరుకు 14 లక్షల రూపాయిలు ఖర్చవుతుంది.

శ్రీ జి. లచ్చన్న :- పాలు సప్లయిచేసే జిల్లాలు ఎన్ని ? ఏఏ జిల్లాలలో ఏ చిల్లింగు సెంటర్సు ఏర్పాటుచేశారు ?

శ్రీ కాకాని వెంకటరత్నం :- కృష్ణా, గుంటూరు, నల్లగొండ, పశ్చిమగోదావరి, మహబూబునగరు, కడప, శ్రీకాకుళం, కరీంనగరు, మైదుకూరు మొత్తం 20 జిల్లాలలోనూ యీ చిల్లింగు సెంటర్సు ఏర్పాటుచేశారు.

శ్రీ జి. లచ్చన్న :- చిల్లింగు సెంటర్సు ఏ ఏ జిల్లాలో ఎక్కడెక్కడ ఉన్నాయి ?

శ్రీ కాకాని వెంకటరత్నం :- కృష్ణాజిల్లా పామర్రు, గుడ్లవల్లేరు. గుంటూరు జిల్లా అంగలకుదురు, మహబూబ్‌నగరుజిల్లా షాద్‌నగరు, మొత్తం 9 చిల్లింగు సెంటర్సు పనిచేస్తున్నాయి. ఇంకా గుంటూరుజిల్లా నరసరావుపేట, పశ్చిమగోదావరి జిల్లాలో భీమవరం, కడపజిల్లా మైదుకూరు. నల్లగొండజిల్లా సూర్యాపేట, మెదక్‌జిల్లా గద్వాల్ ఇటువంటి చోట్ల ఇంకా ప్రారంభిస్తారు.

శ్రీ జి. లచ్చన్న :- కొన్ని జిల్లాలలో లేనట్లుగా ఉంది. ఎందుకని వేయలేదు?

మిస్టర్ స్పీకర్ :- ఫెక్డ్ ప్రోగ్రాం ప్రకారం చేస్తారు.

శ్రీ జి. లచ్చన్న :- ఒక జిల్లా ముఖం చూస్తేగాని మరొకజిల్లా ముఖము చూడరా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :- సభ్యులు పూర్తిగా తెలుసుకోకుండా మాట్లాడితే ఎలాగ ?

శ్రీ జి. లచ్చన్న :- తెలిసుంటే అడగముకాదండి. తెలియకే తెలుసుకోవాలని అడుగుతున్నాము.

శ్రీ కాకాని వెంకటరత్నం :- చిల్లింగు సెంటర్సు అంటె ఎలాగఉంటాయి. కూలింగ్ సెంటర్సు అంటె ఎలాగుంటాయి డైరిస్ అంటె ఎలాగుంటాయి అనేవి తెలుసుకోవాలి.

శ్రీ జి. లచ్చన్న :- క్లాసులు పెట్టండి. మాస్టరులు వద్దనుంచి నేర్చుకుంటాము.

శ్రీ కాకాని వెంకటరత్నం :- నేను చెబుతుంటె తమరు వినకపోతే ఎలాగ ? అధ్యక్షా తమరు పర్మిషను ఇస్తే చెబుతాను,

మిస్టర్ స్పీకర్ :- వారు అడిగిన క్లాసులు ఇవ్వడానికి సాధ్యంకాదు.

### INTRODUCTION OF CROP AND CATTLE INSURANCE SCHEME

452—

*1230 Q.— Sarvasri Pragada Kotaiah and Dhanenkula Narasimham ;- Will the hon Minister for Agriculture be pleased to state ;

(a) whether the Government have decided to introduce crop and cattle insurance schemes in the State ;

(b) if so, what are the details of the schemes; and

(c) whether the crop insurance included the commercial crops also, if not, the reasons therefor ?

Sri Kakani Venkataratnam ;-

(a) No, Sir.

(b) & (c) Does not arise.

శ్రీ కాకాని వెంకటరత్నం :- ఎ. ఇంతవరకూ నిశ్చయించలేదు. బి. మరియు సి. ఉత్పన్నంకావు.

శ్రీ ప్రగడ కోటయ్య :- యీ సందర్భంలో డ్రాఫ్టు బిల్లుకూడ రాష్ట్రప్రభుత్వానికి పంపించామన్నారు. దానిపయిన రాష్ట్రప్రభుత్వ అభిప్రాయాలు కేంద్రానికి పంపి

స్తున్నట్లుగా అప్పుడు వ్యవసాయమంత్రి తిమ్మారెడ్డిగారు కలవిచ్చారు. ఆ డ్రాఫ్టు బిల్లు ఏమయింది ? లేకపోతే ఏమయినా ప్రాజెక్టు స్కీము పెడతారా ? పైలట్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తారా ? ఏమి చేయదలచుకున్నారు ?

శ్రీ కాకాని వెంకటరత్నం :- అధ్యక్షా, ఇది ఏమీ స్టాఫ్‌చేయలేదు. నిన్నటి రోజులలో కమిటీస్‌ని ఇక్కడనుంచి సెంట్రల్ గవర్నమెంటుకు పంపించాము. బిల్లు పెడతాము. పార్లమెంటులో బిల్లు పెట్టేవరకు మనం ఏమీచేయడానికి వీలులేకపోయింది. దానిమీద పదేపదే అడుగుతున్నాము. ఈమధ్యనే ఆలోచనలో ఉందని ప్రకటన కూడా అందరూ చూసిఉంటారు. ఒక నిర్ణయం తీసుకున్నారు. అదెప్పుడు ఇంతవరకన్నా ఇంకేమీ సమాచారంలేదు.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :- దీనియొక్క ప్రాముఖ్యం వేరేచెప్పవలసిన పనిలేదు. నాలుగు సంవత్సరాలనుంచి కూడా ఆలోచిస్తాము ఆలోచిస్తాము అంటున్నారు. అతివృష్టో, అనావృష్టో, తుఫానులో వస్తున్నాయి. రైతులు నష్టపోతున్నారు. అయితే స్పెసిఫిక్‌గా ఒకటి రెండు సంవత్సరాలలో రైతులకు లాభం కనుక వెంటనే ఏమైనా చేస్తారా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :- పదేపదే వ్రాస్తున్నాము, అడుగుతున్నాము, చెబుతున్నాము. ఇదిగో ఆలోచిస్తున్నాము అంటున్నారు.

శ్రీ పి. కోటయ్య :- ఈ ఖర్చును భరించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి ఒక ఒప్పందం కుదరని ఫలితంగానే ఈబిల్లు అంతాకూడా పార్లమెంటు ముందుకు రావడానికి జాగు అవుతున్నదని పత్రికలలో వచ్చింది. దానికి సంబంధించిన అభిప్రాయాలు ఏమిటి ? మన రాష్ట్రప్రభుత్వాన్ని వారు ఏమి అడిగారు ? మీరు ఏమిచెప్పారు ? ఆ స్కీముయొక్క కాస్టు ఎంత ?

శ్రీ కాకాని వెంకటరత్నం :- గౌరవనీయ సభ్యులు చెప్పినట్లుగా రాష్ట్రప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి అభిప్రాయభేదాలు లేవు. అసలు ఆ ప్రశ్నరాదు. అది ఆలోచనచేసి మేము ఒకబిల్లు పెడతాము. మేము పెట్టిన తరువాత రాష్ట్రాలలో అమలుజరుపుకోవాలని అంటున్నారు. అందులో మనరాష్ట్ర ప్రభుత్వానికి సెంట్రల్ గవర్నమెంటుకు ఏమీ అభిప్రాయభేదాలు లేవు.

శ్రీ వై. వెంకటరావు :- మంత్రిగారుకూడా చాలాసార్లు మాట్లాడుతూ గ్రీన్ రివల్యూషన్ రావాలి, వైట్ రివల్యూషన్ రావాలని చెబుతున్నారు. మరి క్రాప్ అండ్ క్యాటిల్ ఇన్‌సూరెన్స్ లేనిది గ్రీన్ రివల్యూషన్, వైట్ రివల్యూషన్ ఎట్లా సాధ్యమో మాకుతెలియదు. అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకొనివచ్చాము. మీరు సెంట్రల్ గవర్నమెంటును ఎందుకు ఇంప్రెస్‌చేసి తొందరగా తీసుకొనిరారు ?

## CONSTITUTION OF "STATE TRANSPORT APPELLATE TRIBUNAL"

453—

*2259 Q.— Sri S. Vemayya :- Will the hon. Minister for Transport be pleased to state :

(a) whether it is a fact that the Government constituted a State Transport Appellate Tribunal with effect from 1-4-1971 ; and

(b) if so, the reasons for constituting the Tribunal ?

The Minister for handlooms co-operative Textile mills deputised the Minister for Transport and answered the question (Sri A. Bhagavantha Rao) :-

(a) Yes, Sir.

(b) With reference to Section 64 (2) of the Motor Vehicles Act as amended by the Motor Vehicles (Amendment) Act, 1969, which came into force from 1-4-1971, the Government constituted a State Transport Appellate Tribunal to hear and dispose of appeals and Revision petitions under the Motor Vehicles Act.

శ్రీ జి. శివయ్య :- ఈ ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటులో బస్ రూట్సు ఇస్తున్నారు. వాళ్ళు ఏమో స్టేకు వెళ్ళిపోతున్నారు. సంవత్సరాల తరబడి బస్ దొరకడంలేదు. It is not plying అందుచే ప్రభుత్వంవారు వాటిని ఏమైనా రెక్టిపై చేస్తారా ? —

శ్రీ ఎ. భగవంతరావు :- ఇది స్టేట్ ట్రాన్సుపోర్టు ఎప్పిలేట్ ట్రిబ్యునల్ కాన్‌స్టిట్యూట్ చేయడం గురించి.

Sri G. Sivaiah :- You may bring 100 tribunals. The result is that no bus is plying on the road What have you got to answer for it?

Sri A. Bhagavantha Rao :- I don't understand that made him to be emotional.

Sri G. Sivaiah :- You go in Chevrolet cars. We wait for buses for hours together. What steps this Government will take to rectify these defects and to see the buses are permitted to ply.

మిస్టర్ స్పీకర్ :- శివయ్యగారు పడేబాధలు వారికి తెలుసు. మినిస్టరుగారికి ఏమితెలుస్తుంది కారులో పోయేవారికి. అందుకే వారు వుద్రేకంగా చెప్పవలసి వస్తున్నది.

Sri C. V. K. Rao :- There is no fault of missing bus by Mr. Sivaiah.

శ్రీ జి. వెంకటరెడ్డి :- మామూలుగా ఈ బస్‌రూట్సు పర్మిట్ వ్యవహారం గురించి స్టేట్ ట్రాన్సుపోర్టు అథారిటీ ఉంది. దానికి స్పెషల్‌గా సెక్రటరీకి పవర్సు ఉన్నాయి. ఇదివరకు ఈ చిన్న చిన్న కేసులను డిస్‌పోజు చేయడానికి ఎస్. టి. ఏకు కూడా పవర్సు ఉన్నాయి. What are the reasons for constituting the State Tribunal or authority now and what is the difference between the powers conferred on the S. T. A. and the Tribunal?

శ్రీ ఎ. భగవంతరావు :- ఇది సెంట్రల్ గవర్నమెంటు మోటార్ వెహికల్సు యాక్టు 1969 ఎమెండుమెంటు చేయడంచేత ఆ ఎమెండ్‌మెంటు ప్రకారంగా

this State Transport Appellate Tribunal was constituted. This is a one-man Tribunal not less than the rank of a district Judge. All the appeals and revisions go to this Tribunal for decision.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అప్పీలు అన్నారు దానిని. ఏ స్టేజినుంచి అప్పీలుకు వెళుతుంది. డిస్ట్రిక్టు రీజనల్ ట్రాన్సుపోర్టు అథారిటీమీదనా లేకపోతే స్టేట్ ట్రాన్సుపోర్టు అథారిటీమీదనా, స్టేట్ ట్రాన్సుపోర్టు కమీషనర్ మీదనా ? దేనిమీద వెళుతుంది అది ?

శ్రీ ఎ. భగవంతరావు :- యిప్పుడు ఆర్. టి. ఏ, ఎస్. టి. ఏ అథారిటీస్ ఉన్నాయి. ఏఏ స్టేజెస్‌లో ఎక్కడెక్కడ అప్పీల్సు వెళ్లాల, రివిజన్సు వెళ్ళాలా అనేటటు వంటివి It was referred to the Law Department Law Department has issued a good number of things. 1, 2, 3, 4 అని ఏ స్టేజిలో ఉన్న అప్పీల్సును డిస్మిస్ చేయడానికి అవకాశం ఉన్నది అన్న విషయాన్ని చర్చించి ఒక మెమో ఇస్యూచేసినాము. ఆ మెమో ఇస్యూచేసిన ప్రకారంగా again that matter was referred to Advocate General for final decision on the matter. 1-4-71కు ఈ స్టేట్ ఎప్పిలేటు ట్రిబ్యునల్ కాన్‌స్టిట్యూట్ అయింది కాబట్టి ఆ డేట్‌నాటికి లేక పోతే తరువాత ఫైలుచేసిన ఎప్పీల్సు ఎక్కడెక్కడ డిస్పోజు చేయాలన్నది వారు ఫైనల్‌గా చేయవలసిన విషయం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అది తేలేంతవరకు ఆయనకు జీతం ఇస్తే ఇచ్చారు. అభ్యంతరంలేదు. ఆయనను ఆఫీసులో ఖాళీగా కూర్చోమనండి. మీరు వ్రాసినది చదవడానికి టైము పడుతుంది కనుక టేబుల్‌పైన పెట్టండి ఆ రికమండేషన్సు అన్నీ.

శ్రీ ఎ. భగవంతరావు :- లా డిపార్టుమెంటు ఇచ్చినటువంటి వివరాలన్నీ టేబుల్‌పైన పెడతాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ఆపుతారా అసలు. మీరు ఏమీ డెసిషన్ ఇవ్వకుండా ఎప్పీలు పెడితే ఏమౌతుంది ? స్టే అవుతాయి. Let the functioning of the Tribunal be stayed.

శ్రీ ఎ. భగవంతరావు :- ఆపవలసిన అవసరంలేదు. ఎందుకంటే ఇది లీగల్ డిపార్టుమెంటు ఒపీనియన్ తీసుకొని ఆ బేసిస్‌మీద ఇస్యూచేసిన ఆర్డర్ కాబట్టి అది ఆప వలసిన అవసరంలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ఇవ్వలేదు. మళ్ళీ అడ్వకేటు జనరల్‌కు పంపించారు. కనుక అది కన్‌సల్‌టేషన్సులో ఉంది. కన్‌సల్‌టేషను సమయంలో గనుక ఏమైనా ఎగ్జిక్యూషన్‌కు పోయి అక్కడ స్టే యిస్తే శివయ్యగారు చెప్పినట్లు బస్‌లు ఆగిపోతున్నాయి.

శ్రీ ఎ. భగవంతరావు :- తొందరగా తెప్పిస్తాము. Nothing will happen before that.

శ్రీ జి. లచ్చన్న :- అధ్యక్షా ఇప్పుడుఉన్న పద్ధతి తమకు తెలిసిందే. జిల్లా అధారిటీమీద కమీషనర్ స్టేట్ ట్రాన్సుపోర్టు అప్పీలు విచారణ చేస్తున్నారు. స్టేట్ ట్రాన్సుపోర్టుమీద ఇప్పుడు గవర్నమెంటు చూస్తున్నారు. ఇప్పుడు ఈ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసినందువల్ల గవర్నమెంటు అప్పీలు విచారణచేసే పరిస్థితి ఇక ఉండనే ఉండదా అన్నవిషయం స్పష్టపరుస్తారా ?

Sri A. Bhagavantha Rao;- Tribunal's decision is final.

శ్రీ జి. వెంకటరెడ్డి (పరచూర్) :- బస్‌రూట్సు విషయం వచ్చేసరికి ఆర్. టి. ఏ డిసైడు చేస్తుంది. ఎస్. టి. ఏ కి అప్పీల్ ఉంది. తరువాత గవర్నమెంటుకు అప్పీలు ఉంది. ఈ స్టేట్ ట్రిబ్యునల్ అధారిటీకి బస్‌రూట్సు ఇచ్చే ఫైనల్ అధారిటీ ఎస్. టి. ఏ మీదనే ట్రిబ్యునల్‌కు ఏమైనా అధికారం ఉందంటారా ? గవర్నమెంటుకు అధికారం ఉందంటారా దీని ప్రకారం In the case of permit to be given to a private operator for plying the bus on S T. A.'s decision, to whom we have to appeal?

శ్రీ ఎ. భగవంతరావు :- ఈ ట్రిబ్యునల్‌కు ఎప్పీలు చేయాలి.

శ్రీ కె. మునుస్వామి :- ఎప్పీలు సంవత్సరాల తరబడి జరగడం అట్లాఉంచి ఇమిడియట్‌గా బస్‌రూట్సును ఏర్పాటు చేయడం ప్రజల సౌకర్యంకోసం అవసరంకదా. దీనిలో పెట్టినప్పుడు వెంటనే కొన్నిమాసాలు, కొన్నిసంవత్సరాల తరబడి అలాగే ఆగి పోతున్నాయి. అప్పీలు పెండింగు ఉండగా బస్‌లను రన్‌చేయడానికి వెంటనే రూల్సు రిలీజ్‌చేసే అధికారాలు ఏమైనా కల్పిస్తారా ?

Sri A. Bhagavanta Rao :- That has to be gone into legally. All these things have a legal bearing.

శ్రీ సి. వెంగయ్య (మార్కాపూర్) :- బస్‌రూట్లు రావాలి రావాలని మేము ఎమ్. ఎల్. ఏ సుగా రిప్రజంటు చేస్తూఉంటాము. ఆఖరుకు రూటు సేంక్షను అవుతుంది. అది రూటుఅవుతూ ఉండగానే స్టే తీసుకొని వస్తున్నారు. కనుక హైకోర్టు స్టేయిస్తే ఏమీ బాధలేదు. యిక్కడనే మంత్రులు స్టే యివ్వడం, ట్రిబ్యునల్ స్టే యివ్వడం ఈ విధంగా జరిగి అక్కడ ప్రజలకు యిన్‌కన్వీనియన్సు జరుగుతుంది. కాబట్టి గవర్న మెంటు లెవెల్సులో స్టే యివ్వకుండా ఏదైనా ఏర్పాటు చేస్తుందా ?

మిస్టర్ స్పీకర్ :- స్టే యివ్వకుండా చేయాలంటే గవర్నమెంటుకు అసలే అధి కారాలు లేకుండాచేస్తే అది వేరేసంగతి. గవర్నమెంటుకు అధికారం ఉన్నప్పుడుచేస్తే దట్ ఈజ్ దైర్ డిస్‌క్రిషన్. ఏ సందర్భంలో వాళ్ళు యివ్వకూడదనే విషయాన్ని గురించి As against that if any party is aggrieved, he can go in writ petition.

Shri Konda Lakshman Bapuji (Bhonagiri) :- He is asking the

Government's policy. It is for the Speaker's remarks. I am sorry Even though the Government may have got right but the Government should not exercise that right. Because the people are put to inconvenience, it is for the Government to explain, and not for the Chair. I am very sorry, Sir, the Speaker should not reply to the question. If necessary, you disallow, but don't reply to the question. What is it ? The Minister has to reply and you are replying ?

Mr. Speaker :- I am so glad you have taken the matter. But whatever it is.

Sri Konda Lakshman Bapuji :- It is unfair on the part of the Speaker to reply to the question.

Mr. Speaker :- Do not think the Speaker is here simply.

Sri Konda Lakshman Bapuji :- Do not answer the question.

Mr. Speaker :- The question that is put must be relevant. It is only then the Speaker allows. If it is not relevant.— —

Sri Konda Lakshman Bapuji :- Then disallow; do not reply.

Mr. Speaker :- That is what I am explaining. It need not be answered. Well, the Speaker is not sitting here as a dummy. He has to decide whether it is relevant or not. (INTERRUPTION BY SRI KONDA LAKSHMAN BAPUJI) Do not dictate what the Speaker should do.

Sri Konda Lakshman Bapuji :- I am not dictating. It is a matter of our right. It is not dictation. I have freedom to express-

Mr. Speaker :- It is for the Speaker to decide what the member has to say.

Sri Konda Lakshman Bapuji :- If the Speaker does something wrong, we have to point out. Why do you think it is dictation ;

Mr. Speaker :- Kindly sit down.

## INCLUSION OF CERTAIN AREAS IN PRATHIPADU FIRKA IN THE AYACUT UNDER NAGARJUNA SAGAR PROJECT RIGHT CANAL

454—

*885 Q.- Sri M. Ch. Nagaiah (Prathipadu) :- Will the hon Minister for Irrigation be pleased to state :

(a) whether Prathipadu, Mallayapalem, Gorijavolugunta-palem, Abbineniguntapalem, Ravipadu villages etc. in Prathipadu firka of Guntur Taluk and District have been include under the Nagarjunasagar right canal and ;

(b) if not; when they will be included ?

The Minister for Irrigation (Sri S. Sidda Reddy) :-

(a) Certain extents of lands in Prathipadu, Mallayapalem and

Ravipadu villages have been included under the ayacut of Naga rjunasagar Right Canal. The other villages were excluded from the ayacut completely as good tobacco growing areas.

(b) The question of including some of the tobacco growing areas under the ayacut having regard to the availability of water is under consideration of the Government.

శ్రీ శీలం సిద్దారెడ్డి :- ఎ) ప్రత్తిపాడు, మల్లాయపాలెం, రావిపాడు గ్రామాలలో కొంతభాగాన్ని నాగార్జునసాగర్ కుడికాల్వక్రింద చేర్చడం జరిగింది. మిగతా గ్రామాలలో మంచిపొగాకు పండే గ్రామాలు చేర్చబడలేదు. బి) ఆయకట్టులో ఆభూములను చేర్చేవిషయం ఆలోచించవలసి వుంది.

శ్రీ ఎమ్. చిననాగయ్య :- దాదాపు మూడు సంవత్సరాలనుంచి సిద్దారెడ్డిగారికి తెలుసు. మా జిల్లాలోని గ్రామాలలో నుంచి రిప్రజెంటేషన్స్ యిచ్చాము. పూర్వంఉన్న అంగాలెసెస్ ప్రకారం మంచిపొగాకు పండుతున్నదా అనేది పట్టించుకోకుండా, ఆ భూమి ఉపయోగపడక పొగాకువేసినా ఎవరూ కొనేపరిస్థితిలో లేక ఆ భూములు పనికిరాకుండా పోయే పరిస్థితిలో ఉన్నాయి. మెట్టకు, మాగాణికికూడా ఉపయోగపడని పరిస్థితిలో ఉన్నాయి. రైతులు చాలాయిబ్బంది పడుతున్నారు. వెంటనే ఆయకట్టులో చేర్చేదానికి చర్యతీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ శీలం సిద్దారెడ్డి :- రిప్రజెంటేషన్స్‌మీద ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. ఆయకట్టులో చేర్చడానికి వెంటనే జరుగుతుందో, జరగదో చెప్పలేను. యిది ఆలోచిస్తున్నాము.

శ్రీ జి. లచ్చన్న :- ఆమూడు గ్రామాలు ప్రత్తిపాడు మలాయపాలెం, రావిపాడు గ్రామాలలో కొన్నిభూములు చేర్చబడ్డాయి, కొన్నిభూములు చేర్చబడలేదు అని అన్నారు. ఈ నిర్ణయం కాకముందు రిప్రజెంటేషన్స్ ఉన్నవని నా విశ్వాసం, ప్రక్కనే వున్నపొలం మాగాణీ పొలంకనుక మంచిపొగాకు పండుతుంది అన్నది ఎక్స్‌పర్టు ఒపీనియన్‌మీద అనుకున్నది కాని సాధారణ ప్రజలకుకూడా తెలుసు. మాగాణీ భూమిమీద మంచిపొగాకు, దొరపొగాకు పండదు. రెంటికీచెడ్డ రేవడిక్రింద యీ భూములున్నాయి. కాబట్టి పరిశీలన అన్నది త్వరగాచేస్తే బాగుంటుంది.

శ్రీ శీలం సిద్దారెడ్డి :- ఎక్స్‌పర్ట్సు ఒపీనియన్ ప్రకారం యిదివరకు చేయడం జరిగింది. మేముచేసినదికాదు.

శ్రీ జి. లచ్చన్న :- ఎక్స్‌పర్ట్సు కొంత మంచిపొగాకు పండుతుంది. కొంత పండదని ఒపీనియన్ యిచ్చారా ?

శ్రీ శీలం సిద్దారెడ్డి :- ఏ భూములు మంచిపొగాకు పండుతాయన్నది చెప్పారు. గవర్నమెంట్ ఆఫ్ యిండియా ఎక్స్‌పర్ట్సు కమిటీ, సెంట్రల్ వాటర్ కమీషన్‌వారు

కొన్ని సలహాలు యిచ్చారు. ఆ సలహాలలో అట్లా చేయడం జరిగింది. యిట్లాంటి భూమి మూడులక్షల డబ్బయివేల ఎకరాలు ఉంది. కాస్తోకూస్తో అయితే, 5 వేలు. 10 వేలు ఎకరాలు అయితే చేయాలంటే చేయవచ్చు. వీటికి నీరుఉండాలి. తగిన ఏర్పాట్లు చేసుకోవాలి అందువల్లనే యీ ఆలోచన.

Mr. Speaker :- Answers for the other question will be placed on the Table of the House. excepting Question No. 457 and 459.

## AMOUNT KEPT UNDER SUSPENSE ACCOUNT BY THE DEPUTY CHIEF ACCOUNTANTS

457—

*637 (1764) Q.- Sri T. C. Rajan :- Will the hon. Minister for Power be pleased to state :

(a) the total amount which remains under suspense paid by consumers with each Deputy Chief Accountant in the State at present :

(b) what is the decision taken by the Board to adjust this money towards consumers arrears ; and

(c) the reason for keeping this amount in suspense account and total amount thus pending in the State ?

The Minister for Power (Sri V- Krishna Murthy Naidu) :-

(a) Rs. 26,301-11 paise.

(b) The Andhra Pradesh State Electricity Board has decided to ssue seven days' notice and link up the service connection number on production of proof of payments by consumers.

(c) The amount under suspense relates to the account left uinlinked due to non-furnishing service connection number and distribution in Money Order coupon while remitting the amounts by the consumers.

శ్రీ టి. సి. రాజన్ :- అధ్యక్షా, నేను స్టేట్ వైజ్ కూడా ఎంతఉంది అని అడిగాను. మంత్రిగారు దానికి సమాధానం చెప్పలేదు. సర్వీస్ నంబర్లు రూపన్స్ తీసుకువస్తే అడ్జెస్ట్ చేస్తామన్నారు. ప్రభుత్వం ఆ డేట్‌ను చూసుకొని ఎమ్. ఓ. కూపన్లు ప్రకారం పోస్టుఆఫీస్‌కు రిఫర్ చేస్తే బాగుంటుంది. పోస్టుఆఫీసులనుంచి వచ్చిన ఎమ్. ఓ.ల సొమ్ము జమచేయడం జరిగింది. కాబట్టి పోస్టుఆఫీసుల నుంచి ఇన్‌ఫర్మేషన్ తీసుకొని దానిని అడ్జెస్ట్‌చేస్తే బాగుంటుంది. చిత్తూరు జిల్లాలో ఎంత వీరిసొమ్ము నిల్వఉన్నదో చెబుతారా ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :- నేను యిచ్చిన ఫిగర్ రాష్ట్ర మొత్తంలోవున్న ఫిగర్. ట్రిబ్యునల్ కాలంలో అక్కడచేసే బిల్ కలెక్టర్స్. క్లర్క్స్ లేనందువల్ల యివన్నీ అకౌంటు ఫర్ కాలేదు. రైతులు డబ్బు ఎమ్. ఓ. లలో పంపించారు.

ఎమ్. ఓ. లో బిల్ నంబర్. సర్వీస్ నంబర్ లేకుండా పంపడంవల్ల వీటిని సస్పెన్స్ అక్కౌంట్‌లో పెట్టడం జరిగింది. మరల నోటీస్ యివ్వడం జరిగింది. ఎమ్. ఓ. ప్రకారంగా మరల అడ్జెస్ట్ చేయడం జరిగింది. మొత్తం 26,300 రూపాయలు యిప్పటికి అడ్జెస్ట్ చేసారు. ఇంకా అడ్జెస్ట్‌మెంట్స్ జరుగుతున్నాయి. ఎవరికీ డిస్‌కనెక్షన్ ఎఫెక్ట్ కావడంలేదు. ఇవి యింకా ఎక్కడెక్కడ ఉన్నాయంటే నరసరావుపేటలో డిప్యూటీ ఛీఫ్ అక్కౌంటెంట్ ఆఫీస్‌లో 297 రూపాయలు. నెల్లూరు Dy, అక్కౌంటెంట్ ఆఫీస్‌లో 1,967-06 పైసలు. తిరుపతి Dy ఛీఫ్ అక్కౌంటెంట్ ఆఫీస్‌లో 410-51 పైసలు. ప్రొద్దుటూరులో 1,624-24, వరంగల్‌లో రూ. 15,707-14 లు, కరీంనగర్‌లో 6,299 రూపాయలు ఉన్నాయి.

శ్రీ టి. సి. రాజన్ :- నేను ఆ వివరాలు అడగలేదు. కన్స్యూమర్స్ గ్రామాలలో లెక్కలు చూసుకోవడం చాలాకష్టం అవుతుంది. పర్టిక్యులర్ డేట్ మీదగ్గర ఉంది. పోస్టు ఆఫీస్ దగ్గరనుంచి వివరాలు తెలుసుకొని వారి అక్కౌంట్స్‌కు అడ్జెస్ట్ చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :- పోస్టుఆఫీసుల నుంచి తెలుసుకోవడం సాధ్యంకాదు.

శ్రీ టి. సి. రాజన్ :- ఎమ్. ఓ. లు డేట్ ప్రకారం మీ దగ్గర ఉన్నాయి కదా ?

SANCTION OF A PUMPING SCHEME AT KURUGUNTLAPALLI VILLAGE

459—

*779 Q.- Sri B. Ratnasabhapathi :- Will the hon. Minister for Minor Irrigation be pleased to state :

(a) whether it is not a fact that there is a proposal for a pumping scheme at Kuruguntlapalli village in Sidhout Taluk, Cuddapah District pending for a long time ;

(b) if so, what are the reasons for the delay : and

(c) whether the sanction of the scheme will be expedited at least now ?

The Minister for Minor Irrigation (Sri V. Purushotam Reddy):-

(a) Yes, Sir.

(b) Investigation for the above scheme was taken up in 1965 and an estimate was prepared for Rs. 3.08 lakhs. It was dropped in July 1966 as the scheme did not satisfy the criteria prescribed for Lift Irrigation Schemes. Subsequently a feasible scheme was prepared and submitted by the Chief Engineer (Minor Irrigation) in June, 1971.

(c) It is under consideration.

శ్రీ బి. రత్నసభాపతి :- మంత్రిగారివద్ద పూర్తి వివరాలున్నట్లులేదు. చీఫ్ ఇంజనీర్‌గారు సబ్మిట్ చేశారన్నారు: గవర్నమెంటుకు వచ్చింది. అది feasible scheme, it will be taken up immediately అన్నారు. డ్రౌట్ కండిషన్స దృష్ట్యా చీఫ్ ఇంజనీరు రికమెండ్ చేశారు. ఫైనాన్షియల్ ఎస్టిమేట్ కూడ తక్కువ. ఆస్కీమును త్వరగా టేకప్ చేస్తారా ? అది రాయలసీమ అభివృద్ధి కార్యక్రమాలలోకూడ చేర్చబడింది.

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :- చీఫ్ ఇంజనీరు ఆ స్కీమును గవర్నమెంటుకు సబ్మిట్ చేశారు. 72-73 రూరల్ వర్క్సులో తీసుకోవలసి ఉన్నది. వెంటనే తీసు కొనుటకు అభ్యంతరంలేదు.

(QUESTION POSTPONED FROM 9-8-71)

Enhancement of the Price of Milk in Hyderabad

330—

*1244 Q.- Sri Badri Vishal Pitti, M. L. A. :- Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether the price of milk being supplied by the Milk Project in Hyderabad City, has been enhanced from September, 1970;

(b) if so, the extent to which it has been enhanced and the reasons therefor ; and

(c) the price of milk in January, 1967 and the enhanced rates thereafter, together with the dates on which the same has been enhanced ?

Sri Kakani Venkataratnam :-

(a) No, Sir.

(b) Does not arise.

| Period. | Standardised 5% (4.5% fat) Buffaloe Milk depending on seasonal conditions. | Tonned Milk. (3% fat). | Whole Milk (6% fat). |
|---|---|---|---|
| Upto 25-1-1967. | 1-00 | 0-80 | — |
| From 26-1-1967. | 1-20 | 1-00 | — |
| From 15-5-1967. | 1-20 | 0-96 | — |
| From 1–5-1968. | 1-26 | 1-00 | — |
| From 2-11-1969. | | | 1-40 |
| From 7-4-1971. | 1-28 | 1-04 | 1-40 |

శ్రీ కె. వెంకటరత్నం :- ఎ) లేదండి. బి) ఉత్పన్నంకాదు. సి) 1967 జనవరి 25 వరకు ధర రూ. 1. 1967 జనవరి 26 నుంచి 30-4-1968 వరకు సీసాలలో

సప్లయిచేసిన పాలు లీటరు రు. 1-20 లు. 1968 మే 1 నుంచి 1971 ఏప్రిల్ 6 వరకు సీసాలలో సప్లయిచేసిన పాలు లీటరు రు. 1-26 లు. 1971 ఏప్రిల్ 7 నుండి లీటరు రు. 1-28 లు.

## II SHORT-NOTICE QUESTIONS AND ANSWERS

### Transfer of V. L. Ws From Kothagudem Samithi

460-A

*S. N. Q. No. 2486-H. Sarvasri N. Ramachandra Reddy (Dhornakal) T. Purushotham Rao & P. Narasinga Rao : Will the Hon'ble Minister for Panchayat Raj be pleased to state :

(a) is it a fact that all most all the V. L. Ws working in Kothagudem Samithi of Khammam District have been transferred enmasse to Adilabad District by issuing orders direct from the Government ; and

(b) if so, the reasons therefor ?

The Minister for Panchayat Raj :- Sri T. Ramaswamy

(a) 5 Village Level Workers-four to Adilabad District and one to Nizamabad District-have been transferred out of 10 Village Level Workers working in the Samithi.

(b) The matter is sub-judice.

Sri N. Ramachandrareddy :- Whether the orders have been issued direct from the Government ? That supplementary has not been answered.

శ్రీ టి. రామస్వామి :- ఇక్కడనుంచి వెళ్ళింది. తరువాత - వారందరూ హైకోర్టుకు వెళ్ళారు - కారణాలు చెబుతాను.

Sri N. Ramachandrareddy :- What are the reasons for the Government to issue direct orders without consulting the Samithi President ?

Sri T. Ramaswamy :- First of all, the matter is sub judice.

Sri N. Ramachandra Reddy:- That is a later stage. The sub judice question comes later. What are the reasons which weighed with the Government to issue direct orders ?

Sri Thota Ramaswamy :- These people were there for a long time. వారక్కడ 1957, 58, 59 నుంచీ వున్నారు. ఇతర జిల్లాల వారున్నారు. వారి మీద కంప్లయింట్సు ఉన్నవి - They are taking part in politics అని కంప్లయింట్సు ఉన్నవి.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :- ట్రాన్స్‌ఫర్ జరిగినప్పుడు సాధారణంగా సమితి ప్రెసిడెంటును కన్సల్ట్ చేస్తారు. ఈ విధంగా వీరి విషయమై చేశారా ? లేదా ? Is there no rule or convention that the N. G. G O. as far as possible should not be transferred to other Districts?

Sri T. Ramaswamy :- Sir, nobody was consulted.

Mr. Speaker :- According to him, as per the policy followed, the Samithi President or the concerned officer whoever it mya be generally must be consulted before the transfers are effected

శ్రీ టి. రామస్వామి :- జనరల్‌గా కన్సల్ట్ చేయడంలేదు.

Sri N. Ramachandra Reddy :- What is the rule position and the convention ?

శ్రీ టి. రామస్వామి :- ఇక్కడివారుకూడా యితర జిల్లాలలో వున్నారు.

Mr. Speaker :- Generally if any officer is working in a samithi, the Pretident of the Samithi or the concerned person should be consulted. There is no rule or any such thing to be observed before effecting any transfer. He says he has not consulted.

Sri M. Manickrao (Thandur) Is it the policy followed only for the transfer of V. L. Ws that direct orders of the Government are given ? Such a practice is not followed in other States. The Collector or the officer manning the zilla parishads have to give instructions to the samithies. There is such a practice in all the States. Particularly in this Kothagudem Samithi, they were transferred completely on a political basis The facts given by the Minister are different. The Samithi President has contested for M. P. Somebody must have complained to him, and the result was they were all transferred in one stroke. Is this policy limited only to this District, or are you going to transfer all the V. L. Ws. from the secretariat?

Sri T. Ramaswamy :- First of all, all the V. L. Ws. were not trensferred. 5 out of 10 were transferred; the other people also working in other Districts but belonging to Khammam have put in request to come here. వారు ట్రాన్స్‌ఫర్ చేయవలెనని రిక్వెస్ట్ చేశారు. 1957, 1958, 59 నుంచీ, చాలకాలంనుంచి అక్కడ వున్నారు. అందువల్ల వారిని ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇందులో కన్సల్టు చేయలేదు.

శ్రీ కె. లక్ష్మణ్‌బాపూజి :- అయిదుగుర్ని అదిలాబాదు డిస్ట్రిక్టుకు. ఆ ఒక్క డిస్ట్రిక్టుకే ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేయబడ్డారు ?

శ్రీ టి. రామస్వామి :- అయిదుగుర్నీ అదిలాబాదుకు చేయలేదు, ఒకర్ని నిజామాబాదు జిల్లాకు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఖమ్మం వారిని యిక్కడకు తీసుకువచ్చారు.

శ్రీ పి. నరసింగరావు (హుజూరాబాద్) :- ఆ జిల్లాలో పనిచేసేవారిని విదిన్ ది డిస్ట్రిక్టు ట్రాన్స్‌ఫర్ చేస్తే అర్థంవుంది. కాని ఈ విధంగా wholesale transfer

చేయడంకు పొలిటికల్ కారణాలుతప్ప వేరే ఏమి కనబడటంలేదు. వారంతా వేరే జిల్లా వారని అంటున్నారు. ఇప్పుడు వీరు ఖమ్మంజిల్లా వారేనా ? కాదా ?

శ్రీ టి. రామస్వామి :- ఈ అయిదుగురు ఖమ్మంజిల్లాలో పదేళ్ళనుంచి వుంటున్నారు. వారిమీద కంప్లైయింట్స్ వున్నవి. ఇప్పుడు రిట్‌పిటిషన్ కూడా వున్నది. ఇంకా వివరాలలోకి పోవడానికి వీలులేదు.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :- రిట్‌పెటిషన్‌కు ముందు జరిగిన కార్యక్రమం గురించి అడుగుతున్నాను. Is there any convention or rule that N. G. Os. should be transferred from one district to another? Whether the Samithi President has not been consulted; if so, why he has not been consulted, we would like to know

Sri T. Ramaswamy :- As far as I know there is no such rule.

శ్రీ జి. లచ్చన్న :- ఎక్కువ సంవత్సరాల నుంచి ఒకేచోట వున్నారు కాబట్టి వారిని మార్చడం తప్పనిసరని భావిస్తున్నారు - ఆరోగ్యకరమని - అది యితర జిల్లాలలో కూడ చాల సంవత్సరాలుగా వుంటున్నవారికి వర్తిస్తుందా ? లేక అది ఖమ్మంజిల్లా వరకేనా ?

శ్రీ టి. రామస్వామి :- యిక్కడ వీరిమీద కంప్లయింట్స్ కూడ వున్నవి - వర్కు సరిగా చేయడంలేదని.

శ్రీ పి. జంగారెడ్డి :- కంప్లయింట్స్ సమితి ప్రెసిడెంటుగాని బిడిఓ గాని చేశారా ?

శ్రీ జి. లచ్చన్న :- రాజకీయాల్లో పాల్గొన్నారనే కంప్లయింట్స్ సరిగా పని చేయటంలేదని కంప్లయింట్ అంటే - మిగతా యితరజిల్లాలలో ఎక్కువకాలం వున్న వారిని - అందరిని మార్పు (ట్రాన్స్‌ఫర్) చేయడానికి ప్రభుత్వం పూనుకొంటుందా ?

శ్రీ టి. రామస్వామి :- కంప్లయింట్స్ వుంటే చేయాలి. ఒక జిల్లా నుంచి యింకొక జిల్లాకు చేయాలంటే ప్రభుత్వం చేయాలి.

శ్రీమతి కె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :- విలేజి లెవల్ వర్కర్స్ ప్రతిజిల్లాలో ప్రతి తాలూకాలో వున్నారుగదా ? వారికి ట్రాన్స్‌ఫర్ లేదా ? 1957 నుంచి అక్కడే వున్నవారున్నారు - వారిమీద కంప్లయింటు వచ్చినాకూడ ట్రాన్స్‌ఫర్ చేయడంలేదు, కారణం ఏమిటి ?

శ్రీ టి. రామస్వామి :- వీరు యెక్కువకాలం నుంచి వున్నారు, కంప్లయింట్స్ వున్నవి.

శ్రీ జి. వెంకటరెడ్డి:- సమితిలో పనిచేసే వుద్యోగిని ట్రాన్స్‌ఫర్ చేయాలంటే సమితి ప్రెసిడెంటును కన్సల్ట్ చేయాలని వున్నది. అది సిక్రెట్‌గా పాలో అయ్యేపద్ధతి

వున్నదా ? ఆ విధంగా కన్సల్ట్ చేసి ట్రాన్స్ఫర్ చేసే పద్ధతి కలెక్టర్ల ద్వారా ఇన్స్ట్రక్షన్స్ పంపి స్ట్రిక్ట్‌గా అమలు జరపడానికి ప్రయత్నం చేస్తారా ?

Sri T. Ramaswamy :- In this case, they were not consulted.

Mr. Speaker :- What they ask is, in all such cases, the general convention is that the officer under whom they are working should be consulted Whether ultimately Government is going to accept his opinion or not is a different matter. Formally, that officer should be consulted-the Samithi President, the Chairman of a Municipality or whoever he may be.

Sri N. Ramachandra Reddy :- Is it not a fact that the Collector has protested to the Government that this is unfair.

Sri T. Ramaswamy :- I have nothing with me. నాదగ్గర అటువంటిది ఏమీలేదు. (Some members rose)

Mr. Speaker :- He says he has not got the report with him.

CONCESSIONS TO THE BACKWARD CLASS COLLEGE STUDENTS

460—B

S. N. Q No. 2484-R. Sri M. R. Apparao (Nuziveedu) :- Will the hon. Minister for Education be pleased to state :

(a) whether it is fact that fee concessions to economically backward sections of the College students has been reduced this year to one third of the amount of the previous year ; and

(b) if it is not a fact what is the decision taken by the Government in this regard ?

Sri P. V. Narasimha Rao :-

a) So far no such reduction in respect of the concessions to economically backward sections of the College students has been made.

b) Does not arise.

శ్రీ యం. ఆర్. అప్పారావు :- ఎకనమికల్లి బాక్వర్డ్ క్లాసెస్‌కు అందరికి 500 రు. 300 రు. యాన్యువల్ ఇన్‌కమ్ ఉన్నవారికి ఇపుడు కన్సెషన్ ఇస్తున్నారు. ఇపుడు ఆ కన్సెషన్ తగ్గించబోతున్నారని తెలుస్తున్నది. అది మంత్రిగారు క్లారిఫై చేస్తే - కాలేజీవారు - మేము ఎట్లా ఫాలో అవాలో, అందరికి ఇవ్వాలో, ఇవ్వకూడదో తెలుస్తుంది.

శ్రీ పి. వి. నరసింహారావు :- ఇంతవరకు రిడక్షన్ లేదు. There is no such proposal. No decision has been taken so far. So, whetever the rule there is now, it stands.

శ్రీ జి. లచ్చన్న :- సోషల్లీ బాక్‌వర్డ్ క్లాసెస్ స్టూడెంట్స్‌కు ప్రత్యేకంగా ఎలాట్‌మెంట్ ఏర్పాటుచేస్తామని శాసనసభలో హామీఇచ్చారు. అది చేశారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :- ఇపుడు ఉన్న నియమాలు పేట్రన్ మార్చారా అన్నది ప్రశ్న. ఇంతవరకు మార్చలేదని చెప్పాను. మార్పులు ఏమైనా కావలసివస్తే భవిష్యత్తులో చేయవలసి ఉంటుంది. ఇపుడు ఉన్న నియమాలు అలాగే ఉన్నవి ఇవే మనవిచేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న : గతంలో శాసనసభలో ఎలాట్‌మెంట్ చేస్తామన్నారు. అది ఎపుడుచేస్తారు ?

శ్రీ పి. వి. నరసింహారావు : నాదగ్గర ఆ ఇన్ఫర్మేషన్ లేదు. సోషల్ వెల్‌ఫేర్ వారిని అడగాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : నాట్ అండర్ కన్‌సిడరేషన్. నా ఆర్డర్స్ ఫర్ ఇస్యూస్ అని అన్నారు. మళ్ళీ - నో ఫోర్స్ - అని అన్నారు. అంటె లోపల మీకు మనసులో అది ఉన్నదా ? అది మీరు చేయబోతున్నారనే అనుమానం మాకుఉంది. అందువల్ల అది చేయటంలేదని చెబుతారా ?

శ్రీ పి. వి. నరసింహారావు : ఇదివరకు ఉన్నటువంటి రూల్సు. They are in force now, Sir. There are several proposals to adopt them to certain other circumstances, but no final decision has been taken. ఉపసభాపతి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : మీరు ఫైనల్ డెసిషన్ తీసుకోనేటపుడు ఎకామిక్ ఖాతాలో యీ ఐడియాకూడా ఉంచారేమో. దానిని ఆ ఖాతాలోనుంచి తీసిపారేసి ఇది తప్పకుండా ఉంచుతాము. యితర విషయాలు మాత్రం ఆలోచిస్తాము అని తమరు సెలవిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు : నాదగ్గర ఖాతాలేదు. We are not running a business house.

శ్రీ జి. వెంకటరెడ్డి : ఎకనమికల్లీ బాక్‌వర్డ్ క్లాసెస్‌కు యివ్వాలనే అభిప్రాయం రావటం . It is a good thing. Nobody disputes about it. It is a progressive step of the Government A decision has already been taken and the benefits are coming. But last year since February when the Backward Classes Report has been submitted, it seems, they have withdrawn the concessions to the economically backward classes. After all, there are very few in number.

Sri P. V. Narasimha Rao :- I have already submitted specifically that no such decision has been taken.

శ్రీ జి. లచ్చన్న :- ఎకనమికల్లీ బాక్‌వర్డ్‌క్లాస్ అనే పేరుతో యిపుడుయిస్తున్న

గ్రాంట్ ఒరిజినల్‌గా పోషల్లి బాక్‌వర్డ్ క్లాసుగా యిచ్చిన గ్రాంటును మార్పు చెందినది అనే విషయం నిజమేనా ?

Sri P. V. Narasimha Rao :- This question should be directed to the Social Welfare Minister. I have no information on it.

Sri G. Venkatreddy :- A principle is involved in it. Whether there is any proposal before the Government to withdraw the concessions-సోషల్ వెల్ఫేర్ మినిస్టర్‌గారిని అడగాలి అని చెప్పి తప్పుకొంటే ఎట్లా ? అది చేస్తేవాలా అన్యాయం చేసినవారము అవుతాము.

శ్రీ పి. వి. నరసింహారావు :- నొ - నొ - నొ - అని మూడుసార్లు చెప్పాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అధ్యక్షా మంత్రిగారు దెసిషన్ లేదని చెప్పారు. కన్‌సిడరేషన్‌లో లేదని అనటంలేదు.

### ABOLITION OF SALES TAX ON COTTON YARN

S. N. Q. No. 2485-B

Dr. T. S. Murthy (Warangal) :- Will the Hon'ble Minister for Finance be pleased to state :-

(a) whether Sales Tax on cotton yarn has been abolished ;

(b) is it also a fact that waste yarn which is also sold to Handloom Weavers is excluded from this purview ; and

(c) if so, will the Government consider the question of waiving Sales Tax on waste yarn also ?

(The Minister for Finance) :-Sri K. Vijayabhaskara Reddy. :-

(a) No, Sir, The Govt. have, however, exempted the sales of cotton yarn made to the weavers, master weavers, Master Weavers' Coop. Societies or other recognised associations of weavers for consumption in their industry from the liability to tax under the A. P. G. S. T. Act, 1957.

(b) Cotton yarn waste is liable to tax at ½% at the point of 1st sale in the State. The sales of cotton yarn waste made to handloom weavers are not exempt from the levy of tax.

(c) There is no such proposal at present.

శ్రీ టి. యస్. మూర్తి :- వీవర్స్‌కు అమ్మే వేస్ట్ కాటన్ యూరన్ ఉంది. అది చౌకగా అమ్మబడుతుంది. చేనేతవారు పేదవారు దానిని కొనుక్కొంటారు. మామూలు కాటన్ యార్న్‌కు ఎగ్జంప్షన్ యిచ్చి- పేదవారు కొనుక్కొనే వేస్ట్ కాటన్ యారన్‌కు ఎగ్జంప్షన్ యివ్వకపోవడం అన్యాయం. దానిని గురించి మంత్రిగారు తప్పకుండా ఆలోచించాలి...

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :- యిపుడు ఉన్నది హాఫ్ పర్సెంట్. యిప్పటికి ఆలోచనలేదు. కాని ఎగ్జామిన్ చేసి చూస్తాను.

శ్రీ గాదె కోటయ్య :- మొదటినుంచి కాటన్ యారన్‌కు, కాటన్‌వేస్ట్ యారన్‌కు ఫస్ట్ సేల్ మీద టాక్స్ వేసేవారు. కాటన్ యారన్‌కు లాస్టు పాయింట్ మీద సేల్సుటాక్స్ ట్రాన్స్‌ఫర్ చేసి అక్కడ అందరికి ఎగ్జంప్షన్ యిచ్చారు. అట్లాగే వేస్ట్ కాటన్ యారన్‌ను లాస్ట్ పాయింట్‌కు తీసుకువెళ్ళి కాటన్ యారన్‌కు ఏ విధంగా ఎగ్జంప్షన్ యిచ్చారో, అలాగే దీనికి ఎగ్జంప్షన్ యిప్పడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ?

Sri K. Vijaya Bhaskara Reddy :- I will get it examined.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :- ఈ కాటన్ వేస్ట్ యారన్‌పైన వచ్చే ఆదాయం ఎంతవున్నది? అది చాలా నామినల్‌గా వున్నది అనుకొంటాను. ఈ వేస్ట్‌కాటన్ యారన్ పూర్ వీవర్స్ వాడుతూ వుంటారు. అందులో వేస్ట్ ఎక్కువ వున్నందువల్ల, లేబర్ ఎక్కువ వుంటుంది కాబట్టి పెద్దవారు వీవర్స్ అది వాడుకోరు. పేదవీవర్స్ వాడుకొంటారు. దానిపై వేసే టాక్స్‌వల్ల ఆదాయం నామినల్‌గా వున్నదా ? దానిని వేవ్ చేయడానికి ఎగ్జామిన్ చేస్తారా ?

Sri K. Vijaya Bhaskara Reddy :- I don't have the figures now, but any way, I am getting it examined and very soon we will take a decision as to what can be done.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :- ఈనాడు యారన్ ప్రయిస్ చాలా విపరీతంగా పెరిగిపోయింది. అందువల్ల చాలా యిబ్బంది కలుగుతున్నది. టాక్స్‌లో ఏదైనా కొంత రిలీఫ్ టెంపరరీగా అయినా గవర్నమెంట్ యివ్వటానికి ఆలోచిస్తుందా ?

Sri K. Vijaya Bhaskara Reddy :- The tax is only half percent on first sale. Once for all as to what should be done, I shall take a decision at the earliest time.

## III. WRITTEN ANSWERS TO QUESTIONS

### EARLY COMPLETION OF NAGARJUNA SAGAR PROJECT

455-

*911 Q. Sri Dhanenkula Narasimham :- Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) whether the State Government have requested the Central Government to release additional funds, for completing the balance of work pertaining to the construction of the Nagarjunasagar Project early ;

(b) if so, when the request was made ; and

(c) the amount requested as grant and that as loan ?

Sri S. Sidda Reddy :-

(a) Yes, sir.

(b) & (c) During 1969-70 and 1970-71, the Government of India was requested to provide additional funds to the extent of Rs. 2.00 crores and Rs. 3.00 crores respectively as loan.

LOWER SILERU PROJECT

456-

*2020 Q. Sri S. Vemayya :- Will the hon. Minister for Power be pleased to state :

(a) amount so far spent on Lower Sileru Project ;

(b) the time by which it will be commissioned ; and

(c) whether the Government have constructed Quarters for the staff and workers at the four camps : if not, the reasons therefor ?

Sri V. Krishnamurthy Naidu :-

(a) Amount spent on Lower Sileru Project to end of 5/71 is Rs. 1200.24 Lakhs.

(b) The target date for commissioning the first unit of Lower Sileru Project is 3/74.

(c) 609 quarters were constructed by December 1970 in four camps of Lower Sileru Hydro Electric Scheme. Another batch of 626 quarters have been taken up for construction during December 1970.

MASTER PLAN FOR DIVI SEEMA

458-

*95 (*1550-A) Q.-Dr. T. V. S. Chalapathi Rao :- Will the hon. Minister for Medium Irrigation and Flood Control be pleased to state :-

(a) whether it is not a fact that a master plan was approved by the Government in 1966-67 to maximise the production and to provide employment to landless labourers by bringing waste land under plough in Divi seema in the Krishna District ;

(b) if so, what was the expenditure incurred till 31-3-1969 on the Scheme ; and

(c) what are the achievements ?

Sri P. Basi Reddy :-

(a), (b) and (c) The answer is placed on the Table of the House.

Statement placed on the Table of the House - Vide answer to L. A. Q. No. 1550-A (Starred), S. No. 458

**Clause (a)** :- The answer is in affirmative.

**Clause (b) :-**

| | | | |
|---|---|---|---|
| (i) | On staff | Rs. | 1,23,795-45 |
| (ii) | Medium term loans to societies | Rs. | 6,49,000-00 |
| (iii) | Share capital contribution to societies | Rs. | 43,000-00 |
| (iv) | Managerial subsidy to societies | Rs. | 13,000-00 |

**Clause (c) :-**

1. No. of Cooperative Collective Farming Societies functioning 210
2. Landless agricultural families covered 4,083
3. Land assigned to societies 10,610 Acres.
4. Paid up share capital of the societies Rs. 10,610
5. No. of societies which have taken up cultivation :-

| Year | No. of Societies | Extent of land under cultivation (Acres) | Crop grown | Value of production Rs. |
|---|---|---|---|---|
| (a) 1967-68 (1377 Fasli) | 24 | 310 | Paddy, Red Gingelly Fodder | 0.45 lakhs |
| (b) 1968-69 (1378 Fasli) | 36 | 1814 | Vegetables Plantation | 0.92 lakhs |
| (c) 1969-70 (1379 Fasli) | 48 | 1980 | | 1.06 lakhs |

KONDAPURAM-KASIPURAM SUPPLY SCHEME IN GUDUR TALUQ

460-

*813 Q.-Sri P. Venkatasubbaiah :- Will the hon. Minister for Minor Irrigation be pleased to state :

(a) when will the further work be taken up regarding Kondapuram and Kasipuram supply channel scheme in Gudur Taluk of Nellore District ;

(b) when will it be completed ; and

(c) what are the reasons for the delay in completing the work?

Sri S. Sidda Reddy :-

(a) & (b) The work will be taken up for execution after the Revised Estimate is sanctioned, Land Acquisition Proposals are finalised and sufficient funds are made available.

(c) The work was stopped due to court injunction orders, issued in March 1968. The stay has since been vacated. A revised estimate for the above scheme has to be sanctioned and Land Acquisition proposals are to be finalised.

## IV SSATEMENS RE : SUPPLY OF COARSE RICE AT ONE RUPEE A KILO.

Mr. Speaker :- With the permission of the Chair, the Minister for Civil Supplies wants to make a statement.

శ్రీ ఎ. సంజీవరెడ్డి :- అధ్యక్షా. యింతకుముందు ముఖ్యమంత్రిగారు రాష్ట్ర మంతటా కిలో ఒకరూపాయి వంతున కోర్సురైస్ అమ్మించడానికి త్వరలో డెసిషన్ తీసుకొంటామన్నారు. ముఖ్యమంత్రిగారు యిపుడు ఒక డెసిషన్ తీసుకొన్నారు. రాష్ట్ర మంతటా రేపటినుండి కిలో రూపాయికి కోర్సురైస్ అమ్మించడానికి నిర్ణయం తీసుకొన్నారు.

శ్రీ బి. రత్నసభాపతి :- ఒక క్లారిఫికేషన్ అండి. ఫుడ్ కార్పొరేషన్ వారు రైతుల దగ్గర నుంచి కిలో 80 పైసలు 70 పైసలకు కొని యిపుడు ఫెయిర్ ప్రైసెస్ పేరుతో - ప్రజలకు గొప్పగా యిస్తున్నామని ప్రచారం కొరకు కిలో రూపాయి ప్రకారం యిపుడు గవర్నమెంట్‌వారు అమ్మబోతున్నారు. అది అవునా ? కాదా ? Whether the Government is not purchasing through the Food Corporation from the ryots at the rate of 70 or 80 per kilo.

శ్రీ ఎ. సంజీవరెడ్డి ;- సభ్యులు కావాలంటే — ఇక్కడ ఫుడ్‌కార్పొరేషన్ అఫిషియల్స్ ఉన్నారు.—వారితో డిస్కస్ చేయవచ్చును.

శ్రీ జి. లచ్చన్న :- అధ్యక్షా, ఫుడ్ కార్పొరేషన్ ఆఫీసర్స్‌తో సమావేశం ఏర్పాటు చేయమనండి.

మిస్టర్ స్పీకర్ :- ఫుడ్‌కార్పొరేషన్ ఆఫీసర్స్‌తోనేకాదు, తమరితో సంప్రదించి ఏదోనిర్ణయం చేస్తామని అన్నారు. That is what he said yesterday ; he would also consult the Leaders of the Parties.

శ్రీ జి. లచ్చన్న :. ఎపుడు యీ సమావేశం జరుగుతుంది.

శ్రీ ఆర్. మహానంద :- కిలోరూపాయి అంటే ఏ రకమైన బియ్యం?

శ్రీ ఎ సంజీవరెడ్డి :- కిలో రూపాయి—బసుమతి రైస్ కాదు. లచ్చన్న గారు అపుడు కోరితే ఎపుడు సమావేశం ఏర్పాటుచేస్తాను.

మిస్టర్ స్పీకర్ :- వారి కన్వీనియన్స్ ప్రకారం సమావేశం ఏర్పాటు చేయండి.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :- ఈ షాప్స్ ఓపెన్ చేస్తామన్నారు. అది ప్రతి

పంచాయితీలో ఓపెన్ చేయిస్తారా? లేక తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో ఓపెన్‌చేయించి అయిపోయింది అంటారా? షాప్స్ ప్రతి గ్రామంలో పెడతారా?

శ్రీ ఎ. సంజీవరెడ్డి :- కలెక్టర్స్‌కు చెప్పటం జరిగింది. ఎక్కడ అవసరమో అక్కడ ఓపెన్‌చేయమని చెప్పటం జరిగింది.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :- అన్నిచోట్ల అవసరమే. అన్నిచోట్ల కరువుగా వుంది. ప్రతిగ్రామంలో యీ షాప్స్ పెడతారా ? లేదా ?

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :- మంత్రిగారు చాలా బ్లాంకెట్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. కిలో బియ్యం రూపాయికి అమ్మిస్తామని అంటున్నారు. ఇది ప్రజలందరికి అందేటట్లు వుండాలి. గ్రామాలలో, పట్టణాలలో అది రెగ్యులర్ సప్లయిగా వుండాలి. దానికి ఏమి మెకానిజమ్ క్రియేట్ చేశారు ? కలెక్టర్‌కు చెప్పాము అంటున్నారు. కలెక్టర్ సంగతి మాకుతెలుసు. కలెక్టర్ - కిలో రూపాయికి బియ్యం సప్లయి చేస్తున్నాము -అని అంటున్నారు. నేను కాకినాడ వెళ్ళాను- చూశాను. కాకినాడలో ఏమీ సప్లయిలేదు.

మిస్టర్ స్పీకర్ :- ప్రజలందరికి అందుబాటులో వుండేటట్లు చౌకడిపోలుపెట్టి అమ్మిస్తారా ? రూపాయికి కిలో బియ్యం అమ్మిస్తారా అని అడుగుతున్నారు.

శ్రీ ఎ. సంజీవరెడ్డి :- ఈ బాధ్యత ప్రభుత్వము ఒక్కదానిదేకాదు. వారిది కూడ యున్నది.

మిస్టర్ స్పీకరు :- కేవలం మాబాధ్యతకాదు. సభ్యులుకూడ సహకరిస్తే వారి సలహాలు తీసుకొని వారు చెప్పిన విధంగా ఏర్పాటు చేస్తాము అంటున్నారు,

శ్రీ సి. వి. కె. రావు :- రూపాయికి సప్లయిచేస్తాము అనేది, అక్కుళ్ళ బియ్యం సప్లయి చేయాలి. మా జిల్లాలో అక్కుళ్ళబియ్యం రూపాయి పావలా అమ్ముతున్నారు. ఇక్కడ స్టేట్‌మెంట్ యివ్వడం. తదుపరి ప్రజల ప్రతినిధులను బాధపెట్టడం యింతపెద్ద గందరగోళం రావటం. అదిలేకుండా సరైన మెకానిజం డెవలప్ చేయాలి, అక్కడ లోకల్ శాసనసభ్యుడికి కూడ దానిపైన తగిన పద్ధతులలో అజమాయిషి పెట్టేటట్లు వుండాలి. ఒక స్టేట్‌మెంట్ యివ్వమనండి, ఆయన చాల లైట్‌గా తీసుకుంటున్నారు.

శ్రీ ఎ. సంజీవరెడ్డి :- వారికి బాధ అవుతుంది అన్నప్పుడు బాధ్యత అప్పజెప్పి నట్లేగదా ?

మిస్టరు స్పీకరు :- రూపాయికి కిలోబియ్యం అమ్మేటట్లు చేస్తాము అంటున్నారు. ప్రజలందరికీ అందుబాటులో వుండేటట్లు సాధ్యమైనంతవరకు ప్రతిగ్రామంలో కూడ ఏర్పాటు చేయవలసిందని రామచంద్రారెడ్డిగారి సలహా. మీతో సంప్రదించి మీ సలహాలు తీసుకొని ఏ విధంగా ప్రజలకు అందుబాటులో వుండేటట్లు చేయవలెనో చేస్తా

మని వారు చెప్తున్నారు. యెన్నిచోట్ల అవసరం అయితే అన్నిచోట్ల పెట్టిస్తాము అని వారుచెపుతూ యున్నారు. అక్కడక్కడ అనిచెప్పారు.

శ్రీ సంజీవరెడ్డి :- నేను చెప్పినాను. వారికి బాధ్యత వున్నది అన్నప్పుడే బాధ్యత వున్నదిగదా ? మమ్మల్ని కూడ పుంచాలని అన్నప్పుడే వారికి బాధ్యత ఒప్పజెప్పి నట్లు. అక్కడక్కడ మంచిదియ్యేమేగదా ?

శ్రీ కె. గోవిందరావు :- మేము డిస్ట్రిక్ట్ హెడ్క్వార్టర్సుకు వెళ్ళాము. ఇప్పుడు సూపరుబజారులో మాకు ఒక డిపోపెట్టి జరిపిస్తున్నారు. యింకా పరిస్థితి ఏదో కొద్దిగా పెంచుతామని చెప్పారు. కాని నిజానికి అన్ని తాలూకా హెడ్క్వార్టర్సులో ఒకేరకమైన పరిస్థితి మా జిల్లాలో యున్నది. ముఖ్యమైన ఫిర్కా సెంటర్సులోకూడ అదేపరిస్థితి యున్నది. కాబట్టి చేసేది సక్రమంగా యింతకాలంలో అని ముఖ్యమైన సెంటర్సులో అయినా చేసే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ. సంజీవరెడ్డి :- సక్రమంగా చేయాలనేగదా ఉద్దేశ్యం. సక్రమంగా చేస్తాము. సక్రమంగా చేయము అని యెట్లా అనుకుంటారు ? చేయకముందే దానిలో ఏదైనా లోపాలు ఉంటే చూపించండి.

శ్రీ జి. లచ్చన్న :- విశాఖపట్టణం నేను మూడురోజుల క్రిందటే వెళ్ళాను. రు. 1-06 పై చొప్పున అమ్ముతున్నారు. అక్కడ కలెక్టరుగారు రు. 1-06 పై. ధర నిర్ణయించారు. ఆ సూపర్బజార్ చైర్మన్, మానేజింగ్ డైరక్టర్ వారి యిద్దరితో మాట్లాడినాను, రు. 1-06 పై. ల చొప్పున అమ్ముతున్నారు. మేము రెయిజ్ చేసినది ఏమిటంటే - 82 రూపాయలకు మిల్లర్స్ దగ్గరనుంచి కార్పొరేషన్వారు తెస్తున్నారు. దానిని ఈ రోజున 100 రూపాయలకు అమ్ముతున్నారు. 20 రూపాయల తేడా ఫుడ్ కార్పొరేషన్వారు తీసుకొని దానికి ఫెయిర్ ప్రైస్ అని పేరు పెడుతున్నారు. ఇది న్యాయంకాదని మనవిచేస్తున్నాను. బస్తాకు 20 రూపాయలు తేడా పెట్టుకొని దానిని ఫెయిర్ప్రైస్ అనిచెప్పడం ఆ పదానికి అపచారం చేయడం. అందువల్ల దానిని తగ్గించ డానికి ప్రభుత్వం పూనుకుంటుందా లేదా ?

శ్రీ ఏ. సంజీవరెడ్డి :- సూపర్బజార్లో యిదివరకు రు. 1-06 పైసలకు అమ్ముతున్నారు. నేను చెప్పినది రేపటినుంచి రూపాయి. మార్జిన్ జాస్తియున్నదని ముఖ్యమంత్రిగారుకూడ చెపుతున్నారు. వారుకూడ యిప్పుడు చెప్పడం జరిగింది. ఫుడ్ కార్పొరేషన్ వారితోను. అపోజిషను లీడర్స్తోను మాట్లాడుతాను అన్నాను.

మిస్టర్ స్పీకర్ :- వారు ఏదో అనౌన్సుమెంట్ చేశారు. మీ అందరితో సంప్ర తించి ఒక నిర్ణయానికి వస్తామని చెప్పిన తరువాత, మీటింగ్ అయిన తరువాత దానిని గురించి నోటీసుయిస్తే నేను ఏదైనా డిస్కషను అలౌ చేయవచ్చు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- సివిల్ సప్లయిస్ మినిష్టర్గారు యిప్పుడే చెప్పి

నాటు. చేపటినుంచి యెక్కడ మేము అమ్మినప్పటికి, ఏ ప్రాంతంలో అమ్మినప్పటికిని రూపాయికి కిలో అమ్మవలె. అక్కడక్కడగాని. అదర్‌కోర్స్ రైస్‌గాని. దీనికి రాష్ట్రం అంతటా చాల హెచ్చుగా సాధ్యమైనన్ని యెక్కువ ఓపెనుచేసే ప్రయత్నం జరుగుతునే ఉన్నది, ఇదివరకు కొంత ప్రయత్నం చేసినరు. అవి చాలవని గౌరవసభ్యులు, యితర జనం అనుకుంటున్నారు. అందుకని హెచ్చుగా ఓపెనుచేసి అమ్మించే ప్రయత్నం చేయవలె. ఇంకా 10, 20 వేల టన్నుల బాజరాను కొని అమ్మవలెనని ప్రయత్నం చేస్తున్నాము.

Mr. Speaker :- I have understood the point raised by the hon. Members. I will straightaway ask the hon. Chief Minister. Let us see what he has to say. I am going to ask on behalf of you all.

శ్రీ ఎమ్. [illegible] :- గ్రామాల స్థాయిలో యిదివరలో కరువు సమయాలలో గంజికేంద్రాలు పెట్టేవారు. ఆ కేంద్రాలు చెక్‌చేయకుండా వదలిపెట్టడం ఆచారం అయిపోయింది. గమనిస్తూ ఉంటాము. కరువు ప్రాంతాలలో చౌకడిపోలు పెట్టాము అనడం, గాలికి వదలివేయడం. ప్రభుత్వము వద్ద ఉన్న బియ్యం తీసుకొని రూపాయికి కిలో బియ్యం అమ్మిస్తాము అంటున్నారు. ఫుడ్ కార్పొరేషన్ వారు కొనవచ్చు, రిటైల్‌రేట్‌లో కొన్నారు. ఈ సంవత్సరం నిలవ ఉండిపోయిన ధాన్యాన్ని రూపాయికి అమ్ముతున్నారు. అదైనా రూకంలో మోసం గాని, బరీదులో మెంబరంగాని జరగకుండా ప్రత్యేకమైన సిబ్బందిని వేయించి ఒక్కొక్క డిపోకు ఆర్. డి. ఓ. రాంక్ ఆఫీసర్‌ను అజమాయిషి కొరకు వేయించి చేయించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ముఖ్యమంత్రి :- మిల్లర్ల దగ్గర 80 రూపాయలు తీసుకుంటున్నారు. మార్జిన్ కొంత వేసుకొని న్యాయమైన ధర లెక్కచూస్తే 85 పైసలు రావచ్చు. ఆ ధరకాకుండా రూపాయికి పంచుట ఎట్లు అమ్మురన్నారు. అంతకంటె చౌకగా అమ్మేదానికి వీలులేదా అని అడిగినారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- వీలులేదు. ఇదివరకు అనేకసార్లు చర్చలు జరగడం జరిగింది. అనేకసార్లు స్పెసిఫిక్‌గా చూర్చాని దానిపైన పెట్టుబడికి వడ్డీ, స్టోరేజీ, కొన్నదరలు యిన్సిడెంటల్ ఖర్చులు యివ్వకుంటే వచ్చేనష్టం యితర నష్టాలు యివన్నీ లెక్కచేసి చేసినది. ఇంతవరకైనాగాని నేను మనవిచేస్తున్నాను. ఇలా అమ్మించినందువల్ల దాదాపు కోట్లరూపాయలు నష్టం ప్రభుత్వంగాని, ఎఫ్. సి. ఐ. గాని భరించవలసి ఉంటుంది అని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :- కాకినాడ పట్టణంలో మిల్లర్‌ల దగ్గర ధర 80 రూపాయలు. దానిపైన 5 రూపాయలు పైన వేసుకొని యివ్వడానికి ఎలా వీలులేదు.

Mr. Speaker :- How is it possible to discuss this matter now?

శ్రీ సి.వి.కె. రావు :- ప్రజలు అక్కడ కరువు కాటకాలతో చచ్చిపోతున్నారు It is very urgent.

Mr. Speaker :- You are again going to have discussion on this matter. I said in consultation with the leaders I am going to fix a day. On that day you can ask all these things.

శ్రీ జి. లచ్చన్న, అధ్యక్షా :- నా మనవి ఏమంటే, ఇప్పుడు ముఖ్యమంత్రి గారు యిక్కడనే చర్చించాలని కాదు, శాసనసభలో ముఖ్యమంత్రిగారు తగ్గించడానికి వీల్లేదనే ఒక అభిప్రాయంగా చెప్పినతరువాత, యింతమేము ఎఫ్. సి. ఐ. వారితో మాట్లాడినందువలన లాభమేమిటి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- ఇది ఇవాళ కొత్తగా వచ్చిన విషయం కాదు. ఇదివరకు, రెండు మూడు సంవత్సరాలుగా. వెనక మంత్రులు వున్నప్పుడు కూడా ఎఫ్. సి. ఐ. అఫిషియల్స్, మన అఫిషియల్స్ అందరిని కూర్చోబెట్టి, శాసనసభ్యులు కూడా కూర్చొని యెందుకు ఈ ఖర్చు అవుతున్నది? అని లెక్కలుతీసి. ట్రాన్సు పోర్టుకు యెంత? వడ్డీ యెంత? స్టోరేజికు యెంత అని వివరంగా మాట్లాడడం జరిగింది. తగ్గించడానికే ప్రయత్నాలు చేయడం జరిగింది.

(ఇంటరప్షన్)

నన్ను చెప్పనివ్వండి. రూపాయకి కిలో చొప్పున యిచ్చినప్పటికి, ఎఫ్. సి. ఐ. కిగాని. ప్రభుత్వంగాని యెవరు భరించినా కోటి రూపాయలవరకు సబ్సిడీకి అవుతుంది.

శ్రీ జి. లచ్చన్న :- శీఘ్రంగా యీ సమావేశం పెట్టించండి. ఇదివరకు ఒక మాటు ప్రయత్నించడం జరగలేదు కాబట్టి, మనం ప్రయత్నమే మానుకుంటామను కోవడం సరికాదు. ఒక బ్లాక్ మార్కెటీర్, ఒక వర్తకుడు యిచ్చేదానికంటే. గవర్న మెంటు చేసేదానికి యెందుకని యెక్కువ తేడా వుండాలి? ఇట్లా ఊరుకోవడంవల్ల లాభంలేదు. దీనికొరకు, యీ సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు, (సిరిసిల్ల) :- అధ్యక్షా, ఒక ఇన్‌ఫర్మేషన్ ముఖ్య మంత్రిగారికి యిస్తున్నాను. ఇప్పుడు ఎఫ్. సి, ఐ. తరపున కిలో ఒక రూపాయికి అమ్మించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదన్నారు. ఇవాళనుంచి మా జిల్లాలో కూడా అమలు చేస్తున్నట్లుగా కలెక్టరు చెప్పారు. నేను నిన్ననే వచ్చాను. నిన్నటికి ప్రయివేటు వర్తకులు 90 నుండి, 95 పైసలకు అమ్ముతున్నారు. అమాంతం ఇప్పుడు పది పైసలు పెంచడానికి తయారవుతున్నారు. ఈ పద్ధతిలో, ప్రయివేటు డీలర్స్‌కు లాభం జరిగిందితప్ప మరేమీ జరగలేదు. ఎఫ్. సి. ఐ. పెద్దగా గొడుగోలు దారుగా వుండినా ప్రయోజనం లేకుండావుంది. ఈ పరిస్థితిని మనం ఆలోచించవల సివుంది. రేటుగురించి సీరియస్‌గా ఆలోచించవలసి వున్నది.

శ్రీ సి.వి.కె. రావు :- ఈ సిట్యుయేషన్ చాలా విపరీతంగావుంది. గవర్న మెంటు ప్రైవేటు వర్తకులూ కలసి ప్రజలను బాధపెడుతున్నారు.

Mr. Speaker :- I request the hon. members to kindly observe some order in the House. I am calling one after another. Because it is an important matter I am allowing the hon. members. But at the same time all members cannot get up and speak as they please.

Sri N. Ramachandra Reddy :- In addition to the reduction of price of rice, is there any proposal to allot millets or milo because poor people consume millets and milo. What is the machanism for distribution ; whether through panchayats or cooperative societies ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- అధ్యక్షా, ఇప్పుడు మైలో లేదు. నేను ఇప్పుడు మనవి జేశాను రాజస్థాను నుండి బజరా కొనవలయునని ప్రయత్నిస్తున్నాం. ఇనిషియల్‌గా పదివేల టన్నులుకొనాలని. యింకా అవసరమైతే యింకో పదివేలటన్నులు కొనాలని రాజస్థాన్ లోనే రేటు 65.66 పైసలు వున్నదని అంటున్నారు. అది అక్కడనుండి ట్రాన్స్‌పోర్టుచేసి, మనం యిక్కడికి తెప్పుకునేటప్పటికి 74,75 పైసలు అయ్యే పరిస్థితి వుంది. అది ఏమైనా తగ్గించడానికి అవకాశం వుందా, లేదా అనేది-మన సివిల్ సప్లయ్స్ కమిషనర్ ఢిల్లీ పోతున్నారు. వారు అఫిషియల్స్‌తో మాట్లాడతారు.

Sri N. Ramachandra Reddy :- Jowar can be purchased from Madhya Pradesh.

Sri K. Brahmananda Reddy :- We had the experience of purchasing jowar. By the time it comes here, it seems to be costilier than the rice. But any way we will find out about that also. So far as Milo is concerned, it is not available. If jowar is available either in Madhya Pradesh or Rajastan at rates which can be accepted by us, certainly we will consider it.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :- అధ్యక్షా, ఇప్పుడు రూపాయి చెప్పున మేము అమ్మబోతున్నా మన్నారు. అందులో చాలా వెరైటీస్ వున్నాయి. అందువలన, మీరు ఇచ్చే వెరయిటీనిగూర్చి తెలపాలి. తరువాత, మిల్లర్స్‌నుంచి యాభై రూపాయిలకు తీసుకున్నారు ఇప్పుడు రూపాయికి అమ్ముతామంటున్నారు. గవర్నమెంటే బ్లాక్‌మార్కెట్ చేస్తే, యింక బ్లాక్‌మార్కెటీర్ ఏమిటి చేయాలి ? వారు ఇప్పుడు ఇంకా యెక్కువకు అమ్ముతారుగదా.

శ్రీ డి. సత్యనారాయణ :- ఇవి సొసైటీస్ ద్వారా చేస్తారా, పంచాయితీల ద్వారా చేస్తారా ? గ్రామాలలోనున్న సామాన్య ప్రజలకు ఏ విధంగా అందించబోతున్నారు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- కోఆపరేటివ్స్ అక్కడ వుంటే, అవి సరిగా పని చేస్తూవుంటే వాటి ద్వారా చేస్తాం. పంచాయితీలు బాగా పనిచేస్తూవుంటే అక్కడ కూడా చేస్తాం. కలెక్టరుగారు అక్కడ ఏర్పాటు చేసినప్పుడు అన్ని పరిస్థితులనూ ఆలోచించుకొని, ఇవి సక్రమంగా యెఫెక్టివ్‌గా కన్స్యూమర్‌కు వీలుగా వుండేట్లు చేస్తారని మనవి జేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ప్రయివేటు ఓనర్స్ దగ్గర ప్లేస్ వుంది. అది ప్రభుత్వం తీసుకొని అమ్మే ప్రయత్నం చేస్తారా? లేకపోతే వాళ్ళే అమ్ముకొంటుంటే చూస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- ఇప్పుడు ఎఫ్. సి. ఐ. దగ్గరనున్న ధాన్యమే కాకుండా, ప్రొడ్యూసర్స్ దగ్గరనుంచి, సర్ప్లస్‌గా వున్నవారి దగ్గరనుంచి ప్రొక్యూర్ చేసే ప్రయత్నంకూడా జరుగుతుంది. ఆ విషయం కలెక్టర్స్ చూస్తారు.

## Point of Information Re : Unauthorized Occupation of Temple Land in Yellareddiguda (Hyderabad)

శ్రీ టి. రాజారాం, బాల్కొండ :- అధ్యక్షా, మన రాష్ట్రంలో వర్షాలు కురవకపోవడానికి, కరువు పరిస్థితులు ఏర్పడడానికి కారణం, ప్రజలేగాని, ప్రభుత్వోద్యోగులేగాని, ప్రభుత్వమేగాని, దేవునిపై అగౌరవం చూపడమే గాకుండా, దేవాలయాల యొక్క ఆస్తులను కాజెయ్యడంకూడా ఒక కారణమనుకుంటాను. ఈ విషయాలు పేపర్స్ ద్వారాగాని, యీ సభద్వారాగాని మీ దృష్టికి ఎన్నోసార్లు వచ్చాయి. అసలు మూర్తులను దొంగిలించడం, దేవాలయాల ఆస్తులను కాజెయ్యడం యిటువంటివి జరుగుతున్నప్పుడు కరువు కాటకాలు రాక ఏమవుతుంది ? ఎల్లారెడ్డిగూడలో ఒక వెంకటేశ్వరాలయం చాలా కాలంగా వుంది. దానికి భూమి వున్నది. రికార్డ్సు వున్నాయి. అన్నీ వున్నాయి. అక్కడ యీ ఆఫీసర్స్ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసుకున్నారు. అక్కడ - ప్లాటు నెం. 118 శ్రీ ఎన్. కె. మురళీధరరావు ఐ. ఏ. ఎస్, గారికి ఎలాట్ అయింది. అది సరిపోదని దేవాలయ భూమిని కొంత ఆక్రమించుకోవాలనే ఉద్దేశంతో కార్యక్రమం మొదలుపెట్టారు. ఎట్లా మొదలుపెట్టారు ? ఆ మేనేజింగ్ కమిటీకివున్న అధ్యక్షుని, వారిని తొలగించడం మొదలుపెట్టారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పోయి అక్కడ కార్యక్రమాలు జరుపుతున్నప్పుడు కూడా, కోర్టులో ఇన్‌జెంక్షన్ వున్నప్పటికి, మేము ప్రభుత్వం తరపున చూసుకుంటాము మీరు ప్రభుత్వానికి ఆ మేనేజిమెంటును యిచ్చెయ్యమని వారికి చెప్పారు. ఆ భూమిని ప్రభుత్వం తీసుకొని పక్కాగా చేస్తుందనుకొని ఆ ఎగ్జిక్యూటివు ఆఫీసరు యిచ్చినదానికి ఫలితం కోర్టులో ప్లీడరునుకూడ వేయలేదు. ఆయన గమ్మున ఊరుకున్నాడు, టెంపొరరీ ఇంజంక్షనుకూడా వెకేటు అయి అయిపోయింది. ఎన్. కె. మురళీధరరావుగారు ఆ భూమి....

మిస్టర్ స్పీకర్ :- ఆయన అక్రమంగా స్వాధీనం చేసుకొని పోలీసువారి సహాయంతో దౌర్జన్యంగా చేశారంటున్నారు, కాబట్టి ప్రభుత్వంవారు వెంటనే చర్య తీసుకొని ఆ భూమి దేవాలయానికి యివ్వాలని కోరాలి. కాని మిగతా విషయాలన్నీ ఎందుకు ?

శ్రీ టి. రాజారాం :- ఎన్నో పిటిషన్లు పెట్టినప్పటికికూడా యాక్షను తీసుకోలేదు. పోలీసు - స్వయంగా యిన్‌స్పెక్టరు వెళ్ళి అక్కడ నిలబడి దేవాలయం ఇచ్చిన వారి యిల్లుకూడా కొట్టించాడు.

శ్రీ ఆర్. రామలింగరాజు :- గౌరవసభ్యులు మనవిచేసినట్లు ఎల్లారెడ్డి గూడాలో గుట్టమీద వెంకటేశ్వరస్వామి ఆలయం వున్నది. దానికి మా డిపార్టుమెంటువారు 6,3 క్రింద 67వ సంవత్సరంలో నోటిఫైచేసి ఒక ట్రస్టుబోర్డు కూడా ఏర్పాటుచేశారు. వారు ఆ దేవాలయం అభివృద్ధికి శక్తి వున్నంతవరకూ ఉపయోగపడుతూ వస్తున్నారు. దేవాలయానిదని చెప్పబడే ఆ భూమి మా రిజిష్టరులో పొందుపరచబడలేదు. దానికి కారణం ఆ భూమి శరీ నాదు గవర్నమెంటు పోరంబోకుగా వ్యవహరించ బడుతోంది. ఆ భూమి తనదని అక్కడ పింగళి ఇంద్రసేనరెడ్డిగారు అనడంతో ఆభూమి ప్రభుత్వంతో లావాదేవీలో వున్నది. ఆ స్థితిలో వుండగా యీ మురళీధరరావుగారు యిందులో 385 చతురపు గజాల భూమి పింగళి ఇంద్రసేనరెడ్డిగారిచేత విక్రయం పొంది ఆక్రమణ చేసుకొని గోడ కట్టడంకోసం ప్రయత్నంచేస్తే ట్రస్టుబోర్డువారు సిటీ సివిలు కోర్టులో దావా వేసి యింజంక్షను పొందిఉన్నారు. అది కోర్టులో తేలవలసిన విషయం కనుక యిప్పుడు కోర్టులో వున్నది కనుక మనం దానిని గురించి ఎక్కువగా యిక్కడ చర్చించడంకూడ ఉచితంకాదు. సబ్‌జూడీస్ అవుతుందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ఇదీవలనే - అది కోర్టులో పెండింగుగా వుండగా దౌర్జన్యంగా స్వాధీనం చేసుకొని గోడ ఎట్లా కట్టగలిగారు ? పోలీసువారి సహాయంతోనా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :- కోర్టువారు ముందు ఇంజంక్షను యిచ్చి తరువాత కొట్టేశారు. స్టే ఆర్డరు కొట్టేసినప్పుడు....

మిస్టర్ స్పీకర్ :- ఆయన ఆక్రమించుకున్నాడన్న భూమిమీద కోర్టులో యింకా నిర్ణయం కాలేదుకదా : కానిదే ఏ విధంగా ఆక్రమించుకొని గోడ కట్టగలిగాడు ?

శ్రీ ఆర్. రామలింగరాజు :- అందులో మేము చేయగలిగిందేమీలేదు. మేము కూడా అది ఆక్రమించుకోవానికి పెడితే మేముకూడా అదే అవుతాముకదా.

మిస్టర్ స్పీకర్ :- కోర్టుకు వెళ్ళేటప్పటికి ఆ భూమి ఏ విధంగా వుందో అదే విధంగా వుంచి కోర్టులో తేలిన తరువాత - దేవాలయం వారిది అంటే దేవాలయంవారూ, మురళీధరరావు గారిదంటే వారూ స్వాధీనం చేసుకోవచ్చుకదా.

శ్రీ ఆర్. రామలింగరాజు :- కోర్టులో పొందిన స్టే ఆర్డరుమీద, రేపు కోర్టు వారు చేసే నిర్ణయం ప్రకారం - దేవాలయానిదంటే తిరిగి యిచ్చేస్తాననే హామీకూడా వ్రాసి యిచ్చారని, దానిపైన మీరు కట్టుకోడానికి పర్మిషను యిచ్చారని యిన్‌ఫరమేషను ఉన్నది. దీనిమీద లీగల్‌గా ఏమిచర్య తీసుకోవలసివుంటుందో ఆ చర్య మేము తీసుకుంటామని మనవిచేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ :- వెంటనే అట్లా చేయండి.

శ్రీ జి. రాజారాం :- మురళీధరరావుగారు కోర్టులో పార్టీకాదు. రికార్డు ప్రకారం అది గవర్నమెంటు పోరంబోకు భూమి అయినప్పుడు గవర్నమెంటు ఏమిబాధ్యత వహిస్తోంది ? టెంపుల్ ప్రాపర్టీ అని కోర్టులో ఆ దేవాలయం మేనేజింగు కమిటీ వారిచేతరుజువు అయి, టెంపొరరీ ఇంజంక్షను తీసుకున్న తరువాత ప్రభుత్వం ఎందుకు వకీలును పెట్టలేదు ? మిస్సెపెరీ, మాలప్రెడిస్ - మంత్రి దురుద్దేశంతో వకీలును పెట్టకుండా వున్నారు.

Mr. Speaker : Please do not go to that extent of attributing motives to the Minister.

శ్రీ అర్. రామలింగరాజు :- గవర్నమెంటు వేరు, దేవస్థానం వేరు. అ విషయం మాత్రం మరచిపోవద్దు.

శ్రీ జి. రాజారాం :- మేనేజిమెంటు కమిటీయింది ఎంగౌమెంటు వారు తీసుకున్నారు, అటువంటప్పుడు వకీలునుపెట్టి ఎందుకు వారికేసు చెప్పలేదు ? వకీలును పెట్టనందువల్ల ఎక్సపార్టి డెసిషనుతో ఇంజంక్షను ప్రై అయిపోయింది.

శ్రీ అర్. రామలింగరాజు :- ట్రస్టుబోర్డుకు వెళ్ళకుండా - డెప్యూటీ కమిషనరు దగ్గర యీ కేసుపెట్టి సర్టిఫికేటు పొంది అప్పుడు కోర్టుకు వెళ్ళారు. ఆయన ఆ ప్రొసీజరు అమలుచేయలేదు. మా డిపార్టుమెంటుకూడా చట్టబద్ధంగా తగినచర్య తీసుకోవడంకోసం ఆలోచిస్తున్నది.

మిస్టర్ స్పీకర్ :- కోర్టులో దేవాలయం తరఫున ఒక వకీలును ఏర్పాటుచేసి ఆ ప్రాపర్టి దేవాలయానిదైతే దేవాలయానికే డిక్లేరు చేయడానికి ప్రయత్నం చేయండి.

శ్రీ జి. రాజారాం :- గవర్నమెంటు పోరంబోకు భూమి అయినప్పుడు మునిసిపల్ కమిషనరు పర్మిషను ఎట్లా యిస్తున్నాడు ? వారు ఎంక్రోచ్ చేస్తున్నప్పుడు ప్రభుత్వం ఎట్లా ఊరుకుంటోంది ? వారికి పోలీసు ఎట్లా సహకారం యిస్తున్నది ?

మిస్టర్ స్పీకర్ :- గవర్నమెంటు పోరంబోకు లాండు అని మీరు అంటున్నారు- But there is another man who is claiming it as his private property. గవర్నమెంటు భూమా లేక ప్రయివేటు భూమా అనేది కోర్టులో తేలవలసివున్నది.

శ్రీ జి. రాజారాం :- గవర్నమెంటు రికార్డులో ఏమి భూమి అని వున్నది ?

శ్రీ ఆర్. రామలింగ రాజు :- పోరంబోకు భూమి అని వున్నది. పోరంబోకు కాదు, మాది అని చెబుతున్నారు వారు. అది పెండింగులో వున్నది యిప్పుడు.

Mr. Speaker :- That matter is now before the Court.

శ్రీ జి. రాజారాం :- మునిసిపల్ కమీషనరు కన్‌స్ట్రక్షనుకు పర్మిషను ఎట్లా యిచ్చారు? అభూమి పైన టైటిల్ లేనప్పుడు కన్‌స్ట్రక్షనుకు పర్మిషను ఎట్లా యిస్తారు?

మిస్టర్ స్పీకర్ :- ఏవిధంగా జరిగింది అంటే — ఎన్నెన్ని విషయాలు జరిగాయి, ఎవరెవరు పార్టీలు — యివన్నీ యిక్కడ చర్చించడానికి వీలుండదు. That matter is now pending before the Court whether it is the private property of certain individual or whether it is the Government property. I am now instructing the Minister to take necessary steps to engage a Lawyer and see necessary action is taken. These are all matters which cannot be discussed in the House. I am only asking the Government to take necessary action to protect the property of the Government and the temple.

As per the next step of abolition of examinations. I think it is a lofty stroke of idealism; but I must hasten to add that it is only a stroke of idealism because examination, we must understard, is still a necessary evil in the society. The Government has not been able to inspect the schools properly. How can we believe that this Government can devise a machinery with which it can see that the students can get equipped without examinations as such? I many tell you, Sir, that we have so many single teacher schools which do not

function. They are the greatest myth in Andhra Pradesh—the myth that remains unexploited. When we do not have adequate machinery to inspect the schools even to the point of seeing today that they run, how are we to believe that with this machinery we can see that these students can be educationally equipped and to an adequate degree without these examinations? This, I think, is a premature reform. Structural reforms, however radical they are by themselves, do not produce any radical effect. Major changes will have to be introduced, in the curriculum. Today, students can be described as rudderless boats in shoreless seas on a purposeless mission This education can turn out naxalites and janasangites or any body. This system of education does not impart perspective education. It only imparts information; even that inadequately and imperfectly. Therefore, I call upon the hon. Minister for Education, who is perhaps the most enlightened Education Minister in India, to bestow his attention on this aspect of the problem.

Another thing is, if you look at the budget, it appears to be staggering because it constitutes nearly one-fifth of the total budget. But if we look at the Plan outlay, I am sorry to point out that it constitutes less than 5% of the budget. Out of Rs. 3 crores allotted in the plan provision—out of a budgetary provision for Education to the tune of Rs. 61 crores—a major portion of it again goes for salaries. What is the point in increasing the load of the subject content in the curriculum without increasing the physical facilities.

Sir, in the educational field we have not only failed to meet our needs and also to suit our national temper, but we have also failed in respect of administration. Education is expanding and is rather explosive. But the administration has been tardy, not rising to the occasion. Why I say is for this reason. While we have been opening schools and colleges **ad infinitim** and **ad nauseum** we have not taken care to see that they are equipped with all the physical facilities.

Look at the plight of our junior colleges: they are no different from schools. I therefore urge that budgets hereafter should be so fashioned as to meet the physical needs. Apart from this I would like to make one proposal for the serious consideration of Education Minister. At the risk of being called a reactionary or an obscurantist I would like to plead for a moratorium on further physical expansion of education. This moratorium is required in my view for two reasons-one for consolidation of expansion and another for improving its educational content. With these few words I would like to take leave of you. I do not like to dilate upon these aspects. Thank you.

శ్రీ బి. నిరంజనరావు :- మారటోరియా ఆంధ్ర ఏరియాలో డెవలప్ అయినది. తెలంగాణాలో కావాలి. ఆ మిత్రుడు చెప్పేది యన్‌టైర్ స్టేట్‌కా ?

Sri Jaipal Ruddy :- I am of the view that this moratorium is required giving a holday to the physical expansion of education in India as a whole - not only in Telangand or Andhra because this explosive expansion out of proportion to our capacity to equip our schools and students will lead us to disaster.

Deputy Speaker :- What about compulsory education constitutionally provided ?

Sri Jaipal Reddy :- That is only regarding the basic literacy not with regard to the vast learning which is prescribed in the advanced fields.

శ్రీ నాగయ్య :- అధ్యక్షా, ఈ రోజు మన అసెంబ్లీలో విద్యామంత్రిగారు విద్య పద్దుక్రింద అరవైకోట్ల రూపాయలు దాదాపు ఖర్చుపెట్టే పరిస్థితులు చూపెట్టారు. ఈనాడు విద్యా విధానంలో అవలంబించబడుతున్న పరిస్థితులుచూస్తే ఆనాడు తుగ్లక్ ప్రభుత్వం గురించి చెప్పుకునే పరిస్థితులు ఎలా ఏర్పడ్డాయో, యీనాడుకూడా యీ ప్రభుత్వ విద్యా విధానంలో ఆలాటి పద్ధతులనే అమలు జరుపుటవల్ల ఆ రకంగా కనపడటంలో ఆశ్చర్యం లేదు. లోగడ శ్రీమతి అనసూయమ్మగారుకూడ 'అర్ధనారీశ్వరం' అని ఒక సందర్భంలో ఉపయోగించి మాట్లాడారు. అదేప్రకారం యీనాడు యీ విద్యా విధానంలో ఎవరికి వారు ఏదోరకమైన కొత్తపద్ధతులు తెచ్చి ప్రయోగాత్మకంగా విద్యార్థులమీద రుద్దడంలో విద్యార్థులు దెబ్బ తింటున్నారనే విషయం యిటునుంచిగాక రూలింగ్ పక్షంవారుకూడ చెబుతున్నారు. అయిన వారికీ నిమ్మకు నీరు ఎత్తినట్లు కోరుకొని ఏమీ సవరణలు చేయకుండ యిది ప్రయోగాత్మకంగా స్కూల్సులో విద్యార్థులమీద, ఉపాధ్యాయులమీద రుద్దుతున్నారు. గౌ. సభ్యులు చేప్పే విషయాలుకూడ ఆలోచించాలని కోరుతున్నాను. రివాల్యుయేషన్ గురించి సభ్యులు చెబుతున్నారు. విద్యార్థులకు అన్యాయం జరిగియుంటే తప్పుకొనుటలో కష్టం ఏమిటి ? వారి పేపర్సు రివేల్యుయేట్ చేయటంలో డబ్బుకట్టుకొని వారి తృప్తికొరకైనా రివేల్యుయేషన్ చేయించటం అనేది accept చేయకపోవడం చాలా శోచనీయం. Upper Praimary Schools ఉన్నవి. ప్రతి సమితిలో దాదాపు అయిదారు Upper Peimary Schools ఉన్నవి. వాటిల్లో, సిలబస్ ప్రకారం అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులను నియమించాలనేది విద్యామంత్రిగారికి తెలుసు, కాని ఏ విధంగా ఈ పద్ధతిక్రింద డబ్బు గారకే అందెలుగా ఆచరణలో లేకుండా ఉంటున్నవో, అదేవిధంగా Upper Frimary Schools లోసిలబస్ ప్రకారం అన్ని సబ్జెక్టులకు టీచర్సు నియమించాలని ఉంటే ఆ ప్రకారం టీచర్సును నియమించకుండా ఉన్నారు. ప్రతిదానికి ఆర్థిక లోపం ఉండదు. మరియూ ఆర్థిక లోపం అంది

ఎప్పటికి తీరుతుందో ముందుగానే యీ Upper Primary Schools పెట్టినప్పుడు టీచర్స్‌ను వేయవలసియుండగా యింతవరకు ఆ స్కూల్సుపెట్టి నాలుగయిదు సంవత్సరములు అయినప్పటికికూడ, B. Ed, Posts గాని, Hindi Pandits Posts గాని allot చేయకుండ జరుపుతూ వస్తున్నారు. మరి సిలబస్ ప్రకారం విద్యాబోధన ఎలా జరుగుతుంది. మన మాతృభాష తెలుగును బోధనా భాషగా చేసి Official language గా కూడా తీసుకురావాలని అనుకుంటున్నాము. ఈ విధంగా తెలుగు భాషకు ప్రాధాన్యం యిస్తూనే దానికి తగిన విధానం అనుసరించకుండ స్కూల్స్‌లో తెలుగు పండిట్స్‌ను వంపకుండ ఉండటం శోచనీయం. ఆర్థిక విధానాన్ని అడ్డం పెట్టుకొని అది ప్రతిదానికి సాకుగా చెబుతూ వస్తుండే విద్యా విధానంలో చేసే మార్పులు కార్యరూపంలో అనర్థదాయకంగ చేస్తున్నారని మనవి చేస్తున్నాను. పంచాయతీరాజ్‌లో విద్యా సంస్థలమీద అధికారం కొంత పంచాయతీరాజ్‌వారు, కొంత ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు, యిద్దరూ కలసి పెత్తనం చేస్తున్నారు. డబుల్ సవారీ ఉపాధ్యాయులమీద చేస్తున్నారు. అటువంటప్పుడు అక్కడ సరైన క్రమశిక్షణలో ఉపాధ్యాయులు పనిచేయడానికి ఆస్కారం కలుగుతుందా? ఇది ఎడ్యుకేషనుకు సంబంధించినదంతా పూర్తిగా విద్యా శాఖాధికారులకే వదిలేసిననాడు, ఉపాధ్యాయుల అప్పాయింట్‌మెంట్స్, ట్రాన్స్‌ఫర్స్, వారికి వదిలివేసిననాడు స్కూల్సులో టీచర్సు అన్నివిధాల వీరి కార్యక్రమాలలో నిమగ్నులై పనిచేయడానికి వీలుంటుంది. అట్లాకాకుండా సమితులక్రింద జిల్లాపరిషత్తుల ఆధ్వర్యంక్రింద ఉంటే టీచర్సు నిశ్చలమైన పరిస్థితులలో ప్రశాంతంగా జీవిస్తూ ఉత్సాహంగా ఉండి చదువు చెప్పే పరిస్థితులు లేకపోడానికి కారణం అవుతోంది. మంత్రిగారికికూడ తెలుసు. కనుక అడ్మినిస్ట్రేటివ్ సైడ్ జిల్లాపరిషత్తులు పంచాయితీ సమితులక్రింద లేకుండ చేయడం అవసరం. పోస్టు-గ్రాడ్యుయిట్స్ ఉన్నారు - టెంపరరీ జాబ్సులో లెక్చరర్సుగా, డిమాన్‌స్ట్రేటర్సుగా వేసినప్పుడు వారిని యీనాటికికూడ రికగ్నైజ్ చేయకుండ ఉన్నారు. 1966లో సర్వీసు కమిషన్ పిలిచింది. తరువాత అయిదు సంవత్సరాలనుంచి పోస్టుగ్రాడ్యుయేట్స్ పోస్టులలో సర్వీసు కమిషన్ సెలెక్షనుకు పిలవడంలేదు. మరి యిప్పుడు ఉద్యోగంలో ఉన్నవారి సర్వీసు ఏమిఅవుతుంది ? వారి సర్వీసు గుర్తించకపోతే ఎట్లా ? వారిని పబ్లిక్ సర్వీస్ కమిషన్ పిలిచి సర్వీసు రికగ్నైజ్ చేసేవిధానం వెంటనే చేపట్టాలని మనవిచేస్తున్నాను. పాలిటెక్నికల్ డిప్లొమాస్కూల్సు ఉన్నవి. ఎంతోడబ్బు వ్యయంచేసి యీ స్కూల్సు నడుపుతున్నారు, రెండుసంవత్సరాల కోర్సుచదివి ఉత్తీర్ణులైవస్తే వారికి సంవత్సరాల తరబడి ఉద్యోగాలు కల్పించకుండా ఉన్నారు. వారు ఎందుకు పనికిరాకుండా చెడిపోతున్నారు. పాలిటెక్నిక్స్ పాసైవచ్చి రెండుమూడు సంవత్సరాల తర్వాతకూడ వారు ఉద్యోగం లేకుండా ఉన్నారు. విద్యావిధానంలో చాలా అవకతవకలు చేస్తూ ఉన్నందువల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యావిధానంలో ప్రయోగాత్మక ం-కొంత తగ్గించడం మంచిది. లైబ్రరియన్స్‌ను ప్రభుత్వం గుర్తించి వారిని

పబ్లిక్ సర్వెంట్సు క్రింద గుర్తించి ప్రభుత్వ స్కేల్స్ వారికి కలుగ చేయడం సముచితమని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Mr. Deputy Speaker :- I am to announce to the House that withdrawals of the nominations to the Public Accounts Committee. Committe on Public Undertakings and Committee on Subordinate Legislation are extended upto 1-30 P. M. on 21st August 1971.

శ్రీ వై. సుబ్రహ్మణ్యం (గుడివాడ) :- అధ్యక్షా. ఈ డిమాండ్‌ను నేను సమర్థిస్తున్నాను. ఇది సమర్థించనివారు ఉండరు. విద్యకు ఎక్కువ ఖర్చు అవుతున్నది. ఇంకా మెకాలే మైకం మాత్రం మనకు వదలలేదు. రావుగారు ఇంగ్లీషులో పెద్దగా చెబుతారు. 24 సం.లు స్వతంత్రం వచ్చినా - ఆ మైకం ఇంకా వదలలేదు. విశ్వవిద్యాలయాలు మూడు ఏర్పాటుచేశాము. ప్రాంతీయభాషా ప్రయుక్త సిద్ధాంతం ప్రకారం రాష్ట్రాలు విడగొట్టుకొన్నాము. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం మాతృభాషలో విద్యావిధానం అంతా జరిపి పిల్లలు 16 సం.లు నిండకముందే బండెడు పుస్తకాలు మోసుకువెళ్ళే పని లేకుండా ఆ చదువు ఏదో జీవితంలో అనుభవానికివచ్చే స్థితిలోపెట్టే విద్యావిధానం కావాలి. మెకాలే తమ రాజ్యాంగం రక్షించుకోటానికి డాక్టర్స్‌ను, లాయర్స్‌ను తయారు చేసి పెట్టారు. జపాన్ జర్మనీదేశాలలో ఆ దేశప్రజలు తమదేశాన్ని ఎట్లా రక్షించుకోవాలనే పట్టుదలతో అందరు కలిసి 24 గంటలు ఆలోచించి - పతనమైన జర్మనీజాతిని ఉద్ధరించటానికి, ఆటంబాంబుతో పతనమైన జపాన్‌ను ఉద్ధరించటానికి ఆ దేశాలప్రజలు 24 గంటలు పనిచేశారు. ఆ అభిమానం, ఆ దీక్ష, ఆ నిష్ఠ మనకులేవు. అది మనలో కొరతపడిఉంది. పూర్వకాలం మన విద్యావిధానంలో - తక్షశిల. నలంద, ఉజ్జయిని - ఉన్నవి. వాటికి పెద్ద భవంతులు లేవు. అక్కడ చరిత్రసంపన్నులైన గురువులు సన్నిధిన బిడ్డలనుచేర్చి, వారే గురువులకు నగలుగా తయారై - చరిత్ర నిర్మాణంచేసి జాతీయ నిర్మాణానికి దోహదం ఇచ్చేటటువంటి విద్యావిధానం యీనాడు మనం అసలు జరపకపోతే యీ దేశాన్ని మనం ఎపుడు రక్షించగలుగుతాము ? స్వాతంత్ర్యపోరాటంలో జాతీయ విధానాలతో కళాశాలలు పెట్టాలని చెప్పినవారు - ఇవాళ తమచేతికి అధికారం వచ్చినపుడు ఆ విద్యావిధానాన్ని పూర్తిగా అమలుజరపాలి. గాంధీజీ చెప్పిన అనేక సంస్కరణలలో వృత్తి విద్యావిధానం ఒకటి. వృత్తి విద్యావిధానాన్ని - ఒక నవీన విద్యాపద్ధతిని జాకిర్‌హుస్సేన్ మొదలైన విద్యావేత్తలు రూపొందిస్తే అది డబుల్‌షిఫ్టు ఎడ్యుకేషన్ చేసినారు. అసలు ఆ ప్రయోగమే లేకుండా చేశారు. ఇది చాలా దైన్యమైన స్థితి. ఇది చాలా శోచనీయమైన స్థితి. మనం బానిసలను తయారుచేస్తున్నాము. ఉన్నత ఉద్యోగాలకోసం అవసరమైన చదువు చెప్పిస్తున్నాము. ఎస్. ఎస్. ఎల్. సి పాసైనవాడు ఇంటర్‌మీడియట్ పాసైనవాడు ఉద్యోగం కావాలని ఇప్పించమని మమ్మల్ని అడుగుతున్నాడు. ఉద్యోగాలు ఎక్కడ వున్నవి ? ఈ పద్ధతియే నశించాలి. తాను బ్రతకగలమ్మ.

అనే భీమా కలిగే - వృత్తిపనులు నేర్పుతూ వారితోపాటు చదువుచెప్పే విధానంకావాలి. పెద్దపెద్ద భవంతులు అవసరంలేదు. సైంటిఫిక్ ఎక్విప్‌మెంట్‌కు కొద్దిభవనాలు వుంటే వుండాలిగాని శాంతినికేతన్‌లోవలె పెద్దచెట్లక్రింద చదివే వాతావరణం మనకువుంది. చరిత్ర నిర్మాణ సంపన్నులైనవారు కావాలి. రాజేంద్రనగర్ కళాశాలలో కొట్లాటలు, తిట్లాటలు ఇదంతా ఏమిటి ? చరిత్ర సంపన్నులై యీ దేశాన్ని వుద్ధరిద్దాము: ధక్షించుకొందామనే భావపరిపక్వత కలగనంతవరకు యీదేశం ఎట్లా బాగుపడుతుంది ? నిరక్షరాస్యత నిర్మూలన చేయటంతోపాటు వృత్తి విద్యావిధానం అమలుజరపాలి. వుపాధ్యాయులు ఎక్కువ అయినారని, అన్ని ట్రయినింగ్ స్కూల్సు మూసివేశారు. బేసిక్ ట్రయినింగ్ స్కూల్సు మూసివేశారు. జూనియర్ కాలేజీలు అని - ఇపుడు కొత్త గా పెట్టారు. విశ్వవిద్యాలయాలలో సకలం తెలిసినటువంటి విద్యావేత్త నరసంహారావుగారు విద్యాశాఖ మంత్రిగావుండి పరిక్షలు తీసివేసినందుకు చాలా సంతోషము. పిల్లలు పరిక్షలుతప్పి, నైరాశ్యం పడి చావకుండా, ఎండ్రిన్ త్రాగి చావకుండ చేసినందుకు సంతోషము. నాశకరమైన విద్యావిధానం తప్పించి ఆటలతో, పాటలతో క్రియతో చక్కగా వున్నత విద్యావిధానం నేర్పించాలి. పిల్లలకు వీధిబడులుపెట్టి అవి ప్రజలకు అప్పగించి. వున్నత విద్య ప్రభుత్వం తీసుకొని చేయాలి, మా గుడివాడ మునిసిపాలిటీ - ఆ స్కూల్సు అన్నీ గవర్నమెంట్‌ను తీసుకోమని మొత్తుకొంటున్నది. కొన్ని స్కూల్సు పరిషత్‌క్రింద కొన్ని పంచాయితీల క్రింద పెడుతూ - యీ వెధవ పాలిటిక్సువల్ల ఆ పంతుళ్ళను బ్రతక నివ్వటంలేదు. ఈస్థితి తప్పించాలి. ఇపుడు పిల్లలు టెక్స్ట్‌బుక్స్ చదవటంలేదు. గైడ్స్ అట. కీనోట్స్‌అట, అవి చదువుతున్నారు. అసలు క్లాసు పుస్తకాలు వారు చదివిన పాపాన పోలేదు. ఏదో ముక్కున పట్టుకొని పరిక్షవ్రాసి బయటకు వస్తున్నారు. ఇవాళ కళాశాలలకంటె - ట్యుటోరియల్ కాలేజీలు చాలా పెడుతున్నారు. అందులో వందల కొలది విద్యార్థులు చదువుతున్నారు. లక్షలకొలది ఆర్జించుకొంటున్నారు. దీనిరహస్యం ఏమిటో నాకు తెలియటంలేదు. ప్రభుత్వం మారదృష్టితో విచారణచేసి దీనికి ఏదైనా సమన్వయమార్గం చూసి. సరైన రోగనిదానంచేసి ఆ రోగం కుదిరేటట్లు చేయాలని నేను కోరుతున్నాను.

డా. టి. యస్. మూర్తి :- అధ్యక్షా. The problems of education are fast and challenging. There should be no other problems growth cannot stop the speed against extinction. అని మాకుఇచ్చిన నోట్‌లో వారు చెప్పారు. దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తూ ఆ స్పిరిట్‌లో కొన్ని విషయాలు మనవి చేస్తున్నాను. ఈ తెలుగు మీడియమ్ ఇంట్రడ్యూస్ చేయటంవల్ల చాలా అన్యాయం జరిగి పోతోంది. ప్రపంచమంతా మునిగిపోయే పరిస్థితి ఏర్పడింది అని చాలామంది చెప్పారు. దానితో నేను ఏకీభవించటానికి తయారుగాలేను.. క్షమించాలి. పరిస్థితులు ఇంతవరకు

అనుకూలించలేదు: పరిస్థితులు అనుకూలించినప్పుడు పెట్టండి అని వారు చెప్పినట్లు విన్నాను. ఈ పరిస్థితులు ఎప్పటికి అనుకూలించాలి. ఎప్పుడూ పరిస్థితులు అనుకూలించవలేదు. అనుకూలించలేదు అని మనం చెబుతూపోతుంటే - అసలు వీసు ప్రారంభించడానికి వైము అంటూ కుసురుకుంటూ అన్న వ్యవహారం మన మనసులో ఆలోచన కలుగుతుంది. ఎప్పటికో అప్పుడు సాహసే లక్ష్మీ అనుకోవాలి. ముందుకు వెళ్ళాలి. కాకపోతే యింగ్లీష్ మీడియమ్‌ను వెంటనే తీసివేయడం పనికిరాదు. చేంజ్ గ్రాడ్యుయల్‌గా తీసుకు రండి. దానికోసం తగినటువంటి పరిస్థితులు వారు క్రియేట్ చేశారు. ఇంగ్లీష్ మీడియం ప్రక్క-ప్రక్కన నడవడంకోసం క్లాస్‌లు ఏర్పాటుచేస్తూ ఉన్నారు. తెలుగు పెట్టినట్లయితే ఇంగ్లీష్ మీడియమ్ పెట్టకపోయినట్లయితే మనకు ఎక్కువ ఉద్యోగాలు దొరకవు. స్టాండర్డ్స్ పడిపోతాయి అని అనుకోవడం మాత్రం చాలపొరపాటు అని మనవి చేస్తున్నాను. ఈమధ్యన వరంగల్‌లో రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీకి వెళ్ళినప్పుడు మొన్న పాస్ అయిన, బాచ్ ఆఫ్ యింటర్‌మిడియేట్ స్టూడెంట్స్ వారేవైలట్స్ యిన్ తెలుగు మీడియమ్ అని దీనిలో వ్రాశారు. వాళ్ళు మిగిలిన స్టూడెంట్స్ అందరికంటె చాల హై స్టాండర్డ్‌లో స్టాండ్ అయ్యారు. చాలసంతోషం అనిపించింది. అక్కడవున్న టీచర్స్ చెప్పినప్పుడు నాకు చాల ఆనందం అనిపించింది. స్టాండర్డ్స్ పడిపోతాయి అని చెప్పేవానికి ఒకమారు ఆ అడ్మిషన్స్ దగ్గరకువెళ్ళి అడిగేటట్లయితే స్టాండర్డ్స్ పడిపోయాయా, వృద్ధిపొందాయా అనేవిషయం అర్థం అవుతుంది. కాని మనం యిక్కడ కూర్చుని యిమాజినరీగా తెలుగులో చెపితే స్టాండర్డ్స్ పడిపోతాయి అనుకోవడం చాల పొరపాటు. ఒకభాష రానటువంటివాడికి యింకోభాష వస్తుందని అనుకోవడం పొరపాటు. మన ఎడ్యుకేషన్ మినిస్టర్‌గారు దానికి తార్కాణం, ఒకభాషలో బాగా ప్రావీణ్యంవచ్చి 64 భాషలలో గట్టిగా ప్రావీణ్యం సంపాదించారు. ఒకదానిలో రాకపోతే దేనిలోను రాదు. మన మాతృభాషలోనే మనం పైకిరాలేనటువంటి పరిస్థితిలో ఇంగ్లీషులో ఏదో పొడిచేస్తాము అనుకొని ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్‌స్టార్ అని పద్యం చదివితే పిల్లవాడు ఇంగ్లీషు పాఠాలు బాగా చదువుతున్నాడని చంకలు కొట్టుకొనేవారు ఉన్నారు. ఇంగ్లీష్‌కంటే మనభాషలో స్టాండర్డ్స్ పెంచుకోవడంలో చాల ఆనందం వుంటుంది. దానివల్ల సౌలభ్యంకూడ వుంటుందని మనవిచేస్తూ ఎక్స్‌పెరిమెంట్‌ను ప్రారంభించి సాహసోపేతంగా ముందుకు వెళ్ళినందుకు ఎడ్యుకేషన్ మినిస్టర్‌గారిని నేను అభినందిస్తున్నాను. ఇంక పరీక్షల విషయం. డిటెన్షన్ స్టాప్‌చేశారు. ఇదికూడ సంతోషించవలసిన విషయం. ఊరికే పరీక్షలు పరీక్షలు అని బాధపెట్టి చేయడంకంటే వాళ్ళలో ఒరిజినాలిటి పైకి తీసుకురావాలంటే ఈబాధ కొంచెం తప్పించడం అవసరం. డిటెన్షన్స్ తీసివేశారు. క్రిందనుంచి పైకి వెళ్ళనిస్తున్నారుగాని దీనిలో చిన్నచిన్న విషయాలు జాగ్రత్త పడవలసిన అవసరం ఉంటుంది. దానిని గురించి వర్క్ అవుట్ చేస్తామని అంటున్నారు. చాలసంతోషం. కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. అటెండెన్స్ 75 పర్సంట్

చాల స్ట్రిక్ట్‌గా అములుపరచవలసిన అవసరం యున్నది. మధ్యమధ్య నన్ను విడిచిపెట్టినట్లయితే మెడికల్ సర్టిఫికెట్ ప్రొడ్యూస్ చేయమంటే నాలాంటివాళ్ళు పొలిటికల్ మొహమాటానికి 74 సర్టిఫికెట్స్ యివ్వడానికి తయారుగా వున్నాము. ఇటువంటి వాటన్నిటికి కారణంలేకుండా చేసుకోవలసిన అవసరం యున్నది. స్లిప్‌టెస్ట్స్ అనేవి నెలనెలకు పెట్టి ముఖ్యంగా అబ్జెక్టివ్ టైప్ ఆఫ్ టెస్ట్ పెట్టినట్లయితే వాళ్ళు ఆ టెక్స్ట్ అంతా బాగా చదివే పరిస్థితి యుంటుంది. లేకపోతే మళ్ళీ పాతపద్ధతికే తిరుగుతుంది. వైవా వోసి యాజ్ వెల్ యాజ్ రిటెన్ ఎక్కువగా అబ్జెక్టివ్ టైప్‌తో చేసినట్లయితే టెక్స్ట్‌లో వుండే ప్రతిపాఠం వారికి ఎక్కువగా అనుభవం వుండే పరిస్థితి ఏర్పడుతుంది. ఆవిధంగా స్టాండర్డ్స్ పెరగడానికి వుపయోగిస్తుందని మనవిచేస్తున్నాను, దీనితోపాటు స్కూల్స్‌లో ఎక్స్‌ట్రా యాక్టివిటీస్, డిబేట్స్ నాటకాలు యివన్నీ కొంత ప్రక్కప్రక్కన పెట్టవలసిన అవసరంకూడ వుంటుంది. ఎగ్జామినేషన్ బాధ కొంతవరకు పోయింది కనుక యిటువంటి వాటిలో యింటరెస్ట్ తీసుకోడానికి స్కోప్ వుంటుంది, ఎప్పటికి ఎగ్జామినేషన్స్‌కు ప్రిపేర్ అవాలనే బాధతో దానిలో యిన్నాళ్ళనుంచి మనస్సుపెట్టడంలేదు. అందువలన వీటినికూడ పెట్టవలసిన అవసరం వున్నదని చెపుతున్నాను. అటెండెన్స్ విషయంలో నాకు ఒక హెడ్‌మిస్ట్రెస్ సజెషన్ యిచ్చారు. అది చెపుతున్నాను. నెలనెలకు పేరెంట్స్‌కు మీ పిల్లవానికి యింత అటెండెన్స్ వున్నది లేకపోయినట్లయితే సఫర్ అవుతాడు అనే టటువంటి నోట్ చేయడమే కాకుండా డి. ఇ. ఒ. కూడ ప్రతినెల అటెండెన్స్ ఎవరికి ఎంతవున్నదో అక్కడ రికార్డు చేయించినట్లయితే తిరిగి ఆఖరున అటెండెన్స్ మానిప్యులేట్ చేయించకుండా పోతుంది. ఎప్పటికప్పుడు రికార్డు ఒకటి పేరెంట్ దగ్గర, ఒక డి. ఇ. ఒ. దగ్గరవుండే సజెషన్ చేయండి అని వారుచెప్పినది నాకుచాల బాగా అనిపించింది. ముఖ్యముగా మనం యిప్పుడు అటెన్‌డెన్స్‌మీద కాన్‌సెన్‌ట్రేట్ చేస్తున్నాము. కనుక డిటెన్‌షన్స్ విషయంలో అటెన్‌డెన్స్ బాగా వుండడంకోసం దీనిమీద స్ట్రిక్టుగా అబ్జర్వ్ చేయడానికి యిదివుంటే బాగావుంటుందని మనవిచేస్తున్నాను. ఇంక స్కూల్స్ జూనియర్ కాలేజీస్ చాల పెడుతున్నాము; చాలచోట్ల ఎక్విప్‌మెంట్ లోపం అవుతున్నది. డబ్బులేదు అనుకోండి. నెమ్మది నెమ్మదిగా తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. సంతోషమే. దీనిలో నాకు అనుభవం యున్నది. మెడికల్ కాలేజిలో. అర్బన్ కాలేజినుంచి వచ్చిన స్టూడెంట్స్ ఆ టెస్ట్‌లో నిలబడవలసి వచ్చినప్పుడు తొందరగా పాస్ అయిపోతున్నారు. గాని రూరల్ కాలేజినుంచి వచ్చినవారు అడుగున పడి పోతున్నారు, ఎంట్రన్స్ టెస్టులో. ఎందుకంటే బహుశ వారిదగ్గర ఎక్విప్‌మెంట్, లాబరేటరీసు. లైబ్రరీసు బాగా వుండడంవల్లనో, వీళ్ళకు లేకపోవడంవల్లనో వీళ్ళు అడుగున పడిపోతున్నారు. ఈ విధంగా రూరల్ ఏరియాసు నుంచి వచ్చినవారికి డిస్ అడ్వాంటేజ్ లేకుండా కొంచెం తొందరగా వారికి తగిన పరిస్థితులు యివ్వకపోయినట్లయితే ఎప్పటికి వుద్యోగావకాశాలు అర్బన్ వారికే వస్తాయి కనుక రూరల్ ఏరియాసువారికి రానటువంటి

ప్రమాదం యున్నది. అది కొంచెం జ్ఞాపకం పెట్టుకొని అన్ని కాలేజీలను తొందరగా ఎక్విప్‌మెంట్ వచ్చేటట్లు చేయవలసిన అవసరం యున్నదని మనవిచేస్తున్నాను. డిస్ట్రిక్టుకు ఒక సెలక్టు స్కూల్ పెడతాము అని యిందులో వ్రాశారు. రూరల్ ఏరియా నుంచి వారికోసం, వాళ్ళకు బాగా చదువు చెప్పడంకోసం, స్టూడెంట్స్‌ను పెంచడం కోసం స్కూల్స్‌పెడితే బాగాఉంటుంది అన్నారు. ఇద్దరకు స్కాలర్‌షిప్స్ యిస్తాము అని చెప్పారు. స్కాలర్‌షిప్స్ యివ్వడంలో ఫేవరిటిజం రాకుండా వుండటంకోసం ఆలోచించాలి. రూరల్ ఏరియాలనుంచి వచ్చినవారందరిని ఒకచోట చూసి పెట్టి వారికి స్టాండర్డు ఉండేలాగా సెలక్షన్ ఎగ్జామినేషన్, ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్ పెట్టకపోయినట్లయితే వాళ్ళను అప్పుడే తీసుకొని స్కాలర్‌షిప్స్ యివ్వకపోయినట్లయితే - ఇప్పుడు మనం చూస్తున్నాము. ప్రొఫెషనల్ కాలేజీలలో అడ్మిషన్ రావడంకోసమని యూనివర్శిటీలో ప్రొఫెసర్స్ మార్క్స్ బాగా యిన్‌ఫ్లేట్‌చేసే పరిస్థితులు ఉన్నాయని అందరు చెప్పుకుంటూన్నారు. మా యూనివర్శిటీకి ఎక్కువ దొరకడంలేదు మా యూనివర్శిటీకి ఎక్కువ దొరకడంలేదని 75, 80, 90, అఖరకు బయాలజీలో నూరుమార్కులు వచ్చేటటువంటి పరిస్థితి ఏర్పడుతున్నది. ఎంట్రన్స్ ఎగ్జామినేషన్‌లో ఉన్నటువంటి కాంపిటీషన్‌వల్ల. అటువంటి కాంపిటీషన్ దీనిలో ఏర్పడకుండా అన్‌డిజైరబుల్ పీపుల్ దానిలో చేరకుండా ఉండే పరిస్థితి జాగ్రత్తపడడానికి తగిన ఎగ్జామినేషన్స్ పెట్టకపోయినట్లయితే ఈ స్కూల్స్‌కూడ ఎవరో మానిప్యులేట్‌చేసి దానిలోవచ్చే వారికొరకే ఈ స్కూల్స్ తయారైపోయే డేంజర్ యున్నది. కనుక అది కొంచెం ఆలోచించవలసిన పరిస్థితి యున్నది. ఉస్మానియా యూనివర్శిటీకి డబ్బు సరిపోవడంలేదు. చాల కష్టస్థితిలో వున్నదని చాలమంది చెప్పారు. కారణం ఏది అయినప్పటికి ప్రస్తుతం చాల దైన్యమైన పరిస్థితులు వున్నాయి. కొన్ని నెలల క్రిందట జీతాలుకూడ యివ్వలేనటువంటి పరిస్థితులు ఏర్పడినాయి. దీనికివున్న డిఫికల్టి ఏమంటే - కాన్‌స్టిట్యూయన్ట్ కాలేజి దానిలో వుండడం ఉస్మానియా యూనివర్సిటీకి ఖర్చు ఎక్కువ యున్నది. ఆంధ్ర, వెంకటేశ్వర, ఉస్మానియా మూడింటిని సమాన దృష్టితో చూస్తున్నాము అనేటట్లయితే ఈ కాన్‌స్టిట్యుయన్ట్ కాలేజి బరువు మోయలేక దీనికి డబ్బు చాలతక్కువ అయిపోతు న్నది. కనుక దీనికి తొందరగా తగినటువంటి గ్రాంట్ యివ్వాలి. ఆమధ్య గవర్న మెంట్ కమిటి ఫైనాన్స్ మినిష్టర్‌తో ఏర్పాటుచేశారు. వారు కొన్నివద్దతులమీద కొన్ని రికమెండేషన్స్ చేశారు. ఆ పద్ధతుల ప్రకారం యిచ్చి, అరియర్స్ చాలవున్నాయి. అవి తొందరగా క్లియర్ చేయకపోయినట్లయితే ఉస్మానియా యూనివర్శిటీలో చాల గడ్డు పరిస్థితులు ఏర్పడతాయి. కనుక తొందరగా దీనిని పైకి తీసుకురావాలని మనవి చేస్తు న్నాను. వరంగల్‌లో వున్నటువంటి పోస్టుగ్రాడ్యుయేట్ సెంటర్, అనంతపూర్‌కు 9 లక్షలు యిచ్చారు. గుంటూరులో వున్నదానికి 9 లక్షలు యిచ్చారు. వరంగల్‌లో వున్నదానికి 7 లక్షలు యిచ్చారు. మొట్టమొదట యిచ్చిన 25 లక్షలు సమానంగానే

యిచ్చారు. కాని తరువాత యిచ్చిన అమౌంట్‌లో ఎందుకు తగ్గించారో మాకు అర్థంకావడం లేదు. 8 లక్షలు యిస్తారని అధికారులు మాకు హామీయిచ్చారు. అసలు మొట్టమొదట లోనే అటువంటిది జరగకుండా, యిటువంటి డిస్క్రిమినేషన్ జరుగుతున్నదనే ఫీలింగ్ లేకుండాచేస్తే చాలబాగా వుండేదేమో. అయినప్పటికీ దానిని తొలగించినాతేల్చి ఆ రెండు లక్షల రూపాయలు ఫర్తీ చేయవలసిందని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :- తక్కినవారుహూకర ఈ పాయింట్ రిపీట్ చేయకుండా మనవి చేస్తున్నాను. మూడింటికి సమానంగా యివ్వటం యిదివరకే జరిగిపోయింది. As of now, as of to-day all the P. G Centres, they got exactly the same amount.

శ్రీ డా. టి. ఎస్. మూర్తి :- చాలసంతోషం. మాస్‌కాపీయింగ్ గురించి చాల చెప్పుతున్నారు. మాస్‌కాపీయింగ్ మనం వింటున్నాము. జరుగుతున్నది. దీనిలో విశేషం-ఏమంటే - Evervbody is complaining against anybody, that there is mass copying ఎవరుమటుకు వారు నాకొడుకు ఎందుకు చేశాడు అని ఆత్మపరిశోధన చేసుకొన్నట్లు కనబడలేదు. మనకు వచ్చిన డిఫెక్టు నేషనల్ కారెక్టర్‌లో వచ్చిన డిఫెక్టు? అనేకమైన కరప్షన్స్ మనదేశంలో పెరిగిపోయినట్లు మాస్ కాపీయింగ్ కూడ పెరిగిపోయిందేమో? సొసైటీలో వున్నటువంటి డిసిప్లిన్ చచ్చిపోయి పైనుంచి క్రిందివరకు కరప్షన్ పూర్తిగా నరనరాలకు ఎక్కిపోయినటువంటి సొసైటీలో మాస్‌కాపీయింగ్ గురించి మనం ఒకళ్ళనొకళ్ళం రోజూ మొత్తుకుంటే లాభంఏమిటి? జరుగుతున్నది. కారెక్టర్‌లో డిఫెక్టు వచ్చినది. ఎంతసేపు నాకొడుకు సంగతి చెప్పకుండా ప్రక్కవాడి గురించి చెపుతూ మాస్‌కాపీయింగ్ ఎక్కువ అయిపోయిందని అతని కొడుకు గురించి చెప్పకుండా ప్రక్కవారి గురించి చెపుతారు. అందరి తల్లిదండ్రులకు కొద్దోగొప్పో భాగం వున్నదని మనవిచేస్తున్నాను. నా కొడుకులతో నేను కాపీ చేయించకుండా తంటాలు పడతాను అనే పరిస్థితి పేరెంట్స్‌లోను, మేము [illegible]గా ట్రీట్ చేస్తామనే పరిస్థితి టీచర్స్‌లోను రానంతవరకు స్టూడెంట్స్ మాస్‌కాపీయింగ్ చేస్తున్నారనే కంప్లయింట్ చేయడంవల్ల లాభంలేదు. మొట్టమొదట సొసైటీలోను, పేరెంట్స్‌లోనే యిది రావాలి. గవర్నమెంట్ దగ్గరకువెళ్ళి మాస్‌కాపీయింగ్ ప్రివెంట్ చేయండి అంటే గవర్నమెంట్ ఏమిచేస్తారు? పోలీస్‌వారిని పెడుతున్నారు. 144 సెక్షను పెడుతున్నారు. పెద్దపెద్ద మైకులుపెట్టి చెపుతున్నారు. అన్నీచేస్తున్నారు. ఎన్నిచెప్పినప్పటికి మాస్‌కాపీయింగ్ జరుగుతూనేయున్నది. మనం అందరం చూస్తూనే యున్నాము. కాగితాలు ప్రెస్‌లోనుంచి యివతలకి వస్తూనే డబ్బుపెట్టేవాడు పెట్టకమానడు. పెట్టినవాడు తినకమానడు. ఇవతలకు వచ్చిన తరువాత అర్థరూపాయి పావలాకు అమ్మేవాళ్ళు అమ్మకమానరు. అమ్మేటప్పుడు నాకొడుకు కోసం కొనడంమానను. నేను మళ్ళీ గవర్నమెంటుమీద కంప్లెయింట్ చేయక మానను. ఈ పరిస్థితిలో ఎంతవరకు పోయావుంటే అంతవరకు మాస్‌కాపీయింగ్

తప్పదు. అసలు సొసైటీలో చేంజ్ వచ్చినప్పుడు మాస్ కాపీయింగ్ పోతుంది. అంత వరకు కొన్నికొన్ని లోపాలు మిగిలినవాటితోపాటు వీటిని భరించవలసిందే. ఇందులో వేరేమార్గం - ఆ రిఫారమ్ తీసుకురావడం కోసం మనం ప్రయత్నించవలసినంత సేపు రోజు రోజు మాస్‌కాపీయింగ్ జరుగుతోంది అని యిక్కడ మొత్తుకుంటే జరిగేది ఏమీలేదని మనవిచేస్తున్నాను. ఒక స్పెసిఫిక్ యిన్‌స్టెన్స్ యున్నది. నాగార్జునసాగర్ యింజనీరింగ్ కాలేజిలో కొంతమంది స్టాఫ్‌ను అసోసియేట్ లెక్చరర్స్‌గా తీసుకొన్నారు. ఈ విషయం ఒకమారు ఏడాది క్రిందట నరసింహారావుగారికి మెమొరాండం ప్రెజంట్ చేశాను. అసోసియేట్ లెక్చరర్స్‌గా వేసుకున్నారు. అదేవిధంగా అసిస్టెంట్ లెక్చరర్స్‌గా పాలిటెక్నిక్స్‌లో తీసుకుంటున్నారు. వీరిని ఎడ్‌హాక్ బేసిస్‌పై తీసుకున్నారు మొదట. ఒక్కొక్కరు అయిదారేళ్ళనుంచి పనిచేస్తున్నారు. ఈ ఎసోసియేట్ లెక్చరర్స్, అసిస్టెంట్ లెక్చరర్స్ యిద్దరూ లెక్చరర్స్‌గా ప్రమోట్ అవుతారు. కాని, ఇక్కడ పన్నెండవ యియర్‌లో వీరిని డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ రెగ్యులరైజ్ చేస్తున్నారు. అక్కడనుమాత్రం వారికి పి. యస్. సికి పంపించాలి, అక్కడకు పంపించాలి, ఇక్కడకు పంపించాలి అని అయిదేళ్ళుబట్టి పనిచేస్తున్నవారిని రెగ్యులరైజ్ చేయడంలేదు. అందుచేత, వీరికి లెక్చరర్స్‌గా వెళ్ళే ఆశపోయింది. ఈ విషయంలో, సెక్రటరిగారు సింపతెటిక్‌గా వున్నారు, మంత్రిగారు సింపతెటిక్‌గా వున్నారు - కాని వారికి పనిమాత్రం జరగడంలేదు. అంగట్లో అన్నీవున్నాయిగాని అల్లుడినోట్లో శనివున్నదన్నట్లుగా వున్నది వారిపరిస్థితి. త్వరగా గనుక యీ విషయాన్ని పరిష్కరించకపోతే, మీరు టెంపొరరివారు అని వారిని అయిదేళ్ళకు పైగా పనిచేసినప్పటికి, తీసిపారేసే ప్రమాదమున్నది. అటువంటి డేంజర్ వుంది. అందువలన, వెంటనే యీ సమస్యను పరిష్కరించవలసినదిగా, తగినవిధంగా ఆలోచించవలసినదిగా ఎడ్యుకేషన్ మినిష్టర్‌గారిని కోరుతున్నాను.

శ్రీ పి. వి. గున్నయ్య (పాతపట్టణం) :- అధ్యక్షా, ఈ విద్యాశాఖాపద్దును నేను బలపరుస్తూ కొన్నివిషయాలు తమద్వారా ప్రభుత్వానికి మనవిజేస్తాను. కళాశాల స్థాయిలో తెలుగుభాషను మీడియంగా ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వానికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు అర్పిస్తున్నాను. సంతోషం.

అధ్యక్షా, గతసంవత్సరం బడ్జెట్‌లో 54 కోట్లు చిల్లరవున్నది. ఈ సంవత్సరం దాదాపు 60 కోట్లరూపాయిల బడ్జెట్ వున్నది. బడ్జెట్ పెరిగింది, విద్యాప్రమాణాల స్థాయి మాత్రం గ్రామస్థాయిలో చాలా తగ్గిపోయిందని మనవిచేస్తున్నాను. అందుకు చిన్న దృష్టాంతం చెబుతాను. 1952వ సంవత్సరంలో నేను మద్రాసు శాసనసభలో సభ్యుడిగా వున్నప్పుడు, అప్పుడు విద్యాశాఖామంత్రిగానున్న యం. వి. కృష్ణారావుగారు బడ్జెట్ అయిపోయిన తరువాత మావూరు పర్యటించారు. అప్పటికి అక్కడ రెండువేల జనాభా వుంది. ఏడుగురు మాస్టర్సుతో ఒకబడి పెట్టారు, అప్పుడాక మేనేజిమెంటు చేతిక్రింద

(Mr. Speaker in the Chair)

వుండేది. ఇప్పుడు ఆ గ్రామంలో సుమారు నాలుగువేలకు జనాభా పెరిగింది. విద్యార్థులు కూడా చాలా పెరిగారు. ఇలాంటి సందర్భంలో ఇప్పుడక్కడ ముగ్గురు మాష్టర్లు పనిచేస్తున్నారు. 52లో ఏడుగురు మాష్టర్లతో రెండువేల జనాభావున్నప్పుడు ఆగ్రామంలో పనిజరిగితే. ఇప్పుడు ముగ్గురు మాష్టర్లు అయినారు, ఎందుకంటే - ప్రభుత్వం చేత స్కూల్సు అన్నీ తీసుకుని. అందులో ప్రజాప్రతినిధులకు అప్పగించారు - సమితులకు సమితులలో పనిచేస్తున్న ఉపాధ్యాయులెవరూకూడా హెచ్చుమంది సమితి ఆఫీసుకు తిరగడమే జరుగుతున్నది. వున్నవాళ్ళు అక్కడ పేకాడుకోవడం. కూరగాయలు తెచ్చుకోవడం జరుగుతున్నది. విద్యాప్రమాణాలు పెరగడంలేదు. డబ్బు ఖర్చు అవుతున్నది. ఇంతడబ్బు జరుగుతున్నప్పటికీ విద్యాప్రమాణాలు మాత్రం సరిగా వుండడంలేదని, నానాటికి యీ పరిస్థితి క్షీణిస్తున్నదని చెప్పడానికి నేను చాలా విచారిస్తున్నాను. ఇలాంటి సమయంలో, ఆ స్కూల్సుకూడా ప్రభుత్వమే తీసుకుని, ప్రజలకు కావలసిన విద్యా సౌకర్యాలు కలగచేస్తే చాలా బాగుంటుందని నేను వినయపూర్వకంగా, తమద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

ఇప్పుడు జూనియర్ కళాశాలలు విపరీతంగా ఏర్పాటుచేశారు. అందులో ఉపాధ్యాయులు చాలా తక్కువగావున్నారని చెబుతున్నారు. సంవత్సరంలో యిన్నిరోజులైనప్పటికి, ఏ విద్యార్థికి ఏ సెక్షన్‌లో కూర్చోవాలో కూడా తెలియని పరిస్థితివున్నది. నాజిల్లాలో, నా తాలూకాలో చూశాను. పరిస్థితి యీ విధంగావుంది. అదేవిధంగా. హైస్కూల్సులోకూడా ప్రైవేటు చదువుకున్నవాళ్ళు పరీక్షలలో పాసుఅవుతున్నారు. ప్రైవేటు లేనివారికి పరీక్షలు పోతున్నవి. ప్రభుత్వంవారు 60 కోట్లు ప్రజలడబ్బు ఖర్చు చేస్తున్నారు. అది ప్రజలకు సద్వినియోగం అయ్యేట్లుగాను, ఉపాధ్యాయులు చదువుసంధ్యలు సరిగా చెప్పేట్లుగాను ఏర్పాటుచేయండి. తరువాత, యీ 60 కోట్లలో హరిజనులక్రింద ఎంతఖర్చు పెడుతున్నారో బడ్జెట్‌లో చూపించలేదు. అందుకునేను చాలా బాధపడుతున్నాను. దినదినం హరిజనులకొరకు అన్ని డెవలప్‌మెంటల్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. కాని, విద్యవస్తేగదా దేనికయినా వారుపనికివచ్చేది. దయచేసి, ప్రభుత్వం వెంటనే ఒక కోటిరూపాయిలు వీరికొరకు కేటాయించి విద్యను యివ్వవలసినదిగా కోరుతున్నాను. లయోలాకాలేజి చూడండి. అక్కడ మంత్రులు పిల్లలు వున్నారు, ఎం. ఎల్. ఏల పిల్లలు వున్నారు. ఉన్నతాధికారుల పిల్లలు అక్కడ చదువుకుంటున్నారు. నాకొడుకును కూడా చేర్పించాను. తక్కిన స్కూల్సులో, జూనియర్ కాలేజెస్‌లో పిల్లలు చెడిపోతారనుకుంటున్నారు. అందువలన. పిల్లలకు చదువు అబ్బేట్లు చేయాలని ప్రార్థిస్తున్నాను. హరిజనుల కొరకు ఒక కోటిరూపాయలు ఖర్చుపెట్టి, నైట్‌స్కూల్సు, ఆదర్శ పాఠశాలలు ఏర్పాటుచేసి, విద్యనేర్పించి, వారిని ముందుకు తీసుకురావలసినదిగా

ఆంధ్రవిశ్వవిద్యాలయ వారు 70 లక్షలు కోరారు. 50 లక్షలు యిచ్చారు. సంతోషమే. కాని, ఇంకా 20 లక్షలు అక్కడికి పోలేదు. ఆ 20 లక్షలుకూడా యిప్పించాలని, నేను యూనివర్శిటీ తరఫున ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పి. జి. సెంటర్సు గుంటూరులోను, వరంగల్లులోను పెట్టారు. వాటికి సెంట్రల్ గవర్నమెంటు 20 లక్షలు యిస్తున్నది. ఇప్పుడు, వెంటనే వాటిని గవర్నమెంటు గుర్తించినట్లయితే అదనంగా మరొక 40 లక్షలుకూడా రావచ్చు. త్వరలోనే ఆ పనికూడా చేయవలసిందిగా ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను.

ఈ విద్యావిధానంలో, డైరెక్టర్‌గారు ప్రతాపరెడ్డిగారు చాలా యాక్టివ్‌గా పనిచేస్తున్నాడు. వారు ఎప్పుడూ హైదరాబాదు, విశాఖపట్టణం, బెజవాడ మొదలైనవే కాకుండా, ఇతర పట్టణ ప్రాంతాలలోను, జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లోను హైస్కూల్సు ఏ విధంగా ఉన్నాయో పరిశీలించి, అక్కడ ఉపాధ్యాయులు ఏ విధంగా చెబుతున్నారో గమనించి, వారు అన్ని జిల్లా హెడ్‌క్వార్టర్సు పర్యటించి, విద్యాప్రమాణాలు పెంచడానికి తగిన ఏర్పాట్లు చేస్తారని ఆశిస్తున్నాను. ఈ అవకాశం నాకు యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు సమర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :- అధ్యక్షా, మన జూనియర్ కాలేజీలలో తెలుగుభాషను యింట్రడ్యూస్ చేసి యిప్పటికి ఒక సంవత్సరమైంది. డిగ్రీకోర్సులో కూడా అమలుజరుపబోతున్నామని యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్సు అంతా నిర్ణయం చేసినట్లుగా అందరికి తెలిసినదే. ఇది ఆంధ్ర ప్రజలందరూ సంతోషించే విషయమనడంలో అభిప్రాయభేదంలేదు. అయితే ప్రజల్లో యీ మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్ తెలుగులో పెట్టడంపట్ల కొన్ని న్యాయమైన భయసందేహాలున్న విషయాన్ని నేను సభవారి దృష్టికి తెస్తున్నాను. ఒకవైపునుంచి తెలుగుభాషను మనం ప్రవేశపెట్టి మరొకవైపునుంచి యీ ఆల్టర్నేటివు మీడియంకూడా వుండాలని, యింకా చాలాకాలంపాటు వుండాలని చెప్పడంవల్ల ప్రజలలోవున్న భయమేమంటే - కాస్త పెద్దవారు తమ పిల్లలకు ఇంగ్లీషు మీడియం స్కూల్సులో చదువు చెప్పించుకొని రేపు యు. పి. ఎస్. సి. ఎగ్జామినేషన్సు వచ్చేటప్పటికి వారేదానికి అర్హులై, కేంద్ర ఉద్యోగాలలో పెద్దపెద్ద ఉద్యోగాలకుకూడా పెద్దవారికి మాత్రమే అవకాశముండేటట్లుగా వుంటే తెలుగుభాషలో నేర్చుకొనేవారు ఎందుకూ కొరగాకుండా పోతారేమోననే భయం సహజంగా వున్నది. ఒకవైపు తెలుగు భాషను ప్రోత్సహించాలి. పెంచాలని చెబుతున్నప్పటికీ రెండవవైపున యీ ఆల్టర్నేటివు మీడియం వుండడమువల్ల క్రమక్రమంగా యిది రివర్సు బాక్ అవుతుందనే అనుమానం కూడా లేకపోలేదు. మొన్న పరీక్షలలో నేను కొంతమంది ఎగ్జామినర్సును కలుసుకున్నప్పుడు-జూనియర్ యింటర్మీడియేట్ పరీక్షలలో విద్యార్థులు బాగా వ్రాశారు. చాలా శాటిస్ ఫ్యాక్టరీగా పూర్వంకంటే బాగా వ్రాస్తున్నారు, చాలా ఎక్కువగా పాసౌతున్నారు అనిచెప్పడం జరిగింది. కాని, సైమల్టేనియస్‌గా రెండవభాషలోకూడా జరుపుతున్నప్పుడు ప్రజలకు

గదా అనుమానం రాకతప్పదు. ఒక్క ఉదాహరణ చెబుతాను. రాజమండ్రిలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుపెట్టారు. అందులో తెలుగు ఎం. ఎ. పెడతామని మొట్టమొదట చెప్పారు. తీరా ప్రారంభమయ్యేసరికి రిత్రా చేశారు. ఒకవైపు ఆల్టర్నేటివు మిడియం అనేదానికికూడా స్ట్రెస్ యిచ్చినప్పుడు - యు. పి. ఎస్. సి. లో తెలుగులో పరీక్షలు వుండవు. వారు రెసిస్ట్ చేస్తున్నారు అన్నప్పుడు తెలుగు మీడియంలో చదివేపిల్లలు కారా గానుంగా పోవాలేమోననే అనుమానం సహజంగా కలుగుతున్నది. దీనికి కావలసిన విషయాలలో తగుమార్పులుచేసి, యు. పి. యస్. సి. పరీక్షలుకూడా యీ భాషలో పెడితేతప్ప, ఇంగ్లీషుమీదవున్న స్ట్రెస్ తగ్గిస్తేతప్ప మనంచేస్తున్న పనియొక్క లక్ష్యం నెరవేరదని మనవిచేస్తున్నాను. సైంటిఫిక్ టెక్నాలజీని ట్రాన్సులేట్ వేయడంలో కొంత యిబ్బంది వస్తున్నది. యూనివర్సిటీలలోగానీ, కాలేజీలలోగానీ సైన్సు - యీ సైంటిఫిక్ టెక్నాలజీని మార్చి ఎట్లాచెబుతారని చాలామంది అడుగుతున్నారు. సైంటిఫిక్ టెక్నాలజీని ట్రాన్సులేట్ చేయడంలో మన ప్రభుత్వం ఒకవిధమైన చాదస్తంతో వ్యవహరిస్తున్నదనే అనుమానం ఉన్నది. నేనిదివరకు చెప్పాను - హైగ్రోమీటర్ అనేదానికి చెమటబుడ్డి అని ట్రాన్సులేట్ చేశారు, ప్రతి సైంటిఫిక్ టరమునూకూడా తెలుగులోకి తీసుకువెళ్ళడం ప్రారంభిస్తే సైన్సు ఎట్లా చదువుకోవాలనే అనుమానం సహజంగా చాలా మందిలో కలుగుతున్నది. సైంటిఫిక్ టెక్నాలజీ ప్రపంచం మొత్తంమీద ఒకటేవుంటే నష్టంఏమిటి? హెచ్ 2 ఎస్ ఒ 4 అంటే సల్ఫూరిక్ యాసిడ్ అని ప్రపంచమంతా ఒకే టెక్నాలజీ వుంటే వచ్చే ప్రమాదమేమిటి? సైన్సు తెలుగులో చెప్పలేమనేది నిజం కాదు యిట్లా ప్రతిమాటా ట్రాన్సులేట్ చేయడంవల్ల యిబ్బంది వస్తుందని లెక్చరర్సు లోనూ, స్టూడెంట్సులోనూ భయం వున్నది. అనేక దేశాలలో వున్నట్లుగానే సైంటిఫిక్ టెక్నాలజీని మాత్రం అట్లాగే వుంచుకుంటే బాగుంటుందని చెబుతున్నారు. అందువల్ల ట్రాన్సులేషను చేసేటప్పుడు సైంటిఫిక్ టెక్నాలజీని అనవసరంగా మార్చవద్దని మనవి చేస్తున్నాను.

ఇక ఎగ్జామినేషన్సు రద్దుగురించి ఒకమాట చెప్పాలి. ప్రభుత్వం ఎందుకు తొందరపడి యిదిచేసిందో అర్థంకావడంలేదు. కొన్ని విషయాలు జాగ్రత్తగా ఆలోచించి. అందరిని విద్యావేత్తలను. పేరెంట్సును కనుక్కొని అందరికి సంబంధించిన నిర్ణయం చేసే బదులు ప్రభుత్వం ఈ విషయంలో తొందరపాటు నిర్ణయం చేసిందని చెప్పకతప్పదు. ఇప్పుడు మనం ఏమిచెప్పినా. ఏమి సలహాలు చెప్పినా, మరల పాతపద్ధతి మీరు ఇంట్రడ్యూస్ చేయగలరా ? చేయలేరు. ఈరోజున తొందరపాటుతో ఇటువంటి రిఫారం చేయడం ప్రమాదకరమైనది. కొంతమందికే పరీక్షలు పెట్టడంవల్ల పేదవారికి పాస్ సర్టిఫికెట్లు ఇచ్చేబాధ తప్పుతుందికదా, టీచర్లకు ట్యూషన్లు ఉండవుకదా అనవచ్చును. కొఠారి కమిషనువారు రికమెండ్ చేశారుకదా, ఇతరదేశాలలో చేశారుకదా అని ప్రభుత్వం చెబుతోంది. ఇతరదేశాలతో మనం పోల్చుకోడం - ఎందులకు ? కొఠారి కమిషన్‌వారు

చెప్పిన మిగతా రికమెండేషన్లనుకూడా అమలుచేసి అప్పుడు దీనిని అమలుచేస్తే బాగుంటుంది కాని పిల్లవానికి కావలసిన ఎకామడేషను కాని ఎన్విరన్మెంటు కాని లేబరేటరీ కాని ఏ రకమైన సౌకర్యాలు లేకుండా టీచర్ ప్యూపిల్ రేషియో ఏమీ తగ్గించకుండా వందలమంది పిల్లలను ఒకే క్లాసుతో కూర్చోబెడుతూ ఈ రిఫారం తీసుకువచ్చామంటే ఏమీ ప్రయోజనం ఉండదని ఉన్నపరిస్థితిని మరింత క్షీణింపచేస్తుందని నేను అనుకుంటున్నాను ఎగ్జామినేషను రిఫారం ప్రారంభించాలన్నప్పుడు ఎక్కడో ఒకచోట ప్రారంభించాలికదా అనవచ్చును. అంతమాత్రంచేత దీనివల్ల ఏ ప్రయోజనం ఉండదని చెబుతున్నాను. దీనివల్ల విద్యావిధానం ఏవిధంగాను బాగుపడదని చెబుతున్నాను. అనేక సమస్యలతో విద్యావిధానం సతమతమవుతూంటే వాటిని గురించి ఏమీ ఆలోచన చేయకుండా ఇటువంటి రిఫారం తీసుకురావడం బోల్టు ఫ్రం ది బ్లూ అని చెప్పవలసిఉంది. ఇది ఆర్థికంగా కొంతమందికి ఉపయోగపడవచ్చును కాని వారు స్టాండర్డు మాత్రం పెరుగదని చెప్పడానికి సాహసిస్తున్నాను. టెక్నికల్ ఎడ్యుకేషను గురించి ఒకమాటచెప్పాలి. మనకు ఐ. టి. ఐలు, పాలీటెక్నికులు, ఇంజనీరింగు కాలేజీలు ఉన్నాయి. ఐ. టి. ఇలో రెండుసంవత్సరాల కోర్సు. పాలీటెక్నికులో మూడుసంవత్సరాల కోర్సు, ఇంజనీరింగులో ఐదుసంవత్సరాల కోర్సులున్నాయి. ఇప్పటికే ఉత్తీర్ణులైన యువకులకు ఉద్యోగాలు చూపించలేని తరుణంలో ఇందులో మార్పుచేయవలసిన అవసరం ఉంది. ఒక యువకుడు ఐ. టి. ఐ కోర్సు పాసైన తరువాత తనంతతానుగా సెల్ఫ్ ఎంప్లాయిమెంటు పొందగలడా అంటేలేదు. ప్రాక్టికల్ నాలెడ్జికంటె థియరీమీద కాన్సెంట్రేషన్ ఎక్కువ జరగడం కారణంగా తనంతతానుగా ఏ ఆటోమొబైల్ మెకానిక్‌గానో ఫిట్టరుగానో టర్నరుగానో షాప్ పెట్టుకుని మరమ్మతులు చేసుకుంటూ సెల్ఫ్ ఎంప్లాయిమెంటు చేసుకోలేకపోతున్నాడు. అందువల్ల ఇప్పుడు ఐ. టి. ఐ పాసైనప్పటికి ఎప్రెంటిస్ కావాలి. దానికి సీటుఉండదు. అందువల్ల ప్రొఫెషనల్ ఒరియంటెడ్ కోర్సులు పెట్టి తనంతతానుగా ఎంప్లాయిమెంటు క్రియేట్ చేసుకునే అవకాశం ఉండాలి. టీచర్సు ప్రాబ్లమ్స్ అనేకం ఉన్నాయి. మనకు ఎడ్యుకేషను యాక్టు అనేదిలేదు. నాలుగు సంవత్సరాలుగా లెజిస్లేషను వస్తుందని అంటున్నారు. ఈమధ్య జరిగిన సమ్మె ఐపోయింది. టీచర్ల విషయంలో స్ట్రయిక్ పిరీడు గురించి ఏమీ నిర్ణయం చేయలేదు. ఎన్. జి. ఓలకు లీవులోనుంచి ఎడ్జస్టు చేస్తున్నారు. టీచర్లకు సంబంధించి జీ. వో ఇవ్వలేదు. వెకేషను దృష్టిలో పెట్టుకుని ఎడ్జస్టు చేయకపోతే సంవత్సరానికి దొరికే లీవ్ మూడున్నర రోజులు. దానిని ఏవిధంగా ఎడ్జస్టు చేస్తారు. తొందరగా జీ. వో పాస్ చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఒప్పుకున్నది అమలుచేస్తామని అన్నది. లిబరలైజ్డ్ పెన్షనుస్కీము, సెలక్షన్ గ్రేడు పోస్టులు. పి. జి. స్కేల్సువంటి అనేక విషయాలున్నాయి. 1970లోనే అనేక ఎగ్రిమెంట్సు చేసుకుని అమలుచేయకుండా ఉన్నవి ఉన్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనంతవరకు అమలు చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

شری سلطان صلاح الدین اویسی (چار مینار) اسپیکر سر - تعلیم ایك ایسا مسئله هے جس پر قومی نقطه نظر سے غور کرین تو اسکی اهمیت کا اندازه هوسکتا هے - بهت سی باتیں منسٹر صاحب نے اپنی ریری تقریر میں کہی هین میں ان سب باتوں کی تفصیل میں نه جاتے هوئے صرف ایك چیز کہوں گا وه یه که آپ نے اردو کے کالجس کھولنے کا وعده تو کیا هے ویسے بهی مجھسے بارها کا یه تجربه هے که آپ جو وعدے کرتے هیں انکو پورا کرنے کی کوشش کرتے هیں اور جو باتیں آپ سے کہی جاتی هیں ان پر همدردانه غور کرتے هیں اور انکو پورا کرنے کی کوشش کرتے هین لیکن بعض گوشوں سے جو چیزین اٹھ رهی هین اردو کے تعلق سے ابهی تقریر مین کہه دیا جائے تو وه چیزین ختم هو سکتی هیں - آپ نے جو تیقن دیا هے ٹهیك هے عمل کر کے دکهائیے - اگر عمل کیا جائے تو اعتماد نه کرنے کی کوئی وجه نہیں هے - حیدرآباد کا ایك قدیم اسکول هے جس کے تعلق سے آجکل بهت سی باتین کہیں جارهی هیں شاید آپکے علم مین بهی آئی هوں - حیدرآباد میں ایك وکٹوریه میموریل هوم انڈسٹری اسکول هے - یه مدرسه قائم هوا تها میر محبوب علیخاں سابق ریاست کے فرمانروا کے زمانے مین جسکو قائم هوئے ۷۰ سال کا عرصه هوا یا شاید اس سے پہلے سے قائم هے - اسکے لئے فرمان نافذ هوا تها - فرمان کی حیثیت ایسے فیصله کی هوتی هے جسکے خلاف هائیکورٹ میں بهی چیلنج نہیں کیا جاسکتا اس مدرسے کیلئے بلڈنگ دیگئی تهی اسمیں ایسے یتیم بچے جنکے پرسان حال کوئی نہوں رکھے جاتے تهے - انہیں فنی تعلیم دیجاتی تهی لیکن افسوس کے ساتھ کہنا پڑتا هے که ان غریب بچوں کے لئے جو مدرسه تها اسکو برخواست کرنے کی کوشش کیجارهی هے اور اس

بلڈنگ میں پبلک اسکول کو لانے کی کوشش کیجارھی ھے - یہ کسقدر افسوس کی بات ھے جہاں غریبوں کا سوال آتا ھے وھاں ھمدردی کی بجائے اس بلڈنگ سے اسکول کو اٹھا کر پبلک اسکول قائم کرنے کی کوشش کیجارھی ھے - اس اسکول میں فنی تعلیم کے شعبے تھے اور کثیر رقم بنک میں جمع ھے - وھاں کے فنی شعبوں کو ختم کیا گیا اور مشنری وغیرہ جو وھاں تھی وہ ختم کیجارھی ھے - اندیشہ ھے کہ مدرسے کو بھی ختم کردیا جائیگا - میں خاص طور پر منسٹر صاحب کی توجہ اس جانب مبذول کرونگا کہ اس مدرسے کو باقی رکھیں اسکے دستور میں بھی واضح کردیا گیا ھے وھاں نادار بچوں کو تعلیم دیجاتی ھے تاکہ وہ آیندہ اپنی زندگیاں سنوار سکیں - دوسری طرف میں چاھوں گا کہ پرانے شہر میں صرف دو کالج ھیں ایسی صورت میں جبکہ جملہ ۱۶ کالج ھیں - جب اور نئے کالجس کھولے جارھے ھیں تو پرانے شہر میں بھی کم از کم ایک کالج کھولا جائے سنا ھے کہ مزید دو کالجس کھولنے کی اجازت ملنے والی ھے - لڑکے اور لڑکیوں کو بڑی دشواری ھورھی ھے کہ نہیں نئے شہر میں آکر تعلیم حاصل کرنا پڑتا ھے - اردو کالجس پرانے شہر میں کھولیں تو زیادہ بہتر ھوگا - پرانے شہر میں تو لڑکیوں کو تعلیم کیلئے کوئی کالج ھی نہیں ھے - پرانے شہر سے ۵ - ۵ میل دور چلکر وومنس کالج کو آنا پڑتا ھے - پرانے شہر میں لڑکیوں کیلئے کالج کے نہ ھونے سے سیکڑوں غریب لڑکیوں کو تعلیم سے محروم ھونا پڑ رھا ھے اور اپنی تعلیم ختم کرنے پر وہ مجبور ھورھی ھیں - اردو کے تعلق سے بعض شکایتیں بہت سنگین قسم کی ھیں - کاچی گوڑہ ہائیسکول کے تعلق سے بھی وھاں کے طلباء نے اتنداد شمار کے ساتھ درخواست دی کہ کسطرح اردو کے جونیر کالج کو ایک نان میٹرک پڑھا رھا ھے - اسلئے کہ ھیڈ ماسٹر اسکو اسکول میں رکھنا چاھتے ھیں - اردو کے طلباء زیادہ ھونے کے باوجود انکی کلاسس کو برخواست کیا جارھا ھے - آپکے پاس بھی اس قسم کی نمائندگی کی گئی ھوگی - مجھے یقین ھے کہ منسٹر صاحب ان مسائل کو حل کرنے کی کوشش کرینگے کیوں کہ جب کبھی بھی ان سے نمائندگی کی گئی انھوں نے مسائل کو حل کرنے کی جانب ضرور توجہ مبذول کی ھے -

دوسری چیز یہہ کہ گو اس مسئلہ کا تعلیم سے کوئی تعلق نہیں ہے - یہ جو آندھرا تلنگانہ کا تصفیہ ہورہا ہے سنا کہ چھہ پوائنٹس ہیں اخبارات میں بھی دئے ہیں - میں پوچھنا چاہتا ہوں کہ تلنگانہ ایجیٹیشن کے دوران جو دو برس طلباء کے خراب ہوئے آل انڈیا سروسس مین وہ نہیں پہنچ سکے - آندھرا تلنگانہ یہ آپکے اندرونی جھگڑے ہیں - آندھرا تلنگانہ کے تصفیہ کے تعلق سے چھہ پوائنٹس آئے ہیں اسمیں ایک پوائنٹ کا اضافہ ہونا چاہیئے اس بارے میں منسٹر صاحب تعلیم خاص طور پر توجہہ کریں طلباء کے یہہ جو دو سال ضائع ہوئے اسکا کیا ہوگا آپ اپنے تصفیہ تو کرلینگے مگر بچوں کا جو نقصان ہوا اسکی پابجائی کسطرح سے ہوگی - ان کی عمر کے دو سال ضائع ہوگئے - انکے دو برس برباد ہوگئے - تلنگانے کے لڑکے دو برس پیچھے ہوگئے - میں تعلیم کے منسٹر صاحب سے کہوں گا کہ اب جبکہ تصفیہ ہورہا ہے وہ بچے جو اس جھگڑے میں مرگئے ہیں ان کے ماںباپ کو وظیفہ دیا جائے - ان سے دو سال کے درمیان جو فیس وصول کی گئی ہے وہ معاف کیجائے کیا آپ اس کے لیے تیار ہیں - آپ آپسمیں لڑینگے تو بھگتیں گے لیکن میں چاہوں گا کہ طلباء کے مسئلہ کو حل کریں تا کہ طلباء میں جو بے چینی پہلی ہوئی ہے وہ دور ہوسکے —

(శ్రీ) కె. ఈశ్వరరెడ్డి :- అధ్యక్షా. ప్రతిసంవత్సరం విద్యావిధానంలో ఏదో ప్రయోగం జరుగుతూనేఉంది. మొత్తం సామాజిక వ్యవస్థలో ఏర్పడిన సంక్షోభమే విద్యావిధానంలోకూడా కనిపిస్తున్నది. చదువుకుని యింటికి వెళ్ళిన తరువాత పనిదొరకడం లేదు. విద్యాలయాలలో చదువుకునే చదువుకు బయటవృత్తి జీవితానికి సంబంధం లేనటు వంటి బ్రతుకుతెరువుకు సంబంధం లేకుండాపుంది. అటువంటి విద్యావిధానంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నం జరగలేదు. మాతృభాషలో విద్యాబోధన జరగాలనేది చాలా సంతోషించవలసిన విషయం. చాలాకాలంగా ఆందోళన చేస్తున్నాం మాతృభాషలో విద్యాబోధన జరగాలని. ఆ విధముగాచేస్తే విద్యాబోధన సుబోధకంగా ఉంటుంది. సెకండరీ స్కూలులో మాతృభాషలో విద్యనేర్చుకున్నవారు కాలేజీకి వెళ్ళినతరువాత అక్కడ యింగ్లీషులో జరిగే బోధనతో తికమకపడి యింగ్లీషు బోధనకు అలవాటు పడడానికి ఒక టిస్నర సంపత్సరాలు పడుతుంది. విద్యార్థులకు చాలా అనుకూలం అయిన పద్ధతి. విద్యాబోధన మాతృభాషలో జరగడం చాలామంచిది. సంతోషకరమైన చర్య తీసు కున్నందుకు విద్యాశాఖమంత్రిగారిని అభినందించవలసి ఉంది. కాని నేటి విద్యావిధానంలో అనేక లోసుగులున్నాయి. సామాజిక వ్యవస్థ చక్కబడితేతప్ప అది చక్కబడదు. పంచాయత్‌రాక్‌లో ప్రాథమికవిద్యా సెంకడరీవిద్య ఏదయితే ఉందో అక్కడ ఉన్నటువంటి ఉపాధ్యాయులుకూడా స్థానికముఠాపవరు రాజకీయాలలో దానికి కట్టుబడి ఉండక

తప్పదు. ఉన్నంతవరకు ప్రాథమిక విద్యలో తగినస్థాయి స్టాండర్డ్సు విద్యార్థులకు అబ్బదు. పంచాయత్‌రాజ్ విషకౌగిలినుంచి విద్యావిధానంను విడిపిస్తేనేగాని ప్రాథమిక విద్య సెకండరీ విద్య బాగుపడే పరిస్థితి ఉండనే ఉండదు. పంచాయత్‌రాజ్ వ్యవస్థనుంచి తొలగించి ఎడ్యుకేషనుబోర్డువంటి వ్యవస్థను ఏర్పాటుచేసి జరిపించడం ఉత్తమమని నా సూచన. అది జరగనంతవరకు పంచాయత్‌రాజ్‌లో సెకెండరీ ఎడ్యుకేషను ఉన్నంతవరకు విద్యావిధానంలో తగిన స్టాండర్డ్సు, నీతి క్రమశిక్షణ అనేది లోపిస్తూంటుందని నా బలమైన అభిప్రాయం, ప్రాథమికవిద్య ఉంది. చాలమందికి అందుబాటులో ఉండడానికి ముగాలీలకు హరిజనులకు పాఠశాలల్లు నెలకొల్పబోతున్నారు కాని వారందరుకూడ స్కూల్సుకు ఆకర్షించబడటంలేదు. ఎందుకంటె తగినటువంటి వసతిలేదు. వారిసంసారాలలో తగిన ఆర్థిక పరిస్థితిలేదు. అందుచేత ఎక్కువమంది ఉన్నత తరగతివారే ప్రాథమిక విద్య పొందుతున్నారు కాని హరిజనులు గిరిజనులు ఎరుకలు ఏనాదివారి పిల్లలకు ప్రాథమికవిద్య అందడంలేదు. ఏ కొద్దిమందో చదివినా అ తరువాత సెకండరీ ఎడ్యుకేషను తరువాత కాలేజి ఎడ్యుకేషను పూర్తిచేసేవారు వేయింటికి ఒకరో యిద్దరో కనిపిస్తారు. కేర్ సంస్థవారి మిడ్-డే మీల్సు సదుపాయం కలిగిస్తున్నారు కాని అది ఎవరికి అందడంలేదు. చాలావరకు దుర్వినియోగం జరుగుతున్నది. ఏ ఒకరిద్దరి ప్రయోజనాలకో సరిపోతుందికాని విద్యార్థులకు అందడంలేదు. దానికోసం తగాదాలుండడం గ్రామీణ ప్రాంతాలలో చూస్తున్నాం. అందరికీ అందుబాటులోకి తేవడానికి చేసిన ప్రయత్నం విఫలం అయినది. అందరికీ మధ్యాహ్నం భోజనపు ఏర్పాటులు కలుగచేస్తే దరిద్ర సంసారులలో కొందరైనా చదువుకొనడానికి వీలుంటుంది. ఆ పద్ధతి చూడాలని విద్యామంత్రిగారిని కోరుతున్నాను. 5వ తరగతి కోసం అప్పర్ ప్రైయిమరీ స్కూల్సులో చేరాలంటే పసికందులు అప్పర్ ప్రైయిమరీ స్కూలుకోసం ప్రక్కగ్రామాలకు వెళ్ళడం చాలా కష్టం. ప్రతిగ్రామంలో 5వ తరగతి వరకు ఉంటే ఒకవిధమైన స్థాయి ఏర్పడుతుంది. తర్వాత ప్రక్కగ్రామానికిపోయే శక్తి పిల్లలకు వస్తుంది. అందుచేత ప్రతిగ్రామంలో 5వ తరగతి వరకు ఉండేపద్ధతి కొనసాగాలని నాయొక్క సలహా.

జిల్లాపరిషత్తు హైస్కూల్స్ వున్నవి. చాల స్కూల్సుకు భవనాలులేవు. పందల కొలది పిల్లలు కొట్టాలలోనే కూర్చుంటున్నారు. ఇవతల కొట్టములోవున్న పిల్లలకు పాఠముచెబుతూవుంటే ప్రక్కకొట్టములోని పిల్లలకు వినిపిస్తుంది. మంచికొట్టాలుకూడ లేనిస్థితి వుంది. ఇది విద్యాభివృద్ధికి చాల ఆటంకముగా వుంటున్నది, రాయలసీమ వెనుకపడ్డ ప్రాంతము గ్రామప్రజలు చెల్లించవలసిన కంట్రిబ్యూషన్‌కూడ చెల్లించలేని పరిస్థితి వుంది. ఏ కొద్దిమందో చెల్లించినా 10, 15 వేలకంటె చెల్లించలేని పరిస్థితిలో వున్నారు. ఆ వున్నకొట్టాయైనా పడిపోయే స్థితిలో వున్నాయి. చెట్లుకూడలేవు. ఎండలోవుండే పరిస్థితి వుంటున్నది. వర్షమువస్తే చెప్పనే అక్కరలేదు. అందువల్ల ప్రభుత్వము భవనాలకు

నిధులను సేకరించి భవనాలను ఏర్పాటుచేయాలని మనవిచేస్తున్నాను. విద్యావిధానము పైన అనేకమంది అనేక సూచనలు యిచ్చారు. తెలుగు మీడియమ్‌లో కాలేజి లెవెల్ వరకే కాకుండా పోస్ట్‌గ్రాడ్యుయేట్ లెవెల్ వరకు చెప్పవలసిన అవసరమువుంది. మాతృభాషలోనే పరిపాలన జరగాలని చెప్పాము. మాతృభాషలోనే చివరి లెవెల్ వరకు విద్యాబోధన వుండాలి. ఇంగ్లీషు అంతర్జాతీయ భాష. అదికూడ వుండడానికి అవకాశము వుంది. అది వద్దనికాదు. అభిమానము వున్నవాడు చదువుకోడానికి అవకాశము వుంది. హిందీటీచర్సు ప్రతి స్కూలులోను వుంటున్నారు. ఇన్ని మార్కులు సంపాదించుకొంటే చాలు అంటున్నారు కాని అదిపరీక్షకు పనికిరావాలనే విధంగా పెట్టడములేదు. కాబట్టి విద్యార్థులకు దానియందు అభిమానములేదు. హైస్కూలునుంచి బయటకు వచ్చిన తరువాత ఏ విద్యార్థి హిందీని జ్ఞాపకము వుంచుకొనవలసిన అవసరము వుండుటలేదు. ఒక సంప్రదాయ పద్ధతిలో పెట్టినట్లువుంది కాని హిందీయందు ఇంటరెస్ట్‌వుండి నేర్చుకొన్నవారు తక్కువ. ఇక క్రాఫ్ట్. వీవింగ్ టీచర్సు వున్నారు. అదికూడ ఎవరికి నేర్పడములేదు. సంగీతమువుంటే కొంతమంది బాలికలు నేర్చుకొనే అవకాశము వుంటుందనుకోండి. నేత. మృదంగి వృత్తులు గురించి ఎక్కడకూడ జరగడములేదు. ఆ టీచర్సు అలంకార ప్రాయముగా వుంటున్నారు. దానికి సంబంధించిన ఫర్నిచరు, ఇన్‌స్ట్రుమెంట్సు పట్టినే వుంటున్నవి. ఈ అనవసరమైన పోస్టులను తగ్గించి హిందీని గట్టిగా నేర్పితే విద్యార్థులు స్కూలునుంచి బయటకు వచ్చినా జ్ఞాపకము వుంచుకొనే పరిస్థితిలో వుంటారు. హిందీలో ఏదో 4 మార్కులు తెచ్చుకొంటేచాలు అనేది వుంచడము మంచిదికాదు. సుగాలీలకు, యితర వెనుకబడిన వర్గాలకు అందచేసే సులభమైన విద్యావిధానమును అమలుచేయాలని మనవిచేస్తున్నాను. పంచాయత్‌రాజ్ వ్యవస్థనుంచి ఈ విద్యావ్యవస్థను తొలగించి ఎడ్యుకేషను డిపార్టుమెంటు ద్వారానో, వేరేపద్ధతి ద్వారానో నిర్వహించాలని కోరుచూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. రమణయ్య (అల్లవరం) :- అధ్యక్షా, విద్యావిధానముపైన అనేకమంది మిత్రులు అనేక నిర్మాణాత్మకమైన సూచనలు చేశారు. ఏదో చర్చించాలి కాబట్టి చర్చించారు అనికాకుండా మంచి సలహాలని మంత్రిగారు నమ్మినప్పుడు విద్యామంత్రిగారు వాటిని తీసుకొని తగిన విలువ యివ్వాలని కోరుచున్నాను. బ్రిటిష్ సిస్టమ్ ఆఫ్ ఎడ్యుకేషనుకు, పోస్ట్ ఇండిపెండెన్స్ సిస్టమ్ ఆఫ్ ఎడ్యుకేషనుకు వ్యత్యాసము వుండాలని, ప్రయోజనాత్మకమైన విద్యావిధానమును ప్రవేశపెట్టాలని. దానికోసము ఎన్నోప్రయత్నాలుచేసి ఇప్పటికికూడ ఎక్స్‌పెరిమెంటల్‌స్టేజిలోనే వున్నామని వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ అన్నారు. డెవలపింగ్ స్టేజ్‌లో, మారుతున్న విద్యావిధానములో విద్యార్థులకుకాని. వారి తల్లిదండ్రులకుకాని ఎన్నియిబ్బందులు తప్పవు అని 1, 2 సార్లు మంత్రిగారే చెప్పారు. స్వరాజ్యము వచ్చి ... అయినా చదువుకొంటే చదువు చెప్పడమేకాని. జీవనో

పాఠశాలకి వీలైన విద్యను నేర్పిస్తున్నామా ? ఏ కేటగిరి ఆఫ్ ఎడ్యుకేషను చదివితే ఆ ఫీల్డ్సులో కొన్ని అవకాశాలు యివ్వాలనే ఆబ్లిగేషను ఈ స్టేటుకు వున్నదా అనే ఆలోచన చేసినపుడు వేలసంఖ్యలో ఇంజనీర్సు, డాక్టర్సు, రిసెర్చి స్కాలర్సు తయారైనపుడు వారికి ఈనాడు మనము అవకాశము యివ్వలేకపోయాము అని మనవిచేయవలసి వుంటుంది. ప్రయోజనాత్మకమైన విద్యావిధానానికి అనుకూలముగా జాబ్ ఓరియెంటెడ్ టైప్ ఆఫ్ ఎడ్యుకేషనుకు అనేది తీసుకొని రావడము విషయములో ప్రభుత్వము ఇప్పటికైనా దాని విలువను గుర్తించి, ఆ పద్ధతిలో తీసుకురాకపోతే ఇంతవరకు ఆశించిన ఫలితాలు దక్కకపోగా యువతరములో నిరుత్సాహము, నిస్పృహలకు దారితీస్తుంది. ఎడ్యుకేటెడ్ యూత్ నక్సలైట్ పంథాకే మొగ్గుచూపుతున్నారు. మావోయిజములోను, నక్సలైట్ సిద్ధాంతములోను నమ్మకముండి నక్సలైట్సు కావడములేదు. వారికి పైకి కన్పిస్తున్న సత్యాలను దృష్టిలో పెట్టుకొని, జీవితములో ఏర్పడిన నిరాస, నిస్పృహల దృష్ట్యా ఆ మార్గము పట్టడానికి ఇది ఒకపద్ధతిగా కన్పిస్తున్నది. గాలి కేకలుగా చెప్పే విషయముకాదు. హైస్కూలు పిల్లలు దగ్గరనుంచి యూనివర్సిటీ లెవెలువరకు వున్న విద్యార్థులకు గాని ప్రొఫెషనల్ కోర్సెస్ చదివినవారికి కాని మనము చూపించవలసిన దారి చూపించకపోతే సిద్ధాంతరీత్యా ఎదురుతిరిగే ఈ పద్ధతిని అరికట్టవలసిన సమయము ఆసన్నమైనది. కమ్యూనిస్టులు, వారు, వీరు అని గాలికబుర్లు చెబుతున్నాను. దీనిని సునాయాసంగా తీసివేయడానికి లేదు. దానికి రెమిడీని గుర్తించి, ఆ డిఫెక్ట్సుని సరిచేసుకోవలసిన అవసరమువుంది. సమితి లెవెల్‌లో ప్రైమరీ ఎడ్యుకేషను పెట్టడమువల్ల వారికి వున్న ఆవేశకావేషాలకు, కక్షలకు, పార్టీలు అన్నింటికి ఈ టీచర్సు బలికావలసిన పరిస్థితి వుంటున్నది. ఎడ్యుకేషను సిస్టమ్‌ని నేషనలైజుచేసి, స్టేటు అంతటా ఒకే విద్యాప్రమాణాన్ని విద్యాశాఖ అధీనములో కావాలని కోరినపుడు ప్రభుత్వము చిన్నాభిన్నముగా 4, 5 సంస్థలలో పెట్టడము అర్థముకాని విషయమని మనవిచేస్తున్నాను. సమితులలో సమితి ప్రెసిడెంటుకు సంబంధము లేకుండా ఏ బి. డి. ఓ. అయినా టీచరును ట్రాన్సఫర్ చేయడము యింతవరకు జరిగినదా ? 3 సం.ల వరకు మార్చకూడదు అనే ప్రిన్సిపుల్‌ని ఎందుకు అమలుచేయడములేదు అంటే అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్సుపైన ట్రాన్సఫర్సు అనిచెబుతారు. ఏమి అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్సు వున్నాయో అర్థము కావడములేదు. ఇటువంటి సామాన్య విషయాలను సం.ల తరబడి చేబుతున్నప్పటికి పంచాయతీరాజ్‌కే అంటగట్టి రాజకీయ ప్రయోజనాలకోసము ఉపయోగించుకొనడము మంచిదికాదు. సమితిలోవున్న, మునిసిపాలిటిలోవున్న ఎలిమెంటరీ విద్యావిధానాన్ని వారి నుంచి తీసివేసి ఎడ్యుకేషను డిపార్టుమెంటుద్వారా నడిపించాలని మనవిచెస్తున్నాను. సోషల్ వెల్‌ఫేర్ హైస్కూల్సు నాలుగు వున్నవి. నెల్లూరు జిల్లాలో ఒకటి, మచిలీపట్టణములో ఒకటి, డోకిపఱ్ఱు, తూర్పుగోదావరి జిల్లాలోని అనాతారంలో ఒకటివున్నవి. ఈ 4 హైస్కూల్సును పరిషత్తునుంచి తీసివేసి ఎడ్యుకేషను డిపార్టుమెంటుకు అప్ప

గించాలని జి. ఓని యిచ్చారు. ఎడ్యుకేషను డిపార్టుమెంటు తూర్పుగోదావరి జిల్లాలోని అనాతారం హైస్కూలును ఎందుకు తీసుకోలేదని అడుగుతున్నాను. రాజకీయ పత్తిడులు వస్తున్నవి. మంత్రులు ఇంటర్‌ఫియర్ అవుతున్నారు. డిపార్టుమెంటు ఎందుకు తీసుకొనలేదని డైరెక్టుగా ఎడ్యుకేషను మినిష్టరుగారిని అడుగుతున్నాను. రాజకీయ పత్తిడులకు లొంగి, జిల్లాపరిషత్తులనుంచి కార్లువేసుకోని వచ్చి మంత్రులను కలసి ఈ జీ. వో. కి ఎమెండ్‌మెంట్ తీసుకురావాలని ప్రయత్నిస్తే దానికి లొంగుతారా అని అడుగుతున్నాను. సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటుకాని, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకాని నాలుగు హైస్కూల్సును మైన్‌టైన్ చేయలేదా అని అడుగుతున్నాను. దానిని దృష్టిలో పెట్టకుని సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటులోవున్న నాలుగు స్కూల్సును జి. వోకు ఎమెండ్‌మెంట్ తీసుకురాకుండా, రాజకీయ వత్తిడులకు లోనుకాకుండా మీ డిపార్టుమెంటు లోనే వుంచాలని కోరుతున్నాను. ఈనాడు ఏదైనా మార్పు కులాల్లో వర్గాల్లో వస్తున్న దంటే ఇట్ ఈజ్ డ్యూటు ఎడ్యుకేషన్. అందుచేత వారి విద్యావిధానం దెబ్బతినకుండా క్రిందినుండి యూనివర్సిటి లెవెల్‌వరకు వారికి ప్రత్యేక సౌకర్యాలు కలుగచేయాలి. ఈనాడు షెడ్యూల్డుట్రైబ్స్ పరిస్థితి చూడండి. ఎంత అనాగరికంగా సావేజ్ కల్చర్‌తో వున్నారో మనం చూస్తున్నాము. అదే మనకల్చర్. అదేమన సివిలిజేషన్ అని సంతోష పడితే ఎలా ? వారికి కాంక్రీట్‌గా కొన్ని సదుపాయాలు కలుగచేయాలి. వారికి బోర్డింగ్, లాడ్జింగ్ ఏర్పాట్లుచేసి ప్రాపర్ ఎడ్యుకేషన్ ఫెసిలిటీస్ క్రియేట్‌చేసి అవసరమైతే పేరెంట్స్‌నుండి విడదీసి విద్యాసౌకర్యాలు కలుగచేయాలి. షెడ్యూల్డుకాస్ట్, షెడ్యూల్డు ట్రైబ్స్ ఏరియాస్‌లో ఏ డెవలప్‌మెంట్ కార్యక్రమం అయినా రివల్యూషనరీ జీల్‌తో చేయాలని కోరుతున్నాను. పోస్టుగ్రాడ్యుయిట్ కోర్సులలో షెడ్యూల్డు కాస్టుకు ఇచ్చే రిజర్వేషన్ అట్టర్వ్‌చేయాలి. ఎం.ఎస్.సి. ఎమ్. ఎస్., ఎమ్. డి. కోర్సులో సర్టెన్ పర్సంటేజ్ ఆఫ్ సీట్స్ వారికి రిజర్వ్ చేయాలి. రంగరాయ మెడికల్ కాలేజి కాకినాడలోకాని, కాకతీయ మెడికల్ కాలేజ్ వరంగల్లులోకాని రిజర్వేషన్స్ వుండాలని గవర్నమెంటు రిస్ట్రిక్షన్స్ పెట్టాలని కోరుతున్నాను. అవి గవర్నమెంటు నుండి గ్రాంట్స్ తీసుకుంటున్నప్పుడు సర్విసెస్ తీసుకుంటున్నప్పుడు ఈ అబ్లిగేషన్ వుండాలి. చాలామంది విద్యార్థులు పదివేలు, ఇరవై వేలు డొనేషనుకట్టి ఆ మెడికల్ కాలేజీల్లో చేరి ఒకటి రెండు సంవత్సరాలు అయిన తరువాత ఆంధ్రా మెడికల్ కాలేజ్, విశాఖపట్టణం, గుంటూరు మెడికల్ కాలేజ్ గుంటూరుకు ట్రాన్స్‌ఫర్సుకు పెట్టుకొంటున్నారు. గవర్నమెంటు ఫిక్స్ చేసిన పర్సంటేజ్ ఆఫ్ మార్క్స్ లేకుండా సీట్స్ సంపాదించుకుని సంవత్సరం అయిన తరువాత గవర్నమెంటు కాలేజీల్లోకి ట్రాన్స్‌ఫర్స్ కావడం అరికట్టాలి. కంపల్సరి, ప్రైమరి, ఫ్రీ ఎడ్యుకేషన్ గురించి కాన్‌స్టిట్యూషన్‌లో చెప్పాము. రెండు దశాబ్దాలు పూర్తి అయింది. ప్రభుత్వం ఎందుకు అలక్ష్యంగా వున్నదో, ఎందుకు యాక్టివ్‌స్టెప్స్ తీసుకోవడంలేదో అర్థంకావడంలేదు. కాన్‌స్టిట్యూషన్ నిర్దేశించిన సూత్రాల్లో

సూత్రాన్ని ప్రభుత్వం గమనించి అమలులో పెట్టటానికి సత్వరచర్యలు తీసుకోవాలి. ఇతరదేశాలలో చదువుకున్నవారు చాలామంది వున్నారు. అక్కడ ఎర్నింగ్ వైల్ లర్నింగ్ వారువున్నారు. వారు చదువుకొంటూ పార్ట్ టైమ్ ఉద్యోగంచేస్తూ ఒకటిరెండు గంటలు పనిచేసి 10, 20, 30 డాలర్ల వరకు సంపాదిస్తూవుంటారు అని అమెరికానుండి వచ్చిన విద్యార్థులు చెబుతున్నారు. అంత వున్నత స్థాయికి మనదేశం రాకపోయినా కొంతవరకైనా చేయ్యాలి. రెండుసంవత్సరాల క్రిందట ఎస్టిమేట్స్ కమిటితో యు. పి. లోని పంత్‌నగర్‌కు వెళ్ళి అక్కడ ఎగ్రికల్చరల్ యూనివర్శిటి చూశాము. అక్కడ చదివే విద్యార్థికి పదిఎకరాలు యూనివర్శిటి కాంపౌండ్‌లోనే కోఆపరేటివ్ సొసైటి బేసిస్ మీద ఇచ్చి లోన్స్, ఇతర సౌకర్యాలు కలుగచేసి, వడ్డీలేకుండా అప్పుఇచ్చి సహాకరిస్తే ఒక్కొక్క విద్యార్థికి 10 వేల రూపాయలు వచ్చింది. అటువంటి ఎక్స్‌పెరిమెంట్ కొన్ని యూనివర్శిటిలలో పెద్దపెద్ద మైదానాలు వున్నచోట కాలేజిలలో పెడితే చదువుకొంటూ ఒకటిరెండు గంటలు ఇక్కడ పనిచేస్తే ఆ రకంగా కొంత సంపాదించుకోటానికి, తల్లి దండ్రులకు కొంత భారం తగించటానికి వీలుంటుంది.

ఇక, లాంగ్వేజ్‌కి సంబంధించి తెలుగులో విద్యాబోధనం పెడుతున్నారు. త్రీ లాంగ్వేజ్ ఫార్ములా ప్రకారం హిందీ ఇంగ్లీషుకూడా వుంటాయి. నార్తరన్ రీజియన్‌లో సదరన్ లాంగ్వేజ్ చదవాలనే ఫండమెంటల్ ప్రిన్సిపల్‌నుకూడా వారు లెక్కచేయడం లేదు. లాంగ్వేజ్ ఇంపీరియలిజంను నార్తరన్ స్టేట్స్‌వారు డెవలప్‌చేశారు. మద్రాసు రాష్ట్రంలో డి. యం. కె. ప్రభుత్వం హిందీకి ఎంత రెసిస్టెన్స్ ఇచ్చినప్పటికి ఇటీవల హిందీ పరీక్షలో ఆ స్టేటులోనే ఫస్టువచ్చారు. డి. ఎమ్. కె. యాంటి ప్రిన్సిపల్ హిందీకి వ్యతిరేకం. అయినా టెస్టులో దె స్టుడ్ ఫస్టు. ఎవరో వత్తిడి తీసుకువస్తే చేయకుండా, లాంగ్వేజ్ ఇంపీరియలిజంకు దాసోహం కాకుండా మన భాషను అభివృద్ధి చేసికుంటూ మనభాషాంతరం సమాన ప్రతిపత్తి పొందేవరకూ ఎదిరించి డెవలప్ చేయవలసిన అవసరం వుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. జంగారెడ్డి :- అధ్యక్షా, విద్యామంత్రిగారు కొత్త దృక్పథంలో పరీక్షలు వుంటాయి కాని డిటెన్షన్ వుండవు అని చెబుతున్నారు. పుస్తకభారం వస్తే ఎంత హాయిగా వుంటుందో పరీక్షల భారం తీసేస్తే విద్యార్థులకు అంతహాయిగా వుంటుంది. పరీక్షలు వుంటాయికాని ఫెయిల్ చేయటం వుండదు అనే విధానానికి చాలామంది హర్షాన్ని వెలిబుచ్చారు. పరీక్షలు లేకపోయినా స్టాండర్డ్ అభివృద్ధి చేయటానికి కొన్నిసూత్రాలు అవలంభించవలసి వుంది. దినదినానికి స్టాండర్డ్ తగ్గిపోతున్నదని అంటున్నారు. పరీక్షలు లేనప్పుడు స్టాండర్డును పెంచటానికి హోమ్‌వర్క్‌ను కంపల్సరి చేయాలి. పుస్తకాలు చూసి అయినా సరిగా వ్రాసేపద్ధతి ప్రవేశపెట్టాలి. 5 రోజులు వర్కింగ్ డేస్ అని మిగిలిన రెండురోజులు హోమ్‌వర్క్ చేసుకురావాలని అంటే బాగుంటుంది. విద్యార్థుల పే

భాషను గుర్తించినందుకు నేను దానిని సమర్థిస్తున్నాను ఈ సంవత్సరం డిగ్రీ కాలేజీల్లో తెలుగు మీడియం ప్రారంభించారు. చాలాసంతోషం. ఇప్పటికైనా మాతృభాషను గుర్తించి శ్రద్ధవహించినందుకు సంతోషం. విద్యార్థులకుకూడా మాతృభాషలో అయితే సులభంగా పాఠాలు అర్థంఅవుతాయి. ఇంగ్లీషులోవుంటే, దానిని తెలుగులో ఏమిఅంటారో అని అర్థము చేసుకొని తెలుగులోకి ట్రాన్స్‌లేట్ చేసుకొని ఉపాధ్యాయులు చెబుతారు. ఇప్పుడు మాతృభాషలో విద్యాబోధన అన్నారు, బాగానే వుంటుంది. కాకపోతే ఇంగ్లీషుపై కమాండ్ తగ్గిపోతుంది. కాని తెలుగు భాషపైన కమాండు వస్తుంది. కాని యింగ్లీషులో వ్రాసి పుస్తకాలు అచ్చువేస్తున్నారు. వాటిని తిరిగి తెలుగులోకి ట్రాన్స్‌లేట్ చేస్తున్నారు. ఇది మంచిపద్ధతికాదు. తెలుగులో వచ్చిన తరువాత యింగ్లీషుకు పోవలసిన అవసరముంది. పుస్తకాలు వ్రాసినా యింగ్లీషులో వ్రాస్తున్నారు. మంత్రులు స్టేట్‌మెంట్స్‌కూడా యింగ్లీషులోనే యిస్తున్నారు యిక్కడ ఇంగ్లీషు అర్థముగాదని నాలాటివారు అంటే తెలుగులోకి ట్రాన్స్‌లేట్ చేసి చెబుతున్నారు. తెలుగులో చెప్పాలి. తెలుగు రాదని ఎవరైనా అంటే వారికి యింగ్లీషులోకి ట్రాన్స్‌లేట్‌చేసి చెబితే బాగుంటుంది. అందుకని. యీ సభలో ప్రశ్నోత్తరాలు తెలుగులో వుండాలి. స్టేటుమెంటులు తెలుగులో వుండాలి. తెలుగులో వ్రాసుకొని అవసరమైతే యింగ్లీషులో చెప్పాలి. దానిగురించి ప్రయత్నము చేయాలి. హిందీని గురించి చెప్పాలంటే, హైస్కూల్ ఎడ్యుకేషన్‌లో హిందిని కంపల్ సరిగా పెట్టారు, హిందీ పండిట్స్ పోస్ట్సు వున్నాయా? అయిన దీనివిషయములో సెంట్రల్ గవర్నమెంటుకు స్టేట్ గవర్నమెంటుకు యుద్ధము జరుగుతున్నది. ఫుల్‌గ్రాంటు కావాలని మనవారు అడిగితే సగము యిస్తామని వారు అంటున్నారు. మొత్తముమీద హిందీగురించి శ్రద్ధలేకుండా పోతున్నది. ఇది అసలు లింక్ ల్యాంగ్వేజి. రాజ్యాంగరీత్యా స్వీకరించాము మిగతా నదరన్ స్టేట్స్ స్వీకరించకపోయినా మనము స్వీకరించాము, దానిని యింప్లిమెంట్ చేయడానికి హిందిపండిట్స్ పోస్టులను క్రియేట్ చేయాలి. అది రాష్ట్రభాష, దానిని అభివృద్ధి చేయాలి. అది చదవకుండా, వేరే చోట పోస్టుగ్రాడ్యుయేట్ కోర్స్ చదవాలంటే, యిక్కడ తెలుగులో చదివి, అక్కడ హిందీలో చదవాలంటే, చాలాకష్టము అవుతుంది, చాలాచోట్ల హిందీ మీడియమ్‌లో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సెస్ వున్నాయి. కాబట్టి వెంటనే హిందిపండిట్ పోస్టులను క్రియేట్ చేయాలి. హిందిని అభివృద్ధి చేయాలి. మనవారు ఏమంటున్నారు. హిందీలో తక్కువ మార్కులు వచ్చినా పర్వాలేదు అంటున్నారు, రమణయ్యగారు చెప్పారు. మదరాసులో డి. ఎం. కె. వారు హిందికి వ్యతిరేకంగావున్నా, హింది నేర్చుకుంటున్నారు అనీ, యివాళగాకపోయినా రేపుఅయినా జాతీయ స్థాయిలో హింది వస్తుంది. మన విద్యార్థులకు హిందికి ఏ మార్గములేదు. హింది నేర్పుతూనే హిందిని వ్యతిరేకిస్తున్నారు కేవలము సూత్రప్రాయంగా వ్యతిరేకిస్తున్నారు. మనము సూత్రప్రాయంగా అంగీకరించాము, 3 ల్యాంగ్వేజ్ ఫార్ములాను మనము ఒప్పుకున్నాము. అయినా హిందీని యింప్రూవ్

చేయడానికి ప్రయత్నము చేయకపోవడము విచారకరము. వారు ఏడ్ యిచ్చినా లేక పోయినా మనము దీనిని అభివృద్ధిచేయాలి. మూడవతరగతి నుండి అయిదవ తరగతిలో మార్చారు. దానిని వెంటనే స్టాఫ్ చేయాలని మనవిచేస్తున్నాను. ఇకపోతే టెక్నికల్ ఎడ్యుకేషన్ అంతా ఫార్జ్ ఎడ్యుకేషన్‌లాగా తయారు అయిపోయింది. భారతదేశము మొత్తముమీద మరి ఆంధ్రప్రదేశ్‌లోకూడా - ఎల్. సి. ఇ. ఎల్. ఎం. ఇ. పాసు అయినవారికి వుద్యోగాలు లేవు. ఎన్. ఎం. ఆర్. గా పనిచేస్తున్నారు, కూలీలుగా పని చేస్తున్నారు. డైరక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ విదేశీ పర్యటనచేసి వచ్చిన తరువాత కొత్త కోర్సులు హైదరాబాదులో ప్రారంభిస్తామన్నారు, యీ సంవత్సరము ప్రారంభించారో లేదో తెలియదు. కేవలము ఒకేచోట ప్రారంభించే బదులు అన్ని టెక్నికల్ ఎడ్యుకేషన్ యిన్‌స్టిట్యూషన్స్‌లో యీ కొత్తగావచ్చే జాబ్ ఓరియంటెడ్ కోర్సెస్ను స్టార్టు చేయాలి. పంటలు ఎక్కువగా పండించాలంటున్నారు, గ్రీన్ రెవెల్యూషన్ అంటున్నారు. మరి దానికొరకు వ్యవసాయములో డిప్లొమా కోర్సు పెట్టాలి. ఇంకా యితర విధాలుగా డిప్లొమాలుపెట్టి అభివృద్ధి చేయవలసిన అవసరముంది. ఇకపోతే ప్రతితాలూకా హెడ్ క్వార్టర్స్‌లో జూనియర్ కాలేజి పెట్టారు. ములుగు హెడ్‌క్వార్టర్స్‌లో పెడితే అక్కడ 30 మంది వున్నారు. అందుకని ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్ అనేదికాకుండా, విద్యార్థులనుబట్టి అక్కడి పరిస్థితులనుబట్టి, పెద్ద టౌన్స్‌లో పెడితే బాగుంటుంది. మానుకోట, పఖాల, జనగామలలో యీ కాలేజెస్ పెట్టవలసిన అవసరముంది.

శ్రీ పి. వి. నరసింహారావు :- వరకాలను యిరికించారా ?

శ్రీ సి. జంగారెడ్డి :- అక్కడ స్ట్రెంత్ ఏమితక్కువ వుందనుకుంటున్నారా? అందుకని, జనగామ, మానుకోట, పఖాలలో పెట్టడము అవసరము. ఈ జూనియర్ కాలేజెస్‌లో స్టాఫ్ సరిగాలేదు, స్టాఫ్‌ను వేయడానికి ప్రయత్నము చేయాలి. ఇకపోతే, యీ ఎడ్యుకేషన్ పంచాయతి సమితులక్రింద జిల్లాపరిషత్తుల క్రింద వుంది. అయితే పంచాయతి సమితులకు జిల్లా పరిషత్తుకు సరైన కో-ఆర్డినేషన్ లేదు. వరంగల్ జిల్లా పరిషత్తులో స్టాఫ్ సర్ప్లస్‌గా వుందని సమితులకు ఎలాట్ చేశామని చెబితే పంచాయతిలు మేము తీసుకోమని త్రిప్పికొట్టారు. మాకు సంబంధము లేదన్నారు, మళ్ళీవారిని రి-ఎపాయింట్ చేసుకోవలసిన పరిస్థితి యీ జిల్లాపరిషత్తుకు ఏర్పడింది. కో-ఆర్డినేషన్ లేదు ఈ విధంగా కో-ఆర్డినేషన్ లేనందువల్ల వుపాధ్యాయులను చాలా బాధపెడుతున్నారు. ఒకరి తరువాత ఒకరిని ట్రాన్స్‌ఫర్ చేయడము, వాళ్ళుతిరిగి క్యాన్సల్ చేయించుకోవడము, లాస్ట్‌కు ఒకతనికి రికమండేషన్ లేనందువల్ల అతనిది క్యాన్సిల్‌కాలేదు. ఒకఅతనిని తీసుకురావడానికి 6 గురిని ట్రాన్స్‌ఫర్ చేస్తే, యీ జిల్లాపరిషత్తులకు, పంచాయతి సమితులకు, సమితి అధికారులకు సర్పంచులకు, కేవలము యీ వుపాధ్యాయులు తప్పితే

వేరే ఏమి పనిలేనట్లుగా కనబడుతున్నది. అక్కడ కేవలము పాలిటిక్స్ తప్ప ఏమి కన బడడము లేదు. అందరు సభ్యులు చెప్పారు- అందుకని వెంటనే పంచాయతీరాజ్ నుంచి ఎడ్యుకేషన్‌ను తీసి డిపార్టుమెంటుకు హ్యాండ్ ఓవర్‌చేసి నడిపిస్తే బాగుంటుంది. అట్లా నడిచినప్పుడు ఎంతబాగుండేదో విద్యామంత్రిగారికి తెలియని విషయముగాదు. అయితే యీ ఎడ్యుకేషన్‌ను తీసివేస్తే యిక పంచాయతిరాజ్‌లో మిగిలేది ఏముండదు. డబ్బులు లేవు. వారికి యీ ఉపాధ్యాయుల ట్రాన్స్‌ఫర్ తప్పితే వేరే ఏమీలేదు. అందుకని యీ ఎడ్యుకేషన్‌ను పంచాయతీరాజ్ నుండి తీసివేయాలి. విద్యాశాఖా మంత్రిగారు డిటెన్షన్ విధానమును రద్దుచేశారు అందుకని నేను వారికి మనవిచేసేదేమంటే, మీరు విద్యా మంత్రిగా వున్నప్పుడే యీపనిచేసి పుణ్యము కట్టుకోండి అనిచెబుతూ సెలవు తీసుకొంటున్నాను.

Mr. Deputy Speaker :- The 'House' now stands adjourned to to day :

The house adjourned to Half pas Five of the Clock.

The house re-assenbed at Half past Five of the Clock.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ సి. వి. కె. రావు :- మిస్టర్ స్పీకర్ సర్, విద్యాపద్దుపయిన చర్చ చాల ముఖ్యమయిన చర్చగా నేను భావిస్తున్నాను. విద్య సమాజంలో చాల ప్రముఖమయిన స్థానాన్ని ఆక్రమించినది అని నేను భావిస్తున్నాను. యీ సందర్భంలో ప్రభుత్వ యంత్రాంగం దానికిచ్చే ప్రాముఖ్యము ఇస్తున్నదా లేదా అనేదానిపయిన నాకు కొంత అనుమానము ఉన్నదని చెప్పకతప్పదు. ఎందుకంటె విద్యఅనేది ప్రాథమికదశలో పౌరులకు ఇచ్చిన మూలసూత్రముపయిన విధానముపయిన అతనిజీవితం అంతా ఆధారపడి ఉంటుందని నేను భావిస్తున్నాను. అంతేకాకుండా సమాజానికికూడ విద్య అభ్యసించే వ్యక్తికి అతనుపొందిన విలువలమీదకూడ లాభనష్టాలు ఆధారపడి ఉంటాయని నేనుభావిస్తున్నాను. కనుక పరిపాలనా యంత్రాంగం యీనాడు సమాజంలో పిల్లలకు పెద్దలకు విద్యావకాశాన్ని కలిపించడంలోను, విద్యావిధానములో సరయిన సూత్రాలను అవలంబించడములో లోపముచూస్తే అది చాలద్రోహము. కనుక ప్రత్యేకమయిన ప్రాముఖ్యం కలిగిన యీ విద్యావిధానంలో ఇది చాలాలోతుగా మంత్రిగారు పరిశీలించాలని కోరుతున్నాను యీ సందర్భంలో నేను యీ రిపోర్టు. ఉపన్యాసం అంతా చదివినమీదట నాకు యీ రిపోర్టు చాల గడిబిడిగా ఉంది. నిజానికి ఇప్పుడున్న విద్యాప్రమాణాలలో ప్రత్యేకత ఏమిటో లోపాలు ఏమిటో అవి సహజంగా ఉన్నవి చెప్పకపోతే మనము గమ్యస్థానం చేరలేము. పదేపదే గత మూడుసంవత్సరాలకు పైగా యీ సమస్యపయిన చర్చిస్తున్నాము. ప్రతినిధులయిన శాసనసభ్యులు అనేక సమస్యలమీద తమ భావాలను

ప్రతిపాదించారు. వాటిని ఎవరయినా అవగాహన చేసుకున్నారా అని నేను అడుగుతున్నాను. మంత్రిగారు యీ విషయాలను సరిగా అవగాహన చేసుకోలేదేమోనని నా అనుమానము. ఒక కృషిమాత్రము జరుగుతున్నది. ప్రేమము చాలా సాధించాము, చాలాగొప్పలు చేశాము అనే ధోరణిలో ఈ రిపోర్టు ఉన్నది. నిజానికి ఒక ప్రశ్న ఉన్నది, స్వాతంత్రం వచ్చి 25 సంవత్సరాలయినది. ప్రజాస్వామ్యమునకు ప్రయోజనము కలిగించాలికదా. ప్రధానమయిన బాధ్యత నిరక్షరాస్యతను తొలగించాలికదా. తిండిపెట్టలేకపోవచ్చు. తిండి పెట్టడం కొంతమంది చేతులలో కేంద్రీకృతమయినది. సంపాదన పనిపాటలు కల్పించాలంటే డబ్బుకావాలి డబ్బులేవచ్చు. డబ్బు చాలఅవసరమే. కాని నిరాక్షరాస్యత తొలగించడానికి ప్రభుత్వముకు లోపమెక్కడ ఉన్నది? ఈనాడు వయోజనులకు కాని పిల్లలకు కాని నిరాక్షరాస్యతను నిర్మూలించడానికి ప్రభుత్వం పూర్తిగా విఫలమయినది. దానికి ప్రయిన ప్రభుత్వ దృక్పథమేమిటో ఎక్కడలోపమున్నదో తెలియదు. డబ్బులేదనవచ్చు. నిజానికి డబ్బుకూడ అవసరమే. అయితే యీ డబ్బు లేదనేది ఒకసాకుగా మాత్రం ఉన్నదని నేను భావిస్తున్నాను. వయోజనులకు విద్యానేర్పే సాహసం పరిపాలకులకు లేనప్పుడు వారికి పరిపాలనసాగించే హక్కులేదు. స్థానిక దృక్పథంతోగాని నిర్మాణ దృక్పథంతోగాని నిరాక్షరాస్యత నిర్మూలించలేరు. ప్రజాస్వామ్యంలా ఉన్న చాలభాగం ప్రజలు నిరక్షరాస్యులుగా వారిని మోసగించి పరిపాలన సాగిస్తున్నారా అని అడుగుతున్నాను. కనుక ప్రధానమయిన విషయాలలో యీ ఉపన్యాసములో తగిన డైరక్షను లేదు. నిజానికి చూస్తే వియ్‌హ్యావ్ టు ఎడ్యుకేట్ అవర్ మాస్టర్స్ అన్నారు. ఎవరు మాస్టరులు. ఎవరికోసం యీ ప్రజాస్వామ్య విధానం ఏర్పడినదో ఆ ప్రజలను మనం ఎడ్యుకేట్ చేయాలి. వారికి కనీసం చదవడం వ్రాయడమయినా మనం నేర్పకపోతే వారు వారి మంచిచెడ్డలను తెలుసుకోలేని స్థితిలో ఉంటారు. ఎడ్యుకేట్ అవర్ మాస్టర్స్ We have to educate our masters. అనేది మనపయిన పెత్తనంచేసిన బ్రిటిష్ పాలకులు పెట్టినది. వారు సోషలిస్టుకారు. మనము సోషలిజం అన్నప్పుడు మనపాలకులు నిరక్షరాస్యతను నిర్మూలించలేదు. కనుక ఈసందర్భంలో నేనుచెప్పేది ఇప్పుడు పొజిషను అంతాకూడా We fail to educate our masters who are sitting on our heads. అని చెప్పవచ్చును. కనుక ఇప్పుడు ఎడ్యుకేట్ చేసేది హాయస్టు ఎగ్జిక్యూటివ్ పవరులోఉన్న మంత్రులను మనం ఎడ్యుకేట్ చేయాలి. యీ పరిస్థితిలో మన విద్యావిధానం బజాయ జాబితాగా బాలెన్స్ షీటుగా ఉన్నది. నిజానికి చూస్తే విద్యవిలువ భర్తృహరి ఎప్పుడో చెప్పారు. అది మంత్రిగారికి తెలుసు. విద్య నిగూఢగుప్తమ్ము విత్తము రూపము పురుషావళికిన్ అన్నారు. ఈ మూలసూత్రాన్ని అందరూ గుర్తించాలి. మనిషి ఎంతకురూపి అయినా విద్య అతనికి రూపమునిస్తుంది. విద్య జ్ఞానాన్ని కలుగచేస్తుంది. సమాజమంతా విద్య ఉపయోగపడుతుంది. ఈ సూత్రాన్ని గుర్తించారా అని అడుగుతున్నాను. విద్య నిగూఢగుప్తము విత్తము. అది ఆస్తి, సాధారణంగా అందరూ

అడిగేది ఎంతసంపాదించావు. యం. యల్. ఏ. గా ఎంత సంపాదించావు. మంత్రిగా ఉండి ఎంతసంపాదించావు ఎలక్షనులలో ఎంత ఖర్చుపెట్టావు అని అడుగుతారు. విద్య యశస్సు. అది కీర్తిని ఇస్తుంది. అధికారం చలాయిస్తూ దండలు వేయించుకుని వెర్రి జాగుల వారిసయిన పెత్తనం చలాయిస్తే సరికాదు. నిజంగా విద్య యశస్సు విద్య బంధువు. అది విదేశబంధువు కనుక దేశాలలో, గ్రామగ్రామాలలో కీర్తి తెచ్చేది. అటు వంటి విద్యకదా ఈ శాఖకు సంబంధించినటువంటిది. ఎంతవరకు దీని మూలసూత్రాన్ని గుర్తించారని నేను ప్రశ్నిస్తున్నాను. గుర్తించలేదు. ఎందుచేతనంటే కలిగిన వర్గాలకు దాసుల అయిపోయినారు. ఇది ఎంత గోడుపెట్టినా లాభంలేదు. ఇప్పుడు నేను చెప్పాను కదా ఒక చాకలి పద్దుగా విద్యాపద్దు తయారైతే నాబోటివాడికి చాలాకష్టం అవుతుంది. నేను చాకలిపద్దు ఎప్పుడూ వేయలేదు. కనుక నిజానికిచూస్తే ఇప్పుడు 1970-71 లో మా విద్యావిధానానికి దెబ్బతగిలిందని అంటున్నారు. విద్యావిధానం ఎక్కడ వచ్చింది. విద్యావిధానంలోకాదు. నిజానికి చూసినట్లయితే పెద్దవాళ్ళు అనుకొన్నటువంటి వాళ్ళు తప్పుడు రాజకీయాలు అవలంబించడంవల్ల ఈదేశంలో చిన్నవాళ్ళకు అది ఎందుకూ తోడ్పడంలేదు. It witnessed the integrated course of study at the secondary level generally settling down like a precipitate. Integrated course of study అంటే కొన్నివందల పుస్తకాలు వాళ్ళమీద పడేస్తేచాలు. విద్యావిధానం పండితులుకాని శాసనసభ్యులుకాని ఇంటిగ్రేటెడ్ కోర్సెస్ వాళ్ళను ఒక్కసారిగా బ్రహ్మాండమైన విద్యావంతులుగా చేస్తుందని పెట్టారా ? ఇది ఊరికే మాటలలో మభ్య పెట్టే విధంగా చెప్పారు. కనుక ఇది రెండుసంవత్సరాల ఇంటర్మీడియట్ కోర్సు పెట్టాము పి. యు. సి తీసేసి. తదుపరి జూనియర్ కాలేజెస్ పెట్టాము. ఈ జూనియర్ కాలేజిలలోకూడా they are posing many problems. What are those problems ? You create something and you want to pose a problem. ఎందుచేత మీరు జూనియరు కాలేజెస్ తీసుకొని రావలసి వచ్చింది. ఇది తీసుకొనివచ్చి The structural set up of the Junior Colleges is a rotten one and had stepped in with the cooperation of the authorities. కనుక జూనియర్ కాలేజెస్ ఎట్లాపెట్టారు ? ఇంటర్మీడియట్‌తో ప్రారంభించారు. ఈ ఎక్స్‌పర్‌మెంట్సు అన్నికూడా ఈ విద్యావిధానాన్ని ఎట్లా బాగుపరుస్తాయని అడుగుతున్నాను. తరువాత తెలుగుభాష గురించి చాలామందికి ఒక అభిప్రాయం ఉంది. తెలుగు ఎంత గట్టిగా మాట్లాడితే అంత తెలుగుప్రేమ ఉన్నట్లుగా నటిస్తున్నారు. నిజానికి చూసినట్లయితే పూర్వం ఒకప్పుడు గురజాడ "Patriotism is a last resort of a sqoundrel." ఇప్పుడు ఈ తెలుగుభాష విషయంలో నిజానికి చూచినట్లయితే తెలుగును, ఇంగ్లీషు చది విన వాళ్ళందరూ ముట్టుకోని వస్తువును చూసినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ ఇంగ్లీషు విషయంలో English continued to be an alternative medium of instruc-

tion. ఇవి చాలా హయ్యర్ లెవెల్సులో - కొంత దూరదృష్టితో - వ్యవహరించారు. అందుకు నేను కన్‌గ్రాట్యులేషన్సు చెబుతున్నాను. తెలుగులో మాట్లాడండి. తెలుగులో ఉపన్యాసం ఇవ్వండి, వ్రాయండి. కాని ఇంగ్లీషులో నేర్చుకొనడానికి సిగ్గుపడినట్లయితే నిజంగా అది విజ్ఞానాన్ని పొందడం కానేకాదు. అది భాషా దురభిమానాన్ని పెంచుతుంది. మీరు చాలా స్కూల్సు నడుపుతున్నారు. టెక్స్టుబుక్సు అభిమానస్తులు కావలసినవారు గనుక అది సంస్కృత పదాలు, సమాసాలు దొర్లించినవారు అసలు విషయం, అసలు భావాన్ని వదల్లడం మంచిదికాదు. ఆ పుస్తకాలలోని పాఠాలుకూడా ఉత్తమ భావాలను కలిగించే ధోరణిలో కాకుండా గానిస మనస్థత్వాన్ని కలుగజేసే విధంగా ఉన్నాయి. కనుక ప్రైమరీ, సెకండరీ స్టేజీఅయితే the year witnessed a process of consolidation కనుక ఇవన్నీ చూచినట్లయితే పరీక్షల విషయంలో, వ్యాల్యుయేషను విషయంలో ఒక థీసిస్ తయారుచేశారు. దీనిని గురించి నాకు చాలా ఆశ్చర్యం కలుగుతుంది. ఇటువంటిదానికన్నా ప్రాక్టికల్‌గా పిల్లలకు ఈనాడు స్కూలులో విద్యనేర్పడానికి అవకాశాలు కలుగజేయండి. ఆ విద్య నేర్చుకొనే వారికి జ్ఞానం ఎక్కువ అయ్యేట్లు చేయడం తదుపరి వాళ్ళ జీవితంలో సంఘానికి ఉపయోగపడే వార్ళుగా ఉండటం, వాళ్ళ జీవితయాత్ర నడిపేవిధంగా ఉండటం, ఇంకా చదువుకోవలసినవారికి అవకాశాలు కలుగజేయటం. ఇవి పూర్తిగా లోపించి ఈనాడు ఈ ఉపన్యాసం అంతా ఒక ఊకదంపుడు ఉపన్యాసంక్రింద తయారైంది. కనుక సభ్యులందరూ చేసిన సూచనలు మంత్రిగారు తీసుకొని కొంత పరిష్కారం చేయమని కోరుతున్నాను. వారికి అనుభవజ్ఞులైనటువంటి విద్యావేత్తలు ఉన్నారు గనుక అందరినీ ఉపయోగించుకొని ప్రజాస్వామిక దృక్పథంతో ఈ విద్యావిధానాన్ని సరిదిద్దమని కోరుతున్నాను.

శ్రీ ఆర్. మహానంద:- అధ్యక్షా ప్రభుత్వంవారు విద్యాశాఖను అనుభవపరులైన మంత్రి, సిబ్బందిఉన్నా తగినటువంటి నిధులు కేటాయించనందుకు చాలాబాధగావుంది. అసలు ఈవిద్యాశాఖను నానారకాలుగా చీల్చారు. అసలు న్యాయంగా విద్యామంత్రి అంటే చతుర్ముఖ బ్రహ్మగా ఉండాలి. ఇప్పుడు ఏమిచేస్తున్నారు. కొంత పంచాయతీ రాజ్యంగా పెట్టారు, కొంత సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటుకు పెట్టారు. కొంత ఉమెన్ వెల్‌ఫేర్‌కు పెట్టారు. ముఖ్యంగా గ్రామాలలో ఉండే ఎలిమెంటరీ విద్యాస్థాయి పెరగాలి. వయోజన విద్య ఎక్కువ అభివృద్ధికావాలి అనుకుంటే ఎలిమెంటరీశాఖ అంతాకూడా తీసుకొనిపోయి సీతాదేవిని చెరపట్టినట్లుగా పంచాయతీ రాజ్యానికి చెర ఇచ్చినారు. దాని మీద విద్యాశాఖకు పెత్తనమే కనబడటంలేదు. నూటికి 70, 80 స్కూళ్ళు అక్కడ మూతలుపడి ఉన్నాయి. ఆ తక్కిన టీచర్లు అంతా ప్రెసిడెంటు చుట్టూ తిరిగే దౌర్భాగ్య స్థితి పట్టింది. అందువల్ల పునాది అంతా కదిలిపోయింది. దాన్ని మరమ్మతుచేసే మార్గం ఎన్నిసార్లు చెప్పినా ప్రభుత్వానికి చెవిటివానిముందు శంఖం ఊదినట్లుగా ఉంది. నాకు

బాగాతెలుసు. నేను 9 సంవత్సరాలు పంచాయతీ సమితి అధ్యక్షునిగా పనిచేశాను. సమితులలో ఏవిధంగా ఎలిమెంటరీ విద్యావిధానం దిగజారిపోయిందో నాకుతెలుసు. అసలు విద్య అభివృద్ధికావాలి. గ్రామాలస్థాయినుంచి కాలేజి స్థాయివరకు పెరగాలంటే రెండు పద్ధతులు ఉండాలి. 1. జ్ఞానం సముపార్జించుకొనడానికి ఉండేపద్ధతి. 2. ఈవిద్య వస్తేనే బ్రతుకుతాము అనేపద్ధతిలో ఉండేస్థితి ఉండాలి కాని అలాకాకుండా ఏదో పద్ధతిగా చేసుకొన్నందువల్ల దీనికి సరైన పద్ధతులు లేకుండా పోతున్నాయి. ఈరోజు హైస్కూలు ఉంటే అక్కడ హైస్కూలుపెట్టి బీదపిల్లలు అంతావచ్చి చదువుకొనడానికి అవకాశం కల్పించాలి. అలాచేయాలి అంటే సోషల్ వెల్‌ఫేర్ మంత్రిగారి దగ్గరికి హాస్టలు పెట్టమని పరుగెత్తాలి. వెనుకబడిన వారికి ఏమోచేస్తాము అంటున్నారు. అందువల్ల ఇదికూడా ఎడ్యుకేషను డిపార్టుమెంటుకు లింకుచేసి ఉంటే ఎక్కడ బాక్‌వర్డు ఏరియాస్‌లో బాక్‌వర్డు స్టూడెంట్సు ఎక్కువమంది పెర్సంటేజి ఉంటే అక్కడ విధిగా గవర్నమెంటు హాస్టల్‌పెట్టి నడిపిస్తే వాళ్ళు చదుపుకోడానికి అవకాశం కలుగుతుంది. స్కూలు 100% బాగా రన్‌కావడానికి అవకాశం ఉంటుంది. అదేవిధంగా ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ పంచాయతీ క్రింద ఉన్నది. గవర్నమెంట్ వెల్‌ఫేర్ డిపార్టుమెంట్ క్రింద స్త్రీలకు సంబంధించి, ఆమె అభివృద్ధికొరకు కార్యక్రమాలు వారు నడిపిస్తున్నారు. స్త్రీలు చదువుకుంటే బిడ్డలను యోగ్యతగల పౌరులగా తయారుచేయడానికి అవకాశం ఉంటుంది. ఆమె ఒక ఉపాధ్యాయినిగా పనిచేసేట్లు ఉంటుంది. అందువల్ల ఆమెయొక్క పరిస్థితులను బాగుపరచి అభివృద్ధి కార్యక్రమాలను, మంచి విజ్ఞానం యిచ్చే కార్యక్రమాలను యీ డిపార్టుమెంటు నడిపి స్త్రీయొక్క అభివృద్ధికి తోడ్పడాలి, ఆమెద్వారా తమ పిల్లలకు విద్య విషయంలో కొంత నాంది వేయడానికి అవకాశం ఉంటుంది. ఈ విషయాలన్నీ ప్రభుత్వం గమనించాలి. ఈ కార్యక్రమాలను కేంద్రీకరించి ఒకేమంత్రిక్రింద ఉంటే బాగుంటుంది. ఈ ఎలిమెంటరీ విద్యను పంచాయతీసమితి క్రింద తీసివేసి ఎడ్యుకేషన్ క్రింద పెట్టకపోతే గోదావరి యీతక్రింద యీ ఎడ్యుకేషన్ తయారయి పునాదులు దెబ్బతింటాయి. ఈ ప్రజాస్వామ్య విధానంలో బాగుపడడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. రెండవది మనరాష్ట్రంలోకూడా త్రిభాషాసూత్రాన్ని అమలుజరిపాము. హిందీ ప్రాముఖ్యం యివ్వాలన్నారు. సెంట్రల్ గవర్నమెంట్‌కు సంబంధించిన ఉద్యోగాలలో రైల్వేలోగాని పోస్టల్‌లోగాని పర్‌సన్‌టేజ్ అఫ్ మార్క్సు హిందీలో మార్కులుబట్టి సెలక్టు చేస్తున్నారు. తక్కిన రాష్ట్రాలలో హిందీ నిర్బంధం లేకపోవడంవల్ల తమిళనాడులో, మైసూరుల్లో ఎక్కువ పర్సంటేజ్ ఆఫ్ మార్క్సు తెచ్చుకొని ఉద్యోగాలు సంపాదించడానికి అవకాశం వుంది. మనరాష్ట్రంలో ఆ అవకాశం కనపడడంలేదు. హిందీ పండిట్స్ ఏర్పాటు చేసుకోలేని మనం, చేసుకున్న తీర్మానానికే భిన్నంగా, భంగకరంగా ఢిల్లీ వారిని మెప్పించాలని చేసిందిగానే ఉంటుందిగాని వేరొక విధంగా ఉండదు. అవకాశం వచ్చే విద్యార్థులకు తలుపులు మూసివేసినట్లు ఉద్యోగావకాశాలు పోగొట్టిన వారము అవుతాము. ఈ విష

యంలో ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. జూనియర్ కాలేజీలు పెడుతున్నారు. కంట్రిబ్యూషన్ యిచ్చినచోట పెడతామంటున్నారు. కూటికిలేకుండా ఉండే ప్రాంతాలలో వెనుకబడిన ప్రాంతాల్లో 8, 9 హైస్కూల్సు ఉన్నచోట యీ జూనియర్ కాలేజీలు పెట్టకపోతే చాలాఅన్యాయం. ఇది చాలా యిబ్బందులకు దారితీస్తుంది. గవర్నమెంట్ - సోషల్ వెల్ఫేర్ క్రింద కంట్రిబ్యూషన్ ఉన్నా లేకపోయినా హాస్టల్సు పెడుతున్నారు. జూనియర్ కాలేజీలుకూడా అదేవిధంగా పెట్టాలి. మిషనరీ స్కూల్సు ప్రయివేట్ మేనేజిమెంటు క్రింద చేపట్టేటటువంటి పద్ధతిని స్టాండర్డుగా పెట్టుకొని గ్రాంట్సు యిచ్చేటటువంటి పద్ధతి అనుసరిస్తున్నారు. కాని యిక్కడ వ్యత్యాసం ఒకటి వున్నది. ఈ గవర్నమెంటు స్కూల్సులో శ్రద్ధగా విద్యాబోధన లేదు అన్నదికూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రైవేటు స్కూల్సులో విద్యఅనేది పెర్సంటేజి ఆఫ్ మార్క్సు మీద చూస్తారు, దానిమీదనే చదువుకొనడానికి అవకాశం ఉంది. ఈ మిషనరీ స్కూల్సులో కూడా పకడ్బందీగా కృషిచేస్తున్నారు. అట్లాచేయకపోతే అక్కడ ఉపాధ్యాయులకు ఉద్యోగం ఊడిపోతుందేమోనన్న భయంవుంది. ఈ గవర్నమెంటు స్కూల్సులో అట్లా జరగడంలేదు. లోగడ చూశాము. 10 వ క్లాసులో రిజల్ట్సు ఎట్లాఉన్నాయో చూశాము. పరీక్షలు ఎట్లాఉన్నాయో చూశాము. పరీక్షలు రద్దుచేశామన్నారు. బాగుంది. ఒకవిధమైన ఉత్సాహం పిల్లలలో రావాలి. వారు దేశంకోసం, దేశాన్ని బాగుచేయడంకోసం అని వారు అనుకొనేట్లు చేయాలి. ఇది కుటుంబపరిస్థితులనుబట్టి ఉంటుంది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులమీద వారి ఆలోచనలు ఆధారపడిఉంటాయి. పిల్లవాడు యింట్లో బియ్యం, ఉప్పు, పప్పు ఉన్నాయాలేదో అన్ని ఆలోచించే పరిస్థితి కాకుండా వారి ఆర్థికపరిస్థితి మెరుగుపరచడానికికూడా ప్రభుత్వం తప్పకుండా పూనుకోవాలి. వయోజన విద్యకు కొన్ని స్కీములు అమలుజరుపుతున్నారు. ఈనాడు లెక్కలుబట్టి చూస్తే ఆంధ్రలో 1961 సంవత్సరంలో 24.02% ఉంటే ఈనాడు 29.35 లిటరేట్స్ ఉన్నారు. కేరళలో యిపుడు 60.16 మంది ఉన్నారు. తమిళనాడులో 39 39 మంది ఉన్నారు. మహారాష్ట్రలో 39.06 లిటరేట్స్ ఉన్నారు. పంజాబులో 31.29, హైదరాబాదు సిటీలో 39.90 పెర్సంటేజి ఉంటే అదిలాబాదులో 14.14. కరీంనగర్‌లో 15.34 పెర్సంట్ లిటరేట్స్ ఉన్నారు. రూరల్, అర్బన్ విషయంలోచూస్తే అర్బన్ ప్రాంతంలో చదువు ఎక్కువ పెర్సంటేజి వస్తోంది. ఆంధ్రలోని రూరల్ 19.30 అదీలాబాద్ అర్బన్‌లో 46.94 రూరల్ 10.40 ఈ వ్యత్యాసం గ్రామాల్లో చాలా ఎక్కువగా ఉన్నది. చిన్నపిల్లలకు డోర్ టుడోర్ విజ్ఞానాన్ని, కంపల్సరి విజ్ఞానాన్ని అందిస్తూ వున్నాము. స్కూల్సు సరిపడేవి పెట్టడంలేదు. ఈ విషయంలో విద్యార్థులు యమయాతనలు పడుతున్నారు. అక్కడ కొన్ని స్కూల్సుకు రికగ్నిషన్ రాకుండా చదువులేకుండా ఉన్నపరిస్థితులున్నాయి 2, 3 సంవత్సరాలు చదువులేకుండా బాధపడుతున్నారు. గ్రామాలలో 30,40 పిల్లలుఉంటే ఒక ఎలిమెంటరీ స్కూలు ఉండాలి. ఎలిమెంటరీ విద్యకు

ప్రాముఖ్యం వుండాలి. ఒక హైదరాబాదు ఏరియాలోనో, సెలక్టడ్ ఏరియాస్‌లోనో కాకుండా త్రూఅవుట్ స్టేట్. కనీసం టీచర్స్‌కు ఎక్కువ రిమ్యునిరేషన్ యిచ్చి. రాత్రి పూట నైట్ స్కూల్సు నడిపి ఈ విద్యను అభివృద్ధిచేయాలి. 500 జనాభా వున్నచోట రాత్రిపూట చెప్పే అవకాశం కలిగించాలి. తరువాత ఈవిద్య నిర్వహణకు చెయ్యి ఒక చోట, కాలు ఒకచోట పెట్టేవిధంగా కాకుండా అంతా ఒకచోట వుండాలి, ఒకచోట ఒకే పూల్ క్రింద వుండాలి. పంచాయితీరాజ్‌లో కాకుండా ఎడ్యుకేషనుశాఖ క్రింద ఒకేమంత్రి క్రింద పెడితేతప్ప యీవిధమైన నిష్ప్రయోజనం అవుతుంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఈ విద్యను అభివృద్ధిపరచాలని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. నిరంజనరావు :- అధ్యక్షా, మనం విద్యావిధానం తీసుకువస్తే కాలేజి ఎడ్యుకేషను, సెకండరి ఎడ్యుకేషను ప్రాధాన్యత తీసుకోవాలి. ప్రాథమిక విద్య అనేది it is not a means to an end it is an end itself అయితే యిటీవల మంత్రిగారు ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు. మనరాష్ట్రంలో 4వేల గ్రామాలలో పాఠశాలలులేవు. మన స్వాతంత్రం వచ్చిన తరువాత 23 సంవత్సరాలు దాటినా విద్యలో ఎంతవరకు బయటికి వచ్చాము అంటే ఇంతవరకు పాఠశాలలు పురోభివృద్ధికి మనం ఏమిచేశాము? ఈ విద్యావిధానం దేశంలో చాలా ప్రాముఖ్యమైనటువంటిది. పూర్వం లెనిన్ చెప్పారు. దేశంలో పొరపాటు అనేది జరిగితే అది దేశంయొక్క విద్యావిధానంలో జరిగిన తప్పని వారు అన్నారు. సర్వత్రా కనపడేటటువంటి ఈ అశాంతి అంతాకూడా మన విద్యా విధానంలో లోపంవల్లనే వస్తున్నాయి. ఈ సమ్మెలు యివన్నీకూడా యీ విద్యావిధానం వల్లనే వస్తున్నాయి. ఈ విద్యావిధానం అంతాకూడా ఆ కాశీరాజు కూతురు భీష్ముని చేసుకోలేక - ప్రేమించిన వానిని చేసుకోలేక ఎట్లా భీష్ముని నాశనానికి కారణం అయిందో అట్లాగే ఎటూచెందకుండా పోతుంది. మీరు దానిని ఏమిబాగుచేశారు. బ్రిటిష్‌వారి పద్ధతిని మెరుగుపరచేటట్లు దీనిని సర్వభ్రష్టము చేసారు. ప్రతిమంత్రీకూడా విద్యావిధానం మార్పు చేయడం మొదలుపెట్టారు. అందుకే యీ దౌర్భాగ్య పరిస్థితి వచ్చింది. ఇక్కడకు మూడు ఫర్లాంగుల దూరంలోఉన్న గవర్నమెంటు స్కూల్సుకు పోయాము. మరి అక్కడకు విద్యాశాఖ మంత్రిగారు పోయినారా ? డైరెక్టరుగారు పోయినారా ? దాదాపు 2 వేల మంది విద్యార్థులు ఉన్నారు. షిఫ్టుసిస్టమ్‌లో పనిచేస్తున్నారు. కనీసం యూరినల్స్‌గాని, లావటరీగాని లేవు. ఇంగ్లీషు చేతకాని వారిని ఇంగ్లీషు టీచర్సుగా వేసారు. నేను అక్కడ విచారిస్తే కొన్నిరోజులుగా అక్కడ స్కూలుకు హెడ్‌మాష్టరులేరు. అప్పాయింట్ చేయడంలేదు హైదరాబాదులోవున్న ప్రాథమిక విద్యాసంస్థలలో యిట్లావుంటే యింక రాష్ట్రంలో మారుమూలవున్న స్కూల్సు సంగతి ఆలోచించారా ? పోతే సెకండరీ ఎడ్యుకేషన్ కాలేజి ఎడ్యుకేషన్‌కు వద్దాము. ఇంటర్మీడియేట్ బోర్డు పెట్టారు. ఒకేఒకవిధమైన యింటర్మీడియేట్ బోర్డు ఉంచేమంచిది. ఆ బిల్లు పాస్‌చేసినప్పుడు చెప్పాము. ఈ ఇంట

కమీషన్ బోర్డును గవర్నమెంటు అధీనంలో పెట్టుకోండి. యూనివర్శిటీలో దీనికి ఒక బోర్డు అనవసరం అన్నాము. అన్ని యూనివర్శిటీలలోను ఒకే ఒక పద్ధతిలో కామన్ ఎగ్జామినేషన్స్ త్రూ అవుట్ స్టేట్ నడపలేము కాబట్టి యూనివర్శిటీ యాక్టును మార్చాలి. అట్లా లేకపోతే యీ విద్యార్థులు మరొక యూనివర్శిటీలో చేరాలంటే ఫిజికల్ డిఫికల్టీస్ ఉంటాయి. యూనివర్శిటీ యొక్క అటానమి, ఇండిపెండెన్సు కర్బ్ చేయడం అనికాదు. రాష్ట్రం మొత్తం మీద తెలుగు భాషను మీడియమ్ ఆఫ్ ఇన్స్ట్రక్షన్ చేసినప్పుడు కామన్ ఎగ్జామినేషన్స్ పెట్టండి, మంచి విద్యావిధానం తయారవుతుంది. డిసిప్లిన్ కు తోడ్పడుతుంది. కనుక యూనివర్శిటీ చట్టాన్ని మార్చి వారి అటానమీని, యిండిపెండెన్సును తీసివేయడానికి వెనుకాడకూడదు.

స్కూల్సులో ఇంగ్లిషు క్లాసెస్ ఉండటానికి అభ్యంతరం లేదంటూనే దానికి ఖర్చుమాత్రం స్కూలువారే భరించాలని ఉత్తర్వులు యిచ్చారు. ఇంగ్లిషు మీడియమ్ మిగతా దేశాల్లో లేదంటున్నారు. చైనాలో మాదిరి మాతృభాష తరువాత ఇంగ్లిషుభాషే సెకండు లాంగ్వేజి.

డా. టి. యస్. మూర్తి :- చైనాలో ఇంగ్లిషు బాగా నేర్చుకున్నారు. ఇక్కడ కూడ ఇంగ్లిషు సబ్జెక్టు చదువుతోంది. కాని మీడియమ్ ఆఫ్ ఇన్స్ట్రక్షన్ మారింది.

శ్రీ బి. నిరంజనరావు :- ఇంగ్లిషు వద్దనుకుంటే ప్రభుత్వ దృక్పథం యింకొక విధంగా ఉండాలి. ఇంగ్లిషు మీడియమ్ ఉండకూడదనుకుంటే అవుట్ రైట్ గా చెప్పండి. ఇంగ్లిషు మీడియమ్ క్లాసెస్ పెట్టదలచుకుంటే యిటువంటి రిస్ట్రిక్షన్స్ పెట్టకండి. ఇంగ్లిషు మీడియమ్ క్లాసెస్ రన్ చేసేవారికి కూడ గ్రాంట్సు యివ్వండి. 40% మార్కులు వస్తేనే ఇంగ్లిషు మీడియమ్ క్లాసెస్ కు అర్హతలంటున్నారు. 39% వచ్చినప్పటికీ ఇంగ్లిషులో చదువుకుంటే బాగా చదువుకొని అభివృద్ధి చేసుకోవచ్చును. ఎన్ని పర్సెంటు మార్కులు వచ్చాయనిగాని, లేక యింగ్లిషును మూడవ క్లాసునుంచా, 6వ క్లాసునుంచా, 7వ క్లాసునుంచా, ఏ క్లాసునుంచి పెట్టాలనేది కాదు. ఇంగ్లిషు ప్రాముఖ్యతను గుర్తించినప్పుడు ఏదో ఒక క్లాసులో ఫిక్స్ చేసి ప్రారంభించాలి.

పంచాయత్ రాజ్ వచ్చిన తరువాత విద్యావిధానం లోపభూయిష్టమైపోయిందని చెబుతున్నప్పుడు చాల విచారం కలిగింది. ఈ పంచాయితీలు లేనప్పుడు కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులే లేకుండాపోయారు. పంచాయతీరాజ్ వచ్చిన తరువాత పాఠశాలలకు భవనాలు, ఎక్విప్ మెంట్ టీచరు వస్తున్నాడో లేదో చూడటం - యిప్పుడు వచ్చింది. ఈ పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తులలో టీచర్సు ట్రాన్స్ ఫర్స్ ఎక్కువగా జరుగుతున్నాయంటున్నారు. కాని ఆ ట్రాన్స్ ఫర్సుకు కారణం ఉపాధ్యాయులే. ఎవరినో పట్టుకొని ఇన్ ఫ్లుయన్సు చేసి తన పిల్లలు చదువుకుంటున్నారనో పట్టణానికి దగ్గరగా వుండాలనో

యింకేకారణమో చెప్పి ట్రాన్సుఫర్ చేయించుకొంటున్నారు. ఎవరో కొందరు రాజకీయాల్లో పాల్గొనవచ్చును. ఒకవేళ పంచాయితీ సమితుల నుంచి, జిల్లాపరిషత్తులనుంచి విద్యకు సంబంధించి తీసివేయాలనుకుంటే తీసివేయండి. కాని వీటివల్లన చెడుగా జరుగుతోందని చెప్పడం సరైనదికాదు. పూర్వం బోర్డు స్కూల్సులో టీచర్సునెక్కడికైనా వేయవచ్చును. పంచాయతీరాజ్‌లో 1959లో ఆ టీచర్సు స్వంత తాలూకాల్లోకి వచ్చారు. తరువాత 64లో స్వంతగ్రామానకు వచ్చారు. 1970 సమితి ఎలక్షన్సులో వారు పాల్గొనవలసి వచ్చిరది. కావాలని వారిని పొలిటిక్సులోకి తెచ్చి వీరుచేస్తున్నారుగాని వేరే కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ ప్రభాకరచౌదరి :- అధ్యక్షా, విద్యావిధానంలో రెండు ముఖ్యమైన మార్పులు చేశారు - (1) డిటెన్షన్సు ఆపుచేయడం, (2) తెలుగును బోధనాభాషగా ప్రవేశపెట్టడం రెండు మంచినిర్ణయాలు. విద్యార్థుల బాధల నివారణకు మంచినిర్ణయాలని అభినందిస్తున్నాను. క్లాసెస్‌లో జరిగే పరీక్షల ఫలితం ఏమిటి. వాటికి వుపయోగం ఏమిటి అనేది లేకుండ పరీక్షలవల్ల ఉపయోగం వుండదు. ప్రోగ్రెస్ రికార్డుబట్టి ఎక్కువ మార్కులు తెచ్చుకునే విద్యార్థి ఏకారణంచేతనైనా సంవత్సరం ఆఖరులో పరీక్షకు వెళ్ళలేకపోతే అంతకుముందు చేసిన ప్రోగ్రెస్ చూపిస్తే మధ్యమధ్య క్లాసుల్లో పట్టిన ఎగ్జామినేషన్సు విలువ కొంతవుంటుంది. దానివల్ల ఇంటరెస్ట్‌కూడ ఉంటుంది-ఎగ్జామినేషన్‌లో పాల్గొనాలనే లేకపోతె చాల నిర్లక్ష్యం వస్తుంది. కాబట్టి ఆవిషయం ఆలోచించాలని కోరుతున్నాను. తెలుగు మీడియమ్ పెట్టారు. అది చాల మంచిది. ఈకోర్సెస్ ఇంగ్లీషులో ఇపుడు చెబుతున్న సిలబస్ చాల లోపభూయిష్టంగా ఉంది. ఇంగ్లీషు తప్పనిసరిగా నేర్చుకోవలసినదే. ఇంగ్లీషును తప్పకుండా ప్రోత్సహించవలసినదే. అది ఇంటర్‌నేషనల్ లాంగ్వేజ్. కాని ఇపుడు మనం భాషను కాదు ప్రోత్సహిస్తున్నది. ఇవాళ 10 సం. లు అన్ని సబుజక్ట్సు ఇంగ్లీషులో చదివిన నూటికి 40 పాళ్ళు టైము ఇంగ్లీషుకోసం ఖర్చుపెట్టి బి. ఎ. పాసైనవాడు ఇంగ్లీషువ్రాస్తే గ్రామరు మిస్టేక్సు వస్తున్నవి. ఇంగ్లీషు భాష మాట్లాడటం రావటంలేదు. ఇంగ్లీషులో వ్యాసం వ్రాయలేడు. వాడు ఇంత టైము ఇంగ్లీషుకొరకు ఖర్చుపెట్టినా ఎందుచేత యీలోపం ఉంది? అక్కడనేర్పే విద్య సరైన సిలబసు కాదని మనవిచేస్తున్నాను మనం ఇంగ్లీషులో పండితులను తయారు చేయించటముకాదు. ఇంగ్లీషు మాట్లాడటం, వ్రాయటం నేర్చుకోవాలి. కాని మన సిలబస్‌లో ఇంగ్లీషు ఓల్డ్ పోయట్రీ ఎప్పటిదో మిల్టన్ పేరడైజ్‌లాస్ట్—డ్రామాలు పెడుతున్నారు. ఆడ్రామాలు కనీసం చూడము, ఆడము. అటువంటి వాతావరణం మనకు లేదు. ఇంగ్లీషులో పండితులను తయారుచేయటానికి యీ సిలబస్ పెట్టుకుంటున్నామా? ఇంగ్లీషు అర్థం చేసుకోలేకపోయినా కంఠతహ పట్టి వ్రాయగలిగిన వారువ్రాసి పరీక్ష పాసవుతున్నారు. కాని నాలెడ్జివేరు. మెమొరీ ఉండగలిగేశక్తివేరు.

ఇపుడు నాలెడ్జి ఎంతవరకు అర్థం చేసుకొన్నాడు అన్నది విద్యార్థిని పరీక్షించవలసివుంది. ఇపుడు చిన్నపిల్లలుకూడ హిందీ రాకపోయినా, రేడియోలో విని హిందీపాటలు పాడుతారు. ఆ భాష అర్థం వారికి తెలియకపోవచ్చును.. అదేనా భాష నేర్చుకోవటం అంటే? ఇంటిలిజెన్సు టెస్టు చేసేటట్లు ఎగ్జామినేషన్ సిస్టమ్ ఉండాలి. ఇప్పుడు-ఎన్.సి.ఇ.ఆర్.టి. వారు తయారుచేసిన క్రొత్త సిలబస్ ప్రకారం — మంచి సులభమైన వస్తువులలో ఎక్కువ కోర్సు సైన్సు నేర్పాలని-ఫస్టు అండ్ సెకండ్ ఫారమ్సులో క్రొత్తసిలబస్ పెట్టి వారికి నేర్పారు. అది మంచిదే. మీరు పిల్లలకు పెద్ద సిలబస్ పెట్టినారు అని ఇక్కడ కొంతమంది అపుడు అసంతృప్తి వెల్లడించినపుడు-మంత్రిగారు దానిని డిఫెంస్ చేస్తూ మాట్లాడినారు. ఆ కొత్త సిలబస్‌ను మంత్రిగారు సమర్థించినారు. నేనుకూడ దానిని డిఫెంస్ చేస్తూ మంత్రిగారు చెప్పింది సరైనదని అనుకున్నాను. కాని ఇపుడు జరిగింది ఏమిటి? వారు పుస్తకాలు ప్రింట్ చేయకపోతే తర్డ్ ఫారంలో అది కంటిన్యూ చేయటం లేదు. దాని కంటిన్యూయిటీ లేదు. ఈ ఎక్స్‌పరిమెంట్ ఇట్లా దెబ్బతింటున్నది. ఇపుడు జూనియర్ కాలేజీలు పెట్టారు. రాజమండ్రిలో జూనియర్ కాలేజీలు రెండు ఉన్నవి. గవర్నమెంటు కాలేజీ రద్దుచేసి ఇపుడు ప్రయివేటు స్కూల్సుకు ఇచ్చారు. వీరేశలింగంగారి పేరుతో ఉన్న కాలేజీకి ఒకటి-వీరేశలింగంగారిభార్య రాజ్యలక్ష్మిగారి పేరఉన్న ఒక కాలేజి-ఆడ పిల్లలకు-ఒకటి ఇచ్చారు. ఈ రెండుతప్ప అక్కడి స్టూడెంట్సుకు వేరే ఆల్టర్‌నేటివ్ లేదు. ఆ ప్రయివేటు కాలేజీలవారు విపరీతంగా వసూలు చేస్తున్నారు. రాజ్యలక్ష్మి కాలేజి కంటె వీరేశలింగంగారి పేరుతోఉన్న కాలేజి కంపల్సరీగా మరింత వసూలు చేస్తున్నారు. ఇదిచాల అన్యాయము. వారు బలత్కారంగా వసూలు చేయటంవల్ల అక్కడ గత సంవత్సరం సమ్మె జరిగింది. అట్లా ఎక్కువగా వసూలుచేసేదానిని అరికట్టాలని మనవి చేస్తున్నాను. రాజమండ్రి ఆర్ట్సు కాలేజీలో మొదట పి.జి. కోర్సు తెలుగుకోర్సు ఇచ్చి మరల స్టాప్ చేసారని తెలుస్తున్నది. అది బాధాకరమైన విషయము. తెలుగుకు ఉన్న కోర్సును మనం ఎంకరేజ్ చేయటానికి బదులు వాటిని మానివేసి ఉదాసీన వైఖరి అవలంబిస్తే చాల నష్టం కలుగుతుంది. రాజమండ్రి ఆంధ్ర సారస్వతానికి కేంద్రం. అక్కడ మీరు ఇచ్చింది తగ్గించటం, అక్కడ ఆర్ట్సుకాలేజి పేరుతో ఉన్న కాలేజిలో ఒక్క కామర్సు సబ్‌జక్టుకూడ పెట్టకపోవటం బాగుండలేదు ఈవిషయం విద్యామంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య :- అధ్యక్షా, గౌ. సభ్యులు నిన్న యీ రోజు సమగ్రంగా సర్వవిషయాలు గురించి చెప్పటం జరిగింది. నేను రెండుమూడు విషయాలు మంత్రిగారుముందు పెట్టటానికి నిలబడ్డాను. నాకు అట్టే చదువురాదు. చదువులగురించి విమర్శచేయటం అన్నది నాకు సాధ్యమయిన పనికాదు. కాని గ్రామాలలో ప్రజలు చెప్పుకొనె విషయాలు మీముందు పెడుతున్నాను. విద్యాస్థాయి

పెరిగిందా, తరిగిందా అన్న విషయం గురించి మనం ప్రశ్నించుకొంటే-స్టాండర్డ్స్ తప్పనిసరిగా పడిపోయాయి అన్న విషయాన్ని బహుశా మన ప్రభుత్వము మన విద్యా వేత్తలు, దేశంలో ఉన్నటువంటి వివిధ రాష్ట్రప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వము-అంగీకరిస్తారు. ఆరోజుల్లో బ్రిటీష్‌వారు వారి అవసరాలకోసం సరిపడినటువంటి విద్యా విధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రవేశపెట్టినప్పటికి విద్యా ప్రమాణం మాత్రం పడిపోలేదు నామటుకు నేను ఎలిమెంటరీస్కూలులో 5వ క్లాసువరకు చదివాను. ఆ తర్వాత ప్రయివేటు స్కూలులో చదివాను. తర్వాత 4 వ ఫారమ్‌లో చేరాను. తర్వాత స్కూలుఫైనల్ వరకు చదువుకొన్నాను. ప్రాథమిక విద్య అందరికి చెప్పాలని మన కాన్‌స్టిట్యూషన్‌లో చెప్పటం జరిగింది. మన ధర్మాన్ని మనం నిర్వహిస్తున్నామని సంతృప్తి పడటానికి వీలుగా కేటాయింపులు చేసి ప్రాథమిక పాఠశాలలు పెడుతున్నాము. పూర్వము ఐదవక్లాసువరకు పెట్టినటువంటి ప్రాథమిక పాఠశాలలు ఉన్నవి ఇవుడు అవి అప్పర్‌ప్రయిమరీస్కూల్సు ఆయినవి. ఇపుడు కొత్తగా రాష్ట్రంలో 20 వేల సింగల్ టీచర్ స్కూల్సుపెట్టాము. అవి స్కూల్సు అని మంత్రిగారు అంగీకరిస్తారా అని నేనుసూటిగా వారిని ప్రశ్నిస్తున్నాను. ఇవి స్కూల్సుకావు. అవి పందులు కుక్కలు తిరిగే ప్రదేశాలు. ఈనాడు రాష్ట్రంలో 20 వేలు సింగల్‌టీచర్‌స్కూల్సు ఉన్నవి అంటే-వాటిలో పిల్లకాయలు కూర్చోడానికి బల్లలు లేవు. విశాలమైన ప్రదేశంలో పాకలులేవు. పాకల మీద తాటాకులులేవు. బ్లాక్‌బోర్డులేదు. ఒక గ్లోబు లేదు. ఒక పటములేదు. పంతులు అసలు ఉండడు, ఇది సరికాదని చెప్పేవారు ఎవరైనా ఉంటే-బహుశా వారు గ్రామాలకువెళ్ళడము లేదని మనవి చేస్తున్నాను. ఎక్కడో మేజర్ పంచాయితీలలో పదిమంది పంతుళ్ళు ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలను చూసుకొని-ప్రాథమిక పాఠశాలలన్నీ సక్రమంగా నడుస్తున్నవని మనం అనుకొంటె భ్రమ. ప్రతిరెవిన్యూ గ్రామంలో హేమ్‌లెట్స్ ఉంటాయి. సివార్లుఉంటాయి. ఆ గ్రామసివార్లలో, మునిసిఫల్ ఏరియలోకూడ సింగల్‌టీచర్‌స్కూల్సుఉన్నవి. మాది పొన్నూరు మునిసిపాలిటీలో ఒక గ్రామం నిడుబ్రోలు. అక్కడ వీవర్స్‌కు ప్రత్యేకంగా ఒక కాలనీ నిర్మాణం చేసుకొన్నాము. 1960 లో అక్కడ ఒక సింగల్‌టీచర్ స్కూలు పెట్టమని అడిగాము. అక్కడ 40 మంది విద్యార్థులు ఉన్నారుకాబట్టి, ఆనాడు జిల్లా పరిషత్‌వారు అక్కడ సింగల్‌టీచర్‌స్కూలు పెట్టారు. మీరు పాకవేసిఇవ్వండి. తర్వాత దాని వ్యవహారం చూస్తాము అన్నారు. ఆ రోజు వేసిన పాకకు మళ్ళీ మేము మా జేబులోనుంచి డబ్బు తెచ్చి తాటాకు తెచ్చుకొని పాకవేసుకోవాలితప్ప-దానికి 4 రూ. అద్దె ఇచ్చినవారుగాని పరిశీలించినవారుగాని ఎవరులేరు. 60 నుంచి యీనాటికి-యీ 11 సం. ల కాలంలో-ఆరోజులు ఫస్ట్‌స్టాండర్డ్‌లో ఉన్నవారు ఇపుడు అదేస్టాండర్డులో ఉండరుకదా 3, 4, 5, క్లాసులు పై స్టాండర్డ్సుకు, మనకుఉన్న సిలబి ప్రకారం విద్యార్థులకు ఎన్నో సబ్జక్ట్స్ చెప్పాలి. ఈ రోజు అక్కడ 65 మంది ఉన్నారు. నేను అక్కడి

డి. ఇ. ఒ. కు వ్రాశాను. జిల్లా పరిషత్‌కు వ్రాశాను. డి. పి. ఐ. కు కూడ వ్రాశాను. అక్కడ జరిగిన మహిమ ఏమీ లేదు. ఒక బల్ల ఇవ్వరు. ఒక బ్లాక్‌బోర్డులేదు. ఒక పటములేదు. ఒక గ్లోబు లేదు. అక్కడ ఉన్న మా పిల్లకాయలు చాల పేద జనము. సోషలిజమ్ స్థాపిస్తాము, దేశంలో తరతమ బేధాలు తొలగించటంకొరకు అన్ని విధానాలు ప్రవేశపెడుతున్నాము అని చెబుతున్నటువంటి ప్రభుత్వం విద్యావిధానంలో కావాలని ప్రజలను కనుగప్పి-తరతమ బేధాలు ప్రవేశపెడుతున్నదా లేదా అని అడుగుతున్నాను. ఎందుకంటె-ఒకపైపు పబ్లిక్ స్కూల్స్ ఎంకరేజ్ చేస్తున్నాము. ఒక

(Mr. Speaker in the Chair)

పైపు కాన్‌వెంటు స్కూల్స్ ఎంకరేజ్ చేస్తున్నాము. మరొకపైపు అనేక రకాల స్కూల్స్ ఈ స్కూల్స్‌లో చదువుకొంటున్నది గ్రామాలలో బట్టలు ఉతికే ఆయన బిడ్డ, లేకపోతే నేత నేసే ఆయనబిడ్డ, మేదర ఆయనబిడ్డ, వ్యవసాయకూలిబిడ్డ. ఏ పబ్లిక్ స్కూలులోకి అయినా పెళ్ళడానికి అవకాశం ఉన్నదా? చదువులు నేర్చుకోడానికి అవకాశం ఉన్నదా? అక్కడ చదువులు వచ్చినాసరే రాకపోయినాసరే ఈ సింగల్‌టీచర్‌స్కూల్స్‌లో పశువులు కుక్కలు పొర్లాడుతున్నా సరె అక్కడ మాత్రం వారు వెళ్ళి కూర్చోవాలి. పంతుళ్ళు రావలసిన అవసరంలేదు. నిరంజనరావుగారు పంచాయితి సమితి అధ్యక్షులుగా వారి అనుభవాలు చెప్పారు. అంతమాత్రంచేత ప్రతి పంచాయితి సమితిలో రాజకీయాలు లేవని కాదు. ముఠాల ప్రాబల్యం లేదని గాని రాజకీయాలకోసం పంతుళ్లను ఉపయోగించడం లేదని అనుకుంటె చాల పొరపాటు అని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. నిరంజనరావు :- రాజకీయాలు ఒక రాజకీయ వాదులలోనే రావు. ఉపాధ్యాయులలో కూడ రాజకీయాలు ఉన్నాయి. అది మరచిపోకూడదు.

శ్రీ ప్రగడ కోటయ్య :- ఈ రోజున 20 వేల సింగల్ టీచర్ స్కూల్స్‌ను స్ట్రెంగ్‌దెన్ చేయడానికి సావకాశం లేకుండా మనం ఆర్ట్సు కళాశాలలు పెడుతున్నాము. జూనియర్ కళాశాలలు పెడుతున్నాము. పాలిటెక్నిక్‌లు పెడుతున్నాము. ఇంజనీరింగ్ కాలేజీలు పెడుతున్నాము. మెడికల్ కళాశాలలు పెడుతున్నాము. దేశంలో ప్రజల తాలూకుసొమ్ము కోట్లాదిగా ఖర్చు పెడుతున్నాము గాని ఏదైతే పునాదో ఆపునాదిని మాత్రం సర్వ నాశనం చేస్తున్నాము అనే విషయాన్ని మనం గ్రహించకుండా పునాదిని బిగువు పరచకుండా, పునాదిని గట్టిపరచకుండా వీరందరు పైకి ఎక్కడో అంతస్థులలోకి ఎగరాలి అంటె ఏమి ఎగురుతారు? ఇవ్వాళ క గుణింతం రాదు పిల్లకాయలకు. ఎందుకు పెట్టారో తెలియదు. బొమ్మలు వేసి అలక పలక అని చెప్పడం తప్ప నాలుగవ క్లాసు, అయిదవ క్లాసు చదివే కుర్రవాడు గుణింతాలు వ్రాయమంటె వ్రాయలేనటువంటి దుస్థితిలో ఉన్నాడు. ఎందుకు వ్రాయలేని దుస్థితి వచ్చినది అని అడుగుతున్నాను. ఎస్. ఎస్. ఎల్. సి. లోనే నేను చదువుకొన్నప్పుడు 40 లైన్సు ఎస్సె

ఉండేది. మేజర్ మార్క్సు యిచ్చేటటువంటి వారు. ఇవ్వాళ మీరు గ్రాడ్యుయేట్సు చేత వ్రాయిస్తారా అని నేను అడుగుతున్నాను. 40 లైన్సు ఎస్సే ఏదైనా ఒక స్పెషల్ సబ్జక్టు మీన ఒక గ్రాడ్యుయేట్ చేతకూడ వ్రాయించలేరు. మీరు సంస్కరణలు తెస్తున్నారు ఈసంస్కరణలు మంచివా చెడ్డవా అనే విషయంలో విద్యావేత్తలు చెప్పాలి. రెండు రకాల అభిప్రాయాలు చెపుతున్నారు. పరీక్షలు రద్దుచేయడంవల్ల అట్టే ప్రయోజనం ఉండదనే అభిప్రాయం ఒకటి వస్తున్నది. విద్యావేత్తల అభిప్రాయం ఏమైనప్పటికి యింటి దగ్గర గ్రామాలలో పల్లెటూరులలో చెపుతున్నారు. అబ్బో, పరిక్షలే లేవు అంటున్నారు. యింక ఈ పిల్లకాయలను పట్టుకొనేది ఉన్నదా, వారికి చదువులు వస్తాయా అని తల్లి తండ్రులు అంటున్నారు. ఏమి జరుగుతుందో వేచి చూడాలి. అయితే పరిక్షలు ఉన్నప్పుడు అక్రమాలు లేవని గాని, అవినీతి లేదని గాని ఆశ్రితపక్షపాతం లేదని గాని, కాపియింగ్ లేదని గాని నేను చెప్పడం లేదు. అన్ని ఉన్నాయి. అన్నీ ఉన్నమాట యదార్ధమే. అయినంతమాత్రంచేత దానికి విరుగుడు పరీక్షలు రద్దు చేయడమేనా అనేది కొంత పునఃపరిశీలన చేయవలసిన అవశ్యకత ఉన్నదేమేనని నేను అభిప్రాయ పడుతున్నాను. తెలుగు మీడియం యింగ్లిష్‌మీడియం ఏది అన్న విషయంలో మీకు కూడ స్పష్టమైన అభిప్రాయం లేదు. మీరు ఎవరిచేత తెలుగు మీడియమ్‌ను అమలు జరిపించాలని అనుకుంటున్నారో ఆ వైస్‌ఛాన్సలర్స్‌కుకూడ స్పష్టమైన అభిప్రాయంలేదు. ఇటీవలనే ఆంధ్రయూనివర్శిటి వైస్‌ఛాన్సలర్ బుల్లెయ్యగారు రేపల్లెలో, గుంటూరులో చెప్పారు. గవర్నమెంటు యింపోజ్ చేస్తున్నది తప్ప వైస్ ఛాన్సలర్స్ ఐక్యకంఠంగా ఈ స్కీముకు అనుకూలురు అనే విషయం అంగీకరించడం సాధ్యం కాకుండా యున్నది. అది మీరు ఆలోచించాలి. ఎందుకంటె గవర్నమెంటు అధికారంలో ఉన్నప్పుడు ఏ ప్రపోజిషన్ అయినా సరే యింపోజ్ చేయడం అనేది చాల సుసాధ్యం అయిన విషయమే కాని అలా బలవంతంగా రుద్దిన నిర్ణయాలవల్ల సత్ఫలితాలు కలుగుతాయా, దుష్ఫలితాలు కలుగుతాయా అనేది ఆలోచించాలి. టమిల్ మీడియమ్ కోసం మద్రాసులో ప్రయత్నంచేశారు. వారు విఫలులు అయ్యారు విద్యార్థులు అందరు ఎదురు తిరిగిన సంఘటన విద్యావేత్త అయిన మన విద్యాశాఖామాత్యులుగారికి తెలియనటువంటి విషయంకాదు. మళ్ళీ మరొక కమిటీని వేశారు. లేదు, విద్యార్థులయొక్క అభీష్టానికి వదిలివేయాలి అన్నారు. ఇక్కడకూడ 40 మార్కులు ఉన్నవారు యింగ్లిష్ మీడియమ్‌కు వెళ్ళవచ్చును అంటున్నారు. కాని ఇంగ్లిష్ మీడియం ఎక్కడో కొన్ని బస్తీలలో మాత్రమే—అంటె—వైస్‌ఛాన్సలర్ గారు, డి. పి. ఐ.. గారు ఆలోచించి నిర్ణయించే ప్రదేశాలలో మాత్రమే యింగ్లిష్ మీడియమ్ ఉంటుంది. అని చెపితే దాని అర్థం-ఎవరైతె డి.పి.ఐ. మీద యిన్‌ఫ్లూయన్స్ పలుకుబడిని ప్రసరించ చేయగలరో అలాంటి ప్రాంతాలలో మాత్రమే ఇంగ్లిష్ మీడియం వర్తిస్తుంది తప్ప

మిగతా పల్లెటూళ్ళవాళ్ళు కావలని అనుకొన్నప్పటికి కూడ ఇంగ్లీష్ మీడియమ్ ఉండనటువంటి పరిస్థితులు ఏర్పడతాయి. అందువల్ల విద్యావిషయంలో ఐచ్ఛికంగా విద్యార్థులకు వదిలి పెట్టవలసినటువంటి ఆవశ్యకత ఉన్నాదా లేక నిర్బంధంగా మనం ఒక మీడియంను ప్రవేశపెట్టాలా? అంతమాత్రంచేత తెలుగు భాషమీద అభిమానం లేదని గాని, ఇంగ్లీష్‌భాషమీద దురభిమానం ఉన్నదని గాని అనుకుంటె చాల పొరపాటు. తెలుగు భాష కావాలని తెలుగుమీడియం ఆఫ్ యిన్‌స్ట్రక్షన్ కావాలని కోరెవారికి తెలుగు భాషమీద ఎంత గాఢాభిమానం ఉన్నదోనాకు కూడ అంత గాఢాభిమానం ఉన్నది కాని మనం అనుసరించేటటువంటి విధానాలు సత్ఫలితాలు యివ్వబోతున్నాయా, దుష్ఫలితాలు యివ్వబోతున్నాయా? ఆల్ ఇండియ లెవల్‌లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 14 రీజనల్ లాంగ్వేజెస్‌లో పరీక్షలు పెట్టాలని గవర్నమెంటు ఆఫ్ ఇండియా చెప్పిన తరువాత కూడ యు. పి. యస్. సి. ముందుకురాక యిప్పటికి కూడ ఒక నిర్ణయానికి రానటువంటి పరిస్థితులలో మనం యివ్వాళ తెలుగుమీడియం ఆఫ్ యిన్‌స్ట్రక్షన్ పెట్టి మన రాష్ట్రంలో ఉద్యోగాలు యిస్తాము అంటారు. ఈ మాట నమ్ముతారా? తెలుగు మీడియమ్ ఆఫ్ యిన్‌స్ట్రక్షన్స్‌లో చదువుకొన్న వారికి ఉద్యోగాలలో ప్రిఫరెన్స్ యిస్తామని, ఎవ్వరికి యివ్వగలుగుతున్నారు? గ్రాడ్యుయేట్స్ గురించి చెపుతున్నారా పోస్ట్‌గ్రాడ్యుయేట్స్ గురించి చెపుతున్నారా, లేకపోతే టెక్నికల్లీ క్వాలిఫైడ్ వారి గురించి చెవుతున్నారా. ప్రొఫెషనల్లీ క్వాలిఫైడ్ వారి గురించి చెపుతున్నారా? మనకు అసలు ప్లాన్డ్ ఎడ్యుకేషన్ లేదు. ఈ దేశంలో యిప్పటికి ఆలోచించడం లేదు. ఇవాళ ఎమ్. ఎ. చదివిన వారు సెక్రటేరియట్‌లో ఎల్. డి. సి. గా ఉండవలసిన దుర్గతి దేనికి అని అడుగుతున్నాను. ఎందుకు రిక్రూట్ చేస్తున్నారని అడుగుతున్నాను. మీ విద్యా విధానంలో ఉన్న లోపంవల్ల ఒక పోస్టుగ్రాడ్యుయేట్‌ను ఎల్.డి.సి.గా రిక్రూట్ చేసి ఆయన ఫైల్ ఎలా మెయిన్‌టెయిన్ చేయాలో సంవత్సరన్నర తరిఫీదు యిస్తున్నారు. నేను అనేకమంది పోస్టు గ్రాడ్యుయేట్స్‌తో, గ్రాడ్యుయేట్స్‌తో మాట్లాడాను. మీరు అడిగేటటువంటి నోటింగ్ కోసం, మీరు అడిగే డ్రాఫ్టింగ్ కోసం ఆర్డినరి ఎస్.ఎల్.సి.లో స్టాండర్డ్ ఉన్నటువంటివారు చాలు. వచ్చే 5 సంవత్సరాల కాలంలో క్లెరికల్ స్టాఫ్‌లో యిన్నివేల ఖాళీలు యింతమంది రిటైర్ అవుతారు, డిపార్టుమెంట్స్ యింత ఎక్స్‌పాన్షన్‌లో యింత సంఖ్య వుంటుంది, రిటైర్ కాబోయోవారి సంఖ్య యింత ఉంటుంది. లేకపోతే అడ్వాన్సుగా రిటైర్ అయ్యేవారి సంఖ్య 5 పర్సెంట్ ఉంటుంది. ఇతర కెలామిటీస్ వల్ల వచ్చేటటువంటి యింత ఉంటుంది. కాబట్టి మనకు ఎల్. డి. సి. లు ఎంతమంది కావాలి. టైపిస్టులు ఎంతమంది కావాలి అలాగే టెక్నికల్లీ క్వాలిఫైడ్ పీపుల్. ప్రైవేట్ సెక్టార్ క్రమంగా తగ్గిస్తున్నాము. పబ్లిక్ సెక్టార్ పెంచుతున్నాము. పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్‌లో ఒక డెఫినెట్ ప్లాన్ ప్రకారం మనం ప్రొసీడ్ అవుతున్నామా ? ప్లాన్స్‌ఉన్నాయి అంటున్నారు. నాలుగవ

ప్లాన్‌లో ఎక్కడ ఉన్నాయో తెలియదు. అయినప్పటికి స్టీల్ మనకు యాన్యుయల్ ప్లాన్సు ఉన్నాయి. ఈ యాన్యుయల్ ప్లాన్స్‌లో ప్రైవేటు సెక్టార్‌లో రాబోతున్నటువంటి యిండస్ట్రీస్ ఏమిటి ? ఈ యిండస్ట్రీస్‌లో అబ్‌జార్బ్ కాగలిగినటువంటి టెక్నికల్లీ క్వాలిఫైడ్ ఏమిటి ? ప్రొఫెషనల్లీ క్వాలిఫైడ్ ఏమిటి ? ఎడ్యుకేషన్ ఏమిటి అనేది ఆలోచించుకొని వీళ్ళను ఏ స్థాయిలో ఎక్కడనుంచి అదుపుచేసి పెట్టి వీటిని మళ్ళించాలో, మళ్ళించడానికి ముందుముందు పథకంలేదు. ఇవ్వాళ చదువుకొనేవారందరు విజ్ఞానంకోసం చదువుతున్నారు అంటారా, వివేకంకోసం చదువుతున్నారు అంటారా ? విజ్ఞానం, వివేకంకోసం చదివే వారు ఏ కొద్దిమందిలో అందరుకూడ పొట్టచేతపట్టుకొని. ఎమ్. ఏ. చదివినా, ఏ కాలేజికి వెళ్ళినా ఉద్యోగాలకోసం మాత్రమే వారంతా వస్తున్నారు తప్ప వేరే కాదనుకొన్నప్పుడు ప్రతివారిని. జూనియర్ కాలేజిలుపెట్టి వాటన్నిటిలోకి పంపించి నిరుద్యోగులుగాచేసే దానికంటె దిగువస్థాయినుండి ఒక ప్లాన్డ్ ఎడ్యుకేషన్, మన అవసరాలు దృష్టిలో పెట్టుకొని ఈ అవసరాల ప్రకారం వీరందరిని విభాగం చేయాలి. ఇంజనీరింగ్ కళాశాల యున్నది. పాలిటెక్నిక్స్ వున్నాయి. వీటన్నిటిలో ఏమి శిక్షణ యిస్తున్నాము. థియరి 30 రోజులు చెపితే ప్రాక్టికల్స్ నాలుగురోజులు కూడ వుండవు. వెస్ట్ జర్మనిగాని ఈస్ట్‌జర్మనీగాని అక్కడవున్న టెక్నికల్ కాలేజెస్ ఎలా నడుస్తున్నాయి ? ఎలక్ట్రిసిటికి సంబంధించిగాని. సివిల్ యింజనీరింగ్‌గాని, యిరిగేషన్‌గాని మరొక యింజనీరింగ్‌గాని వారికి 15 రోజులకు ఒకేక్లాస్ థియరిటికల్ క్లాస్ వుంటుంది,:మిగతా 14 రోజులు డిపార్ట్‌మెంట్స్‌కు ఎటాచ్ చేస్తున్నారు. డిపార్టుమెంట్స్‌కు ఎటాచ్‌చేస్తే అతను వైర్‌మన్‌గా తయారై ఎలక్ట్రిషియన్‌గా తయారై. యింజనీర్‌గా తయారై రావడానికి కావలసిన ప్రొఫిషియన్సి ఎక్వయిర్ చేస్తున్నాడు. అంతెతప్ప అచ్చగా థియరిటికల్ క్లాస్, బొమ్మలు గీయించి. లెక్కలు వేయించి, దీనిలో 90 పర్సంట్ వచ్చి ప్రాక్టికల్ సైడ్‌లో సున్నాలు వచ్చినప్పటికి 90 పర్సంట్ థియరిలో వచ్చినది కాబట్టి ఫస్ట్‌క్లాస్ అవార్డ్ చేశాము వెల్డర్‌గా. ఫిట్టర్‌గా, ఎలక్ట్రిషియన్‌గా, మెకానిక్‌గా ఆటొమొబైల్ యింజనీర్‌గా అయక ఎక్కడా బైటకువెళ్ళి తనజీవితాన్ని గడుపుకోలేనటువంటి దుస్థితిలో పడిపోయి నారు. లేత్‌లు యిస్తాము అంటున్నారు. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ యిండియా యిస్తాము అంటున్నది. ఎవరైనా స్వతంత్రంగా ఒకలేత్ పెట్టుకొని, ఒకమెషిన్ పెట్టుకొని ఒకవెల్డింగ్ మెషిన్ పెట్టుకొని స్వతంత్రంగా జీవనం చేయడానికి ఐ. టి. ఐ. లో పాస్ అయిన వారుగాని, డిప్లొమా కోర్స్‌లో పాస్ అయినవారుగాని ముందుకువచ్చారా అని అడుగుతున్నాను. రాలేకపోతున్నారు. మనం థియరీమీద ఇంత పుబలాటపడుతున్నాం, ప్రాక్టికల్స్‌మీద పుబలాటపడడంలేదు కాబట్టే అటువంటి అవకాశం కల్పించడంలేదు కాబట్టె థియరీ నేర్చుకుని వుద్యోగాలు, కావాలని దరఖాస్తులు పెడుతున్నారు. ప్లాన్డ్ ఎడ్యుకేషను కావాలని నేను అనేకసార్లు సలహాచెప్పాను. డి. పి. ఐ గారికి చెప్పాను. ఎడ్యుకేషన్

సెక్రటరీగారితో చెప్పాను; విద్యామంత్రిగారికి చెప్పాను. 'అందరికి ప్రాథమిక విద్య నేర్పడం ప్రభుత్వాల కర్తవ్యం అనుకోడంకాదు, సెల్ఫ్ ఎంప్లాయిమెంటు ఎంకరేజి చేయండి' అన్నాను. ఇండ్లవద్ద 7వ క్లాసు వరకు చదువుకునివస్తే అతడు చేరటానికి అవకాశం ఇవ్వండి. మెట్రిక్యులేషనుకు వెళ్ళడానికి అవకాశం ఇచ్చినప్పుడు ఎలిమెంటరీ పాఠశాలలో ఐదవక్లాసు వరకు చదవకుండా ఎందుకు 7వ క్లాసు కామన్ యెగ్జామినేషనుకు కూర్చోకూడదు ? అనేకమంది పంతుళ్ళు వుద్యోగాలు లేనివాళ్ళు, రిటైరైనవారు పది మంది విద్యార్థులను పెట్టుకుని చక్కగా బోధనచేసి మీ సిలబసు ప్రకారమే 7వ క్లాసు పరీక్షకు కూర్చొబెడితే నష్టంఏమిటి ? రద్దీతగ్గుతుంది. వేతనాలు, పంతుళ్ళభారం తగ్గుతుంది. యు విల్ బి క్రియేటింగ్ సెల్ఫ్ యెంప్లాయిమెంట్ యెమాంగ్ ట్రైన్డు టీచర్స్. పూర్వం వున్నదే. దీనిని ప్రవేశపెడితే నష్టంలేదని చెప్పాను. ఆలోచిస్తున్నాము అన్నారు. ఆలోచించతగిందే అన్నారు. కాని జరుగలేదు. ప్రాథమికవిద్య అనేది మీరు ఆశించిన రీతిగా పేదవారికి ప్రయోజనకరంగా వుండాలంటే ఆల్ పబ్లిక్ స్కూల్సు మస్ట్ బి ఎబాలిష్డ్. జె. బి. కృపాలనీగారు పార్లమెంటులో ఈ చదువు విషయమై చెప్పారు. ఈ తరతమ భేదం పోవాలి. పేదవానికి ప్రాథమిక విద్య అని సింగిల్ టీచరు స్కూల్సు పెడుతున్నారు. కోటానుకోట్ల ధనం ఖర్చుచేసి ధనవంతుల కోసం ఐ. ఎ. ఎస్. ఐ. పి. ఎస్. వారికోసం పబ్లిక్ స్కూల్సు పెడుతున్నారు. చదువులో ఈ తరతమభేదం పోవాలి. మంత్రులు తాలూకు బిడ్డలుకాని ధనవంతులైన శాసనసభ్యుల బిడ్డలుకాని సింగిల్ టీచరుస్కూలులో చదివేవారున్నారా అని అడుగుతున్నాను. నాలాంటివారి తాలూకు బిడ్డలు ఎవరైనా ఎక్కడైనా ఉన్నారేమోతప్ప చాలామంచి పబ్లిక్ స్కూల్సులో చదువుతూంటారు. ఈ తరతమభేదం వుంటూంటే క్రిందివారు పైకి ఎట్లావస్తారు ? విజ్ఞానం అందరికి రావాలి అంటున్నాం. సమానమైన అవకాశాలు కల్పించాలి అంటున్నాము. నేను ప్రారంభంనుంచి చెబుతున్నాను. ఈవిద్య నాలుగు ముఖాలుగా నడుస్తున్నది. కొంతభాగం పంచాయతీ సమితులకు అప్పగించారు. అక్కడ ఎన్ని ఘోరాలు జరిగిపోతున్నాయో మీకు తెలియదు. అధికారం లేకపోయినప్పటికి స్పీకరుగారు దయతలచి గతసంవత్సరం చెప్పించారు పంచాయతీరాజ్ మంత్రిగారిచేత. సంవత్సరం వరుసగా వుద్యోగంచేస్తే వారిని తొలగించవద్దు అనిచెప్పారు. ఒక పంచాయతీ సమితులో అను గ్నరు పంతుళ్ళు దాదాపు రెండు సంవత్సరాలపాటు వుద్యోగం చేసినవారిని తనతాలూకు అభ్యర్థులను వేసుకునే నిమిత్తం వారిని తొలగిస్తే దానికి అప్పీలుచేస్తే ప్రభుత్వంవద్ద ఇప్పటికి దాదాపు సంవత్సరము పైగావుంది. దీనిని ఎవరయ్యా డీల్ చేసేది 'అంటే ఎడ్యుకేషను డిపార్టుమెంటుకు సంబంధంలేదు, పంచాయతీరాజ్ డిపార్టుమెంటుకు ఎడ్యుకేషను డిపార్టుమెంటులో ఒకవింగ్ ఎటాచ్ చేశారు, అక్కడ ఫైల్సుచూసి ఎడ్యుకేషన్

సెక్రటరీకి పోకుండా పంచాయతీరాజ్ మంత్రిగారికి వెడుతుంది అన్నారు. మంత్రిగారు అంగీకరించారు. జి. వో ఇస్యూచేశారు. ఇంప్లిమెంట్ చేయడానికి అవకాశం కలిగిస్తున్నారు. ఐతే రాజకీయాలు అడ్డం వస్తున్నాయి. ఈ దుర్మార్గాలు చెప్పాలంటే చాలా వున్నాయి. సంవత్సరాల తరబడి వుద్యోగాలు చేసినవారిని రిట్రెంచ్ చేసి అభిమానులను అప్పాయింట్ చేస్తే అప్పీలుచేస్తే డి. పి. ఐ ఆఫీసునుంచి కాగితాలు కదలవు. డి.ఇ.వో గారు కన్సర్న్డు మునిసిపాలిటీకికాని జిల్లాపరిషత్తుకు కాని నోట్ ఇవ్వాలంటే ఆమునిసిపాలిటీ సెక్రటరీకాని జిల్లాపరిషత్తు సెక్రటరీకాని ఫైల్సు ఇవ్వరు. చీరాల మునిసిపాలిటీలో అక్రమాలు జరిగాయి. ప్రభుత్వం ధనం 120 వేలు అపహరించారనే విషయం వుంది. వుద్యోగుల నియామకం విషయంలో అక్రమాలు జరుగుతున్నాయని చెబితే ఆ రిపోర్టు డి. ఇ. వో గారికి వెళ్ళే రికార్డు ప్రొడ్యూస్ చేయాలంటే ప్రొడ్యూస్ చేయను అంటే డి. ఇ. వో వెనక్కు తిరిగివచ్చాడు. మీ గ్రాంట్సు ఆపుదల చేయిస్తాను అన్నాడే తప్ప ఇంతవరకు జరిగిందిలేదు. ఇలాంటి వుదాహరణలు చెబితే ఏమిలాభం ? లక్షల రూపాయిలు ఇస్తున్నాము. సత్సాంప్రదాయాలు నెలకొల్పే విశ్వవిద్యాలయాలున్నాయి. వారైనా సత్సాంప్రదాయాలు నెలకొల్పితే కొంత సంతోషించవచ్చును. పైవాడు ఎట్లావుంటే క్రిందివాడు అట్లావుంటాడు. యథారాజా తథాప్రజా అన్నారు. ఈ రోజునే తిరుపతి విశ్వవిద్యాలయంలోని అక్రమాలను గురించి మంత్రిగారి దృష్టికి తెచ్చివుంటారు. ఛాన్సలరుగారి దృష్టికికూడా తెచ్చివుంటారు. చాలా దురదృష్టకరమైన విషయం. కులం పేరుతో వుద్యోగుల నియామకంలో కాని నాన్‌టీచింగ్ స్టాఫ్ నియామకంలో కాని పరిపాలనా భాగంలోకాని ఎన్ని అక్రమాలు జరుగుతున్నాయో చెప్పడానికిలేదు. 32 మంది శాసనసభ్యులుకలిసి ఛాన్సెలరు గారికి పిటిషను ఇచ్చారంటే ఎంత సీరియస్‌గా తయారైనదో అర్థంచేసుకోవచ్చును. అది ఆ సేనమునిదా ?. మేము ఇంటర్‌ఫియర్ కాలేము అని మంత్రిగారు చెప్పడం మామూలే. అది ఆటోనమస్ బాడీ కావచ్చును. స్వర్గంలోని సంస్థ కావచ్చును కాని మనం డబ్బు ఇస్తున్నామని మరచిపోవద్దు. మనడబ్బు అక్కడ పరిపాలనలో కాని బిల్డింగ్స్ విషయంలో కాని సద్వినియోగం కావడానికి ఈ మార్గాలు అనుసరించాలని చెప్పడంలో తప్పులేదు. అది చేయకపోతే ఎందుకు డబ్బుఇవ్వాలి ? మా రెస్పాన్సిబిలిటీ ఏమిటి ? అక్కడ బుల్లెయ్యగారున్నారు. ఎంతోమంది అర్హులందరిని ప్రక్కకునెట్టి వయస్సు దాటిపోయిన వారిని వుద్యోగాలలో పెట్టుకుని స్టాండర్డ్సు పడగొడుతున్న పరిస్థితులలో మాకు సంబంధంలేదు అనడం న్యాయమా ? ఛాన్సెలరుగారు కాని మీరుకాని ఏమీ అడగటంలేదు. కోఆపరేటివ్ సంఘాలకు డబ్బుఇస్తుంటే మీ ఆఫీసరును వేయడంలేదా? స్టేటు కోఆపరేటివ్ బ్యాంకుకూడా ఆటోనమస్ బాడీ ఐనా బైలాస్ సవరించి మీ అధికారిని తీసుకుని పరిపాలనా కార్యకలపాలు చూడడంలేదా ? మున్సిపాలిటీలలో మీ కమిషనర్లను వేసి సర్దుబాట్లు చేయడంలేదా ? యూనివర్శిటీ ఐనంతమాత్రం చేత [illegible]మాలుచేస్తుంటే ఏమీచేయకూడదనటం ఏ విధంగా న్యాయం ? 7మంది వున్న

తమిళ డిపార్టుమెంటులో అవసరం లేకపోయినా ఇద్దరు రీడర్సు. ఎవరయ్యా అంటే సుబ్బరెడ్డియార్‌గారట. క్వాలిఫికేషన్ లేవట. ఇవ్వడానికి అర్హతలేకపోయినా కాతరు చేయకుండా అర్హులైన వారిని ప్రక్కకునెట్టి ఈ విధంగా చేస్తుంటే అడగడానికిలేదా ? తెలుగులో ఒకేరీడరు అక్కడ ఇంగ్లిషులో ఒకేరీడరు. వందలమంది విద్యార్థులున్నా ఒకేరీడరుంటే తమిళ డిపార్టుమెంటుకు 7గురున్నా ఇద్దరు రీడర్సు. సుబ్బిరెడ్డియార్‌గారిని రీడరుగా వేయవలసిన అవసరం ఏమివచ్చింది ? చాలా విషయాలున్నాయి. హిస్టరీ డిపార్టుమెంటులో ఆర్. వి. గోపాలార్డుగారిని మినహాయించి వి. యస్. రెడ్డిగారిని అర్హత లేకపోయినా వేశారు. పి. హెచ్. డి. వున్నా అర్హతవున్నా గోపాలార్డుగారిని వేయలేదు. ఇవన్నీ చదవటం నాకు ఇష్టంలేదు. ఈ భాగవతమంతా - డెవలప్‌మెంటు ఆఫీసరుగా ఎవరినైనా సీనియర్ ప్రొఫెసరును వేయాలని యు. జి. సి వారు చెప్పారు. 55 సంవత్సరాలు దాటి రిటైరైపోయిన లైబ్రరీ ఆఫీసరును వేస్తే రు. 1100 లు జీతం యిస్తుంటే మనం ఇచ్చేడబ్బు సద్వినియోగం కాకుండా దుర్వినియోగం అవుతుంటే మౌనంగా వుండవలసిందేనా, అలోచించవలసిన అవసరంలేదా ? వున్నకారులు చాలక ఒక ఫారిన్ కారును 50 వేల రూపాయలుపెట్టి కొంటే అడుగనక్కరలేదా ? ఈవిధంగా చెప్పాలంటే చాలావున్నాయి. దానికి సంబంధించిన రిప్రజంటేషను స్పీకరుగారికి అందచేస్తున్నాను. దయచేసి ప్రతిఒక్క విషయాన్ని సానుభూతితో పరిశీలించి సంస్థయొక్క ఉన్నతాశయాలు నిర్వహించడానికి కావలసిన కృషికి ప్రభుత్వం తోడ్పడాలని అర్థిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :- అధ్యక్షా. నిన్నటినుంచి 30 మంది గౌరవ సభ్యులు యీ చర్చలో పాల్గొని చాలా మంచిసూచనలు చేశారు. వారందరికీ నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఒక్కొక్క గౌరవసభ్యులు మాట్లాడినదానికంతటికి వేరువేరుగ వారికి సమాధానాలు చెప్పడం సాధ్యపడేదేమో - దానికి సమయంకూడలేదు. కానీ, గౌరవసభ్యులందరూ కలిసి చెప్పిన విషయాలను కొంత క్రోడీకరించి ఒక్కొక్క విషయాన్ని గురించి ప్రభుత్వం ఏమనుకుంటున్నదీ, ప్రభుత్వ దృక్పథం ఏమిటి అనేది మనవిచేస్తాను.

ప్రప్రథమంగా చాలామంది గౌరవసభ్యులు ఒకమాట చెప్పారు. ఇది బహుశ : ప్రతిసంవత్సరం చెబుతూ వచ్చినమాటే. దాదాపు మూడుసంవత్సరాల నుంచి తదృతి నేను వింటున్నాను. నేను వినడం, వారుచెప్పడం జరుగుతున్నది. అదేమంటే - స్వాతంత్రం వచ్చిన తరువాత అనేకమారులు యీ విద్యావిధానాన్ని మార్చినారు అని. మాటిమాటికీ మనపిల్లల జీవితాలతో చెలగాటమాడుతున్నారు, త్వరత్వరగా యీ విద్యావిధానాన్ని మార్చడం మూలంగా విద్యాప్రమాణాలు దిగజారిపోవడం, గడిబిడి ఏర్పడడం - దీనివల్ల మనపిల్లలు నష్టానికి గురిఅవుతున్నారనేమాట చెప్పారు. దీనికి నేను

రెండు సంవత్సరాల నుంచికూడా చెబుతూవచ్చాను. దాని వెలాసిటీ యీ మూడవ సంవత్సరం యింకా పెరిగింది అనుకుంటున్నాను. మన విద్యావిధానాన్ని మాటిమాటికీ ఏరాజకీయమైనవాదులూ, రాజకీయ నాయకులూ తమ వేర్లకోసంకానీ, లేక రాజకీయమైన అభిప్రాయాలకోసం కానీ మార్చారని చెప్పడం చాలా పొరపాటని మనవిచేస్తున్నాను. యీపద్భారతదేశానికి మన విద్యావిధానం చూసుకుంటే మారింది రెండేరెండుసార్లు. ఒకసారి మొదలియార్ కమిషను హయ్యర్ సెకండరీ సిస్టం, ఆ తరువాత కొఠారి కమిషను సిస్టంవచ్చింది. ఈ కొఠారి కమిషను సిస్టమును యీనాడు ప్రవేశపెట్టాము. ఈవేళ కాదు, 1964 వ సంవత్సరంలో ఈ నాటికి 7-8 సంవత్సరాలక్రితం ప్రవేశపెట్టాము. దాని పరిపక్వదశ 69లో యీ జూనియరు కాలేజీలు పెట్టడం. అంతేగాని, 69 లో జూనియర్ కళాశాలలు హఠాత్తుగా ఒకరాత్రి కలగని, ఆ తెల్లవారే పెట్టిందిమాత్రం కాదని మనవి చేస్తున్నాను. ఈమార్పు విద్యావేత్తలు చెబితే తీసుకువచ్చినమార్పు. పైగా, యీ కొఠారి కమిషనుకు ఒకప్రత్యేకత వున్నదని మనవిచేస్తున్నాను. ఇదివరకు ఎన్ని కమిషన్ను, కమిటీలు వచ్చినా - ఎన్ని నివేదికలు వచ్చినా ఏ నివేదికనైనకూడా భారత ప్రభుత్వం ముద్రపడలేదు. చేస్తున్నారు, మళ్ళా యింకొక కమిషను వచ్చింది. కమిటీ వచ్చింది, పరిశీలన చేయమన్నారు కానీ యీ కొఠారి కమిషను రిపోర్టు గురించిమాత్రం అదికాదు, కొఠారి కమిషను రిపోర్టు 64 లో వచ్చింది. 64లో వస్తే మూడుసంవత్సరాలు దానిని పరిశీలనచేసి 67లో భారతప్రభుత్వం భారతదేశంలో వీలైనంతవరకూ ఒకేఒక విద్యావిధానం వుండాలని గౌరవసభ్యులుకూడా చెప్పినదానిని పురస్కరించుకొని అట్లావుండడం వాంఛనీయమని ఒక నేషనల్ పాలసీ ఆన్ ఎడ్యుకేషన్ అని భారత ప్రభుత్వం తీర్మానం చేసింది. 67లో - అంటే నాలుగు సంవత్సరాల క్రితం, ఆ తీర్మానంలో వున్నది మాత్రమే ఈనాడు శాయశక్తులా కృషిచేసి అమలుచేయడానికి ప్రయత్నము చేస్తున్నాము కాని అంతకంటే భిన్నంగా ఏమిచేయడంలేదని మనవిచేస్తున్నాను. కొఠారి కమిషను నివేదిక మళ్ళా 4 రోజులు తరువాత పోయేదనికానీ, యింకొక నివేదికవచ్చి దీనిని రద్దు చేస్తారనికాని భయపడవలసిన అవసరం లేదనుకొంటున్నాను. భారత ప్రభుత్వం మనం దరికీ విద్యావిధానంలో యూనిఫార్మిటీ కావాలని సలహాయిస్తూ ఆ సందర్భంలో చేసిన అధికారిక తీర్మానం ఉన్నది. అదినేషనల్ పాలసీ ఆన్ ఎడ్యుకేషన్. జాతీయవిధానాన్ని విద్యారంగంలో రూపొందించడం జరిగిందని మనవిచేస్తున్నాను. దానిని మళ్ళా మార్చడమనేది యిప్పట్లో జరగదని మనం అనుకోవచ్చు. అంత తొందరగా మార్పు జరుగుతుందని నేనైతే అనుకోవడంలేదు. కొంతవరకు ఒక ఫైనాలిటీ వచ్చింది. వందసంవత్సరాలా రెండువందల సంవత్సరాలా అనేది నేనుచెప్పలేను కాని సాధ్యమైనంత త్వరగా మారుతుందని భయపడవలసిన అవసరం మాత్రంలేదు. అందులో వున్నది యీనాడు అంచెలవారీగా, శక్తి వున్నకొద్ది డబ్బువున్నకొద్ది, పరిస్థితులు అనుకూలించినకొద్ది అమలుచేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. నేషనల్ పాలసీ ఆన్ ఎడ్యుకేషనులో వారు

స్పష్టంగా యిట్లా చెప్పారు. Government of India is convinced that radical reconstruction of Education on the broad lines recommended by the Education Commission (Kothari Commission) is essential for the economic and cultural development of the country for national integration and for realising the ideal of socialistic patter of society. తరువాత యింకొకచోట స్పష్టంగా వారు యిట్లా చెప్పారు. Regional languages are already in use as media of education at the primary and secondary stages. Urgent steps should now be taken to adopt them as media of education at the University stage. ఈ రికమెండేషను ననుసరించి దీనిని అమలుచేయడానికి ప్రయత్నిస్తున్నామే కాని ఎవరికో ఒక అభిప్రాయం వున్నది, వ్యక్తిగతంగా ఆ అభిప్రాయాన్ని ఆ మంత్రిగారు ఏదో కొత్తగా మూర్ఖంగా తల క్రిందులు చేస్తున్నారనిగాని, ఒకానొక రాష్ట్రప్రభుత్వం చేస్తున్నదనిగాని అనుకోవడం పొరపాటు. అలాంటిదేమి చేయలేదు, ఈ మూడుసంవత్సరాలలోనే కాదు. అంతక్రితం కూడా మన రాష్ట్రప్రభుత్వం యిదివరకు లేని ఎవరి విషె అండ్ ఫ్యాన్సీతోనో ఏమీ చేయలేదని మనవి చేస్తున్నాను. ప్రతిదానికి మనకు ఒక గ్రౌండున్నది. విద్యావేత్తలు చెప్పిన అభిప్రాయమున్నది. ఇది చేయాలని. చేయడం వాంఛనీయమని. విద్యారంగంలో తగుమార్పులు చేయకపోతే వానిసత్వ విధానానికి స్వతంత్రదేశ విధానానికి భేదం వుండ దనే ఉద్దేశంతో తెచ్చిన మార్పులేకాని మరేమీకాదు. మార్పులు తేవద్దని ఒకవైపు అంటూ, మార్పులు తేకపోతే ఎట్లాగు అని యింకొకవైపు అనడం - స్వవచన వ్యాఘా తాలే చాలా కనబడుతున్నాయి. హయ్యర్ సెకండరి విధానం ఎందుకు వచ్చింది ? మొదలియార్ కమిషనువారు చాలా కారణాలు చూపించారు. ఇది ఒక టెర్మినల్ కోర్సు కావాలన్నారు. ఈకోర్సు తరువాత యూనివర్సిటీకి వెళ్ళడమే కాకుండా. వెళ్ళలేనివాడు తన జీవనోపాధి సంపాదించుకునే అర్హత, యోగ్యత కలిగివుండాలి కాబట్టి మనం దీనిని టెర్మినల్ కోర్సుగా రూపొందించవలసిన అవసరముందని చెప్పారు, ఇందులో ఏమైనా పొరపాటు వుందంటంరా ? స్వతంత్రం రాకపూర్వం కేవలం క్లార్కులను మాత్రమే తయారుచేశాము. కేవలం ఒక ప్రభుత్వానికి బానిసలుగావుంటి పనిచేసేవారిని, తాబేదారులను మాత్రమే తయారుచేశాము కానీ తాను నేర్చుకున్న విద్యద్వారా స్వయంగా తన జీవనోపాధి సంపాదించుకునే శక్తివచ్చే ప్రయత్నం ఏమీచేయలేదంటే దానికి ప్రతిగా ప్రత్యుత్తరంగా మొదలియార్ కమిషనువారు చెప్పారు. ఈ టెర్మినల్ కోర్సు పాసైన తరువాత జీవనోపాధి కల్పించుకోవడానికి అవకాశం వుంటుందని. మనదేశంలో పారిశ్రామికీకరణ పెద్దెత్తున జరిగినట్లయితే దానిననుసరించి వీరందరికీ ఉద్యోగాలు దొరకడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. దానిననుసరించి పాలిటెక్నిక్స్ మొదలైనవివచ్చి వాటిలో పాసైనవారికి ఉద్యోగాలు వచ్చాయి. ఉద్యోగాలు దొరకలేదనికాదు. గతసంవత్స రం వరకూ ఎం. బి. బి. యస్. పాసైన ప్రతివారికి ఉద్యోగం దొరికింది. ఈ సంవ త్సరం దొరికే పరిస్థితి లేనందువల్ల ఎం. బి. బి. యస్. కోర్సు అంతా పనికిమాలినదయి

పోయిందా యీ ఒక్క సంవత్సరంలో ? 65 వ సంవత్సరం వరకూ ఇంజనీరింగు పాసైన ప్రతివారికీ ఉద్యోగం యివ్వడమే కాకుండా వారు చాలరని మూడుసంవత్సరాల కోర్సు, నాలుగు సంవత్సరాల కోర్సు - షార్టర్ కోర్సెస్ పెట్టుకొని వేలసంఖ్యలో ఇంజనీర్సును తయారుచేశాము. ఎందుకు ? అవసరముందని తయారుచేసుకున్నాము. అవసరమున్నమాట నిజమే. ఆనాడు ప్లాను తయారుచేసిననాడు అవసరంవుండి తయారుచేసుకుంటే అనేక కారణాలవల్ల, పారిశ్రామికీకరణవల్ల అందరికి అవకాశాలు కల్పించే అవకాశాలు సన్నగిల్లిపోవడం మూలంగా నిరుద్యోగులుగా వున్నంతమాత్రాన వెంటనే విద్యావిధానం పనికిమాలిపోయింది, చెడ్డది అయిపోయింది, యూస్‌లెస్ అనిచెబితే యిందులో ఎంతవరకు తర్కంవుంది, ఎంత లాజిక్ వుంది ? ఇది సరైన విధానంకాదు. రేపు మళ్ళా ప్రణాళిక ఒక్కసారి వువ్వెత్తున లేచిందంటే కొన్నివేలమంది టెక్నికల్‌హాండ్స్ కావలసిన అవసరం రావచ్చు. అప్పుడు మళ్ళా మూడుసంవత్సరాల, రెండుసంవత్సరాల కోర్సు పెట్టుకొని తయారు చేసుకోవలసిన అవసరం రావచ్చు. అందువల్ల యిది డిమాండ్ అండ్ సప్లయిలోవచ్చే పరిస్థితితప్ప ప్లాను చేసేవారి చేతిలో వున్నది కాదిది. ఎక్స్‌ట్రేనియస్ ఫాక్టర్స్ - వీరికి కంట్రోలులోలేని విషయాలు, సంఘటనలు వున్నాయి. వాటివల్ల దేశంలో ప్లానుకూడా దెబ్బతింటున్నది. ఈనాడు వ్యవసాయానికి సంబంధించిన ప్లాను కాని విద్యకు సంబంధించిన ప్లానుకాని మనవికాసానికి సంబంధించిన ప్రతిప్రణాళిక దేశరక్షణ కారణంగా కాని మరొక కారణంగాకాని వాటికి ప్రత్యేక ప్రాముఖ్యత ఇవ్వవలసిరావడంవల్ల దెబ్బతిని నిరుద్యోగం వచ్చినంతమాత్రంచేత విద్యావిధానం చెడిపోయింది అని చెప్పడం సబబుకాదు. ఈ రోజున ఏరకమైన పరిశ్రమ వచ్చినా ఎటువంటి మెన్ కావాలో వారుచెబితే అటువంటి చదువు ఇప్పించే బాధ్యత తీసుకుంటాను. కాని చదువు చెప్పిన తరువాత ఉద్యోగాలు ఇచ్చేబాధ్యత విద్యావిధానంలో ఉంటుంది అనడంలో సబబు కనిపించడంలేదు. ఇటీవల సింగరేణి కాలరీస్‌కు వెళ్ళాను. అక్కడ మనం నడుపుతున్న మైనింగ్ ఇనిస్టిట్యూట్ ఉంది. వేలాది సంఖ్యలో ఉద్యోగాలున్నాయి. పనిచేస్తున్నారు. మైనింగ్ ఇండస్ట్రీ ఎక్కడైతే ఉందో అక్కడ వేలాదిసంఖ్యలో ఎంప్లాయిమెంట్ పొటెన్షియల్ ఉంది. కాని మనరాష్ట్రంలో ఇదివరకు రెండు మైనింగ్ ఇనిస్టిట్యూట్స్, ఒకటి గూడూరులోను మరొకటి క్రొత్తగూడెంలోనూ ఉంటే, ఉద్యోగాలు దొరకడం లేదనే మిషతో గూడూరులోని ఇనిస్టిట్యూట్‌ను మూసివేయవలసి వచ్చింది. కొత్తగూడెంలో ఇన్‌టేక్ తగ్గింది. సగానికి తగ్గించవలసి వచ్చింది. ఎక్కడా ఉద్యోగాలు లేకపోవడంవల్ల చేయవలసివచ్చింది. చెప్పేచదువు సరిగ్గాలేదా అని అక్కడవారనే అడిగాను, ఆ సిలబస్ తయారుచేయడంలో మేమే ముఖ్యమైన భాగస్వాములం, మేమే తయారుచేసి ఇచ్చాము అన్నారు. మీరే తయారుచేసిఇస్తే ఉద్యోగాలు ఎందుకు ఇవ్వరంటే, జవాబులేదు. చౌక ఐపోయింది - విద్యామంత్రి, విద్యావిధానం యూస్‌లెస్ అనడం బాధ్యత ఎవ్వరిది, ఎక్కడ ఉంటున్నది మీరు అర్థంచేసుకోవాలి, ప్రజలు అర్థంచేసు

కోవాలి. ఉద్యోగంలో చేర్చుకోవాలంటే ఉద్యోగంఇచ్చే మనిషి, ప్రొప్రయిటరు ఉంటాడు కదా. ఆయన తన ఇన్‌లాస్‌ను తెచ్చి ఎప్రంటిసులుగా చేర్చుకుని ఒక సంవత్సరం తరువాత టెక్నికల్ జాబ్స్‌లో కన్‌ఫరంచేస్తే మనం చదువుచెప్పి తయారుచేసిన విద్యార్థులు, పట్టభద్రులు ఎక్కడకు పోతారనేది ఆలోచించాలి. ఎంప్లాయిమెంట్ పాలసీకి ఎడ్యుకేషన్ పాలసీకి సమన్వయం కల్పించవలసిన అవసరం ఉంది. దానికి ప్రయత్నం చేస్తున్నాము. అదే క్రొత్తగావచ్చిన వారికి చెప్పాం. ప్రమోషన్లుఇచ్చి టెక్నికల్ పీపుల్‌ను తయారుచేస్తున్నారుకదా, మా పరిస్థితి ఏమిటి, అంటే ప్రమోషన్లలో కొంత భాగమైనా క్రొత్తవారికి ఇవ్వడానికి అంగీకరించారు. మనం పారిశ్రామికీకరణ విస్తృతం ఐతే వీరందరికి అవకాశం వస్తుంది. కాని ఏ కోర్సుకైనా బజారులో మార్కెటులో ఉద్యోగం లేకపోతే ఆ కోర్సు చెడిపోయింది అంటే ఎట్లా ? ఎలక్ట్రానిక్స్ కోర్సు ప్రతి ఇంజనీరింగు కాలేజీలోనూ పెట్టాలని గౌరవసభ్యులు చెప్పారు. అన్నిచోట్ల పెట్టాలన్నారు. అన్నిచోట్లాపెడితే ఒకసంవత్సరంలో 500 మంది తయారవుతారు. పదిమందికంటె ఉద్యోగాలు దొరకవు.

శ్రీ కె. మునుస్వామి :- పారిశ్రామిక విధానంలో ఉన్న చిక్కు అదే. అనేక రకాలైన కోర్సులు ఇస్తున్నారు. ఈ సర్టిఫికేట్సుకు ఇండస్ట్రీవారు వాల్యూ ఇవ్వడం లేదు.

శ్రీ పి. వి. నరసింహారావు :- వారుచెప్పేది నేనుచెప్పేది ఒకటే.

శ్రీ కె. మునుస్వామి :- మనం టెక్నికల్ సర్టిఫికేటు ఇస్తున్నాము. కొంత కాలం ట్రైనింగ్ ఇస్తున్నాం. పబ్లిక్ ఎగ్జామినేషన్ పాస్ అవుతున్నాడు. రిక్రూట్‌మెంట్ సమయంలో ఎక్స్‌పీరియన్సు కావాలి అంటున్నారు. అందువల్ల ఇండస్ట్రియల్లి డెవలప్డ్ రాష్ట్రాలనుంచి అనుభవం ఉన్నవారనే పేరుతో ఇక్కడకు తెస్తున్నారు. వారికే ప్రయోజనం కలుగుతోంది. టెక్నికల్ సర్టిఫికేటు ఇచ్చేటప్పుడే ఎక్స్‌పీరియన్స్‌తో సంబంధం లేదనికూడా చెబితే బాగుంటుంది.

శ్రీ పి. వి. నరసింహారావు :- లెటజ్ నాట్ గో ఇంటూ ఇర్రెలవెన్సీస్. విద్యావిధానం పనికిమాలింది అనడానికి ఆస్కారంలేదు. ఒక సంవత్సరం మనం ట్రైనింగ్ఇస్తే రెండు సంవత్సరాల అనుభవం కావాలని వారు కోరినంతమాత్రంచేత మనవాళ్ళు పనికిమాలినవాళ్ళు అవుతారా ? మేము రెండు సంవత్సరాల శిక్షణ ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. ఎంప్లాయిర్స్ చేస్తున్న అవకతవకవల్ల వెనుక ఎడ్యుకేషనుకు సమన్వయం లేకపోవడంవల్ల జరుగుతోందికాని విద్యావిధానం పనికిమాలిందనిచెప్పి దానిని అనవసరంగా దూషించడం మంచిదికాదని మనవిచేస్తున్నాను. దానికి దీనికి సమన్వయం కావాలని కోరవచ్చును. సమన్వయం కల్పించక తప్పదు. ఎడ్యుకేషన్ పొందిన వారుకూడా ఎంప్లాయిర్ వద్దకు వెళ్ళి ప్రభుత్వం ద్వారానో ఇతరత్రానో సమన్వయం

కల్పించుకునే ప్రయత్నంచేయక తప్పడంలేదు. ఇటువంటి ప్రయత్నాలు ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతున్నాయి, సాండ్‌విచ్ కోర్సెస్ డి. టి. ఇ. ప్రారంభించడానికి కారణం ఇదే. మూడు, నాయిగు నెలలు చదువుకొని పరిశ్రమకు వెడతారు. అక్కడ కొంతకాలం పనిచేసి ఇక్కడకు వస్తాడు. పరిశ్రమతో పరిచయం కలుగుతుంది. వారి నైపుణ్యాన్ని తెలుసుకోడానికి ఎబ్‌సార్బ్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ విధమైన కోర్సెస్ ప్రారంభిస్తున్నట్లు నోట్‌లో చెప్పాను. చిన్నఎత్తున ప్రారంభిస్తున్నాము కాని బ్రహ్మాండమైనవని చెప్పడానికి లేదు. అన్ని పరిశ్రమలనుంచి సహకారం వచ్చేవరకు పెద్ద యెత్తున ప్రారంభించడానికి లేదు. పెద్ద యెత్తున ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. విద్యకు సంబంధించి దేశం అంతటికి ఒకే విధానం, పాలసి కావాలి అన్నారు. అది కొంతవరకు కేంద్ర ప్రభుత్వమువారు వాంఛనీయమని చెప్పిన మాట నిజమే. ప్రపంచంలో మనకంటె చాలా చిన్న దేశాలలోకూడా ఏ ఒక్క దేశాన్ని తీసుకొని చూచినా ఒకే ఒక విద్యా విధానం ఉందనడానికి వీలులేదు. యుకె, జర్మనీ, ఫ్రాన్సు, స్వీడను, రష్యా, అమెరికాలు పెద్ద దేశాలనుకోండి -- ఏ ఒక దేశం తీసుకొని చూచినా ఒకే ఒక విద్యా విధానంలేదు. విద్యా విధానం విషయంలో డాగ్మాటిజం పనికిరాదు. విద్యా విధానంలో ఇంకొక పాటరన్ సైడ్ బై సైడ్‌నడుస్తుండడం ఇన్నాళ్ళుగా జరుగుతూ వచ్చింది. ఒకే యూనిఫార్మిటీ కావాలని కాశ్మీరునుంచి కన్యాకుమారివరకు ఒకే రకమైన విద్యా విధానం ఉండాలని చెప్పడం, అది లేకపోతే కొంప మునిగిందనుకోడం, అనర్థాలు వచ్చాయనుకోడం సరియైనది కాదు. ఒక జిల్లాకు కాని ఒక ప్రాంతానికి కాని ఒక రాష్ట్రానికి కాని ఏమి సంబంధంలేని విధానాలు ఎక్కువైతే అప్పుడు గజిబిజి వస్తుంది కాని అంతకంటె ఏమి లేదు. రెండు మూడు రకాల హయ్యర్ సెకండరీ విధానాలు కొన్ని రాష్ట్రాలలో ప్రవేశ పెట్టారు. మార్చలేదు. కొన్ని రాష్ట్రాలలో 10 ప్లస్ 2 ప్లస్ 3 కొఠారి కమిషను విధానం ప్రవేశ పెట్టారు. రెంటిలో ఏమి గజిబిజి ఉంది. ఏది దేనికి సమానమో అందరికి తెలుసు. కన్‌ఫ్యూజన్ వచ్చిందనుకోడం సరైనది కాదు. మనవద్ద రెండు విధానాలున్నాయి. వాటిలో ఏ విధమైన గజిబిజి లేదు. చాలామంది గౌరవ సభ్యుల దృష్టిని ఆకర్షించిన రెండవ విషయం ఏమిటంటే ఇంట్రొడక్షన్ ఆఫ్ తెలుగు ఎట్ డిగ్రీ లెవెల్. నేను ఏ వైస్ ఛాన్సలరు గురించి ఇక్కడ చర్చ చేయదలుచుకోలేదు. ఒక్కటే మనవి చేస్తున్నాను. ముఖ్య మంత్రికాని విద్యామంత్రికాని లేకుండా సదరన్ రీజియన్ వైస్ ఛాన్సలర్స్ అందరూ కూర్చుని తయారు చేసిన ఫార్ములా ప్రకారం ముఖ్యమంత్రిగారి ఎదుట నిర్ణయాలు తీసుకోడం జరిగింది.

అందుకని ఎవరి మీదనో యింపోజ్ చేశారనే మాటకాదు. జరిగిన విషయం యిది అని మనవి చేస్తున్నాను. అయితే మనం దేనికొరకూ సిగ్గుపడవలసిన అవసరం

ఏమీ లేదు. ఎవరిమీద ఎవరు యింపోజ్ చేశారని అవినాభావ సంబంధం కలవారు ఎవరిమీద ఎవరు యింపోజ్ చేసినా బాధ పడవలసిన పనిలేదు. It may be mutual imposition also finally and in the ultimate analysis; but it is not some thing to be afraid of or to be a shamed of. We have done the right thing. అసలు నేషనల్ పాలసీ ఆన్ ఎడ్యుకేషన్‌లో భారత ప్రభుత్వంవారు 4 సంవత్సరాల క్రితం అర్జంట్ స్టెప్స్ తీసుకొమ్మని చెప్పినది ఈ రోజున తీసుకుంటే దాని గురించి బాధ్యత నేను కానని యింకొకరిమీద పడేయాల్సిన అవసరం లేదు. అయితే టెక్నికల్ ఎడ్యుకేషన్ గురించికూడా మనదేశంలో పెద్ద టెక్నిషియన్సు, రిసెర్చి వర్కర్స్ ఏమిటంటున్నారో సభవారికి మనవి చేస్తున్నను. అధ్యక్షా. ప్రొఫెసర్ M. G K. Menon, Director of the Tata Institute of Fundamental Research, Bombav and Chairman of the Electronics Commission, Government of India, today emphasised the importance of propogating science through the medium of mothe tongue. Science can grow only on the basis of understanding and not on the basis of memorising. And understanding connot come about through a medium which itself is not understood. Delivering the Convocation Address of the Indian Institute of Technology at Madras, Prof. Menon said that science had to be taught in a natural was and this way possible only through a medium with which one had familiarity, normally the mother tongue. కాబట్టి యివ్వాళ ఏదో బి. ఏలో తెలుగు ప్రవేశపెట్టినంతమాత్రాన బ్రహ్మాండమైన పొరపాటు చేశాము, పాపం చేశాము. ద్రోహం చేశామని అనుకోవలసిన అవసరం కనిపించడం లేదు. రిసెర్చిలో, పరిశోధనలో చాలా పెద్ద స్థానంలో ఉన్నవారు, వారు పొలిటీషియన్సు కారు, మంత్రులు కారు. ముఖ్య మంత్రులు కారు, ఎం. ఎల్. ఏలు కారు. వారిచేత ప్రభావితులైనవారు కారు. తమ ఫీల్డులో నిష్ణాతులైన వారు-రిసెర్చి, పరిశోధన చక్కగా జరగాలంటే సైన్స్ ఎడ్యుకేషన్ అంతా మాతృభాషలో జరిగిననాడే సాధ్యపడుతుందని ఘంటాపధంగా చెబుతున్న. తరువాత మేము పొరపాటు చేశామని అనుకోవలసిన అవసరం లేదు. ఆనెస్టు డిఫెరెన్స్ ఆఫ్ ఒపీనియన్ ఉండవచ్చు. ఒకరిద్దరు గౌరవ సభ్యులు ఇంగ్లిషే మనకు శరణ్యం అనుకోవచ్చు. అనుకోక పోవచ్చు, అంతమాత్రాన ఏదో కాంప్లెక్సు రావలసిన అవసరం లేదు. వుయ్ ఆర్ నాట్ డూయింగ్ అవే విత్ యింగ్లిష్. ఇంగ్లిషును తీసివేయడం లేదు. చైనా గురించి చెప్పినారు. చైనా సెకెండు లాంగ్వేజిగా యింగ్లిషును ఈనాడు పెట్టారు. మనం సెకెండు లాంగ్వేజీగా పెట్టి వంద సంవత్సరాలై ఉంటుంది.

శ్రీ బి. నిరంజనరావు :- వారు పెట్టలేదు బ్రిటీషువారు పెట్టినారు.

శ్రీ జి. వెంకటరెడ్డి :- ఇంగ్లిషు మీడియం కావాలని ఎంతమంది విద్యార్థులు కోరుకుంటున్నారో చూడండి.

శ్రీ పి. వి. నరసింహారావు :- కోరుకుంటున్నారని మీరంటారు. కోరడం లేదని మేమంటున్నాము. మధ్యేమార్గంలో కోరేదానియొక్క పరిణామంకూడా చెబుతున్నాను. లాజికల్ కాన్‌సిక్వెన్స్ ఏమిటో మనవి చేస్తున్నాను. మధ్యేమార్గంగా 40% ఇంగ్లీషులో రావాలని యింగ్లిషు మీడియం కోరేవారికి రావాలని చెప్పినారు. వైస్ ఛాన్సలర్సు ఎందుకు 40% యిన్‌సిస్ట్ చేస్తున్నారంటే ఎవరిని తప్పించడానికి కాదు. ఎవరినీ రాకుండా ఉండనీయడానికి కాదు. వచ్చినవారిని తీసివేయడానికి కాదు. రేపు టెక్నికల్ కోర్సులు యింగ్లిషులో ఉన్నాయి. పోస్టుగ్రాడ్యుయేటు కోర్సులు యింగ్లిషులో ఉన్నాయి. వాటిని తెలుగులోకి మార్చేటటువంటి పరిస్థితి లేదంటున్నారు. సత్వరంగా మార్చే పరిస్థితి లేదంటున్నారు కాబట్టి ఇంగ్లిషులో నైపుణ్యం ఉండవలె. 40% అయినా తెచ్చుకొనే యోగ్యత లేకపోతే యింగ్లిషు మీడియం ప్రవేశపెట్టి లాభం లేదు. 40% తప్పకుండా ఉండితీరాలి అని వైస్‌ఛాన్సలర్స్ చెప్పడం, సదరన్ రీజియన్స్ వైస్ ఛాన్సలర్సు చెప్పారు. వారు చెప్పిన దానినిబట్టి మేము నిర్ణయించడం జరిగింది గాని అంతకంటె యింగ్లిషు మీడియం కోరేవారిని రానీయకూడదని 40% రావాలనడం కాదు. ఆయా సబ్జెక్ట్సులో 40 శాతం రాకపోతే ఎం. పి. సి. యివ్వరు. బి. పి. సి. యివ్వరు. మొత్తం సున్న వచ్చినా సీటు యివ్వాలనడం ఫండమెంటల్ రైటు అంటే...

శ్రీ జి. వెంకటరెడ్డి :- 40% వచ్చినవారికి అందరికీ యింగ్లిషు మీడియంలో సీట్సు యిస్తామని మంత్రిగారు చెప్పగలరా ?

Sri P. V. Narasimha Rao :- Every year one million children enter the schools in this State. I cannot take the responsibility of taking all the one million students into post-graduate classes. Education is a pyramid. Its size is not the same at the base and at the top. It goes one shrinking ; it goes on d.creasing. మనం పోస్టుగ్రాడ్యుయేటుకు పోతే వేయిమంది లోపు ఉంటారు. 10 లక్షలమంది పాసయినవారుంటే ప్రతివారికి సీటు యిస్తామనే బాధ్యత ఏ ప్రభుత్వమూ తీసుకోదు. తీసుకోవడం ఎట్లా సాధ్యం అవుతుంది. 40 % వచ్చిన వారిని అందరిని యింగ్లిషు మీడియంలోకి తీసుకునే బాధ్యత తీసుకోమంటారు. రాని వారిని తెలుగు మీడియంలోకి తీసుకుంటానని బాధ్యత తీసుకోలేను. అందుకని 40 % వచ్చినంత మాత్రన కాదు. మెడికల్ కోర్సెస్‌లో 150 సీట్సు ఉంటాయి. పైనుంచి మార్కుల ప్రకారం తీసుకుంటారు.

శ్రీ జి. వెంకట రెడ్డి :- మెడికల్ కాలేజీ సీట్సుకి యింగ్లిషు మీడియం సీట్స్‌కి సంబంధం లేదు.

Sri P. V. Narasimha Rao :- I have no money to educate all the boys who pass and take them to the college level. It is not just now possible. State Government can do it; no Central Governmentcan do it; no Government of any country

can do it. Education is always a pyramid దాని స్వరూపమే పిరమిడల్‌గా ఉంది. క్రింద బ్రాడ్ బేస్‌గా ఉంటుంది. మనం రాజ్యాంగంలో వ్రాసు కున్నాం. పిల్లలందరికి కనీసం ప్రాథమిక విద్యనైనా నేరవాలని, కాని చేయజాలక బాధపడుతున్నాం. అటువంటప్పుడు 40 వస్తే వారందరికి యింగ్లీషు మీడియం యివ్వడం అంటే ఎక్కడనుంచి యిస్తాం? అది సాధ్యపడదు. The question of providing seats is a different question. The question of insisting on 40 % is different. దీనిని జస్టిఫై చేస్తున్నాం. 40 % తప్పకుండా ఉండాలి యింగ్లిషు మీడియంకి అని చెప్పడంలో పొరపాటు ఏమిలేదు. కాకపోతె సీట్ల వారికి డబ్బు ఉన్నంతలో వనరులు ఉన్నంతలో తప్పకుండా యిస్తామని మనవిచేస్తున్నాను. The distribution of colleges also will be so good that in every district we will see that some English medium classes are opened. నేను ఊరకే హైదరాబాదు, విశాఖపట్నంలో మాత్రమేనని చెప్పడంలేదు. ఆ నిర్ణయం కూడ తీసుకోడం ....

శ్రీ కుడుపూడి ప్రభాకర రావు (అమలాపురం) :- అధ్యక్షా. ఫస్టుక్లాసు మార్కులు ప్రతి సబ్జెక్టులోనూ రావచ్చును. కాని యింగ్లిషులో మాత్రం 39 రావచ్చు అంతమాత్రంచేత .......

శ్రీ పి. వి. నరసింహారావు :- అంతమాత్రంచేత సీటు రాదని చెప్పడంలేదు. తెలుగు మీడియంలో బ్రహ్మాండంగా చదువుకోవచ్చు. తెలుగు మీడియంలో లక్షణంగా పైన పేరు వస్తుంది. బాటమ్‌లో రాదు. He will not have to go to the bottom in every list; he will be in the top అందులో సందేహం ఏముంది? పనికిరానివారిని తెలుగు మీడియంకు పంపించడం అంటె ఒక విధముగా కించపరచి నట్లువుతున్నది. It is a half way, It is a compromise which we have to adopt because of the circumstances and force of circumstances. Otherwise we would not have done that.

శ్రీ కె. గోవిందరావు :- మంత్రిగారు చెప్పినదానినిబట్టి అసలు తెలుగు మీడియంలో చదువుతున్నవారు పోస్టుగ్రాడ్యుయేటు కావడానికి అవకాశం ఉందా లేదా?

మిస్టర్ స్పీకర్ :- మినిస్టరుగారి రిప్లయి అయిన తరువాత డౌట్సు క్లియరు చేసుకుంటారా లేక మినిస్టరుగారి రిప్లయి కాకముందు ఒకరు తరువాత ఒకరు క్వశ్చన్లుచేసి క్లియరు చేసుకోదలచుకున్నారా?

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- ఈ పద్ధతిలోనే మంత్రిగారు బాగా రిప్లయి చెప్పగలుగుతున్నారు.

Mr. Speaker :- Let him complete his reply.

శ్రీ పి. వి. నరసింహారావు :- ఎవరెవరికి అభిరుచి ఉన్నదో వారంతా బోర్డు ఆఫ్ యింటర్మీడియేట్ స్టడీస్ ఆఫీసుకు దయచేయండి. అక్కడ యింగ్లిషు స్క్రిప్ట్స్ తెలుగుమీడియం స్క్రిప్ట్స్ వేరు వేరుగా పెట్టినాము. మీరు చూసుకోండి. అంతే కాకుండా మొన్నటి పరీక్ష అయిన తరువాత ప్రత్యేకంగా లేవదీస్తారని తెలిసి తమరిని సంతృప్తి పరచడానికి ఒక విషయం సేకరించినాము. అక్కడ ఉన్నటువంటి చీఫ్ ఎగ్జామినర్స్ సబ్జెక్ట్స్‌వైస్ చీఫ్ ఎగ్జామినర్స్‌ను అడిగినాము. మీడియం-వైజ్ పెర్ఫార్మెన్స్ ఎలావుంది. వారికి డొక్కశుద్ధి ఉందా లేదా చెప్పాల్సినది అని అడిగినాం. If you permit me, Sir, I will read those reports. Report of the Chief Examiner of Chemistry :-

"We found that the students had expressed themselves very well in Telugu medium and we can safely say that the Telugu medium has been proved to be good."

Report of the Chief Examiner in Botony :-

"Boys have done well in the mother-tongue, viz., Telugu. The general performance of the students in our subject, Botany is quite well. The students have explained all the points in their mother-tongue, Telugu".

Report of the Chief Examiner in Commerce :-

"I think that Telugu medium is more helpful for the students."

Report of Chief Examiner in Civics :-

"The answers in Telugu medium are better than those in English medium".

Report of the Chief Examiner in History - Paper I.

"The students were able to express all the ideas on the topics asked. They answered the questions fairly satisfactorily."

Report of Chief Examiner, History - II paper.

"It was a general feature that most of the students answered their papers in the regional language by which they expressed ideas fluently and elaborately."

శ్రీ పి. వి. నరసింహారావు :- అందుచేత మనము ఏదో తెలుగు మీడియమ్‌ని కించపరిచినట్లు మాట్లాడడము అనవసరము. మన అభిప్రాయాలు మనకువుంటే వుండవచ్చు. మన అభిప్రాయాలను మనము కలిగివుండే హక్కు మనకువుంది. దానికి ఏమీ యిబ్బందిలేదు. కాని దేశములో తెలుగు మీడియమ్ పిల్లలు పూర్తిగా శుంఠలుగా తయా

రయిసారు. వారికి డొక్క శుద్ధిలేదు, విషయ జ్ఞానములేదు ఏ విధమైన పరిజ్ఞానములేదు. వారికి ఏమీ దొరకదు అనేపరిస్థితిమాత్రము లేదు అని మనవిచేస్తున్నాను. వారి ఛాయిస్ వారిది. కాని తెలుగు మీడియమ్ చెడిపోయింది. మేము ఇంగ్లీసు మీడియమ్‌కి పోతు తున్నాము అని అనవద్దు ఎవరి యిష్టమువచ్చిన మీడియమ్‌వారు తీసుకోవచ్చును. డబ్బుకు లోబడి సీట్లుకు లోబడి సీట్స్‌యివ్వడానికి అభ్యంతరములేదు. తెలుగు మీడి యమ్ చెడిపోయింది, ఇంగ్లీషు మీడియమ్‌కి మా పిల్లలను పంపుతున్నామనే విషయము లేదని మనవిచేస్తున్నాను. ఉద్యోగాల గురించి చెప్పారు. నాకు చాల ఆశ్చర్యము. ఐ. ఏ. యస్., ఐ. పి. యస్. లలో మన ఆంధ్రప్రదేశ్‌కి ఎంత బ్రహ్మాండమైన రిప్రజెంటేషను వున్నదో మనకు తెలియని విషయముకాదు. ఎంతమంది ఇంగ్లీషులో పుస్తకములై సెలక్టు అవుతున్నారో తెలియని విషయముకాదు. తెలుగు మీడియమ్ అయినంత మాత్రాన అవన్నీ మనకు పోతాయనికాదు. మనదేశములో ఏరాష్ట్రము తమతమ భాషలను చట్ట రీత్యా అఫీషియల్ లాంగ్వేజ్‌స్‌గా తయారుచేసుకొనలేదు అని అడుగుతున్నాను. గుజ రాత్ చేయలేదా ? పంజాబు చేయలేదా ? ఉత్తరప్రదేశ్ చేయలేదా ? బీహారు చేయలేదా ? బెంగాలు చేయలేదా ? తమ తమ రాష్ట్రాలలో వారిభాషలు అధికార భాషలు అయిపోయి నవి. ఈ అధికార భాషలో నేర్చుకోకపోతే అక్కడ ఉద్యోగాలు దొరకవు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- ఈ రాష్ట్రానికి ఏమిటయినది ?

శ్రీ పి. వి. నరసింహారావు :- ఈ రాష్ట్రము గురించి అడిగితే జవాబు చెబు తున్నాను. మేము ఇప్పుడు ఒక నిర్ణయము చేశాము ముఖ్యమంత్రిగారు ప్రకటన చేశారు. ఉద్యోగాలు ఎక్కడ యిస్తున్నారు అంటున్నారు. Hereafter I am going to give preference to Telugu medium boys in the Education Department and Education Departmeat is not a small employer, Sir. Numerically speaking I am one of the biggest employers in the Government అందుచేత నాకు తెలుగు మీడియమ్ కావాలి. నాపిల్లలకు తెలుగు మీడియమ్‌లో పాస్ అయినవారు చెప్పగలుగుతారు. ఏ కోర్టుకు వెళ్ళినా నామాట కాదనడానికి వీలులేదు. My requirement is that I require Telugu medium graduates! they are not available to-day. So I am taking English medium graduates. After three years when the Telugu medium graduates will become available I have every right, every justificatisn to give them the preference.

శ్రీ సి. వి. కె. రావు :- వారు నియంతవలె ప్రవర్తిస్తున్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు :- నేను నియంతవలె ప్రవర్తించడములేదు. శాస్త్ర ఇమాజినేషనుతో రేపు రాబోయే పరిస్థితులను ఊహించి, రేపు ఏ అవసరాలునా పిల్లలకు వుంటాయో వాటిని గమనించి దానికి కావలసిన ఏర్పాట్లు ఈనాడే చేసుకొని సంసార

పక్షముగా చేసుకొనే మనిషిగా చెబుతున్నానని మనవిచేస్తున్నాను. మనము యివ్వలేమని కాదు. తాలూకా లెవెలులో తెలుగులో నోటింగు కావాలి. తెలుగుపైపు రైటర్సుకావాలి. అఫీషియల్ లాంగ్వేజి ఇంప్లిమెంటేషను కమిటీ రిపోర్టు 4 రోజులలో హౌస్ కో టేబుల్ మీదకు వస్తుంది. దానిపైన తమరు ఒక గంటో, రెండుగంటలో చర్చకు అనుమతిస్తే విషయాలు విపులీకరించడమె జరుగుతుంది. చాల స్పష్టము అయిపోతాయి. ఇదివరకే ఒక నిర్ణయము తీసుకొన్నాము. ఒకస్థాయిలో తెలుగును పరిపాలనా భాషగా ప్రవేశపెట్టాలని నిర్ణయము తీసుకొన్నాము. ఇంగ్లీషు అంటే వ్యామోహము వున్నవారు, ఇంగ్లీషు అలవాటు వున్నవారు, ఇంగ్లీషులోవున్న భాషా రూఢి మరచిపోనివారు వుండడమువల్ల ఈనాటి వరకు తెలుగును ప్రవేశపెట్టడము జరగడంలేదు. It has become a vicious circle; this vicious circle can be broken only when we give preference to Telugu medium people who have fluent expression and who have the will to express themselves in Telugu. ఆ పరిస్థితి అయితేనే అది వీలవుతుంది. యు. డి. సి. గాని యల్. డి. సి. గాని ఏడుస్తూ తెలుగులో వ్రాయాలంటే అది అయ్యేపనికాదు. ఇంగ్లీషులో ఏదో బ్రహ్మాండముగా వ్రాయవచ్చినట్లు. ఎన్నితప్పులు వ్రాసినప్పటికి ఇంగ్లీషులో మాత్రమే వ్రాస్తేనే మంచిది అనుకొంటున్నారు. ఇంగ్లీషులో వ్రాయకపోతే వారికి ఇంగ్లీషురాదని అనుకొంటారేమో అనే భయముతో ఇంగ్లీషులో వ్రాస్తున్నామని, వారికి ఇంగ్లీషులో వ్రాయాలని ప్రత్యేకమైన మోజు లేకపోయినప్పటికి వారి ఆఫీసర్లు వీరిని అసమర్థులనుకొని కాన్ఫిడెన్షియల్స్‌లో వక్రముగా వ్రాస్తారనే భయముతో వ్రాస్తున్నామని, తెలుగుమీద మోజు లేకకాదు అని కొంతమంది మాతో స్పష్టముగా చెప్పిన ఘటనలు వున్నవి. ఆ రిపోర్టువస్తే చాల విషయాలు బయటకు వస్తాయి. వాటిని చర్చించుకోవచ్చునని మనవిచేస్తున్నాను. అది జి. ఎ. డి. లో వుంది. తెలుగు మీడియమ్ వారికి ఇతర ఉద్యోగాలలోకూడ ఏవిధమయిన ప్రెఫరెన్స్ యివ్వాలి. ప్రిఫరెన్స్ యివ్వాము అంటే హైకోర్టుకుపోయి మరునాడు ప్రొద్దునే రద్దుచేయిస్తే యిచ్చి, యివ్వకో సమానమవుతాయి. అందువల్ల రాజ్యాంగానికి లోబడి ప్రిఫరెన్స్ యివ్వడానికి అవకాశము వుందనే దానిలో నాకు ఎలాంటి సందేహములేదు. దానిని సరిగా స్పెల్ ఔట్ చేయవలసి వుంటుంది. మేము, లా డిపార్టుమెంటు కూర్చొని సరిగా రూపొందించవలసి ఉంటుంది. ఎడ్యుకేషను డిపార్టుమెంటు వరకు బాధలేదు. ఏకోర్టు కాదనడానికి లేదు. నాకు తెలుగులో బోధించాలి కనుక తెలుగు మీడియమ్‌వారు రావాలి, అది సింపుల్. ఇతర డిపార్టుమెంట్సు వరకు అది సింపుల్ కాకపోవచ్చును. దానిని గురించి దీర్ఘముగా పరిశీలిస్తున్నాము. సాధ్యమైతే ఈ సమావేశము పూర్తికాక పూర్వమే దానికి సంబంధించిన ప్రకటనకూడ చేయడానికి శాయశక్తులా ప్రయత్నము చేస్తాము. 99 పాళ్ళు అది జరిగిపోతుందని ఆశిస్తున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య :- అఫీషియల్ లాంగ్వేజి తెలుగు ఆయినపుడు ఇతర డిపార్టుమెంట్సులో అభ్యంతరము రావలసిన ప్రత్యేక పరిస్థితి ఏమివుంటుంది ?

శ్రీ పి. వి. నరసింహారావు :- వుంటుంది. పరిశీలిస్తున్నాము. చిత్తశుద్ధితో చెబుతున్నాను. We will be able to surmount all the legal difficulties and come out with a very succinct and clear statement of the policy before we disperse.

Sri M. R. Apparao :- What kind of Telugu you are going to adopt ? Is it outmoded Telugu or modern spoken language ?

శ్రీ పి. వి. నరసింహారావు :- ఉన్నదానితో ఊపిరిబుట్ట అన్నట్లు మనకు సమస్యలు తక్కువలేవు. అన్నింటితోపాటు ఈ వివాదము మనకు అక్కరలేదని మనవి చేస్తున్నాను. అది వచ్చినపుడు రూపొందించుకొందాము. మనకు కావలసినది సంస్కృత భూయిష్ఠమైనది కాదు, సమాస భూయిష్ఠమైనది. అర్థముకానిదికాదు. అంతమాత్రాన వచ్చుచున్నాడు అంటే మహాపాపము. వస్తాడు అంటే మహాపుణ్యము అని నేను ఒప్పుకొనడము లేదు. కాని చూద్దాము. We will evolve it. The language of the people will evolve; let us give it a chance to evolve and let us not strangle even before it comes to life. ఈ పరిస్థితులలో ఆ చర్చ తీసుకురావద్దని మనవి చేస్తున్నాను. తెలుగు జీవద్భాష. అందులో జీవమువుంది. చేవవుంది. దానంతట అది పెరిగివస్తుంది? దానిని మనము పెంచడానికి ప్రత్యేక ప్రయత్నము చేయడములేదు. క్రుంగకొట్టడానికి ప్రయత్నము చేయవద్దని మనవిచేస్తున్నాను. అప్పారావుగారి అభిప్రాయాలు నాకుతెలుసు. నా అభిప్రాయాలు వారికితెలుసు. మా ఇద్దరి అభిప్రాయాలు తెలుగుమీద ఇప్పుడే ఇంపోజ్ చేయవలసిన తరుణము రాలేదని మనవిచేస్తున్నాను. తప్పకుండా ఇవాల్వ్ అవుతాయి. గ్రాంధికమా, గ్రామ్యమా అంటే అది, ఇది అని చెప్పలేకనే ఇంత వ్యాఖ్యానము చేయవలసి వచ్చినది. నేను డైరెక్ట్ ఆన్సరు యివ్వడానికి సిద్ధముగాలేను. గ్రాంధికము అంటే సరళ గ్రాంధికము, అసరళ గ్రాంధికము, కఠిన గ్రాంధికము అని వున్నాయి. వ్యవహారికముతో శిష్టవ్యవహారికము, అశిష్ట వ్యవహారికము అనివుంది, మాండలికము వుంది. తెలంగాణము వుంది. రాయలసీమవుంది. ఇప్పటికే మనకువున్న సమస్యలతోపాటు తెలుగును ఇన్నిముక్కలుచేస్తే బాగుండదు. ఇన్ని స్టయిల్సుచేస్తే బాగుండదు. తెలుగుఅంటే తెలుగు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :- ట్రాన్సులేషను చేసేటపుడు ఇంగ్లీషు భాషలో వున్న పదాలను మక్కికి మక్కి తెలుగులోకి ట్రాన్సలేట్ చేస్తున్నారు. చట్టాలను అనువదించేటపుడు ఇట్లా జరుగుతోంది.

శ్రీ పి. వి. నరసింహారావు :- దానికి 3 గంటలు, చర్చపెడితే అది బాగానే నిర్ణయము చేసుకోవచ్చును.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- ఆ తెనుపదించిన చట్టాలు తెలుగు తెలిసిన వారికి కూడ అర్థము కావడములేదు. గ్రాంథికము కాకపోయినా సామాన్యముగా చట్టాలు అర్థమయ్యే పద్ధతిలో వుండాలికదా.

శ్రీ పి. వి. నరసింహారావు :- ఎవిడెన్సు అక్టును అర్థము చేసుకొనేవారు ఇంగ్లీషు పట్టభద్రులలో ఎంతమంది వుంటారో తెలుగు ట్రాన్సులేషను అర్థము చేసుకొనేవారు తెలుగు పట్టభద్రులలో అంతమంది తప్పకుండా వుంటార్నని హామీ యిస్తున్నాను.

శ్రీ సి. వి. కె రావు :- చాల వింతగావుంది. అచ్చ తెలుగుతో చెప్పండి.

Sri P. V Narasimhara :- I am not prepared to give a direct answer. అద్వైతము గురించి అర్థము చేసుకొంటారా? ద్వైతము గురించి అర్థము చేసుకుంటారా? విశిష్టాద్వైతము అర్థము చేసుకొంటారా? అందులో వున్న టెక్నికల్ టెర్మినాలజీ మాన్ ఇన్ ది స్ట్రీట్ కి తెలుస్తుందా? అద్వైతము గురించి అర్థము చేసుకొన్నాలన్నప్పుడు దానికి సంబంధించిన జ్ఞానాన్ని సంపాదించుకోవాలి. రసాయన శాస్త్రాన్ని అర్థము చేసుకోవాలంటే దానికి సంబంధించిన విజ్ఞానము కావాలి. దానిలో నాగార్జున కాలము నుంచి టెర్మినాలజీ వచ్చినది. ఆయన గొప్ప శాస్త్రవేత్త. ఆ టెర్మినాలజీ అంతా నిరక్షరునకి అర్థము కావలసిన అవసరము ఏమి వుంది? దానికి సంబంధించిన మనుష్యులకు అర్థము కాకపోతే ఆక్షేపణ చేయవచ్చు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- ఎవిడన్సు ఆక్టు గాని, రసాయనశాస్త్రము రాని సామాన్య మానవునికి అర్థమయ్యే భాషలో వ్రాయాలని కాదు మా మనవి. గ్రాడ్యుయేట్సుకి అయినా అర్థమవాలి కదా.

శ్రీ పి. వి. నరసింహారావు :- దానికి చట్టము మార్చుకోవలసి వుంది. ఆ ప్రకార భాషా చట్టాన్ని మార్చుకోకపోతే చేయడానికి వీలులేదు. The language in which the law is quoted is a special type of one which no ordinary person can understand so easily ఇంతవరకు ఇంగ్లీషులో డ్రాఫ్టు చేయబడిన చట్టాలను మాత్రమే శాసనసభలో ప్రవేశపెట్టుకొంటున్నాము. ఆ ఎక్స్‌పర్టయిజ్ వచ్చిన తరువాత బిల్లును తెలుగులోనే తయారుచేసి పెట్టుకొనే తరుణము వస్తుంది. బిల్లులను తెనుగులోనే రూపొందించే ప్రాక్టీసు చేస్తున్నాము. దానికి ప్రిపరేషను జరుగుతోందని మనవి చేసున్నాను. డైరెక్టు పేమెంటు ఆఫ్ శాలరీస్ గురించి అప్పారావుగారు చెప్పారు. దానిలో కొంచెము చిక్కులున్నవని మా వాళ్ళు చెబుతున్నారు. మేనేజమెంట్సు చాలవరకు ఒప్పుకొనే పరిస్థితి లేదని అంటున్నారు. దానిని పరిశీలిస్తున్నాము. ఎవరైతే ఒప్పుకొంటారో వారికయినా అప్లయి చేసేదానికి వీలవుతుందో లేదో అని అడిగాను. పరిశీలనలో వుంది. తరువాత చెబుతాను అని

మనవిచేస్తున్నాను. ఇంటర్‌మీడియట్ గూర్చి, జూనియర్ కాలేజీలో గురించి చెప్పారు. గత సంవత్సరము మనవిచేసాను. విద్యా విధానములోని ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత ఇంటర్‌మీడియట్, విశ్వవిద్యాలయము అనే 5 స్థాయిలలో కనీసము మధ్యలోవున్న ఇంటర్‌మీడియట్ స్థాయిలో అయినా తరతమ బేధాలు వుండకూడదనే ప్రయత్నము చేస్తూవచ్చాము. అంటే ఏమిటి? హైదరాబాదులో వున్న జూనియర్ కాలేజిలో ఒక విధమైన పరిస్థితి కోటికేశ్వరములోని జూనియర్ కాలేజీలో మరొక విధమైన పరిస్థితి వుండకూడదు. We do not want sub-standard Junior Colleges. అది ఒక నినాదముగా తీసుకొని దానికి కావలసిన ఏర్పాట్లు చేస్తూవచ్చాము. ఆఏర్పాట్లు ఇప్పటికి జరుగుతున్నవి. నూటికి నూరుపాళ్ళు జరిగిందని కాదు. నూటికి 80 పాళ్ళు జరిగింది. హైస్కూల్సు తీసుకొంటే ఆదిలాబాదులో వుండే స్కూలుకు గుంటూరులో ఉన్న స్కూలుకు పోలికలేదని మనవిచేస్తున్నాను. 10 వేలు కాని 20 వేలు కాని, 50 వేలు కాని ఏదైనా ఎవరైనా యిస్తే దానిని ఒకే ఒక ఉద్దేశానికి ఖర్చు పెట్టాలి. రెండవ ఉద్దేశానికి ఖర్చు పెట్టవలసిన అవసరము లేదని అన్నాము. ఆ ఉద్దేశము భవనము డబ్బు తక్కువ వుంటే తాటాకు గుడిసెలు ఇవ్వండి. డబ్బు తక్కువ వుంటే ఆర్. సి. సి. యివ్వండి. డబ్బు ఉన్న కొద్ది దివ్యమైన భవనాలను తయారు చేసుకోండి. మాకు అభ్యంతరము లేదు, కాని భవనములోపల వున్న దాన్ని గురించి మీ పూచిలేదు. అది ప్రభుత్వ పూచి అని చెప్పాము. లైబ్రరీకాని, కావలసిన పుస్తకాలు గాని, ఎక్విప్‌మెంటు కాని, గ్యాస్‌ప్లాంటు గాని ఉపాధ్యాయులుకాని, ఫర్నిచరుకాని అక్కడున్న స్థానిక పెద్దలు చేయవలసిన పని లేదు. అది ప్రభుత్వానిదే అని మనవిచేస్తున్నాము. జూనియర్ కాలేజీలకు ఇవన్ని ఒకే ఒక స్టాండర్డులో యివ్వడము జరిగింది. సప్లయి చేయడములో కొంత ఆలస్యము కావచ్చును. కొన్నింటికి చేయకపోవచ్చును. ఫర్నిచరు గురించి చెప్పారు. మన టెక్నికల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో చేతితో పనిచేయడము అనేది అలవాటు లేదని చెప్పారు. కొన్ని లక్షల రూపాయల విలువచేసె ఫర్నిచరు జూనియర్ కాలేజిలకు కావలసినది పాలిటెక్నిక్స్‌లో తయారు చేయించడము జరిగింది. మొదట కొందరు ఇది అవుతుందా కాదా అని సందేహించడము జరిగింది. మన పాలిటెక్నిక్స్‌లో వుడె వర్క్ అనే సబ్జెక్ట్ వుండగా బయటకు వెళ్ళి ఇంకెవరినో అడగడమో లేక టెండర్సు కాల్‌ఫర్ చేయడమో మంచిది కాదు. పాలిటెక్నిక్ నిజామాబాదులో వున్నట్లయితే At least 10 to 15 will be added to the Nizamabad College. వారికి సి. పి. యస్. కి చెప్పి కర్ర యిప్పించాము. కావలసివస్తే మేస్త్రీలను వేజెస్‌తో పెట్టుకోవాలని చెప్పాము. తయారు చేయించే పూచి వారిది అని చెప్పాము. సంతోషముగా చెబుతున్నాను. ఎంతో గర్వముగా చెప్పే పరిస్థితి వుంది. పాలిటెక్నిక్స్ They have risen to the occasion. They have made in some cases furniture. It has been maintained by them and supplied

by them and that is definitely higher to what we would have got in the open market. మనకు వున్న తెలివి తేటలను వాడుకోడానికి ప్రయత్నము చేస్తున్నాము. జూనియర్ కాలేజీల వరకు తారతమ్యము లేకుండా చేయాలని ప్రయత్నము చేస్తున్నాము. పాపారావుగారు శ్రీకాకుళం జిల్లాలోని 1, 2 జూనియర్ కళాశాలలను గురించి చెప్పాలని ఉబలాట పడుతున్నారు. అది ఒక పాలసీగా పెట్టుకొని ఎక్కడ జరగకపోతే అక్కడ జరిపించే ప్రయత్నము చేస్తాను. ఫలానా చోట వసూలు కాలేదు ఇది అందలేదు, సప్లయి కాలేదు అని చెప్పండి. దానికి కావలసిన ఏర్పాటు చేస్తాము. అక్కడివారిని భవనము తప్ప ఇంకేమీ యివ్వాలని కోరడములేదని మనవిచేస్తున్నాను. సూపర్‌విజను గురించి, మునిస్వామిగారు చక్కని సూచనలు యిచ్చారు. వారికి చాల కృతజ్ఞుణ్ణి. ఒక విషయాన్ని మాత్రము వెంటనే అంగీకరించడానికి సిద్ధముగా వున్నాను విద్యా విధానానికి, విద్యా స్వరూపానికి అన్నింటికన్న పునాది అయిన ప్రాథమిక విద్య గురుంచి ఇంతవరకు తీసుకోవలసిన శ్రద్ధ తీసుకోలేదని అంగీకరించ డానికి నాకు అభ్యంతరములేదు. దానిలో వున్న సాధకబాధకాలు అటువంటివి. ఈనాడు 40 వేల ప్రాథమిక పాఠశాలలు వున్నవి. అందులో 20 వేలు ఏకోపాధ్యాయ పాఠశాలలు ఎక్స్‌పేన్షన్ కావాలనే ఉబలాటములో ఇది జరిగిందని మనవిచేస్తున్నాను. ఏకోపాధ్యాయ పాఠశాలలు అన్నీ వుంటాయని ప్రారంభించలేదు. ఏవి వుండవు. తరువాత సమకూర్చుకోవాలనే కాని అన్నివుంటే ప్రారంభిస్తాము అంటే ఈ 20 వేల పాఠశాలలకు బదులు ఏ5,6.వేలో వుండేవి. ఇంకా 14వేల గ్రామాలకు పాఠశాలలులేవు అనే అపఖ్యాతి వచ్చివుండేది. మన రాజ్యాంగ చట్టములో వ్రాసుకొన్న దానికి మనమే గొడ్డలి పెట్టుగా ప్రవర్తిస్తున్నామనే ఒక అక్షేపణకు గురి అయ్యేవారము. ఈ 20 వేల ఏకోపాధ్య పాఠశాలలు అపద్ధర్మముగా పెట్టవలసి వచ్చినది. 300 జనాభా పైన వున్న గ్రామాలలో ఏకోపాధ్య పాఠశాలలు పెట్టడము అవసరమని అనుకొని పెట్టవలసి వచ్చినది. సర్వాంగసుందరముగా, సర్వ సమృద్ధముగా వున్నవని చెప్పడము లేదు. 4వ ప్రణాళికా కాలములో డబ్బు వుంటే కనీసము 4, 5, వేల పాఠశాలలను ఇద్దరు ఉపాధ్యాయ పాఠశాలలుగా కన్వర్ట్‌చేసి అదనముగా ఇంకొక ఉపాధ్యాయుని యివ్వాలని ఒక స్కీము వుంది. మరి డబ్బు లేనటువంటి పరిస్థితి తమకు తెలియనిదిగాదు. నేను యీనాడు మిమ్మలను 61 కోట్లు అడుగుతున్నాను. మీరు దయతో అంగీకరిస్తున్నారు. కాని మన ప్లాను విషయము చాలా శోచనీయముగా వుందని మనవి చేయవలసి వస్తుంది. ఎందుకు? ఆంధ్ర ప్రదేశ్‌లో మనకున్నటువంటి ప్రయారిటీస్, the pressure of priorities, the irrestisability of other priorities are there. అందుకని నేను విద్యా మంత్రిని అయికూడ విద్యకు మనము అన్యాయము చేస్తున్నామనే పరిస్థితి [illegible] లేదని మనవి చేస్తున్నాను. సపర్ గురించికాని, యిన్‌గేషన్ గురించిగాని

అగ్రికల్చర్ గురించి గాని మనము చాల ప్రాముఖ్యత యివ్వవలసిన అవసరముంది. మనమంతా అంగీకరిస్తాము. ఇవాళ ఒక గ్రామానికి వెళ్ళి అడిగితే, మాకు చెఱువు కావాలంటారు గాని మొట్టమొదట ఉపాధ్యాయుడు కావాలని కోరరు. అది నేచురల్ టెండన్సీ, అవి అన్నీ అయిన తరువాతనే బడి కావాలనే పరిస్థితి వుంటుంది. కాబట్టి ఆ ప్రయారిటి వాటికి వుంటుంది. కాని మనకు 4 వ పంచవర్ష ప్రణాళికలో విద్యకు కేటాయించిన డబ్బుచాల తక్కువ. మహారాష్ట్ర, తమిళనాడు, మైసూరు, యివి మనకంటే ముందున్న రాష్ట్రాలు అనుకోండి కాని వెనుకబడిన ఒరిస్సా రాష్ట్రముతో పోల్చి చూచుకుంటే కూడా మనము వెనుకబడి వున్నాము. ఈనాడు మనమెంత స్ట్రగుల్ చేస్తున్నామంటే, మూడు కోట్ల 10 లక్షలు ఒక సంవత్సరానికి ప్లాను స్కీము క్రింద యిస్తే అది గగనమైపోయింది. దానిని తెచ్చుకోటానికి చాలా బాధపడవలసి వచ్చింది. అయితే యీపరిస్థితి ఎల్లకాలము యిట్లా వుండదు. ఉన్నటువంటిదానిని పొదుపుగా, వీలైనంతవరకు, కన్‌సాలిడేషన్ ప్లాన్‌గా వాడుకోవాలి; ఈ మూడు కోట్లను గనుక మళ్ళీ దేశమంతటా వెదజల్లితే, దానివల్ల విద్యా ప్రమాణాలు పైకి రావు. అందుకని కన్‌సాలిడేషన్ ప్లాను ప్రకారంగా వాడుకోవాలి, అయితే దానివల్ల ఎక్స్‌పాన్షన్ ప్రోగ్రాము దెబ్బతినకతప్పదు అని మనవి చేస్తున్నాను. నిరంజనరావుగారు చెప్పినట్లుగా 4 వేల 2 వేలున్నాని ఎన్ని గ్రామాలలో యిప్పటికి పాఠశాలలు పెట్టకుండా వున్నామో, అక్కడ కొత్తగా పాఠశాలలు పెట్టడమా లేకపోతే ఏకోపాధ్యాయ పాఠశాలలలో అదనంగా ఒక్కొక్క వుపాధ్యాయుడిని పెట్టడమా, అనేది ఆలోచించినపుడు వుపాధ్యాయులను అదనంగా పెట్టడము అనేదానికి ప్రయారిటీ యివ్వవలసివస్తుందని చెప్పటములో తప్పులేదని మనవి చేస్తున్నాను. ఇట్ ఈజ్ ఎ క్వశ్చన్ ఆఫ్ చాయిస్. అంతకన్న వేరేమి లేదు. అది కావాలి, యిది కావాలి అంటే కాదు. ఇలా అలా అన్నప్పుడు ఏదో ఒక ఛాయస్ చెప్పక తప్పదు. ఆ ఛాయస్ చెప్పటములో అభిప్రాయ బేధాలుండవచ్చు. ఒకరు యిది చేయాలి అనవచ్చు, మరొకరు అది చేయాలి అనవచ్చు. కాని మన స్లోగన్ ఏమంటే, 4 వ పంచవర్ష ప్రణాళికలో, యావత్తు భారత దేశములో, భారత ప్రభుత్వం కూడా చెప్పింది. Let the 4 th plan in Education be a consolidated Plan. అన్నారు, అంటే అసలు మార్జినల్‌గా కూడా ఎక్స్‌పాన్షన్ వద్దు అని గాదు, ఎక్కడకూడా 8 నుండి 9 వ క్లాసు చేయకూడదని గాదు. వీలైనంతవరకు Bulk of your resources should go for consolidation. అది దానియొక్క అర్థము. ఆస్పిరిట్ బాగా అవగాహన చేసుకొన్నామని మనవి చేస్తున్నాను. ఇకపోతే, డిటెన్షన్ రద్దుగురించి గౌరవ సభ్యులు హర్షిస్తూ దానిని అంగీకరిస్తూ, హర్షిస్తూ కొంత భయము, కొంత సందేహము మాత్రము వెలిబుచ్చటము జరిగింది. మనము ఏ కొత్త విధానము తీసుకవచ్చినా సందేహాలు అనేకము వుంటాయి. వారికే గాదు, ఆ విధానాలు తీసుకవచ్చేవారికికూడా వుండకపోతే లాభములేదు. ఇవాళ

నేను బ్రహ్మాండంగా నిస్సందేహంగా ప్రవేశపెడుతున్నానని చెప్పడము లేదు. ఎందు కంటే, ఏ కొత్త విధానము ప్రవేశపెట్టినా నాకు వుండవలే సందేహం: More I think about, more doubts will come. More determination, I will have to have. ఇంతవరకు నిర్ణయాలు చేయలేదు. ఎలా చేయాలనే విషయము తెలియక గాదు, ఏ విషయమ్ము అయినప్పటికి తుది నిర్ణయము చేయకముందు వీలైనంతవరకు ఎక్కువమందితో సంప్రదించి. వారి అభిప్రాయాలు తీసుకొని ముఖ్యంగా యీ రంగములో పని చేస్తున్నటువంటి కార్యకర్తలు, హెడ్‌మాస్టర్స్, ఉపాధ్యాయులుగాని, వారి అందరితో సంప్రదించి ఒక ప్రత్యేకమైనటువంటి ఒక పంథాతో పని చేయాలను కున్నాము, ఇంకొక విషయము. యిదివరకు ప్రకటించి వున్నాను. తమద్వారా మనవి చేస్తాను. ఈ నాటివరకు విద్యా ప్రమాణాల గురించి ఎన్ని అభ్యంతరాలు చెప్పినా. ఎన్ని ప్రశ్నలు వేసినా, ప్రత్యుత్తరాలు చెప్పేవాడు ఎవడు అంటే నా డిపార్టుమెంటులో నాకే తెలియకుండా వుంది. నేను ఎవరిని అడిగను? డి. పి. ఐ. ని అడిగినా, సెక్రటరీని అడిగినా, డిప్యూటి సెక్రటరీని అడిగినా, ఎవరిని అడిగినా, వారందరూ పరిపాలనా సంబంధమైన ఫైల్స్‌లో 24 గంటలు పరిపూర్ణంగా మునిగి వుండడము జరుగుతుంది. విద్యా ప్రమాణాల గురించి ఏదో అనుషాంగికంగా చెత్తే చెత్తే అనే పద్ధతిలో వారు ఆలోచించడమేగాని దానిమీద కాన్‌సెంట్రేట్ చేసి, నాకు యింకొక పనిలేదు, విద్యా ప్రమాణాల గురించే ఆలోచిస్తాను, సందేహము వస్తే, సందేహ నివృత్తి చేస్తాను. క్రింద వుపాధ్యాయులకు, స్కూల్సుకు నిరంతరం గైడెన్స్ యిస్తాను అని కంకణము కట్టుకున్న అధికారి యింతవరకు విద్యా శాఖలో లేదని మనవి చేస్తున్నాను. ఎవరు ఎన్ని మాటలు అన్నా, విద్యా ప్రమాణాల గురించి ఆలోచించేవారు లేకపోతే ప్లాన్‌వేసే వారు లేకపోతే, అయ్యేపని గాదని యీ సందర్భములో మొట్టమొదట రియలైజ్ చేశాము. ఎప్పుడు? ఈ డిటెన్షన్స్ రద్దు చేసిన సందర్భములో.... మొట్టమొదటిసారిగా ఖచ్చితమైన నిర్ణయము చేశాము, దానిగురించి ఏర్పాట్లు జరిగిపోతున్నాయి. పైన సెక్రటేరియేట్ లెవల్‌లో, డైరెక్టరేట్ లెవల్‌లో, జిల్లా లెవల్‌లో, బ్లాక్ లెవల్‌లో కూడా, విద్యా ప్రమాణాలను గురించి పనిచేస్తే ప్రత్యేకత కలిగినటువంటి ఆప్టిట్యూడు వున్న మనుష్యులను, వున్నవాళ్ళలోనే, తయారుచేసి, విభజించి ఆ కార్యభారాన్ని చేపట్టామని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రములో స్టేటు కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అని ఒక సంస్థ వుంది. పరిశోధనకు సంబంధించినటువంటిది. శిక్షణకు సంబంధించినటువంటిది, సంపూర్ణమైనటువంటి పూచి, బాధ్యత కలిగినటువంటి సంస్థ ఒకటి వుంది. ఇంతకాలమునుండి అది కాస్త మందకొడితనముగా పనిచేయడానికి కారణము, దానికి కావలసినటువంటి సిబ్బంది యివ్వలేదు, నిపుణులను యివ్వలేదు. ఏదో ఒక డైరెక్టరు వుంటున్నాడు. ఆయనక్రింద కొంతమంది సిబ్బంది వున్నారు. వారు [illegible] శక్తి పని చేస్తున్నారు. ఈ సందర్భములో మనవి చేసేదేమంటే యీనాటివరకు కనీ

వినే ఎరుగనంతటి పటిష్టమైన సంస్థను కల్పిస్తున్నాము. దానికి సంబంధించిన వివరాలు చాలా చెప్పను గాని. అందులో ఎన్ని డిపార్టుమెంట్సు వుంటున్నాయో నేను దిగ్దర్శన మాత్రంగా చెబుతున్నాను. డైరెక్టరు క్రింద యిన్ని డిపార్టుమెంట్స్ వుంటాయి.... డిపార్టుమెంటు ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్, డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్, డిపార్టుమెంటు ఆఫ్ యివల్యుయేషన్, పరీక్షలకు సంబంధించిన కార్యక్రమము వీరు చేయవలసి వుంటుంది. Department of Education and Vocational Guidance, Dept. of Audio-Visual Education, Dept. of Phychological Foundation, Dept. of Curriculam and Text Books, Dept of Extension Services, SCERT Hostel and Office, Primary Extension Centre are there. ఎస్. సి. ఆర్. టి. ఆఫీసు, దానికి సంబంధించింది ఒకటి, ఇక ప్రైమరి ఎక్స్‌టెన్షన్ సెంటర్ అంటే దాదాపుగా వీరు చెప్పేటటువంటి ఐడియాస్ ప్రయోగించే టటువంటి సెంటర్ ఒకటి. దీనిని విస్తృతంగా పటిష్టముచేసి దీనిద్వారా విద్యా ప్రమాణాలు బాగా పటిష్టము చేయాలని, మెరుగుపరచాలనే వుద్దేశ్యముతో వున్నామని మనవి చేస్తున్నాను. ప్రయత్నము చేస్తున్నాము. మానవ ప్రయత్నము చేస్తున్నాము "షడ్భాగాంతు మనుష్యానామ్, సప్తమం దైవ చింతనం," అన్నారు. మనము దైవాన్ని నమ్మేవారము. 7 వ వంతు అయినా దేముడిమీద వదలివేయక తప్పదు.; అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :- అందరి సభ్యులనుండి వచ్చినటువంటి ప్రధానమైన విమర్శ ఏమంటే, ముఖ్యంగా యీ విద్యాశాఖ పంచాయతీరాజ్, మున్సిపాలిటీస్ క్రింద వుండరాదు. తొలిగించాలి అని. దానిగురించి మంత్రిగారు ఏమి సమాధానం చెప్పలేదు.

శ్రీ పి. వి. నరసింహారావు :- పంచాయతీరాజ్ డిమాండు అయిపోయిందా ? కాకపోతే వారిని అడిగితే బాగుంటుంది.

శ్రీ ప్రగడ కోటయ్య :- ప్రధానముగా యీ ఎడ్యుకేషనుకు — ప్రాథమిక విద్యకు గాని, హైస్కూల్ విద్యకు గాని డబ్బు యివ్వడము మనవంతు. పెత్తనము చేయడము వారివంతా ? దీనిలో ఏదైనా మార్పు చేస్తున్నారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :- అందులో మనము వేరు. వారు వేరు అని ఏమి లేదు.

శ్రీ ఎస్. వేమయ్య :- తెలుగుకంటే యింగ్లీషు తీసుకొన్నవారికి అడ్వాంటేజ్ పొజిషన్ వున్నట్లు అవగాహన వుంది. తెలుగు తీసుకున్నవారిని రిక్రూట్ చేస్తామని మంత్రిగారు హామీ యిచ్చారనుకోండి. అయినప్పటికి, ఆల్ ఇండియా లెవల్‌లో చూచినప్పుడు, తెలుగు తీసుకున్న వారికి నష్టము రాకుండా ఆ లెవల్‌లో ఏమైనా చేయ

డానికి ఆలోచించారా ? విద్యార్థుల వుపాధ్యాయుకి రేషియో గురించి ఆలోచించకపోతే, మరి సంఖ్య ఎక్కువ వుంటే విద్యను సరిగా చెప్పలేడు. అది ఏమైనా ఆలోచిస్తారా ? మేనేజ్‌మెంట్స్‌కు పేమెంటు సంబంధించి ఎక్కడైతే మేనేజ్‌మెంట్స్ సక్రమంగా యివ్వవో, అక్కడ వుపాధ్యాయులకే డైరెక్ట్‌గా యివ్వండి, మేనేజ్‌మెంట్స్ బాగా యిచ్చే చోట మీరు యింటర్ ఫియర్ కావలసిన అవసరము లేదు.

శ్రీ కోన ప్రభాకరరావు :- రాష్ట్రవ్యాప్తంగా విద్యాప్రమాణాలు పెంచడానికి అనరబుల్ ఆఫీసర్సును వేస్తున్నామన్నారు. క్వాలిఫయిడు సిబ్బంది మనకు ఉన్నారా ?

శ్రీ సి. వి. కె. రావు :- విద్యాప్రమాణాలు పెంచడానికి నాలుగు కొత్త డిపార్టుమెంటులు వేస్తున్నామన్నారు. డిపార్టుమెంట్ ఆఫ్ సైకలాజికల్ స్టడీస్, Department of Audio Visual Education, Department of Extension Services and Department of Curriculam and Text Books. వాటికి ఎడ్యుకేషనుకు - కోఆర్డినేషను ఏమిటి ? వారి ఫంక్షన్స్ ఏమిటి ?

శ్రీ నిరంజనరావు :- న్యుఎక్స్‌టెన్‌షన్ అఫీసర్సుకు ప్రభుత్వం గ్రాంట్సు ఇవ్వకూడదనుకున్నారనేది నిజమేనా ?

శ్రీ యం. ఆర్. అప్పారావు :- జూనియరు కాలెజి ఇన్‌టర్ మీడియట్‌కు ప్రభుత్వం పూర్తిగా బాధ్యత తీసుకున్నామన్నారు. అలాగె బి. ఎ. బి. యస్ ఇంటర్ మీడియట్‌కు కూడ ప్రభుత్వం బాధ్యత తీసుకుంటారా ?

శ్రీ ఎ. భాస్కరరావు :- మంత్రిగారు ఇచ్చిన నోటులో గ్రామప్రాంతాలలో ప్రతిభావంతులయిన ఇద్దరకు ఉపకార వేతనాలు ఇస్తామన్నారు. అలాంటి ఉన్నత ప్రమాణాల ఏర్పాటుకు విద్యాసంస్థలు ఏర్పాటుచేస్తారా ? వాటి స్వరూప స్వభావాలు ఏమిటి.

శ్రీ వి. పాలవెల్లి :- డిగ్రివిద్యకు మాతృభాషకు ప్రాముఖ్యమున్నదన్నారు. విద్యార్థులు ఇష్టంతో మాతృభాషగాని ఇంగ్లిషుగాని చదవవచ్చునా ?

**श्री बदरी विशाल पित्ती : यह जो ४३६० गाँवों में प्राथमिक पाठशालाऐं नहीं हैं उस के बारे में आप कुछ करें ।**

శ్రీ కె. మునుస్వామి :- విద్యావిషయాలలోవున్న తర్జనబర్జనలు సక్రమంగా చేయడానికి ఒక కమీషను ఏర్పాటుచేస్తామన్నారు. రిటైరయిన అనుభవజ్ఞులతో ఎక్స్‌పరిమెంట్స్ ఇన్ ఎడ్యుకేషన్ పుస్తకాలు వ్రాసిన అనుభవజ్ఞులను తీసుకుని కమీషను ఏర్పాటుచేస్తారా ?

శ్రీ ప్రభాకర చౌదరి (రాజమండ్రి) :- జూనియరు కాలేజెస్ అన్ని ఒకేలెవెలులో

పెడతాం కాని ఒక భవనాల విషయం చూమకోవాలన్నారు. ఎక్విప్‌మెంట్ అంతా సప్లయి చేసినా కంపల్‌సరి డొనేషను లేకుండా చేస్తారా ?

Sri G. Venkata Reddy :- I don't want to enter into controversial statements. I want that something should be done to the supernumerary posts created సూపర్‌న్యూమరరి పోస్టులు ఎబేయన్సులో పెట్టారు. వారుగాని సెప్టెంబరు ఆఖరువరకూ కంటిన్యు అయితే స్టే తెచ్చినవారు జూను ఆఖరు వరకూ కంటిన్యూ అవుతారు. యీ విషయం పరిశీలించి వెంటనే ఉత్తర్వులివ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. గున్నయ్య :- గ్రామలెవెలులో ఉన్న పేదలు వారిపిల్లలను పగటిపూట స్కూలుకు పంపించలేకపోతున్నారు. వారికి నైట్ స్కూలు పెట్టించమని గతసర్యాయం కూడ కోరినాను. వారికి నైట్ స్కూలు ఏర్పాటు చేయిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :- యూనియన్ పబ్లిక్ సర్విస్ కమిషను గురించి ముఖ్యమయిన ప్రశ్న లేవదీశారు. యు. పి. యస్. సి. వారు 14 భాషలలో పరీక్షలు జరిపించాలని కేంద్రప్రభుత్వంవారు ఆదేశించారు. మనదగ్గర ఎలాగ విఘ్నేశ్వరులు ఉన్నారో అక్కడకూడ విఘ్నేశ్వరులున్నారు. మనం ఏదయినాచేస్తే దానివెంటబడితేగాని అమలుకాదు. యు. పి. యస్. సి. వారు 14-15 భాషలలో పరీక్షలు నిర్వహిస్తారని నా గట్టివిశ్వాసము. మన రాష్ట్రప్రభుత్వంకూడ అది జరిపితీరుతుంది. మనం భాషలకే ప్రాముఖ్యమివ్వడంలో అర్థంలేదు. యు. పి. యస్. సి. వారు అలాగ చేయకపోతే రాష్ట్రప్రభుత్వం సహించదు. కాని కొంచెం టయము నడుస్తుంది. తరువాత టీచర్ పిపుల్ రేషియో చెప్పారు. ఆరేషియో ఈ సందర్భంలో ఆలోచించేదికాదు. ఉపాధ్యాయులకు విద్యార్థులకు మధ్య వ్యక్తిగత సంబంధం తక్కువలో తక్కువగా ఉండాలి. అది తగ్గించలేకపోవడానికి కారణమేమంటే తగ్గించిన వెంటనే కొంతమంది ఉపాధ్యాయులను నియమించవలసి ఉంటుంది, దానికి కోట్లరూపాయలు ఖర్చుఅవుతాయి. ఇది మనకున్న వనరులతో ముడిపడివున్న విషయమేగాని టీచర్ పుపిల్ రేషియో ఎక్కువగా వుండాలని ప్రభుత్వానికిలేదు. యీ పరీక్షలు మూల్యాంకాలుకు సంబంధించి తీసుకున్న నిర్ణయాలు తిరిగి పరిశీలించి ఏమయినా ఇంకా మెరుగుచేయడానికి వీలున్నదేమో చూస్తాము. స్టేట్ కౌన్సిల్ ఆఫ్ రిసెర్చి అండ్ ట్రయినింగ్‌కి విద్యాశాఖకు ఎలాంటి సంబంధముంటుందని అడిగారు దాని డైరక్టరు విద్యాశాఖ జాయింటు డైరక్టరు కేడరువారు. విద్యాశాఖనుంచి తీసుకుని నియమిస్తారు. ప్రొఫెసరులు, రీడర్సు, లెక్చరర్సునుంచి నైపుణ్యం గలవారిని తీసుకుంటారు. కాబట్టి ఎస్. సి. ఇ. ఆర్. టి. అనేది ఆకాశంనుంచి రాలేదు. It has a good deal of matters in academic interest. వారిని మాటిమాటికి ఇదిచెయ్యి అదిచెయ్యి అనకుండా వారికి అంతరంగిక స్వేచ్ఛ యివ్వాలనే పాలిసీఉంది. అసలు కో-ఆర్డినేషను అవ

సరము. సెక్రెటేరియట్‌కు యస్. సి. ఇ. ఆర్. టి. కి మధ్య కో-ఆర్డినేట్ సెల్ పెట్టాలని నిర్ణయించారు. దానికి విద్యామంత్రి అధ్యక్షులు మిగిలినవారు సభ్యులుగా ఉంటారు సెక్రటరి ఉంటారు జాయింటు సెక్రటరి ఉంటారు. డి. పి. ఐ. ఉంటారు. ఏ విధానం అయినా ఫీడ్ బాక్ చేసేదిగా ఉండాల. టు సైడ్ ట్రాఫిక్‌గా ఉండాలి. వారు ఐవరి చయిరులో ఉండి వారు ఏదో ఊహించిన ఇచ్చినంతమాత్రాన అది నెత్తిపయిన రుద్దమనిమాత్రం కాదు. ఇంగ్లిషు మీడియంకు గ్రాంట్సు ఇవ్వడంలేదు అన్నారు. డబ్బులేదు కాబట్టి ఇంగ్లిషు మీడియముగాని తెలుగు మీడియముగాని కొత్తవాటికి గ్రాంటు లేదన్నాము. తమ ఖర్చులు తామే పెట్టుకుంటామని వారు కాలేజీలు తెరుచుకుంటున్నారు. డబ్బు యివ్వక పోవడంలో నిష్పక్షపాతంగా ఉన్నాము. పిపుల్ టేలెంటు గురించి భాస్కరరావుగారు అడిగారు. కేంద్రంవారు ఒక సమితి ఏరియాలో ఇద్దరయినా ఏడవ క్లాసులో మంచి మార్కులతో ఉత్తీర్ణులయినవారికి స్కాలర్ షిప్పులు ఇస్తాం అన్నారు. కాని ఇది క్లాసు ఎగ్జామినేషను వలన మాత్రంకాదు. యస్. సి. ఇ. ఆర్. టి వారు టెస్టు పెడతారు. అందులో ఫస్టు సెకండ్ వచ్చినవారిని ఒకచోట చేర్చి పర్దర్ ఫిల్టరేషను వేస్తున్నారు. మనం కామన్ ఎగ్జామినేషనులో వచ్చిన రిజల్టులవలన పిల్లలు లోకేట్ అవుతారు. కాబట్టి ఇబ్బంది ఉండదు. వారిని రెసిడెన్షియల్ స్కూల్సులో పెట్టాలని ఉద్దేశం ఉంది. మూడు అయినా ప్రారంభిద్దామనుకున్నాం. దానికి ప్లాను సీలింగు అనుమతించలేము. వచ్చే సంవత్సరం తక్కిన రెండూచేసి ఉత్తరోత్తరా ప్రతిజిల్లాకు ఒక సంస్థ తెలుగుమీడియమును ఉంటుంది. ఇంగ్లిషు మీడియము మాత్రముకాదు. బీహారులో నేతల్ హాట్ అనుచోట హింది మీడియంతో ఒకసంస్థ నడుపుతున్నారు. అక్కడ పాసయిన వారు భారతదేశంలోకెల్లా మహామేధావులుగా తయారయి ఇతరదేశాలలోకూడా మంచి పేరు తెచ్చుకున్నారు. అదొక కనువిప్పుగా మనలకుండాలి. మనముకూడ తెలుగు మీడియంపెట్టి తెలుగుమీడియం వలన మంచి మేధావులను తయారుచేస్తామని మనవి చేస్తున్నాను. అది నా దృఢ విశ్వాసము. తరువాత ఈ రిటైరు అయినవారిని తీసుకొంటారా అన్నారు. రిటైరు అయిన వారిని తీసుకోవాలని లేదు, తీసుకోవద్దని లేదు. వీలైనంతవరకూ తీసుకోక పోవడం మంచిది. ఎందుకంటే వాళ్ళ ఐడియాస్ ఏవైతే ఉంటాయో ఎడ్యుకేషను గురించి అవి మన ఐడియాస్‌తో ఎంతవరకు కలుస్తాయో తెలియదు కనుక మనకు ఒక విశ్వాసం అనేది మన విశ్వాసంతో ఏకీభవించేవారు ఈనాడు మనం చేయదలచుకొన్నది సరైన విధానం అని నమ్మేటటువంటి వాడు ఉంటే చాలా తొందరగా పని జరుగుతుంది. లేకపోతే విద్యా విధానంలో ఒకరు అటు ఒకరు ఇటు లాగినట్లయితే బేసిక్ విద్యా విధానానికి పట్టినటువంటి గతి పట్టకూడదని నాకు ఆదుర్దా ఉందని మనవి చేస్తున్నాను. కాని నిషేధం ఏమీ లేదని మాత్రం చెపుతున్నాను. తరువాత కంపల్సరీ డొనేషన్సును గురించి చెప్పినారు. కంపల్సరీ డొనేషన్సు గురించి నేను ఇదివరకే మనవి చేశాను. అసలు

రూలుకు వ్యతిరేకంగా ఎవరయినా వసూలు చేసినట్లయితే వారిపయిన చర్య తీసుకొంటామని మనవి చేస్తున్నాను. ఇదివరకు కొన్ని సంస్థలపై చర్య తీసుకోవడం జరిగిందని కూడా మనవి చేస్తున్నాను. కొన్ని సంస్థలపై చర్య తీసుకోవడం జరిగిందని కూడా మనవి చేస్తున్నాను. కొన్ని సంస్థలపై ఎంక్వయిరీ పెట్టడం జరిగింది. వాళ్ళమీద చర్య తీసుకోవడం జరుగుతున్నది. అందుకని దీనిని గురించి ఏ విధమైన లాప్సిటీ ఉండదు కాని విషయం ఏమంటే ఈనాటి పరిస్థితులలో మరి వాళ్ళు వసూలు చేస్తున్నారు. మనం వాళ్ళమీద చర్యతీసుకోవడానికి కావలసిన సాక్ష్యం కావాలి. కనుక మనం ఎవరినైనా కాని శిక్షించాలి అంటే దానికి సాక్ష్యం కావాలి, రుజువు చేయాలి. కాబట్టి ప్రభుత్వానికి అందులో ఏమీ సందేహం లేదని మనవి చేస్తున్నాను. ఇక ఎడ్యుకేషను బిల్లును గురించి చెప్పారు. కొన్ని విషయాలలో దానిలో కొన్ని సందేహాలు వచ్చినాయి. ముఖ్యంగా డబ్బును గురించిన విషయాలలో. అవి పైనాన్సు వారితో సంప్రదిస్తున్నాము. వారు ఒప్పుకోవడం లేదు. మేము ఒప్పించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఊరికే వట్టి శుష్క ప్రియాలతో ఒక బిల్లు తీసుకొనివస్తే లాభం లేదు. అందులో మనం ఈ సంస్థలను బాగుపరచడానికీ కంట్రోలు చేయబోతున్నాము. ఇప్పుడు మునిసిపాలిటీ యాక్టులో మీరు వసూలు చేసినదానిలో 50% మేము ఇస్తామని యాక్టులోనే వ్రాశారు. అట్లానే మనం ఇందులో కొంత వ్రాయవలసి వుంటుంది. అది వ్రాయాలి అంటే ఫైనాన్సు ఇంప్లికేషను ఎంతవరకు పోతుందో దాన్ని మనం భరించే పరిస్థితిలో ఉంటామో లేదో ఇతరత్రా అనేక సందేహాలు వస్తున్నాయి. ఈనాడు మనకు ఉన్న ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా వెంటనే చర్యలు తీసుకోలేక పోతున్నాము. వట్టి శుష్కప్రియాలతో రావాలంటే రేపుతీసుకొని రావచ్చు. కాని ఆ ఇబ్బందులు ఉన్నాయి కాబట్టి కాస్త పరిశీలన చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- వైట్ పేపరుగా దానిలో ఉన్న సూచనలన్నీ ఇస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :- తరువాత సూపర్ న్యూమరరీ పోస్టులు అన్నారు. అది ఏమీ లేదు. ఇట్ ఈజ్ టెంపరరీ సేఫ్‌గార్డు. ఇప్పుడు ప్రతి జిల్లాలో కొంతమంది అదనంగా ఉన్నారనే అభిప్రాయం ఒకటి వుంది. ఈ అదనంగా ఉన్న వాళ్ళు సరిగా అబ్జార్బ్ అయినారా లేదా అని చూచుకొని వెనకా ముందు కాస్త లెక్కలు చూచుకొన్నతరువాత అవసరం ఉంటే తప్పకుండా నియామకం చేసుకోవచ్చు అని మేము ఉత్తరువులు ఇస్తాము. ఆ ఎక్సర్‌సైజు ఇప్పుడు జరుగుతున్నది. ప్రతి జిల్లా నుంచి మాకు రిపోర్టులు వస్తున్నాయి. అవి వచ్చిన తరువాత వారికి అనుమతి ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. శ్రీ గున్నయ్యగారు నైట్ స్కూల్సు కావాలని

అన్నారు. నైట్ స్కూల్సు అక్కడక్కడ పనిచేస్తున్నాయి. వారి ప్రాంతంలో కావలసినట్లయితే నాకు చెప్పమనండి. అది ఏర్పాటుచేస్తాము.

Mr. Speaker :- The question is :

To reduce the allotment of Rs. 61,33,19,400 for Education by Rs. 100/- ఆంధ్రప్రదేశ్‌లో విద్యావిధానంలో సమగ్రమైన విద్యా సంస్కరణలు తీసుకురాకుండా-యీ విద్యారంగమును-ప్రయోగాలపేరుతో విద్యావిధానాన్ని దెబ్బతీసే ప్రభుత్వ చర్యలకు నిరసనగా—

To reduce the allotment of Rs. 61,33,19,400 for Education by Rs. 100/-
నర్సాపురం మున్సిపాలిటి ఎక్స్ జిల్లాబోర్డుకు చెందిన 12 పాఠశాలలకు ప్రభుత్వం పూర్తిగ్రాంట్లు యివ్వనందులకు—

To reduce the allotment of Rs. 61,33,19 400 for Education by Rs. 100/-
ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాథమిక సెకండరీ పాఠశాలల్లో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు జీత భత్యాలు పెంచనందులకు

To reduce the allotment of Rs. 61,33,19,400 for Education by Rs. 100/-
హైదరాబాదులోని ప్రభుత్వ వ్యాయామక శాలలోని స్టాఫ్ మెంబర్సు వై. సత్యనారాయణ వి. వీరభద్రరావులవల్ల కళాశాల పరిపాలన దెబ్బతింటున్నప్పటికీ-వారి యెడల చర్యలు తీసుకొనవందులకు నిరసనగా—

To reducc the allotment of Rs. 61,33,19,400 for Education by Rs. 110/-
రాష్ట్రంలో యింకా అనేక ప్రాంతాల్లో జూనియర్ కాలేజీలకు స్వంత భవనముల నిర్మాణమునకు పూనుకోనందులకు నిరసనగా

To reduce the allotment of Rs 61,33,19,400 for Education by Rs. 100/:
10 వ తరగతి పరీక్షా పత్రాలు వెల్లడయినప్పటికి ప్రభుత్వం దానిపైన తగు చర్యలు తీసుకోనందులకు నిరసనగా-

The cut motions were negatived

Mr. Speaker :- The question is :

To reduce the allotment of Rs. 61,33, 9,400 for Education by Rs. 100

To discuss the failure of the Government in evolving a rational plan for improving the standards of education.

To reduce the allotment of Rs. 61,33,19,400 for Education by Rs. 100/-

To discuss on the failure of the Government for not providing adequate funds to the Osmania University causing great dislocation in the administration:

To reduce the allotment of Rs. 61,33,19,400 for Education by Rs. 100/-

To discuss the failure of the Government to maintain the secrecy of the question papers of Examination papers for the S. S. L. C. & 10th Class for year 1971.

To reduce the allotment of Rs. 61,33,19,400 for Education by Rs. 100/-

To discuss the policy of the Government for postponing the examinations frequently causing great inconvenience to the parents and students and resulting in conditions of uncertainity.

The cut motions were negatived.

Mr. Speaker :- The question is :-

To reduce the allotment of Rs. 61,33,19,400 for Education by Rs. 100/-

రాష్ట్రములోని అప్పర్ ప్రయిమరీ పాఠశాలలో నియమించబడిన హిందీ పండితులకు 50 రూపాయలు జీతములు యిచ్చే విధానానికి నిరసనగా—

The cut motion was negatived.

Mr. Speaker :- The question is :-

To reduce the allotment of Rs. 61,33,19,400 for Education by Rs. 100/-

For not paying arrears of salaries to teachers in various educational institutions.

To reduce the allotment of Rs. 61,33,19,300 for Education by Rs. 100/-

For not providing adequate facilities to teachers.

The cut motions were negatived.

Mr. Speaker :- The question is :

To reduce the allotment of Rs. 61,33,19,400 for Education by Rs. 100/-

సత్తెనపల్లి జూనియర్ కాలేజీని పూర్తిగా కాలేజీ చేయవలెనని ప్రభుత్వాని అభ్యర్థించుటకు

The cut motion was negatived.

Mr. Speaker :- The question is :-

To reduce the allotment of Rs· 61,33,19,400 for Education by Rs. 100/-

For experimenting on Education by changing policies thereby causing fall in standards of Education.

The cut motion was negatived.

Mr. Speaker :- The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 61,33,19,400-under Demand No. XVII-Education".

The motion was adopted and the Grant made.

Mr. Speaker :- The House now stands adjourned to meet at 8-30 A. M. on 1th August, 1971.

The House then adjourned till Half past Eight of the clock on Wednesday, the 18th August, 1971.